సమావేశము - II
వాల్యూము - II
నెం. 6

వెల : రూ. 13.00
13 నవంబర్, 2014
గురువారము,
(శక సం. 1936,
కార్తీక - 22)

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

		పేజి నెం.
1.	నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు ..	1
2.	నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు (అనుబంధం-1) ..	12
3.	సభా కార్యక్రమము వాయిదా తీర్మానాల అనుమతి గురించి ..	13
4.	జీరో అవర్ ..	14
5.	సభా కార్యక్రమము ..	17
6.	సభా కార్యక్రమము (కొనసాగింపు) ..	18
7.	2014-2015 సంవత్సరానికి వార్షిక ఆదాయ -వ్యయ పట్టిక (బడ్జెట్)పై – చర్చ (ఐదవరోజు) ..	19
8.	సభా కార్యక్రమము ..	20
9.	ప్రభుత్వ తీర్మానము 1. తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుల సస్పెన్షన్ గురించి 2. తెలుగుదేశం పార్టీకి చెందిన మరో ఇద్దరు శాసనసభ్యుల సస్పెన్షన్ గురించి ..	20
10.	సభా కార్యక్రమము ..	21
11.	2014-2015 సంవత్సరానికి వార్షిక ఆదాయ -వ్యయ పట్టిక (బడ్జెట్)పై – చర్చ (ఐదవరోజు) (కొనసాగింపు) ..	23

*****

తెలంగాణ శాసన సభ
ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ ఎస్. మధుసూధనాచారి
ఉప సభాపతి	:	శ్రీమతి పద్మా దేవేందర్ రెడ్డి
కార్యదర్శి	:	శ్రీ ఎస్. రాజ సదారామ్
ఉప కార్యదర్శులు	:	శ్రీ వి. నరసింహాచార్యులు శ్రీమతి టి. సుశీల
సహాయ కార్యదర్శులు	:	శ్రీ టి. బి. జయచందర్ శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్ శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి శ్రీమతి ఎ. చంద్రభాగ శ్రీమతి వి.ఎన్. ప్రసన్న కుమారి
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ పి. శ్రీనివాస్

తెలంగాణ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(రెండవ సమావేశము – ఆరవ రోజు)

గురువారము, నవంబరు 13, 2014

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

MR. Speaker:- Let us now start with Question Hour.

నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు

సూక్ష్మ బిందు సేద్యం

*457-Q.- సర్వశ్రీ ఏనుగు రవీందర్ రెడ్డి(ఎల్లారెడ్డి), వొడితెల సతీష్‌కుమార్ (హుస్నాబాద్), చింతా ప్రభాకర్ (సంగారెడ్డి), గువ్వల బాలరాజు (అచ్చంపేట), శ్రీమతి గొంగిడి సునీత (ఆలేరు):- గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(ఎ) రాష్ట్రంలో సూక్ష్మ సేద్యాన్ని అభివృద్ధిపర్చడం కోసం రూ. 300 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసిన విషయం వాస్తవమేనా;

(బి) ఎస్.సి., ఎస్.టి. రైతులకు భారీగా సబ్సిడీలను కల్పించడానికి ప్రభుత్వం ప్రణాళికను రూపొందించిన విషయం కూడా వాస్తవమేనా;

(సి) అయితే, వాటి వివరాలు ఏమిటి?

వ్యవసాయ శాఖామాత్యులు (శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి) (ఎ) అవునండీ.

(బి) అవునండీ.

(సి) బిందు సేద్యానికి ఎస్.సి., ఎస్.టి. రైతులకు 100శాతం సబ్సిడీని ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయించింది.

శ్రీ ఏనుగు రవీందర్ రెడ్డి: అధ్యక్షా, వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడం కోసం రూ.300కోట్లు బడ్జెట్ పెట్టానని మంత్రిగారు చెప్పారు. ఆ బడ్జెట్‌ను పెంచే యోచన ఉందా? ఈ సంవత్సరం ఎన్ని ఎకరాలకు ఈ అవకాశం కల్పిస్తారు? చిన్నకారు, సన్నకారు రైతులకు ఎంత సబ్సిడీ ఇస్తారు? రైతులు ఈ స్కీమ్‌ను ఎప్పుడు మొదలు పెట్టారు? ఎంత ఖర్చు పెట్టారు? ఇప్పటి వరకు ఎన్ని ఎకరాలకు ఇచ్చారు? ఈ స్కీమ్ ద్వారా ఇచ్చే లక్ష రూపాయలను పెంచుతారా? డ్రిప్ ఇరిగేషన్‌తోపాటు, స్ప్రింక్లర్ ద్వారా చేసే వ్యవసాయానికి కూడా సబ్సిడీ ఇస్తారా? అది ఎన్ని ఎకరాలకు ఇస్తారు? గతంలో ఒకసారి బిందు సేద్యానికి సబ్సిడీ ఇస్తే పది సంవత్సరాల వరకు మరల ఇచ్చేవారు కాదు. ఆ పైపులు రెండు లేక మూడు సంవత్సరాలకంటే ఎక్కువ కాలం పని చేయవు. తరువాత ఇచ్చినా లాభం లేదు. ఈ డ్రిప్, స్ప్రింక్లర్ ద్వారా ఏ రకమైన పంటలు వేసుకుంటారు? ఈ పంటల వల్ల కలిగే లాభం ఎంత? ఉత్పత్తి ఎంత? విద్యుత్ ఎంత ఆదా అవుతుంది? వ్యవసాయానికి ఎటువంటి లాభం జరుగుతుంది?

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి: తెలంగాణా ప్రాంతంలో భూగర్భ జలాలపైన తక్కువ నీటితో ఎక్కువ పంట పండితే రైతులు ఎక్కువ ఆసక్తి చూపుతారు. హార్టీకల్చర్‌కు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా ఇచ్చారు. అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ ద్వారా కొంత డబ్బు తీసుకొని అవసరాన్ని బట్టి టార్గెట్ పెంచడానికి ప్రయత్నం చేస్తాము. బడ్జెట్‌ను రూ.450 కోట్లకు పెంచాలని చూస్తున్నాము. ఈ సంవత్సరం మైక్రో ఇరిగేషన్ క్రింద 1,32,145 ఎకరాలు అంటే 71 శాతం స్ప్రింక్లర్స్‌ద్వారా 94,156 ఎకరాలు అంటే 28.8 శాతం అందిస్తాము. ఎస్‌సి, ఎస్‌టిలకు వంద శాతం సబ్సిడీ ఇస్తున్నాము. మీడియమ్ ఫార్మర్స్ అండ్ బిగ్ ఫార్మర్స్‌కు తెలంగాణాలో గ్రౌండ్ వాటర్ సేవ్ చేయడానికి అధిక దిగుబడి రావడం

కోసం ఈ సంవత్సరం ముఖ్యమంత్రిగారు 80 శాతం సబ్సిడీ ఇవ్వడానికి ఒప్పుకున్నారు. ఈ స్కీమ్ 2003లో ప్రారంభించారు. 15 లక్షల హెక్టార్లకు ఈ సేద్యం క్రిందకు తీసుకురావాలని చూస్తున్నాము. ఇంతవరకు 4.7 లక్షల హెక్టార్లకు మాత్రమే పూర్తి చేయడం జరిగింది. 2003 నుండి ఇప్పటివరకు రూ.2000 కోట్లు ఖర్చు పెట్టారు. ఈ సంవత్సరం 1,32,000 ఎకరాలకుగాను రూ.450 కోట్లు ఖర్చు పెట్టాలనేది ప్రభుత్వ లక్ష్యం . ఇంత వరకు ఒక హెక్టారుకు తగ్గకుండా సీలింగ్ ఇచ్చారు. ఇప్పుడు ఆ సీలింగ్ తీసివేసి 5 హెక్టార్ల వరకు ఇచ్చే ఆలోచన ఉంది. కన్‌జర్వేటర్ ఆఫ్ వాటర్ అంటే పన్నెండున్నర ఎకరాల వరకు ఇవ్వాలని చూస్తున్నాము. ఎస్‌సి, ఎస్‌టిలకు ప్రత్యేకంగా కేటాయించాము. 33000 ఎకరాలు ఎస్‌సి, ఎస్‌టిల కోసం వంద శాతం సబ్సిడీ క్రింద సుమారు రూ.120 కోట్లు ఇందులో నుండి వారికి కేటాయించడం , చిన్న, సన్నకారు రైతులకు 88000 ఎకరాలకు రూ.302కోట్లు అనుకున్నాము. ఎస్‌సి, ఎస్‌టిలకు ఇబ్బంది కలిగించకుండా తీసుకునే నిర్ణయం . ఇప్పుడున్న నిబంధనల ప్రకారం పది సంవత్సరాల వరకు ఇచ్చే అవకాశం లేదని అన్నారు. ఈ విషయమై ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లగా, ఫ్లోరైడ్ వాటర్ వల్ల పైపులు పాడవుతాయి కాబట్టి ఐదు సంవత్సరాలకు తగ్గించాలని నిర్ణయం తీసుకున్నాము. ఈ ప్రోగ్రామ్ క్రింద 4,70,000 ఎకరాల హెక్టార్లు కావాలని అన్నారు. రైతుకు తక్కువ నీటితో ఎక్కువ లాభం వచ్చే విధంగా వెజిటబుల్స్, పంటలు, షుగర్‌కేన్, ఆయిల్‌పామ్, గ్రేప్స్, జామ మొదలైన వాటిని పండించాము. షుగర్‌కేన్ పంటకు ఒక ఎకరానికి డ్రిప్ ద్వారా 25 శాతం నుండి 60 శాతం ఈల్డింగ్ పెరిగే అవకాశం ఉంది. ఒక హెక్టారుకు 115 లీటర్లు తక్కువ అవుతున్నాయి, పవర్ 1330 యూనిట్లు సేవ్ అవుతుంది. నీళ్లు, విద్యుచ్ఛక్తి ఆదా అవుతున్నాయి. ఉత్పత్తి పెరుగుతుంది. బొప్పాయి, అరటి, సపోటా, గ్రేప్స్, వెజిటబుల్స్ మొదలైన పండ్ల తోటలు వేసుకోవచ్చు. ఇది ఐదు నెలల ప్రోగ్రామ్ మాత్రమే. వచ్చే సంవత్సరం ప్రభుత్వ అనుమతితో ఎక్కువ నిధులు కేటాయించుకొని ఎక్కువ హెక్టార్లు ఈ సాగు క్రిందకు తీసుకురావాలని చూస్తున్నాము. దీని ద్వారా ఎక్కువ మంది రైతులకు ప్రయోజనం కలిగేలా చర్యలు తీసుకుంటాము. పంటల నష్టాల వల్ల రైతులు పల్లెటూర్లు వదలి పట్టణాలకు వలస వస్తున్నారు. వారిని ఆదుకోవాలని, తిరిగి వారు పల్లెటూర్లకు వెళ్లే విధంగా వ్యవసాయ శాఖను పటిష్టం చేస్తాము. ప్రతి వస్తువును మనం యంత్రాల ద్వారా తయారు చేయవచ్చు. కాని రైతు పండించే పంటను మాత్రం యంత్రాల ద్వారా, పరిశ్రమల ద్వారా తయారు చేయలేము. రైతే పంట పండించాలి అప్పుడే ఈ సమాజానికి శ్రేయస్సు అని, ఆ విధంగా రైతును బ్రతికించాలని చూస్తున్నాము. వేల ఎకరాలకు ఇస్తాము. మొన్న సభలో వీటి గురించి చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. నేను చాలా ప్రోగ్రామ్స్ తయారు చేశాను. మనం రాజకీయాలు ప్రక్కన పెట్టి సభ్యులందరం అన్ని జిల్లాలకు వెళ్లి వారితో చర్చించి ఏ జిల్లాలో ఏమి అవసరం ఉందో, ఎక్కడ ఏ పంటలు వేయాలో సమీక్ష చేసి ఆ పంటలు పండించేలా చర్యలు తీసుకుందాము. అప్పుడే రైతులు అప్పుల నుండి బయట పడతారు.

10.15 ఉ. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల, ప్రయోజనాల వల్ల రైతులు అప్పులు తీసుకునే అవసరం ఉండకూడదనే రోజు రావాలి. నాకు అప్పు అవసరం లేదనే రోజు వచ్చినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లు. ఆ రకమైన చర్యలు తీసుకుందాం. మీరందరూ సహకరించండి. ఇది సాధ్యమయ్యే విషయం. మనసుంటే మార్గముంటుంది. చాలా విషయాలు చెప్పాలి కాని సమయం తక్కువగా ఉంది. నేను జిల్లాల వారీగా మాట్లాడతాను, గౌరవ శాసనసభ్యులందరూ కూర్చొని మాట్లాడుకుందాము. పట్టణాలకు వలస వచ్చిన రైతాంగాం, ఆత్మగౌరవంతో తిరిగి గ్రామాలకు వెళ్లి వ్యవసాయం చేసుకునే రోజు వచ్చే విధంగా మనం కృషి చేద్దామని తెలియజేస్తున్నాను.

శ్రీ వి. సతీష్ కుమార్ : అధ్యక్షా, మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టను ప్రభుత్వం చేపట్టింది. ఈ ప్రాజెక్టు ద్వారా మెట్ట ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాలని, వారికి అండదండలుగా ఉంటామని మంత్రి గారు డీటెయిల్డ్‌గా చెప్పారు. నాదొక చిన్న విన్నపం. ఇంతవరకూ 15 లక్షల ఎకరాలకు కేవలం 4.79 లక్షల ఎకరాలు మాత్రమే సాగయ్యింది. ఇంకా దాదాపు 9 లక్షల పైచిలుకు ఎకరాలు సాగవ్వవలసిన అవసరం ఉంది. ఇది మెట్టప్రాంత రైతులకు శ్రేయస్కరంగా ఉంటుంది. మైక్రో ఇరిగేషన్ వల్ల పవర్ మనకు సేవ్ అవుతుంది, ఈల్డింగ్ కూడా పెరుగుతుందని మంత్రి గారు చెప్పారు. ఏ పంటలు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పండుతాయి అనే విషయమై స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఇ. రవీందర్ రెడ్డి : మంత్రి గారు చెప్పిన సమాధానం వల్ల రైతులకు సంతోషం కలుగుతోంది. గత ప్రభుత్వాలు పది సంవత్సరాలలో రెండు వేల కోట్ల రూపాయలు ఇచ్చారు. ఈ అయిదు నెలల బడ్జెట్‌లోనే రూ. 450 కోట్లు కేటాయించడం జరిగిందని మంత్రి గారు చెప్పారు. వచ్చే సంవత్సరం ఇంకా పెంచుతామని చెప్పారు. పది సంవత్సరాల సీలింగ్‌ని ఎత్తివేశామని చెప్పారు. చాలా సంతోషం.

ఎలుకలు బెడద ఉన్నందున, డ్రిప్ పాడైపోతే రిపేర్ చేసే అవకాశముందా అని మంత్రి గారిని అడుగుతున్నాను. మన రాష్ట్రంలో ఎకరం భూమిలో డ్రిప్ ద్వారా 30-35 టన్నులు చెరుకును ఉత్పత్తి చేస్తున్నారు. మహారాష్ట్రలోని బారామతి తదితర ప్రాంతాలలో 120 టన్నుల చెరుకుని ఉత్పత్తి చేస్తున్నారు. అలాంటి ప్రణాళికలు రాష్ట్రంలో తీసుకొస్తే రైతులకు మేలు జరుగుతుంది. అదే విధంగా డ్రిప్ ద్వారా మొక్కజొన్న పంటకు సంబంధించి 50 క్వింటాళ్లు, సోయ పంటకు సంబంధించి 16-20 క్వింటాళ్లను పండిస్తున్నారు. కాబట్టి ఇలాంటి విషయాలపై రైతులకు అవగాహన కల్పిస్తే వారికి లాభం కలుగుతుంది. ఫామ్ మెకనైజేషన్ ద్వారా రైతులకు ఏమిస్తున్నారో చెప్పవలసిన అవసరం ఉంది. ఎస్సీ, ఎస్టీలకు 33 వేల ఎకరాలు, స్మాల్ ఫార్మర్స్‌కి 88 వేల ఎకరాలు డ్రిప్ ద్వారా సాగు చేసుకోడానికి అవకాశం కల్పిస్తున్నారు. ఇతర రైతులు చాలా మంది ఉన్నారు. అథర్ ఫార్మర్స్‌కి 9 వేల ఎకరాలకే అవకాశం కల్పించారు. అది చాలా తక్కువ కాబట్టి ఆ సంఖ్యను పెంచే అవకాశం ఉందా అని అడుగుతున్నాను. పెంచినట్లయితే ప్రొడక్టివిటీ పెరుగుతుంది, వారికి లాభం కలుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ గువ్వల బాలరాజు : అధ్యక్షా, గత ప్రభుత్వాలు రెండు సంవత్సరాల నుండి స్ప్రింక్లర్స్ ఇవ్వడం మానేశారు. ఈ ప్రభుత్వం ఆ స్కీమ్‌ను పునరుద్ధరిస్తుందా? ఎస్సీ, ఎస్టీలకు వంద శాతం సబ్సిడీ ఇస్తామని ప్రభుత్వం చెబుతుంది. స్ప్రింక్లర్స్ ఇచ్చినప్పటికీ చాలా కాలం వాటిని వినియోగించడం వల్ల రిపేర్స్ వచ్చే అవకాశం ఉంది. ఎస్సీ, ఎస్టీలు రిపేర్స్ చేయించుకోలేని పరిస్థితి ఉంటుంది. మా నియోజకవర్గంలో వలసలు ఎక్కువగా ఉన్నాయి. డ్రిప్ ఇరిగేషన్ పై మాకే పూర్తి స్థాయి అవగాహన లేదు. ఆ విషయమై ప్రభుత్వం అవగాహన సదస్సులు పెట్టే ఆలోచన ఏమైనా ఉందా అని అడుగుతున్నాను. ఎస్సీ, ఎస్టీ రైతాంగాన్ని ఆదుకోవడం కోసం, అవసరమైన చోట స్ప్రింక్లర్స్‌ను ఎక్కువ ఇచ్చే విధంగా చొరవ తీసుకోవాలని కోరుతున్నాను. వ్యవసాయంపై ఈ ప్రభుత్వం ఎక్కువ దృష్టి సారిస్తుంది కాబట్టి ఎక్కువ స్ప్రింక్లర్లు ఇచ్చే విధంగా చొరవ తీసుకోవాలని, అవి ఎప్పటి నుండి అందిస్తారో తెలియజేయాలని మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి : అధ్యక్షా, గౌరవసభ్యులు సతీష్‌గారు ఈ స్కీమ్‌ని సమర్థిస్తూ స్పెషల్ బోర్డ్ గురించి అడిగారు. ఈ విషయమై రైతులలో చాలా మందికి అవగాహన లేదు. రైతులకు అవగాహన కల్పించే విధంగా డిపార్ట్‌మెంట్‌ను స్ట్రెంగ్తెన్ చేసి, అవసరమైన చోట ఈ అవగాహన సదుస్సులు పెట్టి దీనిని ప్రమోట్ చేయడానికి ప్రభుత్వం తప్పనిసరిగా కృషి చేస్తుంది. రవీందర్ రెడ్డి గారు రిపేర్స్ గురించి అడిగారు. డ్రిప్‌కి అయిదు సంవత్సరాల గ్యారెంటీ ఉంటుంది. రిపేర్స్ వస్తే కంపెనీ వారే చేస్తారు. చెరుకు ఉత్పత్తి గురించి కూడా అడిగారు. మహారాష్ట్రలో ఏ విధంగా ఉందో తెలుసుకోడానికి అవసరమైతే శాసనసభ్యులు, రైతులు ఆ ప్రాంతానికి వెళ్లి అక్కడ ఏ విధమైన పద్ధతులను పాటిస్తున్నారో తెలుసుకొని వస్తే, సదరు పద్ధతిని ఇక్కడ కూడా మనం అవలంభించవచ్చు. బాలరాజు గారు స్ప్రింక్లర్స్‌ను ప్రోత్సహించాలని అన్నారు. అందులో ఎటువంటి అనుమానం లేదు. అవగాహన సదుస్సులకు సంబంధించి పెద్దఎత్తున ప్రచారం చేయవలసిన అవసరం ఉంది. జిల్లాల వారీగా శాసనసభ్యులతో కూర్చొని మాట్లాడదాము. అన్ని విషయాలు మాట్లాడి రైతులకు ప్రయోజనం కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. సభ్యులు చెప్పిన మంచి సలహాలను స్వీకరించి ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

ఖమ్మం జిల్లాలోని నిర్వాసితులకు పునరావాసం

Q.No.42 (443)

Sri T. Venkateswarlu (Aswaraopeta), Sri P. Venkateswarlu (Pinapaka) -Will the Deputy Chief Minister (Revenue) be pleased to state:

a) Whether people belonging to (7) Mandals of Khammam District which were merged with Seemandhra will be rehabilitated in the State of Telangana; and

b) If so, the measures taken in this regard?

Minister for Revenue (Deputy Chief Minister) (Sri Mahamooda Ali):

a) No.

b) Does not arise.

శ్రీ తాటి వెంకటేశ్వర్లు : అధ్యక్షా, ఈ ప్రశ్న ఈ సభలో రావడం చాలా సంతోషకరం. ఆ ఏడు మండలాల ప్రజలకు న్యాయం చెయ్యాలి. ఖమ్మం జిల్లాలో గిరిజనులు ఎక్కువ మంది ఉన్నారు. మన్యం అంటే భద్రాచలం, పాపికొండలు అధ్యక్షా. నా బాధను అర్థం చేసుకోండి. ఈ విషయమై గత శాసనసభలో కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఈ ఏడు మండలాలు ఖమ్మం జిల్లాలో ఉన్నాయి. ఆ ఏడు మండలాల ప్రజలకు ఎటువంటి నష్టం లేకుండా, అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి వారికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఎన్నో ధర్నాలు జరిగాయి. టీఆర్ఎస్ పార్టీకి చెందిన పార్లమెంట్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీకి చెందిన పార్లమెంట్ సభ్యులు కూడా ఈ విషయమై హామీ ఇచ్చారు. ఆ ఏడు మండలాల ప్రజలకు, ఉద్యోగస్తులకు ఎటువంటి

నష్టం జరగకుండా న్యాయం చేస్తామని చెప్పారు. మా వేలేరుపాడు మండలం ఆంధ్రా ప్రాంతంలో కలిసింది. ఆ ప్రాంతానికి చెందిన నేను తెలంగాణ శాసనసభ్యుడిగా ఇక్కడికి వచ్చాను. కేంద్రప్రభుత్వం ఏ ఉద్దేశ్యంతో ఆ ప్రాంతాన్ని ఆంధ్రాలో కలిపారో తెలియదు. మంత్రి గారు, ఉద్యోగులను తెలంగాణలోనే ఉంచుతామని జవాబు చెబుతారేమోనని అనుకున్నాను.

10.30 ఉ. నేను ఉపన్యాసం చెప్పడం లేదు. అక్కడి ప్రజలు పడుతున్న బాధను, నా బాధను చెబుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారు వారికి కరెంటు ఇస్తున్నామని చెప్పారు. వారు మన బిడ్డలే. వారు మనకు ఓట్లు వేశారు. కాబట్టి ప్రభుత్వం, ప్రతిపక్షసభ్యులందరూ కలిసి ఏకగ్రీవ తీర్మానం చేసి ఆ ఏడు మండలాల ప్రజలకు తెలంగాణ రాష్ట్రంలోనే పునరావాసం కల్పించడానికి ప్రయత్నం చేయాలి. అక్కడ పనిచేస్తున్న ఉద్యోగులకు భరోసా ఇవ్వండి. ప్రస్తుతం సభలో అన్ని పక్షాల సభ్యులున్నారు కాబట్టి ఆ ఏడు మండలాలలోని ప్రజలకు సభ నుంచి భరోసా, హామీ ఇచ్చినట్లయితే మేం మా నియోజకవర్గంలోని మండలాలలో పర్యటించడానికి అవకాశం ఉంటుంది. లేనిచో ఇపుడు ముఖం చాటేసుకొని నియోజకవర్గంలో తిరగాల్సిన పరిస్థితి వచ్చింది.

(బెల్)

అధ్యక్షా, ఒక విషయం చెప్పి నా ప్రసంగం ముగిస్తాను. నా నియోజకవర్గంలోని గ్రామాలలో ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన పార్లమెంటు సభ్యులు మీటింగ్ పెడితే ....(మైక్ కట్ చేయబడింది).

శ్రీ పాయం వెంకటేశ్వర్లుః అధ్యక్షా, ఖమ్మం జిల్లాలో పోలవరం ప్రాజెక్టులో ముంపుకు గురయ్యే ఏడు మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో కలిపారు. ఆ మండలాలను ఆంధ్రప్రదేశ్‌కు కలిపిన తరవాత ఖమ్మం జిల్లాలో జిల్లా పరిషత్ ఎన్నికలు జరిగాయి. కానీ మా నియోజకవర్గంలోని బూర్గంపాడు ఎంపీపీ ఎన్నికకు కానీ, జడ్పీటీసీ ఎన్నికకు అర్హత లేకుండా పోయింది. మొత్తం 46 మండలాలలో ఏడు మండలాలు ఆంధ్రప్రదేశ్‌కు బదలాయించినపుడు ఎన్నికలు జరిగిన తరవాత బూర్గంపాడు నియోజకవర్గంలో 18 మంది ఎంపీటీసీలు ఉంటే ఇద్దరు ఎంపీటీసీలు ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లగా, 16 మంది బూర్గంపాడు మండల పరిధిలోనే తెలంగాణలో ఉన్నారు. అలాగే జడ్పీటీసీలలో కూడా మేజర్ పార్ట్ ఇక్కడే ఉన్నారు. నాలుగు ఎంపీటీసీలు ఆంధ్రకు వెళితే తొమ్మిది ఎంపీటీసీలు ఇక్కడ ఉన్నారు. నాలుగు గ్రామాలు ఆంధ్రప్రదేశ్‌కు పోగా తొమ్మిది గ్రామాలు తెలంగాణలో ఉన్నాయి. మిగిలిన ప్రాంతంలో కూడా మండల పరిషత్ చైర్మన్ ఎన్నిక జరగలేదు. బూర్గంపాడు నుంచి ఎన్నికైన జడ్పీటీసీ సభ్యునికి జిల్లా పరిషత్ చైర్మన్‌గా పోటీచేసే అర్హత లేకుండా చేశారు. బూర్గుంపాడు మండలానికి ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు ఎందుకు అవకాశం కల్పించలేదు? ఈ విషయంలో ప్రభుత్వం స్పష్టమైన సమాధానం చెప్పాలి. బూర్గంపాడు మండలం నుంచి ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు సరైన ప్రాతినిధ్యం కల్పించకపోవడం, బూర్గుంపాడు నుంచి ఎన్నికైన జడ్పీటీసీసి జిల్లా పరిషత్ చైర్మన్‌గా పోటీచేసే అవకాశం కల్పించాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ (ఖమ్మం)ః అధ్యక్షా, పోలవరం ముంపు గ్రామాల పేరుతో ఖమ్మం జిల్లా నుంచి వేరుచేసిన ఏడు మండలాల ప్రజానీకం త్రిశంకు స్వర్గంలో ఉన్నారు. అక్కడి ప్రజలలో ఎక్కువ శాతం ఆదివాసీలు, కోయలు, కొండరెడ్లు. వారందరూ తెలంగాణ బిడ్డలు. తొలి తెలంగాణ సమావేశంలో మనం ఒక తీర్మానం చేసుకొన్న సందర్భంలో ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ అఖిలపక్ష సభ్యులను కేంద్ర ప్రభుత్వం వద్దకు తీసుకెళ్లి ఏడు మండలాలను తెలంగాణలోనే కొనసాగించేలా చేస్తామని చెప్పారు. కానీ తర్వాత ఈ సమస్యపైన గానీ, మరే ఇతర సమస్యపైన గానీ అఖిలపక్షాన్ని కేంద్రం వద్దకు తీసుకెళ్లిన ఉదంతం లేదు. కొంతమంది పాత్రికేయులు ముఖ్యమంత్రి వద్ద ఆంధ్రప్రదేశ్‌లో కలిపిన ఏడు మండలాలకు చెందిన ప్రజల సంగతేమిటని అడిగితే, ఆ ఏడు మండలాల సంగతి ముగిసిన అధ్యాయమని చెప్పారు. ఆ విధంగా ఈ ప్రభుత్వం చేతులు దులుపుకుంది. తెలంగాణ సాధించామని మీరు మీ క్రెడిట్‌గా చెప్పుకుంటున్నారు కానీ ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాలను తెలంగాణలోనే కొనసాగించడంలో ఈ ప్రభుత్వం ఎందుకు విఫలమయిందనే విషయం ఆలోచించాలి. ఇక్కడ ఇంకొక ముఖ్యమైన విషయం ప్రస్తావించాలి. భద్రాచలంలోని నాలుగు పంచాయతీలు తెలంగాణ భూభాగంలో ఉన్నా కూడా..................(మైక్ కట్ చేయబడింది).

మిస్టర్ స్పీకర్ః జలగం వెంకట్రావు గారూ, మాట్లాడండి.

శ్రీ తాటి వెంకటేశ్వర్లుః (మైక్ లేకుండా) అధ్యక్షా, నన్ను పూర్తి చేయనివ్వండి.

మిస్టర్ స్పీకర్ః ఇది ప్రశ్నోత్తరాల సమయం. ఉపన్యాసం ఇవ్వడానికి కాదు. ఒక్క నిమిషంలో పూర్తి చేయండి.

శ్రీ తాటి వెంకటేశ్వర్లుః అధ్యక్షా, నన్ను పూర్తి చేయనివ్వండి. ఆ ప్రాంతంలోని ప్రజలు ముఖ్యంగా గిరిజనులు తీవ్ర ఇబ్బందులలో

ఉన్నారు. వారు తెలంగాణ బిడ్డలు కాబట్టి వారికి ప్రత్యామ్నాయం చూపించాల్సిన బాధ్యత తెలంగాణ ప్రభుత్వంపైన ఉన్నది. వారి ప్రమేయం లేకుండా, వారికి సమ్మతి లేకుండా వారు ఆంధ్రప్రదేశ్‌లో బలవంతంగా కలపబడ్డారు కాబట్టివారి సంక్షేమం చూడాల్సిన బాధ్యత మన మీద ఉంది. ఆ ఏడు మండలాలకు కూడా మేమే కరెంటు కొంటున్నామని చెప్పారు. ఆర్ అండ్ ఆర్ కింద ఈ మండలాలలో లక్షా పదిహేను వేలు మాత్రమే ఇస్తున్నారు.

MR.SPEAKER: Please take your seat. Venkat Rao garu.

శ్రీ జలగం వెంకట్రావు(కొత్తగూడెం): అధ్యక్షా, ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో కలిపారు. ఆ మండలాలు ఖమ్మం జిల్లాలో అంతర్భాగం. ఎన్నికల తరవాత వచ్చిన బిజెపి సారథ్యంలోని గానీ, కాంగ్రెస్ పార్టీ గానీ దొడ్డిదోవన ఆర్డినెన్స్ తెచ్చి ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో కలపడం జరిగింది. వరదలొస్తే ఎవరు కాపాడతారని అపుడు కూడా మాట్లాడాము. ఇటీవల గోదావరికి వరద వచ్చినపుడు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి అన్ని ప్రాంతాల గురించి మాట్లాడారు కానీ భద్రాచలం గురించి మాట్లాడడం మరిచిపోయారు. భద్రాచలానికి దగ్గరలోని గ్రామాలకు వరదలు వచ్చినపుడు తెలంగాణ రాష్ట్రప్రభుత్వం స్పందించి వారిని కాపాడడం జరిగింది. ఆ మండలాల ప్రజలకు ఆ రాష్ట్ర ప్రభుత్వం కాపాడుకోలేదు. వారు మన బిడ్డలు కాబట్టి వారిని అలా వదిలివేయడం సమంజసమా? వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ కాపాడాల్సిన బాధ్యత మన శాసనసభ్యుల మీద, రాష్ట్ర ప్రభుత్వం మీద ఉంది. ఆ ప్రాంతంలో చేయాలన్సిన అభివృద్ధి గానీ, వారు పడుతున్న ఇబ్బందులు మనకు అర్థమవుతాయి కానీ అటువైపు వారికి అర్థం కావు. గోదావరి నదికి ఆవలివైపు ప్రాంతాన్ని కాకినాడకు అటాచ్ చేశారు. అక్కడికి వెళ్లాలంటే 300 కి.మీ. దూరం ఉంది. మరోవైపున్న ముంపు మండలాలను 250 కి.మీ. దూరంలోని ఏలూరుకు అటాచ్ చేశారు. ఆయా మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో కలిపినా వారు తెలంగాణ బిడ్డలే కాబట్టి వారి సంక్షేమాన్ని మనమే చూడాలి. ప్రస్తుత సభలో ఉప ముఖ్యమంత్రిగారున్నారు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో ఎటువంటి చర్యలు చేపట్టబోతుందో తెలియజేయాలి. వారు మన బిడ్డలే కాబట్టివారి సంక్షేమం విషయంలో ప్రభుత్వం నుంచి హామీ ఇవ్వాలని ఉప ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం): అధ్యక్షా, భద్రాచలం డివిజన్‌లో నాలుగు మండలాలలోని 375 గ్రామాలు, 62 గ్రామ పంచాయతీలు ఆంధ్రప్రదేశ్‌లో కలిపారు. అందువలన నా నియోజకవర్గంలోని నాలుగు మండలాలలోని ప్రజలు తీవ్ర భయాందోళనలో ఉన్నారు. వారికి పునరావాసం తెలంగాణలోనే కల్పించాలని అక్కడ ప్రజల ఆకాంక్ష. నియోజకవర్గ కేంద్రమైన భద్రాచలం పట్టణానికి ఆనుకుని ఉన్న కుట్టాయగూడెం తదితరనాలుగు గ్రామాలను కూడా ఆంధ్రప్రదేశ్‌లో కలిపారు. తెలంగాణలోని భద్రాచలం పట్టణానికి రావాలంటే ఆంధ్రప్రదేశ్‌లోకి 15 కి.మీ. ప్రయాణించి రావాల్సిన ఇబ్బందికర పరిస్థితి ఉంది కాబట్టి పునరావాసమైనా, సహాయ కార్యక్రమాలైనా మన ప్రభుత్వమే చూడాలి. కుట్రపూరితంగా, మోసపూరితంగా ఆనాడు, ప్రస్తుతం కేంద్రంలో ఉన్న ప్రభుత్వాలు మోసం చేశాయి కాబట్టి మన రాష్ట్ర ప్రభుత్వమే వారి సంక్షేమాన్ని చూడాలని కోరుతున్నాను. ఆ ప్రాంతంలోని ప్రజలే కాకుండా పాఠశాలల ఉపాధ్యాయులు, మండలాలలో పనిచేస్తున్న ఉద్యోగులు చాలా ఆందోళనగా ఉన్నారు. అక్కడ ప్రజలకు అవసరమైన సహాయ కార్యక్రమాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే చేపట్టాలని కోరుతున్నాను. అలాగే భద్రాచలం నియోజకవర్గంలోని పట్టణ పరిధిలో పన్నెండు మంది ఎంపీటీసీలు, మిగిలిన నియోజకవర్గంలోని రూరల్‌లో 13 మంది ఎంపీటీసీలు, ఒక జడ్పీటీసీ గెలిచారు. వారు ప్రస్తుతం తెలంగాణలో లేరు, ఆంధ్రప్రదేశ్‌లో కూడా లేరు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపీ, కేంద్రంలో ఆ పార్టీకి మద్దతిస్తున్న తెలుగుదేశం పార్టీ కుట్ర పన్ని కొండరెడ్లు, కోయలు తదితర ఆదివాసీ ప్రాంతాన్ని ఆంధ్రప్రదేశ్‌లో కలిపారు. ఆదివాసీ ప్రజానీకం ఇటీవల సంభవించిన వరదుల వలన భారీగా నష్టపోయారు. ....(మైక్ కట్ చేయబడింది).

جناب محمد محمود علی(Sri Md.Mahmood Ali): صاحب! ہم کو بھی بہت افسوس ہے۔ ضلع کھمم کے سات منڈلس کو سیما آندھرا میں merge کرنے کے ہم بھی مخالف ہیں۔ یہ کام کانگریس کے دور میں شروع کیا گیا اور بی جے پی نے پارلیمنٹ میں بل کو پاس کیا، جس کے خلاف ٹی آر ایس پارٹی نے بند منایا۔ ہم ان عوام کے ساتھ ہیں، ہماری عوام کے ساتھ ہیں۔ ان لوگوں کو جو بھی تکلیف ہو رہی ہے، ہم اس کو دور کرنے کی پوری کوشش کریں گے۔ پارلیمنٹ میں جو بل پاس کیا گیا، ہم دیکھیں گے کہ ہم اس پر کیا کر سکتے ہیں۔ یقیناً ٹی آر ایس پارٹی شروع ہی سے اس کی مخالف رہی کہ ان منڈلس کو سیما آندھرا میں نہیں ملانا چاہئے۔ ٹی آر ایس پارٹی نے کئی بار احتجاج کیا، اور پارلیمنٹ میں بھی اس کے خلاف احتجاج کیا۔ ہماری عوام کے لئے ہم سے جو بھی ہو سکتا ہے، ہم کریں گے۔

(అంతరాయం)

శ్రీ ఈటెల రాజేందర్(ఆర్థిక శాఖ మంత్రి): అధ్యక్షా, ఇప్పటికే మన ప్రభుత్వం తీర్మానం చేసింది. భౌగోళికంగా చూసినా ....

(అంతరాయం)

J-27-2

మా సభ్యులంతా ఆవేదనతో, బాధతో వారి అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఆనాడు మేం పట్టుబట్టినాం. మేం ఎంత ప్రయత్నించినా ఏనుగు వెళ్లి తోక చిక్కిందనే పద్ధతిలో ఆనాడు జరిగింది.

10.45 ఉ. ఈ శాసనసభలో మీ అభిప్రయాల ప్రకారం తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే, తీర్మానం చేసి పంపించింది. ఇప్పటికైనా పునరాలోచన చేయాలని, ఆంధ్ర సర్కారుకు మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం కూడా మరొకసారి ఆలోచించాలి. ఎందుకంటె, వారు 7 మండలాలను కలిపారు. రంపచోడవరం పోవాలంటె, 100 కి.మి. తిరిగి పోయే పరిస్థితి వుంది. మానవీయ కోణంలో చూడాలి. ఇప్పటికీ తెలంగాణా ప్రభుత్వం వారికి కరెంటు సరఫరా చేస్తున్నది. బియ్యం సరఫరా చేస్తున్నది. జీతాలు ఇస్తున్నది. ఎంప్లాయిస్ కూడా తీవ్రమైన ఆందోళన చెందుతున్నారు. ప్రాజెక్టులు కట్టే సందర్భంలో, మూడు,నాలుగు రాష్ట్రాలలో, కట్టే ప్రాజెక్టులలో భూమి కోల్పోయె పరిస్థితి వుంది. దేశంలో ప్రాజెక్టులు కట్టాలనే సందర్భంలో పంచుకున్న సందర్భం వుంది. భారతదేశంలో పోలవరం ప్రాజెక్టు కింద తెలంగాణా ప్రాంతంలో మునిగి పోయే భూమికి కాంపెన్‌సేషన్ ఇవ్వాలి. దాని పేరిట కొన్ని మండలాలు కలపడం అత్యంత దుర్మార్గమైనదని ముఖ్యమంత్రిగారున్నారు. అసలు, వారు , 365 రోజులు అంతా జల విద్యుత్తు, 730 మె.వా. పవర్ పై కన్ను పడింది. కుట్రలో భాగంగా చేయడం జరిగింది. ఖచ్చితంగా తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. అవసరం అయితే తీర్మానం చేసి, కేంద్ర ప్రభుత్వానికి అఖిల పక్షాన్ని మరొకసారి MLA పంపడం జరుగుతుంది. దేశ ప్రధాన మంత్రిగారికి ఒక దరఖాస్తు ఇచ్చి మళ్లీ చెపుదామని అనుకుంటున్నాను.

MR.SPEAKER: Question No. 43(475) is postponed. Now Question No.44 (281).

కొత్త రేషన్ కార్డులు

ప్రశ్న నెం.44(281)

సర్వశ్రీ డా.కె.లక్ష్మణ్ (ముషీరాబాద్), చింతల రామచంద్రారెడ్డి (ఖైరతాబాద్) – గౌరవనీయులైన ఆర్థిక, ప్రణాళిక, పౌర సరఫరాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

అ) రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులను జారీచేయడానికి తీసుకుంటున్న చర్యలేమిటి;

ఆ) అర్హులైన ప్రజలందరికి తెల్లరేషన్ కార్డులను జారీచేయాలనే ప్రతిపాదన ఏదైనా వుందా;

ఇ) అయితే, ఎప్పటిలోగా వాటిని జారీ చేయడమువుతుంది?

పౌర సరఫరాల శాఖ మంత్రి (శ్రీ ఈటల రాజేందర్):

అ మరియు

ఆ) ఏఏవై ని చేర్చడం, ఇతర ప్రాధాన్యత గల కుటుంబాలను చేర్చడం, తొలగించడానికి సంబంధించిన మార్గదర్శక సూత్రాలను దృష్టిలో ఉంచుకుంటూ, వరుసగా ఏఏవై కుటుంబాలు, ఇతర ప్రాధాన్యత గల కుటుంబాలు రెండింటికి కొత్త రేషన్ కార్డులను జారీ చేయడానికి తెలంగాణ రాష్ట్రంలో దరఖాస్తులను ప్రభుత్వం స్వీకరిస్తున్నది.

ఇ) దరఖాస్తుల పరిశీన ప్రక్రియ చురుకుగా జరుగుతున్నది. ఈ పని పూర్తి అయిన వెంటనే, కార్డులను జారీ చేయడమువుతుంది.

శ్రీ సిహెచ్ రామచంద్రారెడ్డి:- అధ్యక్షా, ఇప్పటివరకు మన తెలంగాణ రాష్ట్రంలో వున్న కుటుంబాలు 84 లక్షలు అని ఇంతకు ముందు చెప్పారు. తరువాత, మొన్నటి రోజున సమగ్ర సర్వే జరిగిన దాంట్లో దాదాపు కోటి కుటుంబాలు వున్నాయని ఆర్థికశాఖా మంత్రిగారు చెప్పారు. అంతకు ముందు రేషన్ కార్డుల విషయంలో చూస్తే, ఒక కోటి 7 లక్షల 474 వున్నారని అంకెలు చూపిస్తున్నాయి. White ration cards 91 లక్షల 94 వేల, 890 అని , అన్నపూర్ణ, అంత్యోదయ కలుపుకుని, వున్నాయని ఈ రికార్డు చూపిస్తున్నది. 15 లక్షల 989 పింకు కార్డులు వున్నాయన్నారు. రేషన్ కార్డుల విషయంలో మంత్రిగారు చెప్పినట్లు, విధివిధానాలు మార్పు చేశాము, కాలెక్టర్లకు పంపించాము అని చెప్పారు. రేషన్ షాపుల దగ్గర అప్లికేషన్ ఫామ్ మీరు పెట్టుకుని, వ్రాసుకుని ఇవ్వండని ఎందుకు సూచనలు జారీ చేశారు? ఇది సరైన పద్ధతా? రేషన్ షాపులో వున్న ప్రైవేటు వ్యక్తుల దగ్గర మీరు వెళ్లండి అన్నారు. వారికి సంబంధించిన మధ్యవర్తులు, దళారులు వుంటారు. అక్కడ కూర్చున్న వారికి తెల్లకాగితం మీద వ్రాసి ఇవ్వమన్నారు. ఆధార్ కార్డు లేకున్నా ఏదైనా మిగతా ఐడి ప్రూఫ్ పెట్టి మీరు ఇవ్వండని చెప్పారు. వీటిని రేషన్‌షాపుల వారు మార్పులు చేయరని నమ్మకం ఏమిటి? గౌరవ ముఖ్యమంత్రిగారు 13 జూన్‌న మాట్లాడుతూ, ఈ రేషన్‌కార్డులు కుటుంబాల విషయంలో చెప్పారు. వారు చెప్పింది సభముందు వుంచాలి. నేను మొదటనే చెప్పాను. ఆల్‌పార్టీ మీటింగు పెట్టాలి? జిల్లాల వారిగా చూస్తే, కుటుంబాల సంఖ్య కంటె, రేషన్ కార్డు సంఖ్య ఎక్కువగా వున్నాయి ఆ వివరాలు టేబుల్‌లో వున్నాయి. ఇవి చెప్పి మిమ్మల్ని విసిగించ దలచుకోలేదు. డిస్ట్రిక్టు, మండలాల వారిగా మొత్తం స్టాటిస్టిక్సు అందిస్తామన్నారు. ఎక్కడా చర్యలు తీసుకోలేదు. స్టడి చేయలేదు. ఎట్లా ముందుకు పోదాము,ఏమి చేయాలని నిర్ణయం

తీసుకోవాలి. 5 మాసాలు ఇప్పటికే అయ్యాయి. హైదరాబాదులో వున్న వారికి జిల్లాలో వున్న వారందరికి పేదవారికి,రేషన్ కార్డులు ఇవ్వాలి. వాటి గురించి వారు రాత్రింబవళ్లు అక్కడికి పోయారు. రెండు ఎకరాల వరి భూమి వుంటె కార్డు పోతుంది, అయిదున్నర ఎకరాలు మెట్ట భూమి వుంటె పోతుందని అంటున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు వున్నట్లయితే, రేషన్ కార్డులు పోతాయని అంటున్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్లు ఉంటే కూడా కార్డులు పోతాయని చెప్పుతున్నారు. వారి భయాన్ని ఏ రకంగా పారదోలుతారు? లేదంటె, ఈ సిస్టంను నమ్ముతారా? రెండింటి మీద వివరాలు ఇవ్వాలి. అఖిల పక్షం ను పిలిచి నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రిగారు ఈ సభలో చెప్పారు. ఒక కోటి 7 లక్షల రేషన్ కార్డులు వున్నాయి. ఇంత వరకు అఖిల పక్షాన్ని పిలువలేదు. నా నియోజకవర్గంలో, రేషన్ షాపులలో రు 100- 200 పేద ప్రజల దగ్గర తీసుకుని సబ్‌మిట్ చేయడం జరిగింది. దాంట్లో అవకతవకలు జరగదని ఏమి నమ్మకం వుంటుంది. రేషన్ షాపులలో వందలకొద్దీ బోగస్ కార్డులు వున్నాయి. మీరు అప్లికేషన్స్ ఇవ్వాలని చెప్పారు, వారు ఆడ్ చేసుకుని ఇవ్వరా? ఖచ్చితంగా చెప్పగలము. మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుచున్నాను.

శ్రీ ఈటల రాజేందర్ :- ముఖ్యమంత్రిగారు ప్రజలకు సంబంధించిన కార్యక్రమాలలో తప్పకుండా అన్ని పార్టీల అభిప్రాయలు తీసుకోవాలనే బ్రాడ్ ప్రాస్పెక్టీవ్‌తో వున్న విషయం తెలుసు. దాంట్లో భాగంగా గౌరవ ముఖ్యమంత్రిగారు డీప్‌గా స్టడీ చేయాలని మంత్రివర్గ ఉపసంఘాన్ని వేయడం జరిగింది. 5 మీటింగులు పెట్టిన తరువాత ఆరవ సారిగా, మంత్రివర్గ ఉపసంఘం ఒక డీటేల్డు రిపోర్టు సబ్‌మిట్ చేస్తున్నది. ఎంతో ఉదాత్తంగా చేసిన దానిని as it is గా ఆమోదించడం జరుగుతుంది. ఆరోజు నేను ప్రెస్ మీటులో పూర్తి వివరాలు 45 నిమిషాల పాటు అంతా వివరించడం జరిగింది. ఇప్పటివరకు ఈ రాష్ట్రంలో 80.13 లక్షల కార్డులు వున్నాయి. Pink కార్డులు 14.18 లక్షలు వున్నాయి. 7.52 లక్షలు వేరే కార్డులు వున్నాయి. ముఖ్యమంత్రిగారు ఈ సభలో డుప్లికేషన్ అనేది వుంది, చాలా మంది అనర్హులు వున్నారని, ఒక కుటుంబంలో రెండు వున్నాయని అన్నారు. అది వాస్తవము. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రభుత్వం పేదలకోసం వుంది తప్ప, వున్నవారికోసం లేదని ప్రభుత్వం న్యాయం కోసం వుంది తప్ప బ్రోకర్లకు లేదని, ఇలాంటి కార్యక్రమాలకు చెక్ పెట్టాలనే ఆలోచనతో కమిషనరుగారు ఒక స్పెషల్ డ్రైవ్ పెట్టారు. కార్డు చాలా మంది దగ్గర వున్నాయి. షాపుల దగ్గర, డీలర్ దగ్గర ఏవైతే కార్డులు వున్నాయో, వాటిని వారందరు డూప్లికేట్ కార్డు సరెండరు చేశారు. మీరు కనుక సరెండర్ చేయకపోతే తీవ్రమైన పరిణామాలుంటాయని చెప్పడం జరిగింది. దాదాపుగా 12 లక్షల కార్డులు వారంతట వారు సరెండరు చేశారు తప్ప మేము ఎక్కడ కూడా స్పెషల్ డ్రైవ్ పెట్టలేదు. పాత కార్డులు కూడా ఆంధ్రప్రదేశ్ పేరుతో వున్నాయి. కొత్త రాష్ట్రం వచ్చిన తరువాత కొత్త రాష్ట్రం పేరుతో ఇవ్వాలి కాబట్టి మేము రెకమండేషన్ చేసిన తరువాత అందుకు అనుగుణంగా గ్రామాలలో విఆర్‌వోగారు మాత్రమే దరఖాస్తులు తీసుకుని, ఎంఆర్‌వో దరఖాస్తులు తీసుకుని, స్టడి చేసి, దానిని పర్యవేక్షించే పరిస్థితిలో దానికి శ్రీకారం చుట్టాము. తెల్ల పేపరు మీద వ్రాస్తే చాలు అని చెప్పాము. అక్కడక్కడ ఆధార్ కార్డు లేకపోయినప్పటికి కూడా మేము కార్డు ఇస్తామని చెప్పాము. ఇప్పటికే కుటుంబానికి కేవలం 4 కిలోలు ఇస్తున్నారు. పాత రేషన్ కార్డులో నాలుగు కిలోలు ఇస్తున్నారు. తెలంగాణ పేరిట కొత్త రేషన్‌కార్డులు వచ్చిన తరువాత 6 కిలోల బియ్యం ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. గతంలో లాగా ఒక రూపాయి బియ్యాన్ని అందించడం జరుగుతుంది. గతంలో ఒక కుటుంబంలో 10-5 మందివున్నా, ఇచ్చే బియ్యం మాగ్జిమం 20 కిలోలు మాత్రమే. ఇవాళ ఒక కుటుంబం వెనకటి లాగా విడిపోకుండా వుంటె, 10 మంది వున్నా, 60 కిలోలు బియ్యాన్ని ప్రభుత్వం ఇవ్వడానికి నిర్ణయం తీసుకుంది. గతంలో ఒక రూపాయి బియ్యం ఒక్కరికి నాలుగు కిలోలు ఇచ్చారు. మాగ్జిమమ్ 20 కిలోలు చొప్పున ఇచ్చారు. అప్పుడు 940 కోట్ల రాష్ట్ర ప్రభుత్వం మీ భారం పడింది. ఇవాళ తెలంగాణ రాష్ట్రం, కొత్త పరిపాలన మేము ఇస్తున్నప్పుడు దాదాపుగా 1939 కోట్లు భారం పడుతుందని అనుకుంటున్నాము. కొత్త కార్డులు ఇస్తాము. పాత లెక్క ప్రకారం ఏమైనా ఎక్కువ అయితే, కావచ్చు. కొత్త కొత్త కుటుంబాలు నమోదు చేస్తారు కాబట్టి, దాదాపుగా 2000 కోట్లు ఖర్చు అయ్యే అవకాశం వుంది. ఈ ప్రభుత్వం కార్డులు తీసివేస్తున్నదనే చర్చ చేస్తూ, అనేక ఆఫీసుల ముందు ధర్నాలు చేశారు . ఒక విషయాన్ని గుర్తు చేస్తున్నాను. భార్యాభర్తల ఆదాయం 6 వేల రూపాయలు లోపు వుంటె, ఇచ్చేవారు. గ్రామీణ పేద వారికి సరిపోలేదు. రు. 10000 జీతం తీసుకునే ఉద్యోగులు, outsourcing వారు, అనేకమంది గ్రామీణ ప్రాంతంలో అంగన్‌వాడి టీచర్లు, టెక్నికల్ ఎసిస్టెంటులు, జూనియర్ ఎసిస్టెంటులు, టీచర్లు అనేక మంది వున్నారు. కాబట్టి, వారికి కూడా ఆదుకోవాలని గ్రామీణ ప్రాంతంలో రు . 60000 ఆదాయం బదులుగా 1 లక్ష 50 వేలుకు పెంచడం జరిగింది.

11.00 ఉ. అధ్యక్షా, పట్టణాలలో రూ. 75వేలుగా ఉన్నటువంటి ఆదాయ పరిమితిని రెండు రెట్ల కంటే ఎక్కువగా పెంచి రూ.2లక్షలుగా చేసిన ఘనత మా ప్రభుత్వానిదని తెలియజేస్తున్నాను. మీరు ధర్నాలు చేశారు, తెలంగాణకు ఓటేస్తే ఏమి వస్తుంది, కేసీఆర్‌కు ఓటు వేస్తే ఏమి వస్తది, తెల్ల రేషన్ కార్డు పోతదని ప్రజలలో విషబీజాలు నాటారు. కానీ, ఈ రోజు మా ప్రభుత్వం అసలు ఏమి చేయాలనుకుంటుందో, ఏం చర్యలు తీసుకుంటున్నామో, మా నిర్ణయాలు ఏ విధంగా చేయాలను కుంటున్నామో చెప్పే లోగానే ఆదారబాదరగా ఆగమై ఏమో అయిపోతుందని ప్రజలను కన్‌ఫ్యూజ్ చేసే ప్రయత్నం చేశారు, భయాందోళనలకు గురిచేసే ప్రయత్నం చేశారు. కానీ, తెలంగాణా ప్రజలకు భరోసా ఇచ్చే ప్రయత్నం చేయలేదు. మా తెలంగాణ ప్రభుత్వం ఎక్కడ కూడ బ్రోకర్‌లకు తావులేకుండా, లంచాలకు తావు లేకుండా, పార్టీల ప్రమేయం లేకుండా తెలంగాణ గడ్డ మీద ఉన్న ప్రతి పేద కుటుంబానికి తెల్ల రేషన్ కార్డుపై బియ్యం ఇవ్వడానికి మా ప్రభుత్వం సిద్ధంగా ఉంది. దీని కోసం ఎన్ని వేల కోట్లు ఖర్చయినా అన్నమో రామచంద్ర అని ఆకలితో అలమటించే తెలంగాణ గడ్డ మీద ఉన్న ప్రతి పేద బిడ్డను ఆదుకునే కర్తవ్యంలో భాగంగా ఈ స్కీమును గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాలతో కొనసాగిస్తామని తమరి ద్వారా సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. రామ చంద్రారెడ్డి: అధ్యక్షా, ఆర్థిక శాఖమాత్యులు ఇంత సేపు ప్రసంగించడం జరిగింది. మేము ఏ ఒక్క రేషన్ కార్డును కూడా తీసివేయమని ఆర్థిక శాఖమాత్యులను చెప్పమనండి.

డా. కె. లక్ష్మణ్: అధ్యక్షా, మంత్రి గారు చాలా సుదీర్ఘంగా వారి కార్యక్రమాన్ని ఇక్కడ ప్రకటించారు. నేను చాలా సూటిగా అడుగుతున్నాను. మంత్రులందరు చాలా క్రిస్ప్‌గా సమాధానం చెప్తే క్వశ్చన్ అవర్ ఒక గంటలో చాలా వరకు పూర్తిచేసుకోవచ్చు. ఇంతకు ముందు వైట్‌రేషన్ కార్డు ఉన్న పేదవాళ్ల అందరికి ఆరోగ్యశ్రీ కార్డు క్రింద ఉచిత వైద్యసేవలు లభించేవి. ఇప్పుడు మీరు ఆరోగ్యశ్రీకార్డుని తెల్లరేషన్ కార్డులతో లింకప్ చేస్తారా లేదా? పేద వాళ్లందరికి ఈ వైట్ కార్డు ద్వారా ఉచిత వైద్య సేవలు అందించే కార్యక్రమం జరుగుతుందా? లేదా? ఎందుకంటే మీరు మొన్న ప్రభుత్వ ఉద్యోగులకు హెల్త్‌కార్డులు ఇచ్చారు. హెల్త్‌కార్డుల ఇచ్చిన తరువాత నవంబర్ 1వ తేది నుండి రియంబర్స్‌మెంట్ లేదని సర్క్యులర్ జారీ చేశారు. జి.ఓ. కూడా జారీ చేశారు. ఇప్పుడు 3.5 లక్షల మంది ఉద్యోగులు వైద్యం కోసం హెల్త్ కార్డులు తీసుకుని హాస్పటల్స్‌కు పోతే ప్రైవేట్ హాస్పటల్స్ వారు ప్రభుత్వంతో మాకు ఎటువంటి ఎమ్ఓయు జరగలేదని, వారు వైద్యం చేయమని వారికి ముఖం మీదనే చెప్పడం జరిగుతోంది. వారికివైద్యం అందకుండా ఇబ్బందికి గురవుతున్నారు.

హెల్త్ కార్డులు జిహెచ్ఎమ్‌సి ఉద్యోగులకు, ఇతర బిసి, ఎస్‌సి, ఎస్‌టి కార్పోరేషన్ ఉద్యోగులకు వర్తించట్లేదు. అందువలన మీరు తెల్లరేషన్ కార్డులకు ఆరోగ్యశ్రీ కార్డులను లింకప్ చేసి పేదవారికి ఉచితవైద్య సేవలు అందిస్తారా? లేదా అనేది మంత్రిగారు స్పష్టంగా చెప్పవలసిన అవసర ఉంది.

రెండో విషయం సమగ్ర సర్వే జరిగిన తరువాత అనర్హులైన 12లక్షల మంది తమ రేషన్ కార్డులను స్వచ్ఛందంగా వెనకకు ఇచ్చేయడం జరిగిందన్నారు. కాబట్టి మీరు మిగతావారందరికి తెలంగాణ ప్రభుత్వం పేరు మీద రేషన్ కార్డులు ఇవ్వొచ్చుకదా? మరల ధరఖాస్తు చేయమని ఎందుకు వారిని ఇబ్బంది పెడుతున్నారు. మీరు ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉన్నట్లయితే మరల వారిని ఎమ్మార్వో ఆఫీస్‌లలో ఎందుకు ధరఖాస్తులు చేయాలని చెప్పడం జరిగింది. కానీ, హైదరాబాదు నగరంలోని ఏ ఒక్క ఎమ్మార్వో ఆఫీసులోనూ ధరఖాస్తులు స్వీకరించ లేదు, వారు మాకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సూచనలు లేవు. మీరు రేషన్ షాపులలో ధరఖాస్తులు చేసుకోవాలని స్పష్టంగా చెప్పారు. ఇది వాస్తవమో కాదో మంత్రి గారు చెప్పవలసిన అవసరం ఉంది. పేద ప్రజానికాన్ని మరల ధరఖాస్తులు చేయాలని వారిని ఇబ్బందులకు గురిచేయడమే కానీ వేరేదిమీ కాదు. అదే విధంగా ఆరోగ్యశ్రీ కార్డులను, కొత్తకార్డులను యధావిధిగా మన ప్రభుత్వం పేరు మీద జారీ చేసే అవకాశమున్న ఎందుకు అమలు చేయలేదని మంత్రిగారిని మీ ద్వారా సూటిగా అడుగుతున్నాను.

శ్రీ ఇ. దయాకర్ (పాలకుర్తి): అధ్యక్షా, ఆర్థికశాఖ మంత్రిగారు రేషన్ కార్డుల, పెన్షన్ గురించి, చాలా విషయాలు చెప్పారు. బడ్జెట్ స్పీచ్ లాగానే వారు మాట్లాడం జరిగింది. పెద్దలు రామచంద్రారెడ్డి గారు చెప్పినట్లుగా బోగస్, డూప్లికేట్‌లు ఉంటే తీసేయండి. దానిలో ఇబ్బందేమీ లేదు. మీరు జి.ఓ.653లో స్పష్టంగా 2.5 ఎకరాల తరి, 5ఎకరాల చెలక ఉంటే తెల్ల రేషన్ కార్డులకు అనర్హులని మరియు శ్లాబ్ ఇల్లు ఉన్న, పేదవారు మంచి బట్టలు వేసుకున్నా,.....

(పేదవాళ్లు మంచి బట్టలు వేసుకుంటే తెల్లరేషన్ కార్డు ఎందుకు తీసేస్తాము. టిఆర్ఎస్ పార్టీ సభ్యులు ఒకరు అన్నారు)

శ్రీ ఇ. దయాకర్ రావు: మంత్రులు ఓపికగా వినండి. సర్వే చేశారు, సమగ్ర సర్వే అన్నారు. మలేషియా నుంచి వచ్చారు, సూరత్

నుంచి వచ్చారు, బొంబాయి నుంచి వచ్చారని మీరే చెప్పారు. మా సర్వే విజయవంతంగా జరిగిందన్నారు. దానికి సంభందించిన రిపోర్టులు ప్రభుత్వం దగ్గర ఉన్నాయన్నారు. అయితే మరల ఎందుకు ధరఖాస్తులు చేయమని చెప్పారు. అధికారులను పంపి 653 జి.ఓ. వచ్చిందని, మీ పేర్లు రాలేదని చెప్పడం జరిగింది. అలా చెప్పడం వలన ఎంతమంది చనిపోయారో మీ దగ్గర లెక్కలు ఉన్నాయా? నేను ఒక్క విషయం చెబుతున్నాను. ప్రతిపక్షాలన్ని కలిసి ధర్నాలు చేశారు, రాస్తారోకోలు చేశారు, అల్లకోలం చేశాయని ఈ రోజు రాజేందర్ గారు చెప్పారు.

(దయాకర్ రావు గారు సభను తప్పుదోవ పట్టిస్తున్నారని, టిఆర్ఎస్ పార్టీ సభ్యులు ఒకరు అన్నారు)

(అంతరాయం)

శ్రీ ఈటల రాజేందర్ః అధ్యక్షా, దయాకర్ రావు గారు ఒక్క విషయం చెబుతున్నాను, పేదవారు కొత్త బట్టలు వేసుకుంటే తెల్లరేషన్ కార్డు తీసివేస్తామా? ఇలాంటి మాటలు మాట్లాడి ప్రజలను రెచ్చగొట్టకండి, మీరు మాట్లాడి దానిని నేను తప్పు పట్టడం లేదు. కానీ, ఇలాంటి అబద్ధపు మాటలు మాట్లాడి పేదలను భయానికి గురిచేస్తున్నారు, గ్రామీణ ప్రాంతాలలో ఇలాంటి మాటల మాట్లాడి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు, అలజడి సృష్టిస్తున్నారు. ఇలాంటి అబద్ధపు ప్రచారాలు జరుగుతున్నాయి, ఇది మంచి పద్ధతి కాదని చెబుతున్నాను. ఇలా అబద్దాలు మాట్లాడకుండా పేద ప్రజలకు భరోసా, ధైర్యం ఇవ్వండి, విశ్వాసం కలిగించాలి, న్యాయం చేయాలి, బ్రోకర్ల వ్యవస్థను పోగొట్టాలి. ప్రతి అర్హుడైన పేద బిడ్డకు బియ్యం ఇస్తాము. ఇందులో ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదు. మా ప్రభుత్వం భరోస్తా ఇస్తుంది. ఖచ్చితంగా అర్హులైన ప్రతి తెలంగాణా బిడ్డకు బియ్యం కార్డు తప్పకుండా ఇస్తాము. ఇందులో ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదు.

ఇప్పటివరకు ఎటువంటి గ్ర్కుటిని చేయలేదు, ఎవరికి ఇస్తామని, ఎవ్వరి రేషన్‌కార్డు తీసేస్తామని కూడా చెప్పలేదు. మంత్రివర్గ ఉప సంఘం ముఖ్యమంత్రిగారికి దీనికి సంబంధించిన వివరాలు సమర్పించారు, ముఖ్యమంత్రిగారు ఆమోదించారు, ఆ విధివిధానాలకు లోబడి తెలంగాణా గడ్డ ఉన్న ప్రతి పేద తెలంగాణా బిడ్డకు బియ్యం కార్డు ఇస్తాము. ఇందులో ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదు. భాధ్యత మాది. తెలంగాణాకు ఓటు వేయడం వలన ఎం లాభం అని ప్రజలతో అంటున్నారు. తెలంగాణాకు ఓటు వేస్తే ఏమొస్తది 6 కిలోల బియ్యం వస్తాయి. తెలంగాణా వస్తే లిమిట్ ఉండదని మా ప్రభుత్వం భరోసా ఇస్తుంది. అర్హులైన ప్రతి తెలంగాణా బిడ్డకు బియ్యం కార్డు తప్పకుండా ఇస్తాము.

అదే విధముగా రెండో విషయం తెల్లరేషన్ కార్డుకి ఆరోగ్య శ్రీ కార్డుకి సంబంధం లేదు. తెల్ల రేషన్ కార్డు కేవలం బియ్యం కోసం మాత్రమే. ఆరోగ్య శ్రీ కార్డుకు ఉండే విదివిధానాలు వేరు. ఫీజు రీయంబర్స్‌మెంటు చెల్లింపులకు ఉండే విధివిధానాలు వేరే. ఖచ్చితముగా ఇంతకు ముందు కన్నా ఎక్కువ మంది పేద విద్యార్థులకు ఫీజు చెల్లించటానికి కానీ, ఎక్కువ మంది పేద ప్రజలకు ఆరోగ్య శ్రీ కార్డు ఇవ్వటానికి మా ప్రభుత్వము సిద్ధముగా ఉంది.

ముఖ్యంగా విద్య, వైద్యాన్ని ఖచ్చితముగా ప్రజలకు అందించాల్సిన కనీస కర్తవ్యాన్ని ప్రభుత్వాలు నేరవేర్చాలని మేము ఈ సభలో వందల సార్లు అడిగాం. ఆ ప్రభుత్వం ఈ రోజు అధికారంలోకి వచ్చింది. మా ప్రభుత్వం వీరితో అడిగించుకునే అవకాశం వీళ్లకు ఇవ్వదు. మా ప్రభుత్వం వీళ్ల చేత విమర్శించుకునే స్థాయికి రాదు. పేద ప్రజలకు ఏం కావాలో, వారికి ఏం సేవ చేయాలో, వారికి ఏం సౌకర్యాలు అందించాలో మా ప్రభుత్వానికి తెలుసు. అర్హులైన ప్రతి పేద విద్యార్థికి ఫీజు చెల్లించే వరకు, ప్రతి పేదవారికి ఆరోగ్యశ్రీ కార్డు అందించేదాక ఈ ప్రభుత్వం నిద్రపోదని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ ఇ. దయాకర్ (మైక్ లేకుండా మేము) ఃఅధ్యక్షా, ప్రొటెస్ట్ చెబుతాం. మాకు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ః దయాకర్ గారు ప్రొటెస్ట్ చెప్పండి.

శ్రీ టి. హరీశ్ రావుః అధ్యక్షా, మీరు విషయం యొక్క ప్రాధాన్యత బట్టి మీరు సమయం 11 గంటలు దాటిన గౌరవసభ్యులకు మాట్లాడే అవకాశం ఇచ్చారు. వారిని ఇంకొక ఫామ్‌లో రండి.

(కొంత మంది తెలుగుదేశం పార్టీ సభ్యులు మాకు మాట్లాడడానికి మైక్ ఇవ్వండంటు నినాదాలు చేయసాగారు)

శ్రీ టి. హరీష్‌రావు (నీటి పారుదల శాఖ మంత్రి)ః మీకు సమాధానం ఇస్తాం. షార్ట్ డిస్కషన్‌లో రండి ఎంతసేపైన మాట్లాడుదాం. మీరు సిగ్నేటరీ కాకపోయిన అంశం ప్రాధాన్యత దృష్ట్యా మీకు అవకాశం ఇచ్చారు. మీరు ప్రొటెస్ట్ చెప్పాలనుకుంటె ప్రొటెస్ట్ చెప్పండి. మీరు అడిగే అన్ని ప్రశ్నలకు మేము సమాధానం చెబుతాం. మీరు మాట్లాడే మాటలు అన్ పార్లమెంటరీగా ఉన్నాయి. మేం మీలాగా చెప్పాలనుకుంటే చాలా చెబుతాము. కానీ, మీ మీద మాకు మర్యాద, గౌరవం ఉంది. మీకు చేతకాక ప్రొటెస్ట్ చెప్పండి. మీరు ఒకటి అడిగితే

J. 27-3

మేము రెండు చెప్పగలం. తెలుగుదేశం పార్టీ సభ్యులను వేరే ఫామ్‌లో రమ్మనండివారికి ఏ విషయం గురించి అయినా సమాధానం ఇవ్వటానికి, ఎన్ని గంటలైనా చర్చించడానికి మేము సిద్ధంగా ఉన్నాము. వీళ్లకు మాట్లాడే అవకాశమే లేదు. ప్రక్క రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్‌లో 9లక్షల కార్డులు ఏరేశారు. మా ముఖ్యమంత్రి గారు గ్రామీణ ప్రాంతాలలో ఆదాయ పరిమితిని రూ. 1,50,000కు, పట్టణ ప్రాంతాలలో రూ. 2,00,000 రూపాయలకు పెంచారు. వీళ్లకు మాట్లాడే హక్కు ఎక్కడిది అధ్యక్షా. 11 గంటలకు క్వశ్చన్ అవర్‌ను పూర్తి చేయాలనుకున్నాము. దయచేసి సహకరించండి. ఈ రోజు ప్రశ్న వేసింది బిజెపి వారు, ప్రొటెస్ట్ చేప్పే అధికారం వాళ్లకు ఉంది. సిగ్నేటరీస్ కాకుండా వేరే వారు సభ సమయాన్ని వృథా చేయడం మంచిది కాదు.

11.15 ఉ. ఇతరులు మధ్యలో మాట్లాడుతూ ఇలా సభా సమయాన్ని వృథా చేయడం కరెక్ట్ కాదు.

శ్రీ ఇ. దయాకర్‌రావుః జి.ఓ. నెం .653 తీసుకువచ్చి ప్రజలను గందరగోళపరిస్థితిలోకినెట్టారు. ఆ జీఓ పెన్షన్‌దారులు చనిపోవడానికి కారణమైంది. తెలుగుదేశం పార్టీ, ప్రతిపక్ష పార్టీలు అన్నీ కలిసి ఎమ్ఆర్ఓ ఆఫీసు ముందు ధర్నా చేస్తే ఆ జీఓను మార్చారు. ఆ జీఓ వల్ల ఎంతమందికి నష్టం జరిగిందంటే వరంగల్ జిల్లాలో ....

(టిడిపి పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

డా. కె. లక్ష్మణ్ః అధ్యక్షా, మంత్రిగారు తెల్ల రేషన్ కార్డ్స్ విషయం గురించి మాట్లాడుతూ పేద ప్రజల పక్షాన మాట్లాడుతున్నామని అన్నారు. పేద ప్రజలందరూ 80 లక్షల మంది రేషన్ కార్డుల కోసం దరఖాస్తు పెట్టుకున్నారు. విచారణ పేరు మీద ఇంకా ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు. పేద ప్రజలను వేదిస్తున్నందుకు నిరసనగా , ఆరోగ్యశ్రీకి వైట్ రేషన్ కార్డు వర్తించదన్నందుకు నిరసనగా బిజెపి పార్టీ తరపున ప్రొటెస్ట్ తెలుపుతూ వాకౌట్ చేస్తున్నాము.

(బిజెపి పార్టీ సభ్యులు సభ నుండి బైటకు వెళ్లారు.)

శ్రీ ఇ. దయాకర్‌రావుః రేషన్ కార్డులన్నీ తీసివేసి భార్యాభర్తలలో ఒక్కరికే పెన్షన్ అవకాశం కల్పించారు. వరంగల్ జిల్లాలో 31వేల మందికి, హైదరాబాద్ జిల్లాలో 50 వేల మందికి పెన్షన్ను తీసి వేశారు. పైన తెలిపిన వాటికి నిరసనగా తెలుగుదేశం పార్టీ తరపున ప్రొటెస్ట్ తెలుపుతూ వాకౌట్ చేస్తున్నాము.

(టిడిపి పార్టీ సభ్యులు సభ నుండి బైటకు వెళ్లారు.)

శ్రీ టి. జీవన్ రెడ్డి (జగిత్యాల)ః ఇది చాలా ముఖ్యమైన అంశం . గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే తెల్ల రేషన్ కార్డును ప్రాతిపదికగా నిర్ణయించుకోవడం జరిగింది. గతంలో ఉన్న ఆదాయ పరిమితిని గ్రామీణ ప్రాంతాలలో రూ.60 వేలు ఉన్న దానిని ఈ ప్రభుత్వం రూ.1.5 లక్షలకు, పట్టణ ప్రాంతాలలో రూ.70 వేలు ఉన్న దానిని రూ.2 లక్షలు పెంచడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. దానికి సంబంధించిన సర్వే కూడా అయిపోయింది. తెలంగాణా ప్రభుత్వం నిర్దేశించిన ఆదాయ పరిమితిని పరిగణనలోనికి తీసుకోవాలి. పేద ప్రజలకు ఇది అదనంగా ఉపయోగపడుతుందని చెప్పారు. చాలా సంతోషం . అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ గురించి, ప్రయివేటు ఎంప్లాయిస్ గురించి అంగన్‌వాడీ టీచర్సు గురించి, ఫీల్డ్ అసిస్టెంట్సు గురించి చెప్పారో None of them included in the Pension Scheme.

(ఈ దశలో మైక్ కట్ అయింది.)

ప్రభుత్వం స్పష్టంగా ఉండాలి. సంక్షేమ పథకాలన్నింటికీ వైట్ రేషన్ కార్డ్ కొలబద్దగా ఉంది. దానిని అమలు చేయక పోవడం వల్ల ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. బియ్యం ఇస్తామన్నారు సంతోషం పడతాము. కాని పేద వర్గాలకు బియ్యంతో కడుపు నిండదు. దానితోపాటు ప్రభుత్వం కల్పించే సంక్షేమ కార్యక్రమాలన్నీ కూడా వారికి చేరాలి.

మిస్టర్ స్పీకర్ః పాయింట్ చెప్పడం లేదు. ఉపన్యాసం ఇస్తున్నారు. ప్రొటెస్ట్ చేయడానికి ఇంత స్పీచ్ ఇవ్వాలా?

శ్రీ టి. జీవన్ రెడ్డిః ప్రభుత్వం దీనిని సరిగా అమలు చేయలేకపోవడం వల్ల రాష్ట్రం అంతా గందరగోళంగా ఉంది. తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి పెన్షన్ వస్తుందో రాదో తెలియదు. సంక్షేమ పథకాలన్నింటికీ వైట్ రేషన్ కార్డ్ కొలబద్దగా తీసుకోనందుకు నిరసనగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రొటెస్ట్ తెలుపుతూ వాకౌట్ చేస్తుంది.

(ఈ దశలో కాంగ్రెస్ పార్టీ సభ్యులు బయటకు వెళ్లారు.)

శ్రీ సున్నం రాజయ్యః రేషన్ కార్డుల మంజూరు విషయంలో చాలా ఇబ్బందులున్నాయి. వాటిలో చాలా అవకతవకలు జరుగుతున్నాయి. వాటిని సరి చేయడంలో ప్రభుత్వం వైఫల్యం చెందింది. దానికి నిరసనగా సిపిఎమ్ పార్టీ నిరసన తెలుపుతూ ప్రొటెస్ట్ చేస్తున్నాము.

శ్రీ ఆర్. రవీంద్ర కుమార్ (దేవరకొండ)ః మంత్రిగారు చెప్పిన విధంగా ఆదాయ పరిమితి పెంచడమనేది చాలా సంతోషకరమైంది. గత ప్రభుత్వం సంక్షేమ పథకాలన్నింటికీ తెల్ల రేషన్ కార్డును కొలబద్దగా తీసుకుంది. కాని మంత్రిగారు ఆరోగ్యశ్రీకి తెల్ల రేషన్ కార్డుకు

సంబంధం లేదన్నారు పేద ప్రజలకు ఉన్న అవకాశాన్ని దూరం చేయకండి. పేద ప్రజలంతా ఎదురు చూస్తున్నారు. ఆరోగ్యశ్రీకి తెల్ల రేషన్ కార్డును అనుసంధానం చేయకపోవడానికి నిరసన వ్యక్తం చేస్తున్నాము.

శ్రీ తాటి వెంకటేశ్వర్లు: అధ్యక్షా, గతంలో వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిగారు ఉన్నప్పుడు ప్రతి పేదవాడికి తెల్ల రేషన్ కార్డు మీద వైద్యం చేయించుకోవడానికి ఒక అర్హత ఉంది. మంత్రిగారు ఆరోగ్యశ్రీకి తెల్ల రేషన్‌కార్డును ప్రాతిపదికగా తీసుకోమని చెప్పారు. దానికి నిరసన వ్యక్తం చేస్తున్నాము.

جناب جعفر حسین (Sri Jaffar Hussain): جناب اسپیکر صاحب! ابھی جو راشن کارڈس کے بارے میں بات کی جا رہی ہے، میں آپ کے ذریعہ کہنا چاہتا ہوں کہ White Ration Cards جو BPL کے لئے ہیں، اس کے لئے نئے فارمس لئے گئے ہیں۔ اس میں یہ کہا جا رہا ہے کہ پرانے راشن کارڈس بہت زیادہ ہیں، ہم اس کو verify کریں گے، مگر میں ایم آئی ایم پارٹی کی طرف سے یہ کہنا چاہتا ہوں کہ آپ proper verification کرکے ہر ایک کو راشن کارڈ دیجئے، پرانے راشن کارڈس کے بارے میں آپ جو کہہ رہے ہیں کہ وہ غلط اور duplicate ہیں، ابھی جیسا کہ منسٹر صاحب نے کہا تو میں اس سلسلہ میں یہ کہنا چاہتا ہوں کہ گھر میں بیٹا اگر الگ ہوتا ہے تو اس کے لئے آپ الگ راشن کارڈ بنایئے۔ اس کے لئے آپ ضرور proper verification کرکے راشن کارڈس جاری کیجئے اور جو موجودہ راشن کارڈس ہیں جن پر راشن برابر نہیں دیا جا رہا ہے، ان پر راشن دینے کے لئے آپ ہدایت دیں۔ اسی طرح میں پوچھنا چاہتا ہوں کہ pink ration cards والے کیا کریں گے؟ ان کو نئے کارڈس بھی جاری کریں گے یا نہیں؟ اس بات کو بھی آپ بالکل واضح کیجئے۔

శ్రీ ఈటల రాజేందర్: అధ్యక్షా, ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇచ్చేంత వరకు పాత రేషన్ కార్డుల ప్రాతిపదిక మీదనే బియ్యం ఇస్తారు. ఎక్కడైనా బియ్యం డీలర్లు బియ్యం ఇవ్వకుండా ఇబ్బంది పెడితే మా దృష్టికి తెచ్చినట్లయితే తప్పకుండా రెక్టిఫై చేసే ప్రయత్నం చేస్తాము. పింక్ రేషన్ కార్డు ఉన్న వారికి ఏ ఒక్క సరుకు ఇవ్వలేదు. దేశవ్యాప్తంగా ఆధార్ కార్డు వచ్చింది కాబట్టి పింక్ రేషన్ కార్డు వల్ల ఒక్క రూపాయి లేదు కాబట్టి ఆ కార్డు ఇవ్వడం అనవసరం. గతంలో రూ.940కోట్లు బియ్యానికి, రూ.1000 కోట్లు పెన్షన్లకు ఖర్చు పెట్టారు. కాని తెలంగాణా వస్తే మాకేమి వస్తుందని? పేద ప్రజలంతా మాకు తెలంగాణా రాష్ట్రం వస్తే తమకు బియ్యం, పెన్షన్లు, ఆరోగ్యశ్రీ కార్డులు మొదలైనవన్నీ వస్తాయని ఆశించారు. గత ప్రభుత్వంలో రూ.2000 కోట్లు ఖర్చు పెట్టిన చోట రూ.6000 కోట్లు బడ్జెట్‌లో కేటాయించాము. అంటే 300 శాతం పెంచాము. అంత ఎక్కువ పెంచినందుకు, సంక్షేమ పథకాలన్నీ పేదలకు చేరితే ప్రతిపక్షపార్టీలకు రాజకీయ భవిష్యత్తు ఉండదని, రాజకీయ మనుగడకు ముప్పు వస్తుందని వారి కాళ్ల క్రింద భూమి కదిలిపోతుంది తప్ప ఇంకొకటి కాదు. పదే పదే ఈ సభలో చెప్పడం అంటే అతెంటిక్‌గా ఇది అమలు చేయబోతున్నాము. సభలో ఇంత క్లియర్‌గా చెప్పిన తరువాత కూడా ఇలా మాట్లాడడం తప్పు. ఈ విధంగా సభ్యులు కోడిగుడ్డు మీద ఈకలు పీకడం భావ్యం కాదు. కాంగ్రెస్ పార్టీకి, టిడిపికి ఎక్కడి బంధమో అర్థం కావడం లేదు. టిడిపికి, బిజెపికి ఎన్నికల ముందు బంధం ఉంది. టిడిపి ఏజెండాను నిర్దేశించే వ్యక్తి చంద్రబాబు నాయుడుగారు. తెలంగాణా రాష్ట్రం వస్తే, వారికి పరిపాలించే నైపుణ్యం లేదని, వారు బిచ్చం ఎత్తుకుంటారని, కరంటు ఉండదని ఆయన అన్నారు. అలాంటి వాటిని నిజం చేయాలని చూస్తే వందిమాగద జనం, వారి ఎంగిలి మెతుకులకు ఆశపడి తెలంగాణా గడ్డ మీద ప్రజలను రకరకాలుగా తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. వారెన్నడూ మంచి కార్యక్రమాలను హర్షించే ప్రయత్నం చేయడం లేదు. ఆరోగ్యశ్రీ కార్డులు కూడా ఇంప్లిమెంట్ అవుతున్నాయి. వాటిని ఎక్కడా తీసివేయలేదు. గత పాలకులు ఫీజు రీఇంబర్స్‌మెంట్‌ను మా విద్యార్థులకు పే చేయక పోవడం వల్ల మా ప్రభుత్వం రూ.1578 కోట్లు పాత బకాయిలు ఇస్తుంది.

11.30 ఉ. దాదాపు రూ. 2700/- కోట్లు విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం బడ్జెట్‌లో కేటాయించుకున్నాము. సమైక్య రాష్ట్రంలో ఈ బడ్జెట్ చాలా తక్కువగా ఉండేది. అప్పుడు కేవలం రూ.1700/- కోట్లు మాత్రమే కేటాయించారు. ఆ డబ్బు సరిపోదని, ఖచ్చితంగా విద్యార్థులందరికీ ఫీజ్ రీయింబర్స్‌మెంట్ కల్పించాలని రూ. 2700 కోట్లు కేటాయించిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిది. ఆరోగ్యశ్రీ కార్డ్ విషయంలో ఇప్పుడున్న కార్డుల కంటే ఎక్కువ మందికి కార్డులివ్వాలని అనుకుంటున్నాము. తెలంగాణలో ఎక్కువ మంది పేద ప్రజలున్నారు. తెలంగాణ ప్రజానీకానికి ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రకటించిన తరువాత వారికి సంక్షేమ ఫలాలు ఏ విధంగా అందించాలా అని ప్రభుత్వం ఆలోచిస్తుంది. ఎన్ని బాధలు ఉన్నప్పటికీ ఈ సంక్షేమ పథకాలను పేదలకు అందించేవరకూ ఈ ప్రభుత్వం నిద్ర పోదు. పెన్షన్స్, తెల్ల రేషన్ కార్డులు, ఆరోగ్య శ్రీ కార్డులు ఇచ్చే బాధ్యత తెలంగాణ ప్రభుత్వానిది. నలభై సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్ పార్టీ, 17 సంవత్సరాలు పాలించిన తెలుగుదేశం పార్టీ పేదల పొట్ట కొట్టి, వాళ్లు మాత్రమే కడుపునింపుకున్నారు. వాళ్ల ఆస్తులు పెంచుకున్నారు. పేదలు పేదలుగానే మిగిలిపోయారు. వాళ్లు తెలంగాణ ప్రజలకు కన్నీళ్లు, కష్టాలు ఇచ్చి వెళ్లారు. ఆ కన్నీళ్లు తుడిచే బాధ్యత మా పైన ఉంది, కష్టాలు తీర్చే బాధ్యత మాపైన ఉంది. ఆంధ్ర

పత్రికలు, ఆంధ్ర మీడియా, ఆంధ్ర పార్టీలు ప్రజలలో ఆందళన రేపే ప్రయత్నం చేస్తున్నాయి. తెలంగాణ సాధించే ముందు కూడా ఇవే పిచ్చి రాతలు రాసాయి, అయినప్పటికీ గమ్యాన్ని చేరాము. బంగారు తెలంగాణ నిర్మాణం చేసే వరకూ ఈ ప్రభుత్వం నిద్ర పోదు. ఎన్ని అడ్డంకులు వచ్చినా, అవరోధాలు వచ్చినా బంగారు తెలంగాణను నిర్మిస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ టి. హరీష్ రావు : అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ మిత్రులు వాకవుట్ చేసినందుకు వారిని చూస్తుంటే నాకు జాలి అనిపిస్తుంది. తెలుగుదేశం పార్టీ పక్క రాష్ట్రంలో అధికారంలో ఉంది. ఈ ప్రభుత్వం మంచి నిర్ణయాలను తీసుకుందని వాళ్ల నాయకుడికి చెప్పి, ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఇటువంటి మంచి కార్యక్రమాలను అమలుచెయ్యండని చెబుతారేమో అనుకున్నాను.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన శాసనసభ్యులు సభ లోపలకి వచ్చారు)

ఇంకా అదే సబ్జెక్ట్ జరుగుతుంది. అయిపోలేదు. వాక్ అవుట్ చేశారు మీరు, అక్కడే ఉండండి.

సభా సాంప్రదాయాలను గౌరవించండి. వీళ్లకు సభాసాంప్రదాయాల గురించి తెలియదు. పక్క రాష్ట్రంలో కార్యకర్తలతో కమిటీలు వేసుకొని కార్డులు ఏరివేశారు. కాని, కొత్తగా కార్డులు ఇవ్వలేదు.

మిస్టర్ స్పీకర్ : దయాకర్ రావు గారు, ఇంకా ఆ సబ్జెక్ట్ క్లోజ్ కాలేదు.

శ్రీ టి. హరీష్ రావు : సబ్జెక్ట్ కంప్లీట్ అయిన తరువాత వారు లోపలకి వస్తే బాగుంటుంది. వారు సీనియర్ సభ్యులు. అసలు వాళ్లు వాకవుట్ చేసిన దానికి అర్థం లేదు, దానికి విలువ లేదు. నేను వారి విజ్ఞతకే వదిలేస్తున్నాను. దయాకర్ రావు గారు మీరు విని, పక్క రాష్ట్రంలో ఉన్న చంద్రబాబు నాయుడు గారికి చెబితే ఆంధ్రప్రదేశ్ ప్రజలకు న్యాయం జరుగుతుందని అనుకుంటున్నాను. ఆ ప్రజలు సంతోషిస్తారు. మా ప్రభుత్వం పారదర్శకంగా ఉండాలని, కార్యకర్తలను పెట్టకుండానే అధికారుల ద్వారానే కార్డులు ఇచ్చారు. అర్హులందరికీ కార్డులు ఇవ్వాలనేదే మా ప్రభుత్వం లక్ష్యం. ఆంధ్రప్రదేశ్‌లో తెల్ల రేషన్ కార్డు ఇవ్వాలంటే, అరవై వేల రూపాయల ఆదాయ పరిమితిని పెట్టారు. మా ముఖ్యమంత్రి గారు తెల్ల రేషన్ కార్డులు ఇవ్వడానికి గ్రామీణ ప్రాంతాలలో లక్షా యాభై వేల రూపాయల ఆదాయ పరిమితిని, పట్టణాలలో రెండు లక్షల రూపాయల ఆదాయ పరిమితిని విధించారు. దయాకర్ రావు గారు ఈ విషయాన్ని చంద్రబాబు నాయుడు గారికి చెబితే ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కూడా న్యాయం జరుగుతుంది. నలభై శాతం పైగా అంగవైకల్యం ఉన్న ప్రతి ఒక్కరికీ రూ. 1500 పింఛను ఇస్తుంది మా ప్రభుత్వం. ఆ ప్రభుత్వం నాలుగు కేజీల బియ్యం ఇస్తున్నారు. మా మేనిఫెస్టోలో లేకపోయినప్పటికీ ముఖ్యమంత్రి గారు ఒక అడుగు ముందుకు వేసి ఆరు కేజీల బియ్యం ఇవ్వాలని నిర్ణయించారు. మేము మంచి నిర్ణయాలు తీసుకున్నందుకు వాకవుట్ చేశారా అని అడుగుతున్నాను. ఈ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని వారి భయం. వెయ్యి రూపాయల పెన్షన్, ఆరు కేజీల బియ్యం ఇలాంటి మంచి కార్యక్రమాలు చేస్తుంటే వారు ఓర్వలేకపోతున్నారు. ప్రజలకు ఈ సభ ద్వారా సమాధానం చెప్పుకోవలసిన అవసరం ఉంది. ఆరోగ్యశ్రీ, ఫీజ్ రీయింబర్స్‌మెంట్ పథకాలను ప్రతి పేదవాడికి ఇవ్వాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యం. కచ్చితంగా ప్రతి పేద వాడికి అందిస్తామని తెలియజేస్తున్నాను.

నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు (అనుబంధం–1)

*299-Q.-Sarvasri Somarapu Satyanarayana and Chintala Rama Chandra Reddy:-

(a) whether it is a fact that there are frequent accidents on the 4 lane road developed on Rajiv Rahadari passing through Ramagundam Road;

(b) whether there is a plan for Bypass; and

(c) if not the time by which construction of VUPs and Service roads to separate the local traffic and highway traffic in Ramagundam Town?

Chief Minister (Sri K. Chandrasekhar Rao):- (a) Accidents are reduced as compared to the previous years. 4 lane works are completed in Ramagundam Town except Service road of length 3.85 Kms. out of 14.3 Kms because of Land acquisition issues.

(b) No. sir.

(c) No VUPs are proposed in Ramagundam town and Service road for a length of 3.85 Km. will be completed in 6 months after taking possession of Land.

*95-Q.-Dr. G.Chinna Reddy, Smt. Aruna D.K., Sarvasri Ravindra Kumar Ramavath, S.A. Sampath Kumar, Tammannagari Ram Mohan Reddy, Nallamothu Bhaskar Rao, K. Laxman, G. Kishan Reddy, N.V.S.S. Prabhakar, Chintala Ramachandra

Reddy and T. Raja Singh:- Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that the Government is contemplating to modify the policy of providing Fee Reimbursement to the poor and needy students; if so, the details thereof;

(b) whether it is a fact that the Government have brought new condition i.e., cut off year 1956 as nativity for availing the fee reimbursement;

(c) whether it is also a fact that there is a lot of confusion and un-rest among the students with regard to fee reimbursement as some of the students in the middle of their academic courses;

(d) if so, the measures taken to extend fee reimbursement facility to all the deserving students in a proper manner?

Chief Minister (Sri K. Chandrasekhar Rao):- (a) Yes, Sir.

(b) Matter is under examination of the Government.

(c) No, Sir.

(d) Financial Assistance to Students of Telangana (FAST) guidelines are under finalization, so as to enable the poor and eligible students to pursue higher studies.

*394-Q.- Sri Kale Yadaiah:- Will the Hon'ble Chief Miniter be pleased to state:

(a) whether it is a fact that several Government Departments have not paid the electricity bills for the last several years;

(b) whether it is a fact that the Telangana State Transmission Corporation is getting huge losses due to these dues; and

(c) if so, the action taken in this regard?

Chief Minister (Sri K. Chandrasekhar Rao):- (a) The arrears to be received till date in TSNPDCL from Government Departments stands at Rs.532.46 crores the TS SPDCL is Rs. 1103.21 crores.

(b) No, sir.

(c) Regular pursuance is being made with the Heads of Government from time to time for realization of electricity dues.

*59-Q.- Sri Manchireddy Kishan Reddy:- Will the Minister for Finance and Planning be pleased to state:

ప. 27-4

(a) whether it is a fact that funds have been allocated to each District for the proposals of Mana-Vooru Mana Pranalika Scheme; and

(b) if so, details thereof.

Minister for Finance & Planning (Sri Etala Rajender):- (a) Yes, Sir.

(b) District Collectors have been instructed to take up the works identified at the village, mandal and district level, respectively, under "Mana-Vooru Mana Pranalika' Programme, in a phased manner, by utilizing the funds released to different Departments in the current budget. In addition, Gram Panchayats will also utilize their own available resources for taking up the works identified in the Gram Sabhas, concerned.

MR.SPEAKER: Question Hour is over. Remaining questions are deemed to have been answered.

సభా కార్యక్రమము

వాయిదా తీర్మానాల అనుమతి గురించి

We have received the following Adjournment Motions:

Adjournment Motion given notice of by Sri K.P. Vivekanand and others regarding the need to implement the FAST scheme from the current academic year is, disallowed.

Adjournment Motion given notice of by Dr.K. Laxman regarding the reported death of a woman by falling into Nala in Secunderabad in the heavy rain last night, is disallowed.

Adjournment Motion given notice of by Sri T. Venkateshwarlu and others regarding the need to discuss health problems in Girijan areas, is disallowed.

Adjournment Motion given notice of by Sri R. Ravindra Kumar regarding the need to discuss the issue of release of amount sanctioned by the previous Government to all the beneficiaries under Chief Minister's Relief Fund, is disallowed.

Adjournment Motion given notice of by Sri Sunnam Rajaiah regarding the need to recognize VRA's as Government employees and increase their salary, is disallowed.

Now all the adjournment motions are disallowed.

జీరో అవర్

శ్రీ టి. జీవన్ రెడ్డి (జగిత్యాల): అధ్యక్షా, ఇది వేలాది గ్రామ పంచాయతీలకు సంబంధించిన అంశం. గ్రామ పంచాయతీలకు సంబంధించిన ఆర్థిక వనరుల గురించి మనకు తెలియనిది కాదు. గ్రామ పంచాయతీ ట్యాక్స్ ఏ మేరకు వసూలు అవుతుందో మనకు తెలుసు. మంచినీటి వ్యవస్థ, డ్రైనేజ్ వ్యవస్థకు చెందిన కార్మికులు, స్వీపర్స్ దాని పైనే ఆధారపడి జీవిస్తున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని గత ప్రభుత్వ హయాం నుండి, ఆర్‌డబ్ల్యుఎస్‌కి సంబంధించి మంచినీటి బిల్లు, గ్రామ పంచాయతి పరిధిలోని వీధి దీపాల బిల్లులను రాష్ట్రప్రభుత్వమే భరించడం జరుగుతోంది. ఈ మధ్య ఏమయ్యిందంటే, కేంద్రప్రభుత్వం, ప్రత్యేకంగా గ్రామాల అభివృద్ధి కోసం 13వ ఆర్థిక సంఘం నిధులను రిలీజ్ చేయడం జరిగింది. ఇప్పుడు మంచినీటి, ఎలక్ట్రికల్ బిల్లులను ప్రభుత్వం చెల్లించడం లేదు. ప్రభుత్వం, ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్ అధికారులతో, మీకు 13వ ఆర్థిక సంఘం నిధులు వచ్చాయి కదా, అందులో నుండి చెల్లించండని లేనిపక్షంలో విద్యుచ్ఛక్తిని, మంచినీటి సరఫరాను నిలిపి వేస్తామని చెప్పడం జరిగింది. ఆ నిధులు గ్రామాల అభివృద్ధి కోసం వెచ్చించాలి. 13వ ఆర్థిక సంఘం గైడ్‌లైన్స్ ఆధారంగా ఆ నిధులను వెచ్చించాలి. ఆ గైడ్‌లైన్స్‌కు భిన్నంగా గ్రామ పంచాయతీల పై ఒత్తిడి తెచ్చి వీధి దీపాలకు సంబంధించి విద్యుచ్ఛక్తిని నిలుపదల చేయడం జరిగింది. గ్రామ పంచాయతీల నుండి కరెంట్ బిల్లును వసూలు చేయడం జరుగుతుంది. గతంలో ఉన్న బిల్లులతో కలుపుకొని వసూలు చేస్తున్నారు.

11.45 ఉ. గ్రామాల అభివృద్ధి నిర్దిష్టంగా, ప్రణాళికా బద్ధంగా జరగాలని "మన ఊరు, మన ప్రణాళిక" ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ ప్రణాళిక వలన గ్రామాలకు కావలసిన నిధులు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా విడుదల చేయాల్సి ఉంటుంది. మన ఊరు, మన ప్రణాళిక కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు XIII ఫైనాన్స్ గైడ్‌లైన్స్‌కు భిన్నంగా ఎలక్ట్రికల్ బిల్లుకు కనెక్ట్ చేయడం వలన మొత్తం గ్రామ పంచాయతీల మీదనే భారం పడుతున్నది. గ్రామాల సర్పంచులు ఉద్యమాలు కూడా చేశారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు సభలో లేరు. శాసనసభ వ్యవహారాల మంత్రి గారు కాని ఆర్థికశాఖ మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి గతంలో ఏ విధంగా కరెంటు బిల్లులను గ్రామ పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లింపులు చేయడం జరిగిందో అదే విధంగా ఇప్పుడు కూడా రాష్ట్రప్రభుత్వమే భరించే విధంగా చర్యలు తీసుకోవాలి.

కొన్ని గ్రామ పంచాయతీలు యునానిమస్‌గా ఎన్నికయ్యాయి. యునానిమస్‌గా ఎంపిక కావడం వల్ల ఎన్నికల ఖర్చు తగ్గడంతోబాటు ప్రభుత్వంపై భారం తగ్గుతుందనే భావనతో ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామ పంచాయతీలకు ప్రత్యేకంగా రూ.5,00,000/- నుంచి రూ.10,00,000/- వరకు జనాభా ప్రాతిపదికన ప్రత్యేక గ్రాంటునివ్వడం జరుగుతుందని చెప్పారు. ఎన్నికలు పూర్తి చేసుకొని గ్రామ పంచాయతీలు బాధ్యలు చేపట్టి సంవత్సరం అయింది. ఎన్నికల సందర్భంగా హామీనిచ్చిన విధంగా ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామ పంచాయతీలకు జనాభా ప్రాతిపదికన రూ.5,00,000/- నుంచి రూ.10,00,000/- ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఈటెల రాజేందర్: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాలను నోట్ చేసుకున్నాము. పంచాయతీరాజ్ శాఖ మంత్రి గారు కౌన్సిల్‌లో ఉన్నారు.

శ్రీ ఎస్. వెంకట వీరయ్య (సత్తుపల్లి): అధ్యక్షా, సభ్యులు జీవన్‌రెడ్డి గారు చెప్పినట్లు గ్రామాలలో వీధి లైట్లు, తాగునీటి సౌకర్యాలు లేవు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే కరెంటు బిల్లులు చెల్లింపులు చేయాలి. జీరో అవర్‌కు సంబంధించి గతంలో వారం రోజుల్లో సమాధానాలు వస్తాయని చెప్పారు కానీ రాలేదు కాబట్టి కనీసం ఇప్పుడైనా వెంటనే సమాధాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ప్రధానంగా రాష్ట్రంలో అంగన్‌వాడీలు, గ్రామ దీపికలు వేలాది మంది ఉన్నారు. వారికి చెల్లిస్తున్న వేతనం ప్రభుత్వం నియమించిన కనీస వేతన చట్టం ప్రకారం కూడా అమలు కావడం లేదు. అంతే కాకుండా అంగన్‌వాడీ వర్కర్లను నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలన్నది ప్రధాన డిమాండ్. ఆయాలకు కూడా రూ. 2,200/- నుంచి రూ. 5,000/ -లకు పెంచాలనే డిమాండ్ ఉన్నది. గౌరవ ముఖ్యమంత్రి కూడా ఎన్నికల సందర్భంలో నిర్వహించిన అనేక బహిరంగ సభలలో హామీనిచ్చారు. దీనికి సంబంధించిన ఆదాయ పరిమితిని కూడా పెంచి తెల్ల రేషన్ కార్డులను తొలగిస్తున్నారు. ఆర్థిక శాఖ మంత్రి గారిచ్చిన ఆదాయ పరిమితిని అమలయ్యే విధంగా పాత పద్ధతిలోనే సర్వేలు జరుగుతున్నాయి. అంగన్‌వాడీ వర్కర్లకు కూడా తెల్ల రేషన్ కార్డులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

అదే విధంగా గ్రామ దీపికలకు గత పదిహేను నెలల నుంచి వేతనాలు చెల్లించడం లేదు. గ్రామ దీపికకు నెలకు రూ.5000/-ల వేతనం చెల్లిస్తున్నారు. అంతే కాకుండా గ్రామ దీపికలకు, ఆరోగ్య

కార్డులు, ఆహార భద్రత కార్డులు ఇవ్వాలని కోరుతున్నాను. ఈ మధ్య జరిగిన కుటుంబ సర్వే సందర్భంగా రోజువారీ వేతనం ఇస్తామని చెప్పినప్పటికీ ఇప్పటి వరకు వారికి రావలసిన వేతనం చెల్లించలేదు కాబట్టి వెంటనే వెరిఫై చేసి చెల్లింపులు చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఈటెల రాజేందర్: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాలను నోట్ చేసుకున్నాము. తప్పనిసరిగా అంగన్‌వాడీలు, గ్రామ దీపికలే కాకుండా వివిధ హోదాలలో గ్రామాలలో ఎవరైతే పని చేస్తున్నారో వారికందరికి త్వరలోనే చెల్లింపులు చేస్తాం.

శ్రీ యం. సుధీర్‌రెడ్డి (మేడ్చల్): అధ్యక్షా, ఇది గౌరవ రెవెన్యూ శాఖా మంత్రి గారికి సంబంధించినది. జవహర్‌నగర్, షామీర్‌పేట మండలంలో సుమారు 6,000 ఎకరాల పైచిలుకు ప్రభుత్వ భూమి ఉన్నది. తెలంగాణలోని అనేక మంది పేద ప్రజలు అక్కడ నివశించడానికి, గృహాల నిర్మాణం చేసుకోవడానికి గుడిసెలు వేసుకొని జీవనం కొనసాగిస్తూ దుర్భర జీవితాన్ని గడుపుతున్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా పేద ప్రజలకు అర్బన్ ఏరియాలో గాని రూరల్ ఏరియాలో గాని గృహ నిర్మాణం చేపట్టి ఇస్తామని హామీనిచ్చారు. దయచేసి జవహర్‌నగర్‌లో ప్రత్యేక పరిస్థితులలో గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్న పేదలకు గృహ నిర్మాణాలు చేయించడంతోబాటు ఇప్పటికే గృహాలు నిర్మించుకున్న వారికి రెగ్యులరైజేషన్ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ మహమూద్ ఆలీ(రెవిన్యూ శాఖ మంత్రి): అధ్యక్షా, ఇప్పటికే గౌరవ ముఖ్యమంత్రి గారు వారికి హామీనిచ్చిన విధంగా జవహర్‌నగలోని 600 మందికి గృహ నిర్మాణం చేసి ఇస్తాము.

جناب جعفر حسین(Sri Jaffar Hussain): محترمہ ڈپٹی اسپیکر صاحبہ! میں یہ کہنا چاہتا ہوں کہ 8/ اکتوبر 2014، یعنی بقرعید کے تیسرے دن میری constituency کے علاقہ مہدی پٹنم کے اندر ملٹری علاقہ میں ایک گیارہ سال کے حفظ کرتے ہوئے بچے کو جلادیا گیا تھا۔ Death Declaration کے وقت اس بچے نے کہا کہ ملٹری والوں نے جلایا ہے۔وہ 90% سے زیادہ جل چکا تھا دوسرے دن صبح اس کا انتقال ہوگیا۔ تو میں یہ کہنا چاہتا ہوں کہ جب اس بچہ کا انتقال ہوا تھا تو شہر کا کے بہت زیادہ لوگوں کو اس واقعہ کی وجہ سے دکھ ہوا تھا۔اس وقت میں وہاں خود گیا اور جا کر اس mob کو کنٹرول کیا۔حالات قابو میں آنے کے بعد میر گریٹر حیدرآباد مونسپل کارپوریشن وہاں پر آئے اور ہمارے پدمارا ؤ صاحب بھی تشریف لے کر آئے تھے۔آنے کے بعد جی ایچ ایم سی کی طرف سے ان کو دو لاکھ روپے کا اعلان کیا گیا اور حکومت تلنگانہ کی طرف سے پانچ لاکھ روپے کا اعلان کیا گیا۔میڈم! دو لاکھ روپے تو فوراً ایک ہفتہ کے اندر مل گئے، لیکن پانچ لاکھ روپے دینے کا جو وعدہ کیا گیا تھا، وہ ابھی تک پورا نہیں ہوا۔میڈم! اسکے علاوہ ایک اہم مسئلہ یہ ہے کہ جو بھی accused ہے، آج تک پولیس نے نہ detect کیا اور نہ ہی آج تک prove کیا کہ وہ کون ہے۔ایک اور اہم مسئلہ یہ ہے کہ صدیق نگر کا علاقہ مہدی پٹنم اور ریتی باؤلی کی روڈ کے درمیان میں آتا ہے، ملٹری والوں نے کئی برس پہلے گیٹ لگا لی اور وہاں کے رہنے والوں کو آنے جانے کے لئے تکلیف دے رہے ہیں تو میں آپ کے ذریعہ حکومت سے یہ کہنا چاہتا ہوں کہ اس ملٹری علاقہ کی locality کو پیچھے سے clear access دے دیں تو اس کا مسئلہ حل ہوسکتا ہے تو میں آپ سے گزارش کرتا ہوں کہ اس مسئلہ کو جلد سے جلد حل کریں اور main accused کو پیش کریں اور فوراً اس کو produce کریں۔

جناب نائنی نرسمہا ریڈی(Sri Naini Narsimha Reddy): یہ جو بچہ کو جلا کر مار دینے کا مسئلہ ہے، وہ صحیح ہے، اس کے بارے میں enquiry ہو رہی ہے، اور حکومت نے جو اعلان کیا، وہ رقم جلد سے جلد دلا دی جائے گی اور اس کے ساتھ انصاف کیا جائے گا۔جو بھی accused ہے، اس کو پکڑا جائے گا، اس پر کیس بک کرکے سخت سے سخت کاروائی چلانے کی کوشش کی جارہی ہے۔رپورٹ آتے ہی اس پر action لیا جائے گا۔دوسری چیز اس بستی کو link کرنے کے لئے ہمارے ممبر نے جو اپیل کی، اس کے بارے میں بالکل سوچیں گے، ہم ایک مرتبہ دورہ کرکے اس مسئلہ کو حل کرنی کی کوشش کریں گے۔

శ్రీ ఎన్.వి.యస్.యస్.ప్రభాకర్ (ఉప్పల్): అధ్యక్షా, మన తెలంగాణ రాష్ట్రంలోనే లక్షలాది మంది అయ్యప్ప భక్తులు అయ్యప్ప మాల దీక్ష తీసుకొని నలభై రోజులపాటు నిష్టతో పూజలు చేసుకుంటూ వాటితోబాటు వారి వృత్తులకు కూడా ప్రభుత్వంలో ఉన్నా, ప్రైవేటులో ఉన్నా వారి విధులకు హాజరవుతుంటారు. సైబరాబాదు జిల్లా పరిధిలో పని చేస్తున్న సి.పి గారి పేరు మీద ఒక మెమో అందరు కానిస్టేబుళ్లకు జారీ చేయడం జరిగింది. అయ్యప్ప మాల వేసుకోవాలంటే సెలవు పెట్టి వెళ్లాలి తప్ప అయ్యప్ప మాల వేసుకొని విధులకు రావలసిన అవసరం లేదని మెమోలో పేర్కొనడం పూర్తిగా అయ్యప్ప స్వామి భక్తుల మనోభావాలను దెబ్బతీయడమే. కొన్ని పాఠశాలలు, కళాశాలలలో కూడా ఈ రకంగానే వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ శాఖలకు సంబంధించిన ఇతర శాఖలలో రానటువంటి ఆటంకం కేవలం ఒక్క పోలీసు శాఖలోనే ఎందుకొస్తున్నదని ఈ సభ ద్వారా గౌరవ హోం మంత్రి గారిని అడుగుతున్నాను. గత సంవత్సరం కూడా పోలీసు శాఖలో ఇదే రకంగా జరిగింది. అప్పుడు కూడా మేం మాట్లాడిన తరువాత డి.జి.పి గారు స్పందించారు. అయ్యప్ప భక్తుల మనోభావాలను కించపరిచే విధంగా పోలీసు శాఖలో ఎందుకు

వ్యవహరిస్తున్నారో తెలియజేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

శ్రీ నాయిని నరసింహారెడ్డి (హోం శాఖ మంత్రి)ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన ఆవేదనను దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తులో ఆ విధంగా జరగకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ పాయం వెంకటేశ్వర్లుః అధ్యక్షా, ఖమ్మం జిల్లా పినపాక నియోజకవర్గంలోని కిన్నెరసాని ప్రాజెక్టుకు సంబంధించి రైట్ కెనాల్, లెఫ్ట్ కెనాల్ ద్వారా 10,000 ఎకరాలకు సాగునీరు అందించే పనులు పెండింగులో ఉన్నాయి. 8 సంవత్సరాల క్రితం రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 10,000 ఎకరాలకు సాగునీరు అందించాలని రూ.37 కోట్లు మంజూరు చేశారు. రైట్ కెనాల్ కింద 3000 ఎకరాలు, లెఫ్ట్ కెనాల్ కింద 7,000 ఎకరాలు సాగులోకి తేవాలని, కిన్నెరసాని ప్రాజెక్టు ద్వారా రైతులకు రెండు పంటలు అందించాలని వారి ఉద్దేశముండేది. రైట్ కెనాల్ కాలువ పనులు పూర్తి అయ్యాయి. సబ్ కెనాల్స్ పూర్తి చేయలేదు. లెఫ్ట్ కెనాల్‌కు సంబంధించి 24 కిలోమీటర్లు కాలువ పనులు చేయాల్సి ఉండగా కేవలం 19 కిలోమీటర్ల కాలువ పనులు పూర్తి చేసి మిగతా 5 కిలోమీటర్ల పనులు పెండింగులో ఉన్నాయి. పెండింగు పనులకు సంబంధించి గౌరవ మంత్రి గారు వెంటనే సంబంధిత అధికారులతో చర్చించి పనులు చేపట్టి మెట్ట భూములు సాగు చేసుకుంటున్న పేద రైతాంగానికి భూర్గంపాడు మండలంలోని 7,000 ఎకరాలకు సాగునీరు అందించాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ టి. హరీశ్‌రావుః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాం. త్వరలో వారికి సమాధానం పంపిస్తాము.

శ్రీ ఆర్. రవీంద్ర కుమార్ః అధ్యక్షా, ఇది ఇరిగేషన్ శాఖా మాత్యుల వారికి సంబంధించినది. నల్లగొండ జిల్లా అనగానే ఫ్లోరోసిస్ వ్యాధితో బాధపడే ప్రజల కష్టాలు మనకు కనిపిస్తాయి. నల్లగొండ జిల్లాలోని దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలలో మూడు లక్షల ఎకరాలకు మరియు మహబూబ్‌నగర్ జిల్లాలోని యాభైవేల ఎకరాలకు సాగునీరు, తాగునీరు అందించే ఒక పెద్ద ప్రాజెక్టు నక్కలగండి నుండి డిండి ఎత్తిపోతల పథకం ఉన్నది. గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా ఎన్నికల ముందు వాగ్దానం చేశారు. అటువంటి వాగ్దానం అమలుకు సంబంధించి మూడు రోజుల క్రితం నమస్తే తెలంగాణ పత్రికలో ఒక వార్త వచ్చింది.

12.00 మ. అలాంటి ప్రాజెక్టులు చేపడితే దేవరకొండ నియోజకవర్గంలో గిరిజనులు అత్యధికంగా వున్నారు. అత్యధికంగా ఫ్లోరోసిస్ వ్యాధి కలిగిన నియోజకవర్గం అది. నక్కలగండి నుండి దిండి ఎత్తిపోతల పథకం మంజూరు చేసి నల్గొండ జిల్లాకి మూడు లక్షల ఎకరాలు సాగునీరు, తాగునీరు, మహబూబ్‌నగర్ జిల్లాకి 50 వేల ఎకరాలకు సాగునీరు ఇచ్చే మంచి ప్రాజెక్టు చేయడంలో మంత్రిగారు ఆలోచన చేయాలి. డిపిఆర్ ప్రాజెక్టు రిపోర్ట్సు వచ్చి 7 సంవత్సరాల నుంచి ఇంజనీర్ల వద్ద వుంది. అది ప్రభుత్వం దగ్గరకు వచ్చింది. రూ. 6,3౦౦ కోట్లు ఖర్చు చేసి రెండు జిల్లాలకు సంబంధించిన ప్రజలను ఆదుకోవాలి. దిండి ఎత్తిపోతల పథకాన్ని వెంటనే మంజూరు చేసి పరిపాలనా, అనుమతులు ఇచ్చి బడ్జెట్‌లో నిధులు కేటాయించి పూర్తి చేసి, జిల్లా ప్రజలకు, ఫ్లోరైడ్ వ్యాధులను నివారించడానికి తగిన చర్య తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను .

శ్రీ టి . హరీష్‌రావు:- శ్రీ రవీంద్రకుమార్‌గారు చెప్పింది నోటు చేసుకున్నాను .

శ్రీ సున్నం రాజయ్య :- దీనికి రెవిన్యూ మినిష్టరుగారు స్పందించాలి . విఆర్‌వోలు తెలంగాణాలో 20 వేల మంది వరకు వున్నారు. వీరిని నాలుగవ తరగతి ఉద్యోగులుగా తీసుకోవాలి. వారికి వున్న జీతభత్యాలు చాలా తక్కువగా రూ. 6 వేలు ఇస్తున్నారు. కనీసం 15 వేలు అవయినా ఇవ్వాలి. ఆ జీతాలు కూడా నెల నెలకు రావడం లేదు . జీవో నెం . 101 ద్వారా జీతాలు ఇవ్వాలి. వారు చాలా వెట్టి చేస్తున్నారు. వీరు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలాగా వున్నారు. చాలీ చాలని జీతాలతో వున్నారు. రు.15 వేలు వుంటె కుటుంబం సాగుతుంది. ఎన్నికల ముందు వారికి హామి ఇచ్చారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారు మధ్య వారధిగా వున్నారు. వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి. వేతనాలు పెంచాలి. వారికి ప్రభుత్వ స్కీమ్సు మొత్తం ఇంప్లిమెంటు చేయాలి. 10 వేలు పెంచాలి. వారిలో పిజి చదువుకున్నవారున్నారు. విఆర్‌వోగా వున్న వారు చాలా చదువుకున్నారు. చాలీ చాలని వేతనాలతో చేస్తున్నారు. వారిని పర్మనెంటు చేయాలి . రిజర్వేషన్ కల్పించాలి. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, వర్గాలకు సంబంధించిన వారున్నారు. 10 జిల్లాలలో వున్నారు. తప్పకుండా వారిని పర్మనెంటు చేయాలి. వేతనాలు పెంచాలి. నాలుగవ తరగతి ఉద్యోగులుగా తీసుకోవాలి. ఉపముఖ్యమంత్రిగారు రెవిన్యూ శాఖను చూస్తున్నారు. కాబట్టి, రెస్పాండై, వారి రెవెన్యూకు వచ్చి సమస్యలు ప్రభుత్వానికి నివేదించాలని కోరుచున్నాను. కాబట్టి వారికి సానుకూలంగా రెవిన్యూ మినిష్టరుగారు స్పందించి, వారి డిమాండ్సును ఆమోదించడానికి పూనుకోవాలి. డిలిగేషన్‌గా వారు వచ్చారు. వారిని అనుమతించి మంత్రిగారు వారి డిమాండ్సును

సావదానంగా వినాలి. వారు 30 సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. వారు పోరాడి కొంత సాధించుకున్నారు. వారి సమస్యలను పట్టించుకోవాలని మీద్వారా మంత్రిగారిని కోరుచున్నాను.

శ్రీ మహ్మద్ మహమూద్ అలి :- అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పారు. ఆరు వేలు కరెక్టుకాదు. ఎక్కువ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీ జి. కిషన్‌రెడ్డి (అంబర్‌పేట):- ఇది శాసనసభ్యులకు సంబంధించిన అంశం. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 5 నెలలు అయింది. అనేక సంక్షేమ కార్యక్రమాలు వున్నాయి. కొన్ని రద్దు చేస్తున్నారు. కొన్ని ప్రారంభిస్తున్నారు. శాసనసభ్యులకు అందుబాటులో లేవు. ఇప్పుడు కూడా ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలతో కలిసి పని చేస్తుంటాము. ఈ రోజు వరకు కూడా ఆ స్కీముల విధివిధానాలు ఏమిటో, ఏ రోజు కూడా మాకు కమ్యూనికేట్‌చేయలేదు. ఒక్కపార్టీకి కూడా ఇవ్వలేదు. పేపర్లో మాట్లాడారు. మంత్రిగారు, కలెక్టరు గారు, కుడా చెప్పలేదు. ప్రభుత్వం బడ్జెట్ మీద కూడా చెప్పలేదు. స్పీకరుగారు రక్షించాలి. ప్రభుత్వ కార్యక్రమాలు అమలు, విధివిధానాలు తెలియచేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై వుంది. మాకు పెన్షన్ వస్తుందా, రాదాయని ప్రజలు మమ్మల్ని అడుగుతున్నారు. వారికి ఏమిచెప్పాలి. ప్రభుత్వం కమ్యూనికేట్ చేయాలి. శాసనసభ్యులు, పార్టీలకు అతీతంగా కమ్యూనికేట్ చేయాలి. శాసనసభ్యులకు ప్రభుత్వ స్కీములు, విధివిధానాలు ఎప్పటికప్పుడు తెలియచేయాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వం మీద వుంది. ఓల్డు ఏజ్ పెన్షన్స్, వితంతువుల పెన్షన్, వికలాంగుల, మహిళల పెన్షన్, ఆహార భద్రత, ఫాస్టు పథకం లాంటి అనేకకార్యక్రమాలు మీద ఎప్పటికప్పుడు శాసనసభ్యులకు కమ్యూనికేట్ చేయాలి. 5 నెలలు అయింది. ఇంతవరకు ఒక్క కమ్యూనికేషన్ మాకు ప్రభుత్వం నుంచి రాలేదు. ఈరోజు వరకు రాలేదు. హామీలను నెరవేర్చాల్సిన భాధ్యత మీపై వుంది. మీరు రూలింగు ఇవ్వాలి ..ఎప్పటికప్పుడు శాసనసభ్యులకు తెలియచేయాల్సిన బాధ్యత మంత్రిగారిపైనా, ప్రభుత్వంపైనా వుంది. మీరు రిస్కు తీసుకుని కాపాడవలసినదిగా కోరుచున్నాను. ఈరోజు సిఎం రిలీఫ్ ఫండు వుంది. వేలాది మంది ఏదో ఒక వ్యాధితో బాధపడుతున్నారు. పేదవారు అప్పుల పాలై వున్నారు. కొద్దిపాటి సహాయం వస్తుందనే భ్రమలో ఉన్నారు. భ్రమ పడడంలో తప్పు ఏమి లేదు. శ్రీ కిరణ్‌కుమార్‌రెడ్డి వున్నప్పుడు వేలాది దరఖాస్తులు పెట్టుకున్నారు. ఇప్పుడు వున్న ప్రభుత్వం కూడా అలాగే వుంది. వెంటనే దానిని పునరుద్ధరించి పేదవారికి సహాయం చేయాలని కోరుచున్నాను.

ర-2-7-5

శ్రీ ఈటల రాజేందర్:- గౌరవసభ్యులు చెప్పిన అంశాన్ని నోటు చేసుకున్నాను. సి.ఎం రిలీఫ్ ఫండు గురించి మంచి సిస్టమ్‌ను పెట్టాము. ఖచ్చితంగా అమలు చేస్తాము. గతంలో, 10 సంవత్సరాల కాలంలో ఎప్పుడూ మాకు పంపలేదని అన్నారు. ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుంది. తప్పకుండా ప్రయత్నం చేస్తుంది.

MR. SPEAKER: The House is adjourned for 10 minutes.

(The House then adjourned at 12.10 pm for 10 minutes)

(The House re-assembled at 12.51 P.M and the Hon'ble Speaker was in the Chair.)

సభా కార్యక్రమము

MR. SPEAKER: Please resume your seats. Now General Discussion on Budget. Sri A. Revanth Reddy Garu.

(At this juncture, almost all the Hon'ble Members belonging to the Treasury Benches were raising slogans that Sri A. Revanth Reddy should render apology.)

MR. SPEAKER: Please maintain silence. Please resume your seats. రేవంత్ రెడ్డి గారు, రేవంత్ రెడ్డి గారు.

(At this juncture, the Hon'ble Members from the Treasury Benches were continuously raising slogans that Sri A. Revanth Reddy should render apology.)

శ్రీ ఏ. రేవంత్ రెడ్డి (కొడంగల్)ః అధ్యక్షా, నేను బడ్జెట్ విషయమ్మై మాట్లాడాలంటే హౌస్‌ను ఆర్డర్‌లో పెట్టండి. హౌస్‌ను ఆర్డర్‌లో పెడితే నేను తప్పకుండా బడ్జెట్ మీద మాట్లాడుతాను. టిఆర్ఎస్ సభ్యులు, ప్రభుత్వం వాళ్ల బండారం బయటపడుతదని, వాళ్ల బ్రతుకులన్ని ప్రజలకు తెలుస్తాయని ఈ రకంగా అల్లరి చేయడం మంచిది కాదు. దయచేసి శాసనసభ వ్యవహారాల మంత్రి కూడా సభను డిస్టర్బ్ చేయడం మంచిది...........

2.45 మ. (అంతరాయం)

శ్రీ టి. హరీశ్‌రావుః అధ్యక్షా, బడ్జెట్‌పై ఎవరు ఎంతసేపు మాట్లాడిన వినడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఇక్కడ ఎవరికో భయపడే ప్రభుత్వం మాది కాదు, ఎవరు మాట్లాడినా, ఎంతసేపు మాట్లాడినా సమాధానం చెప్పే శక్తి, సామర్థ్యం ఈప్రభుత్వానికి

ఉన్నది. మీరు మా ప్రభుత్వం నడిచే తీరు గత 3రోజులుగా చూస్తున్నారు. రాత్రి 10.30 గం.ల వరకు కూడా సభ నడిపి గత సాంప్రదాయలకు కూడా వ్యతిరేకంగా అందరికి అవకాశం వచ్చే విధంగా చేస్తున్నాము. ఎంత ఎక్కువ చర్చ జరిగితే అంత మంచిదని ప్రభుత్వం భావిస్తున్నది. మేము గత 10 సంవత్సరాలుగా ఈసభలో ఉన్నాము. కానీ, ఏనాడు కూడా మాకు చర్చించే అవకాశం రాలేదు. చాలా సందర్భాల్లో క్వశ్చన్ అవర్ జరిగేది కాదు. ప్రతి సందర్భంలో వాయిదా పడేది. కానీ, ఈ రోజు ఈ సభ జరగాలి, అర్థవంతమైన చర్చ జరగాలని మా ప్రభుత్వం కోరుకుంటుంది. గౌరవసభ్యుడు మాట్లాడుతు ఇక్కడెవరో ఈరోజు భయపడుతున్నారనో, మా గొంతు నొక్కుతున్నారనో మాట్లాడటం జరిగింది. చాలా క్లియర్‌గా గౌరవసభ్యుడు తప్పు మాట్లాడిన విషయం సభ మొత్తం ధృవీకరించింది. అన్ని పక్షాలు కూడా భేషరతుగా క్షమాపణ చెప్పాలని చెప్పిన తరువాత, గౌరవసభ్యుడు హుందాగా క్షమాపణ చెప్పిన తరువాత వారు మాట్లాడితే మాకేమీ ఇబ్బందిలేదు.

ఈరోజు మా ప్రభుత్వంపై పదేపదే అర్థసత్యాలు మాట్లాడి, నోటికి వచ్చినట్లు మాట్లాడుతాననే ధోరణి మంచిది కాదు. మేం కోరేదొక్కటే మేం చాలా స్పష్టంగా ఆధారాలతో హైదరాబాద్‌లో నమోదు చేసుకోలేదనే విషయాన్ని నోడల్ అధికారి ఇచ్చిన ధృవీకరణ పత్రాన్ని తీసుకువచ్చి మా గౌరవమంత్రి గారు చెప్పడం జరిగింది. ఇంత స్పష్టంగా బయటపడిన తరువాత, నేను తప్పు మాట్లాడిన పత్రికల్లో వచ్చిన దాన్ని చూసుకొని మాట్లాడినా, చింతిస్తున్నా, క్షమాపణ చెబుతున్నాని చెబితే ఇష్యూ అయిపోతది. వారు బడ్జెట్ మీద మాట్లాడొచ్చు. మాకు అభ్యంతరం లేదు. మాట్లడమనండి. చర్చ జరగడానికే ఈ సభ ఉంది. వర్కింగ్ లంచ్ పెట్టుకున్నాం. ఆర్థికమంత్రి గారు సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు. యావత్ ప్రభుత్వం కూడా సిద్ధంగా ఉన్నది. మీరు ఇవ్వాళ భేషజాలకు, అనవసరంగా పంతాలకు, పట్టింపులకు పోకండి. ప్రతి ఇంట్లో కూడా మహిళలున్నారు. ఇది రాష్ట్రంలో ఉన్న మహిళా లోకానికున్న సమస్య. సాటి మహిళను గౌరవించుకోవాల్సిన బాధ్యత ఉన్నది. ఒక గౌరవ ప్రజా ప్రతినిధి మీద ఈ రకంగా మాట్లాడం మంచిది కాదు. నేనొక్కటే కోరుతున్నాను. వెంటనే భేషరతుగా క్షమాపణ చెప్పి వారిని బడ్జెట్ మీద మాట్లాడమనండి.

మేము, మా ప్రభుత్వం సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాము. సీనియర్ సభ్యులు దయాకర్ రావు గారిని కోరేదేమనగా మీ సభ్యుడిని క్షమాపణ చెప్పమనండి, బడ్జెట్ మీద మాట్లాడమనండి. వారు మాట్లాడిన మాటలను విరమించుకోవాలని యావత్ సభ, అన్ని పక్షాలు కూడా కోరినాయి. ఈ రోజు అన్ని పక్షాల కోరిక కాదని, అదే పద్ధతి పాటిస్తే ఇది మహిళలను అవమానించడం, సభ సాంప్రదాయాలను ఉల్లఘించడం, యావత్ సభను అగౌరవపర్చడమే అవుతుంది. భేషరతుగా క్షమాపణ చెప్పమనండి, బడ్జెట్ మీద మాట్లాడవల్సిందిగా మీ ద్వారా వారిని విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్‌: రేవంత్‌రెడ్డి గారు మీరు మాట్లాడండి.

(At this stage, the Hon'ble Members belonging to the Treasury Benches were still raising slogans that Sri A. Revanth Reddy should render apology.)

శ్రీ ఏ. రేవంత్ రెడ్డి: అధ్యక్షా, సభను సజావుగా పెడితే నేను తప్పకుండా మాట్లాడుతాను. కాబట్టి సభను ఆర్డర్‌లో పెట్టి, సభ్యులను సజావుగా ఉంచితే అన్ని విషయాలపైన కూలంకషంగా చర్చించడానికి, నేనేసిన ప్రశ్నల విషయంలో గానీ, పారిపోయిన ప్రభుత్వం గురించి కానీ, తప్పించుక తిరుగుతున్న మంత్రివర్గం గురించి కానీ, ...

MR. SPEAKER: Now, the House is adjourned for 10 minutes.

(The House then adjourned at 12.59 P.M)

(విరామానంతరం సభ మ.2.47 ని.లకు ప్రారంభమైంది.)

(గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు.)

సభా కార్యక్రమము (కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్: రేవంత్ రెడ్డి

(అంతరాయం)

శ్రీ టి. హరీశ్‌రావు: క్షమాపణ చెప్పిన తరువాత ఆయనను మాట్లాడమనండి.

శ్రీ ఏ. రేవంత్ రెడ్డి: అధ్యక్షా............

(టిఆర్ఎస్ సభ్యులు "చెప్పాలి చెప్పాలి క్షమాపణ చెప్పాలి' అని నినాదాలు చేయసాగారు.)

శ్రీమతి కొండా సురేఖ (వరంగల్–ఈస్ట్): గత మూడు రోజులుగా ఒక ఇష్యూ మీద రేవంత్‌రెడ్డి గురించి ఈ సభలో చర్చ జరుగుతోంది. ప్రూఫ్స్ ఉంటే చూపించమని, లేకపోతే భేషరతుగా క్షమాపణ చెప్పమని అన్ని పక్షాల సభ్యులు కూడా చెప్పడం జరిగింది. ఈ సభ మూడ్‌ను బట్టి క్షమాపణ చెబుతారా లేదా అనేది చెబితే సభాపక్షం నుండి ఆలోచిస్తాము. ఆయన బడ్జెట్ మీద మాట్లాడుతున్నాడు. మేము అడిగిన దాని గురించి ఒక్క మాట

కూడా చెప్పడం లేదు. సభను తప్పు దోవ పట్టించాడు. అనవలసిన మాటలన్నీ అన్నాడు. మొన్న అలాగే చేశాడు, నిన్న కూడా అలాగే చేశాడు. ఆయన మాట్లాడింది ఎవరి గురించో కాదు, స్వయానా ముఖ్యమంత్రిగారి కూతురు, పార్లమెంట్ సభ్యురాలు అయిన ఆమెకే ఈ సభలో అన్యాయం జరుగుతుంటే అందరూ చూస్తూ ఊరుకుంటే ఎలా? అదే విధంగా ఈ సభలో ఎంతో మందికి అన్యాయం జరిగే అవకాశం ఉంటుంది. కాబట్టి ఆ మాటలను విత్‌డ్రా చేసుకొని క్షమాపణ చెబుతారా, చెప్పరా? ఈ రెంటిలో ఏదో ఒకటి చెబితే తరువాత మేము ఆలోచించుకుంటాము.

శ్రీ కె. చంద్రశేఖర్‌రావు (ముఖ్యమంత్రి): అధ్యక్షా, శాసనసభలో హాట్‌గా చర్చ జరిగే సందర్భంలో కొన్ని మాటలు దొర్లుతూ ఉంటాము. ఇందిరాగాంధీగారి లాంటి మహనీయురాలు ప్రధానమంత్రి హోదాలు ఒక సందర్భంలో సభకు క్షమాపణ చెప్పింది. ఏది పడితే అది మాట్లాడగలుగుతాము, ఏ మాట అయినా, ఎవరి మీద అయినా ఆరోపణ చేయగలము, అనగలము అనేది చాలా బాధ కలిగించే అంశము. తెలంగాణా రైతాంగం ఒక పక్క కరెంటు లేక తల్లడిల్లుతున్నారు. ప్రభుత్వం న్యాయ పోరాటం చేయడానికి ముందుకు పోతుంది. అటువంటి సభలో చర్చ వస్తే రాష్ట్రాన్ని తప్పుదోవ పట్టించే విధంగా అది పబ్లిక్ డొమైయిన్‌లో మాట్లాడుతున్నాడు. సభ్యులు మాట్లాడేటప్పుడు ఒక్కో సందర్భంలో క్రాస్‌టాక్ జరుగుతూ ఉంటుంది. టిఆర్ఎస్ సభ్యులు మాట్లాడబోతుంటే ** అని సాటి శాసనసభ్యుని అనవచ్చా? ఎక్కడైనా బడ్జెట్ ప్రవేశపెడతారు. బడ్జెట్ ప్రవేశపెట్టిన తరువాత వెంటనే టివిలో కెసిఆర్‌గారి ఫ్యామిలీ బడ్జెట్ అని అనవచ్చా? ఎట్టి పరిస్థితులలో అటువంటి మాటలను అంగీకరించడానికి మేము సిద్ధంగా లేము. వంద శాతం నేను తప్పు చెప్పాను, సభను మిస్‌గైడ్ చేశానని, అపాలజీ చెబితే సరే లేదంటే మీరు ఏది చెబితే అది.

(అంతరాయం)

శ్రీ ఇ. దయాకర్‌రావు: అధ్యక్షా, ...

మిస్టర్ స్పీకర్: దయాకర్‌రావుగారు మీరు కూర్చోండి. రేవంత్‌రెడ్డిగారూ, నిన్నటి నుండి సభ మూడ్ చూస్తున్నారు. మీరు క్షమాపణ చెబితే తప్ప ప్రొసీడింగ్ జరిగే పరిస్థితి లేదు.

శ్రీ ఇ. దయాకర్‌రావు: చంద్రబాబు బూట్లు నాకమని మీరు అనలేదా?

(టిఆర్ఎస్ సభ్యుల నుండి అంతరాయం)

మాకు మైకు ఇవ్వండి.

Expunged as ordered by the Chair

2014-2015 సంవత్సరానికి వార్షిక ఆదాయ - వ్యయ పట్టిక (బడ్జెట్)పై - చర్చ (ఐదవరోజు)

శ్రీ ఇ. రవీందర్‌రెడ్డి: అధ్యక్షా, తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు తరువాత తొలి బడ్జెట్ మీద మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు నా కృతజ్ఞతలు. దశాబ్దాల పాటు దోపిడికి గురై పరాయి పాలనలో బ్రతుకే పరాధీనమై అభివృద్ధి అనే పదానికి ఆమడ దూరం పోయిన నాలుగు కోట్ల తెలంగాణా ప్రజలు, మా ఉద్యమ నాయకుడు తెలంగాణా గుండె చప్పుడైన కెసిఆర్ నాయకత్వంలో తమ నిర్లిప్తత నుండి మేలుకొని ఉద్యమ తరంగాలై ఉవ్వెత్తున ఎగిసిన కెరటాలై తరతరాల బానిసత్వాన్ని తరిమి వేసి వలస పాలకుల కుట్రలను ఉక్కుపిడికిలితో పిండి చేసి తమ ఆత్మగౌరవ బావుటాను ఎగురవేసి తమ స్వంత రాష్ట్రాన్ని సాధించుకున్న ప్రస్తుత తరుణంలో దశాబ్దాలుగా పేరుకుపోయిన నిర్లక్ష్యపు సౌధాలను కూల్చివేసి అభివృద్ధి దీపికల వైపుకు రాష్ట్రాన్ని మర్చాలంటే నిర్దిష్ట లక్ష్యంతో మొక్కవోని దీక్షతో ఒక మహా క్రతువునే చెయ్యాల్సి ఉంటుంది. ఆ మహా సంకల్పంతో ఆ దిశగా వేసిన మొదటి అడుగే ఈ బడ్జెట్ అధ్యక్షా. నవనాడులు కుంగిపోయి జవసత్వాలు ఉడిగిపోయిన తెలంగాణాను బంగారు తెలంగాణాగా పునః నిర్మాణం చేయాలనే దృఢ సంకల్పంతో సమస్యలను కూకటి వేళ్లతో పెకిలించాలని సమస్యల యొక్క మూలాలకు వెళ్లి అక్కడి నుండి ప్రక్షాళన మొదలు పెట్టాలనే సంకల్పంతో అన్ని రంగాలకు ప్రాధాన్యం కల్పిస్తూ ప్రజల మనోభావాలను ప్రతిబింబించే విధంగా చేసిన బడ్జెట్ అధ్యక్షా.

(ఈ దశలో టిడిపి సభ్యులు పోడియం వద్దకు వచ్చారు.)

లక్ష కోట్ల బడ్జెట్ మాత్రమే కాదు, బంగారు తెలంగాణా లక్ష్యాన్ని సాధించే బడ్జెట్ అని చెప్పవచ్చు. మా కెసిఆర్‌గారికి తెలంగాణా సాధించే క్రమంలో ఎన్ని ఒడిదొడుకులు ఎదురయ్యాయో మీకు తెలుసు. పార్టీ పెట్టిన రోజున టిఆర్ఎస్ పార్టీ పుట్టింది ఏమవుతుందోనని చాలామంది నాయకులు అన్నారు. మాకు చిత్తశుద్ధి ఉంది, ఎన్నో పోరాటాలు చేసి తెలంగాణా సాధించాము. అయినా కెసిఆర్‌గారు చాలా ధైర్యంగా ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్లారు. ఉద్యమకారులలో అభద్రతా భావం రాకుడదని ఆయన చాలా కృషి చేశారు. భారత స్వాతంత్రోద్యమంలో గాంధీగారు ఎలా పోరాటం చేశారో , తెలంగాణా ఉద్యమంలో కెసిఆర్‌గారు కూడా అలాగే ఉద్యమించి పోరాటం చేసి తెలంగాణా గాంధీలాగా కెసిఆర్‌గారు తన పాత్ర పోషించారు. ఆయన చేసిన పోరాటం, ఆయన గుండెధైర్యం, మరువలేనిది.

ఇదే సభలో టీఆర్ఎస్ పార్టీకి చెందిన వారు పది మంది ఎమ్ఎల్ఏలు కూడా లేనప్పుడు, వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిగారు మాట్లాడుతూ చాలా వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఇదే సభలో పట్టుమని పది మంది ఎమ్ఎల్ఏలు గెలవలేదు రాజేంద్ర, తలకాయ ఎక్కడ పెట్టుకుంటావు అని వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిగారు అన్నారు. మరి ఇదే సభలో అదే రాజేంద్రుడు తెలంగాణా రాష్ట్ర ఆర్థిక మంత్రిగా బడ్జెట్ ప్రవేశ పెట్టడం చాలా సంతోషంగా ఉంది. ఇదే అసెంబ్లీలో పైకి ఎక్కి బ్లాకు జెండాలు పాతిన రోజులు గుర్తుకు వస్తున్నాయి అధ్యక్షా. ఇదే నిండు సభలో మా తెలంగాణా మాకు కావాలి, అప్పటివరకు నిద్రపోమని అన్నాము. ఆ విధంగా నిండు సభలో రాత్రి ఇక్కడే పడుకుంటే పోలీసులను పెట్టి మమ్ములను జైలులో పెట్టిన సందర్భం ఉంది. మిలియన్ మార్చ్ రోజు ట్యాంక్‌బండ్ మీదకు రావాలని జెఏసి పిలుపు ఇచ్చినప్పుడు పోలీసులు మమ్ములను అడ్డగించి అరెస్ట్ చేసిన సందర్భంలో నేను, హరీష్‌రావుగారు తప్పించుకొని ట్యాంక్‌బండ్ ఎక్కాలని, నేను హరీష్‌రావు సైకిల్‌మోటరు మీద జలవిహార్‌కు వెళ్లి, అక్కడ బోటు ద్వారా వెళుతున్న సందర్భంలో ఆక్టోపస్ పోలీసులు మా చుట్టుముట్టి అరెస్ట్ చేయడానికి వస్తే, మేము ఇందులో దూకి చస్తామని అన్నాము. ఆ సంఘటన చాలా బాధ కలిగిస్తుంది. ఖచ్చితంగా ట్యాంక్‌బండ్ ఎక్కాలనే లక్ష్యంతో మేము ఎంతో కష్టానికి ఓర్చి ట్యాంక్‌బండ్ ఎక్కడం జరిగింది.

3.00 మ.

ఎన్నో ఉద్యమాలు చేసాము. కాంగ్రెస్, తెలుగుదేశం నాయకులు ఎంతో ఘోరంగా మాట్లాడారు. మేము కూడా సహకరించామన్నారు. 1200 మంది చనిపోయారు. చనిపోయిన వారి దగ్గరకు వెళ్లలేదు.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం వద్దనే ఉండి సభకు అంతరాయం కలిగిస్తూనే ఉన్నారు)

సభా కార్యక్రమము

శ్రీ టి. హరీష్‌రావు : అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ సభ్యులను వారి స్థానాలకు వెళ్లి కూర్చోవలసిందిగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. వారి సభ్యుడికి మూడు సార్లు మైక్ ఇచ్చారు. మైక్ ఇచ్చినప్పుడు ఆ అవకాశాన్ని వినియోగించుకోకుండా ఈ సభను తప్పుదోవ పట్టిస్తూ, సభా మర్యాదలను పాటించకుండా ఒక మహిళా పార్లమెంట్ సభ్యురాలిని కించపరిచే విధంగా మాట్లాడారు. వారికి బడ్జెట్ పై మాట్లాడే అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను. సమర్థవంతమైన చర్చ జరగాలని కోరుతున్నాను. గౌరవ సభ్యుడు బెంగుళూరు ఎల్‌డిసికి సంబంధించిన పేపర్లు పంపిస్తానని అన్నారు. వారు సమాచారం ఇవ్వకుండా సభను తప్పుదోవ పట్టించారు. ఈ సభలో ఏదైనా మాట్లాడవచ్చు, ఏమి చేసినా చెల్లుతుంది అనే తీరులో వ్యవహరించారు. ఇందిరాగాంధీ లాంటి మహానాయకురాలు సైతం క్షమాపణ చెప్పారు. మేము కూడా చాలా సందర్భాలలో క్షమాపణ చెప్పాము. వారు అవకాశాన్ని వినియోగించుకోని సందర్భంలో మీరు రవీందర్ రెడ్డిగారికి మాట్లాడానికి అవకాశం కల్పించారు. ఇవ్వాళ ఆర్థిక మంత్రి గారు సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది. కాంగ్రెస్ పార్టీ నుండి భట్టి విక్రమార్క గారు మాట్లాడాలి. ఇంకా కొంతమంది గౌరవ సభ్యులు కూడా మాట్లాడాలి. అక్కడ కౌన్సిల్‌లో సభ్యులు వెయిట్ చేస్తున్నారు. దయచేసి వారిని కూర్చోవలసినంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ ఇ. రవీందర్ రెడ్డి : అధ్యక్షా, వారు డిస్టర్బ్ చేస్తుంటే ఎలా మాట్లాడాలి?

(అంతరాయం)

MR. SPEAKER: Please take your seats.

(INTERRUPTIONS)

శ్రీ ఇ. రవీందర్ రెడ్డి : అధ్యక్షా, గత ప్రభుత్వ హయాంలో ఎన్నో బోగస్ రేషన్ కార్డులను జారీ చేశారు.

(ఈ సందర్భంగా పోడియం వద్దనున్న తెలుగుదేశం పార్టీ సభ్యులు "We want justice, we want justice" అంటూ సభకు అంతరాయం కలిగించారు)

శ్రీ టి. హరీష్‌రావు : అధ్యక్షా, పదే పదే విజ్ఞప్తి చేసినా సభను అడ్డుకునే ప్రయత్నం చేశారు. బడ్జెట్ పై చర్చను పూర్తి చేయాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. బిఏసి నిర్ణయం ప్రకారం ఆర్థికమంత్రి గారు సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది. మాకు ఇష్టం లేకపోయినా, సభ జరగాలి కాబట్టి తప్పనిసరి పరిస్థితిలో ఈ తీర్మానాన్ని మూవ్ చేస్తున్నాను.

ప్రభుత్వ తీర్మానము

1. తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుల సస్పెన్షన్ గురించి

Speaker sir, I beg to move:

" That under sub rule 2 of Rule 340 of Rules of Procedure and Conduct of Business in the Legislative Assembly, the following Members named

by the Hon'ble Speaker be suspended from the service of the House for this Week :

1) Sri A. Gandhi
2) Sri M. Gopinath
3) Sri M. Kishan Reddy
4) Sri T. Prakash Goud
5) Sri S. Rajender Reddy
6) Sri G. Sayanna
7) Sri S. Venkata Veeraiah
8) Sri K.P. Vivekananda "

MR. SPEAKER: Motion moved. The question is that:

" That under sub rule 2 of Rule 340 of Rules of Procedure and Conduct of Business in the Legislative Assembly, the following Members named by the Hon'ble Speaker be suspended from the service of the House for One Week :

1) Sri A. Gandhi
2) Sri M. Gopinath
3) Sri M. Kishan Reddy
4) Sri T. Prakash Goud
5) Sri S. Rajender Reddy
6) Sri G. Sayanna
7) Sri S. Venkata Veeraiah
8) Sri K.P. Vivekananda "

(PAUSE)

The motion was carried and the Members named were suspended from the service of the House for One Week.

(At this juncture, Sri A. Revanth Reddy and Sri E. Dayakar Rao also rushed to the podium and demanded justice. Further, they shouted slogans "We want Justice")

2. తెలుగుదేశం పార్టీకి చెందిన మరో ఇద్దరు శాసనసభ్యుల సస్పెన్షన్ గురించి

SRI T. HARISH RAO: Speaker sir, Sri A. Revanth Reddy and Sri E. Dayakar Rao are trying to stall the proceedings of the House. I request you to kindly suspend both of them also.

I beg to move:

" That under sub rule 2 of Rule 340 of Rules of Procedure and Conduct of Business in the Legislative Assembly, the following Members named by the Hon'ble Speaker be suspended from the service of the House for One Week :

J-27-6

1) Sri A. Revanth Reddy
2) Sri E. Dayakar Rao "

SPEAKER: Motion moved. The question is:

" That under sub rule 2 of Rule 340 of Rules of Procedure and Conduct of Business in the Legislative Assembly, the following Members named by the Hon'ble Speaker be suspended from the service of the House for One Week :

1) Sri A. Revanth Reddy
2) Sri E. Dayakar Rao "

The motion was carried and the Members named were suspended from the service of the House for One Week.

(ఈ సందర్భంగా సస్పెండ్ అయిన సభ్యులను మార్షల్స్ సభ నుండి బయటకి తరలించారు)

సభా కార్యక్రమము

శ్రీ కె. జానారెడ్డి (నాగార్జునసాగర్): అధ్యక్షా, మీరు ఈ పరిస్థితిని గమనించవలసిన అవసరం ఉంది. ఒక పక్కనే చూస్తూ, ఒకే పక్కే గమనించడం సరికాదు. ఇతర సభ్యుల సైకాలజీని గమనించాలి. సభకు హుందాతనం వచ్చే విధంగా సలహాలు, సూచనలు ఇద్దామనుకుంటే మీరు చూడడం లేదు, మీ కార్యదర్శి గారు చూడడం లేదు. సభను హుందాగా నడుపుకోవాలి. ఇప్పుడే సభలో ఒకరిద్దరు మాట్లాడారు. సభలో ఎప్పటి నుండో ఈ విధంగా చేయడం ఒక అలవాటుగా మారిపోయింది. కొందరు కక్షగా, కొంత మంది అనవసర విషయాలు లేవనెత్తి, అవమానకరంగా మాట్లాడడం, కించపరిచే విధంగా మాట్లాడడం జరుగుతుంది.

3.15 మ. కానీ ఏ పక్షాన్ని కూడా ఆ విధంగా వ్యవహరించడం సబబు కాదు. నా మొదటి గవర్నర్ గారి ప్రసంగంలోనే ప్రభుత్వ పక్షానికి, ఇతర పక్షాలకు కూడా విజ్ఞప్తి చేసిందేమిటంటే ఒకరినొకరు పరస్పరం గౌరవించుకుంటూ ప్రతిపక్షాలు లేవనెత్తిన ఇష్యూలు ప్రజల బాధగా ఉండాలి గానీ మన బాధగా ఉండకూడదు. ఏదైనా సమస్య మీద ఎవరైనా సీరియస్ అయితే ఆ సమస్య మీద సీరియస్ కానీ, వ్యక్తి మీద సీరియస్ ఉండకూడదు, లేదంటే అధికారం మీద సీరియస్‌గా ఉండకూడదు. ఈ విధానం అవలంభించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి మంచిది. ఇది ప్రజలందరూ గౌరవిస్తారు. గత కొన్ని సంవత్సరాలుగా సభ సజావుగా జరగడం లేదని ప్రజలు అనుకుంటున్నారు. అందులో మనం తెలంగాణ ప్రాంత ప్రజల కోసం పోరాడుతూ ఒక నూతనత్వాన్ని కలుగజేసుకుంటారని ఆశించారు. కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో విధి విధానాలు మొత్తంగా కొత్త

ఒరవడి, కొత్త హుందాతనం, పరస్పరం గౌరవించుకోవడం ప్రజా సమస్యలు పరిష్కరించడంలో మన సీరియస్‌నెస్, ఆ తరువాత ఎవరు ఏం చేస్తున్నారనేది ప్రజలు గమనిస్తూ అయిదు సంవత్సరాల వరకు వారి ఆలోచనకు వదిలిపెట్టడం మనకు సబబుగా ఉంటుంది.

ఉదాహరణకు ఇవ్వాళ జరిగిన ఉదంతంలో ఒక సభ్యుడు వ్యవహరించిన తీరు గురించి అతని ఆత్మ విమర్శకు గానీ అతని విజ్ఞతకు గానీ లేదంటే అతను విత్‌డ్రా చేసుకోవలసిన అవసరాన్ని గానీ లేదంటే ప్రభుత్వమిచ్చిన సమాచారం ఆథెంటిక్ కాబట్టి ప్రజలు గమనించి ఇటువంటి తప్పుడు ప్రశ్నలను అడిగే సభ్యులను ప్రజలే తగిన విధంగా వారి వైపున వ్యవహరించడానికి ప్రయత్నం చేస్తారు. అయినప్పటికీ సభ్యుడు వ్యవహరించిన తీరుపైన సభ్యులు అభ్యంతరాన్ని లేవనెత్తారు, ప్రభుత్వం వైపు నుంచి కూడా తెలియజేశారు. సభ్యుడు అడిగింది స్వల్ప ప్రశ్న. ఆ స్వల్ప ప్రశ్నలో ఉన్న సారాంశం ప్రకారం కుటుంబ సర్వే రెండు చోట్ల నమోదు చేసుకుంటే కూడా వచ్చే ఇబ్బంది, పొరపాటు ఏం లేదు. రెండు చోట్ల నమోదు చేసుకోవడం తప్పని సభ్యుడు తీవ్రాతి తీవ్రంగా పట్టుపట్టడం కూడా సమంజసం కాదు. సభ్యుడు లేవనెత్తిన ప్రశ్నకు ప్రభుత్వం పెద్ద మనసుతో ఆథెంటిక్‌గా రెండు చోట్ల పేరు నమోదు చేసుకోలేదని సమాచారాన్ని చూపించినప్పుడే సంబంధిత సభ్యుడి నోరు మూయించినట్లుగానే భావించాలి. లేదంటే సభ్యుడు తొందరపాటుతో నాకొచ్చిన సమాచారం మేరకు నేను చెప్పాను, దానిని విత్‌డ్రా చేసుకుంటున్నానని లేదంటే క్షమించమని కోరినా కూడా అభ్యంతరమేమీ లేదు. అది సభ్యుడి విజ్ఞతకి వదిలిపెట్టాల్సిన అంశం. లేదంటే భవిష్యత్తులో ఏ సభ్యుడు ఈ రకంగా తప్పుడు సమాచారాన్ని సభలో చెప్పకూడదని చెప్పి సభను ముందుకు సాగిస్తే చాలా హుందాగా ఉంటుంది. ఒకవేళ సభ్యుడు క్షమాపణే చెప్పాలంటే ఇకముందైనా ఎవ్వరైనా సరే అవమానపరిచే విధంగా, కించపరిచే విధంగా సభలోని ఏ సభ్యుడు మాట్లాడినా అటువంటి సభ్యుడితో క్షమాపణ చెప్పిస్తారా అని అడుగుతున్నాను. క్షమాపణ చెప్పకపోతే ప్రభుత్వం వెంటనే స్టాల్ చేస్తారా? ప్రభుత్వానికి మెజారిటీ ఉంటుంది. ఆ ప్రభుత్వంలో సభ్యుడు క్షమాపణ చెప్పనంటే ఎవరు బయటికి వెళ్లాలి? అందుచేత ప్రభుత్వానికి మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నదేమిటంటే సంబంధిత అంశం గురించి మరొకసారి పునఃపరిశీలించాలని కోరుతున్నాను. భవిష్యత్తులో ఎవరైనా సభ్యుడు ఏ పార్టీకి చెందినవారైనా సరే తప్పుడు సమాచారం సభలో చెబితే ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకుంటుందని చెప్పినట్లుగా అయింది. అందుకని మనం పరస్పరం ఆత్మావలోకనం చేసుకొని ఇకముందు ఏ పార్టీ నుంచి కూడా ఇటువంటి పరిస్థితులు రాకుండా చూసుకోవాలి. అందువల్ల ప్రభుత్వం ఒకసారి పునఃపరిశీలన చేసుకొని సస్పెన్షన్‌ను విత్‌డ్రా చేసుకొని సభ్యుని ఆత్మ విమర్శకు, విజ్ఞతకు, ఇటువంటి చర్యలు మున్ముందు రాకూడదనే అంశానికి వదిలేసి సభ ముందుకు సాగిద్దామని నేను కోరుతున్నాను.

శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్ ప్రభాకర్ : అధ్యక్షా, కొన్ని సంఘటనలు సభలో ఉన్న సభ్యులందరినీ బాధ కలిగిస్తున్నాయి. ప్రభుత్వం, ప్రతిపక్షాలు కలిసి ప్రజలను ఒక మార్గంలో పయనింపచేయడానికి అనేక రకాల అంశాలపైన చర్చిస్తున్నారనే అంశాన్ని మనం ఒక సందేశపూర్వకంగా ఈ తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి ఇవ్వాల్సిన అవసరమున్నది. సభ్యుడు కొంత తప్పుడు సమాచారం చెప్పిన విషయం మనకందరికీ తెలిసిందే. దానికి సంబంధించి కొన్ని పత్రాలు, ఆధారాలు ఉన్నాయని తమకు సమర్పించడం కూడా విధితమే. అధికారపక్షం, ప్రతిపక్షాలు కలిసి సభలో చర్చలు జరపాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో మనకున్న విశేషాధికారాల ద్వారా వాస్తవాలను పరిశీలించి వాస్తవాల ఆధారంగా దాంట్లో ఉన్న సత్యమెంత, సత్యదూరమెంత అనే అంశాన్ని సభాపతిగా సభకు ఒక రూలింగ్‌నిచ్చి సభ్యుని విజ్ఞతకు వదిలేసి చర్చలు సజావుగా జరిగే విధంగా చూడవలసిన బాధ్యత సభలోని అందరిపైనా ఉన్నదని భావిస్తున్నాను. సభ్యులను సస్పెన్షన్ చేసుకుంటూ పోతుంటే ఈ సభలో మిగిలేది కేవలం అధికార పక్షమే. కొన్ని సందర్భాలలో అధికారపక్ష సభ్యులు కూడా అనేక రకాలుగా మాట్లాడుతున్న తరుణంలో వారిని సస్పెన్షన్ చేయించే అధికారం ప్రతిపక్షాలకు లేదు. కానీ దానిని కూడా అతిక్రమించి కొన్ని సందర్భాలలో అధికారపక్షసభ్యులు మాట్లాడుతున్న మాటలు ప్రతిపక్షసభ్యులకు తూటాల్లాగా తగులుతున్నదనే విషయం మనకందరికీ తెలుసు.

గతంలో శాసనసభ సమావేశాల సందర్భంలో ఇప్పుడున్న అధికారపక్షసభ్యులు, ప్రతిపక్షసభ్యులు అనేకమార్లు రకరకాల వ్యాఖ్యలు చేశారు, వాటిని ఉపసంహరించుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి. సభను సజావుగా నడపడానికి అధికారపక్షమే చొరవ తీసుకోవాలి. సభలో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఏ ఒక్క సభ్యుడు ఎవరిని కించపరిచినా, అవమానపరచినా, అన్‌పార్లమెంటరీ ల్యాంగ్వేజీ మాట్లాడినా చర్యలు తీసుకోవాలి. కాబట్టి ఇలాంటి సంఘటనలు మరలా పునరావృతం కాకుండా ఉండాలంటే సభాపతిగా మీరు అధికారపక్షం, ప్రతిపక్షం కట్టుబడి ఉండే విధంగా ఒక రూలింగ్ ఇవ్వాలని కోరుతూ ప్రతిపక్ష సభ్యులను సస్పెండ్ చేసిన విషయాన్ని

మరొక్కసారి పునరాలోచన చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఈటల రాజేందర్: అధ్యక్షా, కొత్త రాష్ట్రం, కొత్త శాసనసభ కాబట్టి కొత్త సాంప్రదాయాలతో సభ నడుపుకోవాలని భావించాం. అధికారపక్షం గతంలో ఎన్నడూ లేని విధంగా ఎన్ని రోజులైనా, ఎన్ని గంటలైనా సభ జరుపుకోవాలని మాటల్లోనే చెప్పడం కాకుండా స్వయంగా ఆచరణలో జరుగుతున్నది. మొన్న గౌరవ మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డిగారి మీద పత్రికలో ఒక వార్త వచ్చినప్పుడు వారు ఆరోజు ఈ సభలో లేనందున స్వయంగా గౌరవ ముఖ్యమంత్రి గారు లేచి పత్రికలో వచ్చిన వార్త తప్పని స్వయంగా మంత్రిగారే నాకు చెప్పారని చెప్పారంటే మా హుందాతనం గురించి గౌరవ సభ్యులు అర్థం చేసుకోవాలి. టి.విలలో ఒకరి గుండెను గాయపరిచే విధంగా మాట్లాడిన తరువాత ఆ గాయాన్ని మాన్చలేరు. సభలోనే కాకుండా సభ బయట కూడా ప్రభుత్వం మీద, ప్రభుత్వాన్ని నడిపే పెద్దల మీద, మంత్రుల మీద మాట్లాడే భాషను ఏ విధంగా అర్థం చేసుకోవాలో చెప్పాలని కోరుతున్నాను. ఉద్యమాలు జరుగుతున్న సందర్భంలో ఉద్యమాలకు తగినట్లుగా ప్రజల ఆవేదనను, దుఃఖాన్ని దృష్టిలో పెట్టుకొని మాట్లాడే చర్యలు వేరుగా ఉంటాయి. అన్ని పార్టీలకు చెందిన ప్రతిపక్ష సభ్యులు సభ సాక్షిగా సభ్యుడు తప్పుడు సమాచారాన్ని లేవనెత్తారు కాబట్టి దానిని సభ్యుడు విత్‌డ్రా చేసుకోవాలి లేదంటే సంజాయిషీ చెప్పాలని చెబితే అందరి సూచనలను సభ్యుడు పెడచెవిన పెట్టారంటే వారి సంస్కారం గురించి మనం ఆలోచించాలి. ప్రతిపక్ష సభ్యులు చేసిన సూచనలను మా ప్రభుత్వం గౌరవిస్తుంది, ఆచరిస్తుంది. కానీ పదే పదే ప్రతిపక్ష సభ్యులు సభ్యుడిని జరిగిన పొరపాటుకు క్షమాపణ చెప్పమని కోరినా క్షమాపణ చెప్పకపోవడం మంచి పద్ధతా అని అడుగుతున్నాను.

అంతే కాకుండా విద్యుత్తుకు సంబంధించి పిపిఏలను రద్దు చేయమని చంద్రాబునాయుడు గారు కోరారు. మేం ఒక యూనిట్ కరెంటును కూడా తెలంగాణకు ఇవ్వమని చెప్పారు. తెలంగాణలో రైతుల పంటలు ఎండిపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్న సందర్భంలో ఆ ఆత్మహత్యల మీద వారు బస్సు యాత్రలు చేసి శవాల మీద రాజకీయాలు చేసుకుంటూ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గారు నేను ఇరవైనాలుగు గంటల కరెంటు రైతులకు ఇస్తానని చెబుతున్నారు. తెలుగు భాషను మాట్లాడే రెండు రాష్ట్రాలు, అన్నదమ్ముల మాదిరిగా కలిసున్నాం, అన్నదమ్ముల మాదిరిగా విడిపోయాం, విడిపోయి కూడా అన్నదమ్ముల మాదిరిగా కలిసుందామని చెప్పే మాటలకు ఆచరణకు ఎంత తేడా ఉన్నదో ఒకసారి గమనించమని కోరుతున్నాను.

2014-2015 సంవత్సరానికి వార్షిక ఆదాయ - వ్యయ పట్టిక (బడ్జెట్)పై - చర్చ (ఐదవరోజు) (కొనసాగింపు)

3.30 మ.

శ్రీ ఏనుగ రవీందర్ రెడ్డి:- బంగారు తెలంగాణలో అందరికి అండగా వుంటూ, ఆసరా ఇవ్వాలని కుటుంబ సర్వే జరిపారు. తెలంగాణ సాధించుకున్నాము. ఆ సమగ్రసర్వే మీద ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం నిజంగా చాలా బాధ వేస్తున్నది. గత పాలకులు, టిడిపిగాని, కాంగ్రెసు పార్టీగాని అధికారంలో వున్నప్పుడు ఆనాడు జన్మభూమి కార్యక్రమం గురించి మాట్లాడుతున్నారు. వాస్తవ విషయాలు మాట్లాడాలి. 75-80 ఏండ్ల ముసలివారు కట్టెలు పట్టుకుని వచ్చి కూర్చున్నారు. వారు ఇవ్వాళ ఎంత మందికి ఇస్తున్నారు? ఏమి చేస్తున్నారు? అని మాట్లాడుతున్నారు. ఎంతో బాధగా వుంది. నిజంగా వారికి ఇస్తే, సభలో మాట్లాడితే ఒక లెక్క వుంటుంది. ఇవ్వాళ, దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా వుంది వారు మాట్లాడుతుంటే. మా, కేసిఆర్‌గారు ఒక్క బోగస్ పెన్షన్‌దారు తీసుకోవద్దు, నిజమైన వారికి రావాలని కోరుతున్నారు. రు. 200 పెన్షన్‌ను ఇవ్వాళ మా ప్రభుత్వం వెయ్యి రూపాయలు చేసింది. నిజంగా 20-30 సంవత్సరాల వయస్సు వున్నవారు పెన్షన్ తీసుకున్నారు. గతంలో 12 లక్షలు బోగస్ కార్డులు సరెండర్ చేశారు. దీంట్లో కూడా 200 తీసుకున్నారు. వెయ్యి రూపాయలు బోగస్ పెన్షన్ తీసుకున్నారు. ఆరోజు ఎం ఎల్ ఏ గా వున్నాను. 70-80 ఏళ్లవారికి పెన్షన్ ఇప్పించలేక పోయాము. వెయ్యి రూపాయల పెన్షన్ ఇవ్వడానికి నిజమైన లబ్దిదాయలకు ఇవ్వాలని, ఒక్కరు కూడా మిస్ కాకూడదని ముఖ్యమంత్రిగారు సమగ్ర సర్వే చేయించారు. స్వయంగా ప్రధానమంత్రిగారు ముఖ్యమంత్రిగారు ఢిల్లీ వెళ్లినప్పుడు సెభాష్ కేసిఆర్ అన్నారు . ఒక్క రోజు కోటి కుటుంబాలు బ్రహ్మాండంగా సర్వే చేశారు, ఆ కాపీ పంపించాలని చెప్పారు. ప్రతిపక్షాలు నేర్చుకోవాలి. Physically handicapped వారు వున్నారు. మా గ్రామంలో ఒక నిరుపేద వున్నాడు. ఆయనకు నడువడం రాదు. దేకుకుంటూ పోతాడు, భూమి లేదు. పెన్షన్ రావడం లేదు. "సదరన్" క్యాంపుకు పోయాడు. సర్టిఫికెట్ అప్లయి అయిత లేదు అని చెప్పారు. అదే గ్రామంలో ఒకాయనకు రు 500 పెన్షన్ ఎట్లా వస్తుంది? గతంలో యాక్సిడెంటు అయితే పట్టి కట్టుకుని, సర్టిఫికెట్ తెచ్చుకున్నాడు.

ఆ సర్టిఫికెట్ ఆధారంగా రు 500 పెన్షన్ శాంక్షన్ చేశారు. ఆ పెన్షన్ తీసుకున్న తరువాత చేయి మంచిగ అయింది. సైకిల్‌మోటర్ ఎక్కి అదే గ్రామంలో తిరుగుతున్నాడు. అదే గ్రామంలో అంగవైకల్యం ఉన్న ఆయన దేక్కుంటూ పోతున్నాడు. ఆయనకు కడుపు కాలి సర్పంచ్‌ను, ఎం ఎల్ఏ ను మీ ఇంట్ల పీనుగు కాను, అంటూ తిట్టాడు. నాకు పెంచిన పెన్షన్ వస్త లేదు. అలాంటి వారికి అన్యాయం జరుగకూడదు. నిజమైనన వారికి దొరకాలని సమగ్ర సర్వే జరిపించారు. ప్రతిపక్షనాయకులు మాట్లాడుతున్నారు, చాలా బాధగా వుంది. ప్రభుత్వం ఆసరగా వుండాలని, old age pension అను వెయ్యి రూపాయలకు పెంచారు. చేనేక కార్మికులకు, ఇతరులకు వెయ్యి రూపాయలు మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ప్రభుత్వం లాంఛ్ చేసింది. 8-9 తారీఖులలో గ్రామాలలోకి పెళ్లి ఇచ్చాము. వారు సంతోషపడ్డారు. కేసిఆర్. చల్లగా వుండాలి. ఆయన వల్ల అన్నం తింటున్నాము. రు.200 లకు కూరగాయలు, పప్పులు ఏమీ దొరుకడం లేదు అన్నారు. మాకు సంతోషం కలిగింది. వారు దీవించారు. చాలా సంతోషం కలిగింది. ఈ ప్రభుత్వం రూ.800కు పెంచారు. అది 4000కోట్లు అయినా ప్రభుత్వం ముందుకు వచ్చి నిర్ణయం తీసుకున్నది. 28 లక్షల మందికి పెన్షన్‌లు రు. 1500 చొప్పున వికలాంగులకు పెంచడం జరిగింది. దీనకి లొల్లి చేస్తున్నారు. ప్రతిపక్షం, తెలుగుదేశం పార్టీవారు గ్రామాలకు పోయి, ఏమి చేస్తున్నారు, అప్పుడు ఓట్లు గుద్దారు, ఇప్పుడు మిమ్మల్ని గుద్దుతున్నారు అంటున్నారు. రెచ్చగొడుతున్నారు. ప్రజలకు ఎవరు ఏమి చేస్తున్నారో అర్థం అయింది. ప్రజలు సంతోషంగా వున్నారు. అనుకున్న ప్రకారం వెయ్యి రూపాయలు పెన్షన్, 1500 పెన్షన్ ఇచ్చారు. కట్ చేస్తున్నారని చెపుతున్నారు. పేద బలహీన, మైనారిటి వర్గాల వారికి తగ్గించారు, పరిష్కరించలేదు అన్నారు. ముఖ్యమంత్రిగారు ఎంతో ఔదార్యంతో వున్నారు. పేద, బలహీన వర్గాల వారిని కమిట్‌మెంటుతో అర్థం చేసుకోవాలని మీద్వారా కోరుతున్నాను. బియ్యం, రేషన్ కార్డు మీద గౌరవ సభ్యులు రాంచంద్రారెడ్డిగారు ప్రశ్న వేస్తే చాలా మంది మాట్లాడారు. నిజంగా అవకతవకలు జరిగితే దానిని సవరించుకోవాలని, మార్చుకోండని చెప్పాలి. సీనియర్ సభ్యుడు శ్రీ దయాకరరావుగారికి అవకాశం ఇస్తే ఏమి మాట్లాడారు. మంచి బట్టలు వేసుకుంటే, కూడా పెన్షన్ కట్ చేస్తున్నారన్నారు. జీవో వుందన్నారు. ఈ రకంగా తప్పుదోవ పట్టించి, ప్రజలకు తప్పు చెప్పుతున్నారు. 2009 లో మేనిఫెస్టోలో, గతంలో కాంగ్రెసు పార్టీ నాలుగు కిలోల నుంచి 6 కిలోలు ఇస్తామని చెప్పారు. రెండు కిలోలు పెంచుతామన్నారు. అది ఇవ్వకుండా, 3-4 సంవత్సరాలు టైమ్ పాసు చేసి, ఒక్క రూపాయికి తగ్గించారు. 4 నుంచి 6 కిలోలు చేయడానికి ఒక్క రూపాయికి తగ్గించి లాభం చేస్తున్నామని చెప్పుతున్నారు. మా ప్రభుత్వం కేసిఆర్‌గారు బలహీన, పేద వారందరికి కిలో రెండు రూపాయలు దాంట్లో 6 కిలోలకు, 20 కిలోల సీలింగును తీసివేశారు. అంటే 60 కిలొలు వస్తుంది. ఒక కుటుంబంలో 10 మంది వుంటె, 20కిలోలు ఇచ్చేవారు. ఇప్పుడు 10 మంది వున్న కుటుంబానికి కూడా 60 కిలోలు ఇవ్వడం జరుగుతుంది. 20 రూపాయలు కిలోకు మార్కెట్ వున్నది, 40 కిలోలు పెంచడం ద్వారా 800 రూపాయలు లాభం కలుగుతుంది. 40 రూపాయలు ఖర్చు చేసినా కూడా 760 రూపాయలు వస్తుంది. ప్రతి కుటుంబానికి బియ్యం పెళ్లాలి. మూడు పూటలు తిని సుభిక్షంగా వుండాలని ముఖ్యమంత్రిగారు కోరుతున్నారు. ఇన్‌కం తక్కువగా వుంటె లబ్దిదారులు రారని రు . 60 వేలుగా వున్నదానిని ఒకటిన్నర లక్షల ఆదాయంగా పెంచారు. పట్టణ ప్రాంతంలో 75 వేలు ఆదాయం వుంటే, దానిని 2 లక్షలకు పెంచారని మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు మేనిఫెస్టోలో లేని ఒక బ్రహ్మాండమైన కార్యక్రమం తీసుకువచ్చారు. కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ కార్యక్రమాలను తీసుకువచ్చారు. ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటి పిల్లలకు పెండ్లి చేయడానికి చాలా బాధపడుతున్నారు. చిన్న పిల్లలకు పెళ్లి చేస్తున్నారు. వారికి పిల్లలు పుడితే ఆరోగ్యం సరిగా వుండదు. 18 సంవత్సరాలు నిండిన పిల్లలు వుంటె, వారు ఇన్‌కం సర్టిఫికెటు సబ్‌మిట్ చేసినట్లయితే, వారు రేషన్ కార్డు సబ్‌మిట్ చేస్తే, 51 వేలు డైరెక్టుగా వారి ఖాతాలకు పంపడం జరుగుతుంది. ఎం.ఎల్.ఏ., మంత్రిగారు ఈ కార్యక్రమాన్ని చూడాలి. ప్రజలు దీవించే కార్యక్రమం బ్రహ్మాండంగా వుంది ముఖ్యమంత్రిగారు గొప్ప మనసుతో, మేనిఫెస్టోలో పెట్టకున్నా అవసరాలు వున్నాయని దానిని పెట్టడం జరిగింది. ప్రజలు కూడా చాలా హర్షిస్తున్నారు. మా బిడ్డల పెళ్లిల్లు చేశారు. గతంలో ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లానుకి పెట్టినట్లు పెట్టి, వారికి ఖర్చు చేయలేదు. వేరే పనులను ఆ డబ్బుతో చేయడం జరిగింది. outer ring road కు ఎస్‌టి, ఎస్‌సి ఫండ్సును పెట్టారు. ఏ కార్యక్రమం చేసినా కూడా సబ్ ప్లాను ఫండ్సును పెట్టారు. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు ఎస్‌సిలకు, ఎస్‌టలకు, మైనారిటీలకు పెట్టిన ఫండ్సు వున్నాయో, అవి ఎస్‌సిలకు 756 కోట్లు, ఎస్‌టిలకు 459 కోట్లు, వారికి చెందాలని చెప్పి, మంచి ప్రణాళికను తయారు చేశారు. మూడు ఎకరాల భూమి ఎట్లా ఇస్తారు అంటున్నారు. విజ్ఞత వుండాలి. ఇది వన్ ఇయర్‌లో క్లోజ్ అయ్యేది కాదు. ఎట్లా లభ్యం అవుతుంది?

గవర్నమెంటు భూమి వుంటె ఇస్తాము, ఒకవేళ అందుబాటులో లేకుంటే, ఆ గ్రామంలో, బడ్జెట్ పెట్టుకున్నాము. లాండు కొనుక్కుని వారికి అంచెలంచెలుగా , దశల వారిగా కంప్లీట్‌గా పేదవారికి, బలహీన వర్గాల వారికి, అందరికి, మూడు ఎకరాలు స్థలాన్ని ఇచ్చే అవకాశం వుంది. Hyderabad లో వున్న SC, ST. లకు జీవనోపాధి కల్పించడానికి ప్లాను చేస్తున్నారు. వారి కోసం ప్రణాళికలు తయారు చేయడం జరుగుతుంది. మంచి సూచనలు వుంటె ప్రభుత్వం స్వీకరించడానికి సిద్ధంగా వుంది. మైనారిటిల గురించి 40-50 సంవత్సరాల నుంచి వారికి ఏమి చేయలేదు, ఏమీ పెట్టలేదు. ఒట్లు కోసం మాట్లాడారు తప్ప, వారికి లాభం చేయాలని ఏమీ ఆలోచించలేదు. గతంలో ఏపి అసెంబ్లిలో 500 కోట్లు పెట్టి, ఎంత ఖర్చు చేశారు? 200 కోట్లు ఖర్చు చేయలేదు. మా ప్రభుత్వం మైనారిటీలకు కూడా వెయ్యి 30కోట్లు పెట్టింది. మైనారిటీలను పైకి తేవాలి. వారి జీవన ప్రమాణాలు పెంచాలి. వారు పాన్ డబ్బాలు, సైకిల్‌పంచర్ దుఖాణాలు పెట్టుకుని జీవిస్తున్నారు. కేసిఆర్. 1030 కోట్లు పెట్టారు, ఇంకా పెంచుతామని అన్నారు. అర్థం చేసుకోవాలి. ఎట్లా ఖర్చు చేయాలో సూచనలు ఇవ్వండి? మేము స్వీకరిస్తాము. ఖచ్చితంగా ఇంప్లిమెంటు చేస్తాము. అవసరం అయితే ఆల్ పార్టీ మీటింగు పెట్టుకుని చర్చ చేద్దాము. మంచి ప్రణాళికను తయారు చేసుకుందాము. గమనించాలి.

3.45 మ. అధ్యక్షా, అమరవీరుల గురించి టిడిపి నాయకులుగానీ, వాళ్లు, వీళ్లు మాట్లాడుతుంటే చాలా బాధ కలుగుతున్నది. కేసీఆర్ గారు 459 మందికే ఇచ్చిండ్రు, ఎక్కువమందికి ఇవ్వలేదు, ఏ లెక్కన చేశారో పదిలక్షల రూపాయలు అందరికి ఇవ్వాలి కదా. మా దగ్గర లెక్కలున్నాయని చెబుతున్నారు. వాళ్ల దగ్గర లెక్క ఉన్నదా? వారు ఒక్కరోజన్న అమరులైన వారి కుటుంబాలను పరామర్శించడానికి, ఓదార్చడానికి కానీ పోయారా? ఆరోజు కూడా రెచ్చగొట్టే మాటలే మాట్లాడారు. కానీ, మేమే స్వయంగా ప్రతి కుటుంబానికి వెళ్లి మేమున్నామని ధైర్యం చెప్పినాము. చాలా మంది ఇండ్ల దగ్గరికి పోయి ఆ శవయాత్రల్లో కూడా పాల్గొన్నాం. అలాంటి వారి కోసం కేసిఆర్ గారు రూ.100కోట్లు పెట్టారు. ఈరోజు రూ.46కోట్లు మాత్రమే రిలీజ్ అయ్యాయి. 459 మందికి రూ.10లక్షల చొప్పున ఇవ్వడం జరిగింది. గ్రామాల నుంచి, ఎస్పీల నుంచి వివరాలను తెప్పించుకోని ఎంతమందొస్తే అంతమందికి ఎన్ని అమరుల కుటుంబాలున్నా వారందరికి ఇస్తాం. వారి ప్రాణాలనైతే తెచ్చివ్వలేము. కానీ, వాళ్లను మనోధైర్యంతో ఆదుకోవడానికి ముఖ్యమంత్రి గారు బ్రహ్మాండంగా బడ్జెట్‌లో రూ.100కోట్లు కేటాయించడం జరిగింది. ఎవరికైనా ఎలిజిబుల్ ఉంటే వారికి ఉద్యోగం కూడా ఇస్తుందని వారికి మనవి చేస్తున్నాను.

మా ప్రభుత్వం, ముఖ్యమంత్రి గారు చాలా సందర్భాలల్లో వ్యవసాయోత్పత్తులు పెంచాలని, వ్యవసాయానికి అండగాదండగా ఉండాలని చెప్పి, వ్యవసాయం దండగ అన్నటువంటి మీకు ఈరోజు వ్యవసాయం పండగని చేసి చూపిస్తాం. ఈ రోజు ఉదయం ప్రశ్న వచ్చినప్పుడు ముఖ్యమంత్రి గారు చెప్పినదానికి మంత్రిగారు చాలా చక్కగా చెప్పడం జరిగింది. రైతులకు గిట్టుబాటు ధరలో కానీ, ఉత్పత్తులు పెంచడానికి సబ్సిడీలు ఇచ్చే విషయంలో కానీ, ఎక్కడ కూడా అన్యాయం జరగకూడదని, వారికి అండగా ఉండటానికి అన్ని చర్యలు తీసుకుంటున్నదని మీకు మనవి చేస్తున్నాను.

ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన రుణమాఫీకి కట్టుబడి పదిహేడు వేల కోట్లు రూపాయలు కేటాయించి, ఒకే ఒక జి.ఓ.తో రూ.4250కోట్లను రైతు రుణమాఫీ కింద రిలీజ్‌చేయడం జరిగింది. గత ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో కూడా ఏ ప్రభుత్వం ఇంత పెద్ద జి.ఓ.ని విడుదల చేయలేదు. అంత పెద్ద మనసుతో రిలీజ్‌చేశారు. దానిపై వారు వ్యంగ్యంగా మాట్లాడుతున్నారు. గత ప్రభుత్వం వాళ్ల ఇవ్వరు, దాని గురించి వారు మాట్లడరు. గౌరవసభ్యులు ఒకరు లేచి మా ఖమ్మం గిరిజన ITDA ప్రాంతంలో గిరిజనుల రుణాలు మాఫీ చేయాలని మాట్లాడితే ముఖ్యమంత్రి గారు లేచి సభలోనే వంద కోట్ల రూపాయలైన కేటాయిస్తామని చెప్పారు. అలా చెప్పి ఊరుకోలేదు. తరువాతి రోజు ఇదే హాల్‌లో మీటింగ్ పెట్టి వాళ్లందరితో మాట్లాడి రిలీజ్ చేయడానికి చొరవ తీసుకున్నారంటే ముఖ్యమంత్రిగారు మాట్లాడే ముందు ఎంత కమిట్‌మెంట్‌తో ఉంటారో అర్థం చేసుకోవాలని మనవి చేస్తున్నాను. నిజమైన సమస్యలను సభ్యులు చెబితే వెంటనే స్పందించి నిర్ణయం తీసుకుంటారని మనవి చేస్తున్నాను.

గత ప్రభుత్వంలో పంట నష్టం పరిహారం కోసం 5సంవత్సరములు ఈ ముఖ్యమంత్రి ఛేంబర్ ముందు ఎన్నో సార్లు ధర్నాలు చేసినాం. కిరణ్ కుమార్ రెడ్డి ఉన్నప్పుడు మేము దీక్షచేస్తే మమ్ముల్ని తన్నుకుంటు పోయిండు. ఆరోజు గీతక్క, గౌరవసభ్యులందరు ఉన్నారు, కానీ, ఎందుకివ్వడం లేదని అడగలేదు. అనేక సార్లు నీలం తుఫాన్, వంటివి వచ్చినప్పుడు ఏదీ ఆంధ్ర ప్రాంతంలో ఇచ్చారు కానీ, ఇక్కడ మాత్రం ఇవ్వలేదు. ఆరోజు మీరు

7.27-7

మాకు అండగా వచ్చి కొట్లాడితే మీరు నిజంగా ప్రజల పక్షాన ఉన్నారను కునే వాళ్లం. మీరు ఇవ్వలేని రూ.480కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీని మా ముఖ్యమంత్రి గారు ఇస్తే, అంతపెద్ద గొప్ప నిర్ణయం తీసుకున్నందుకు ఉదయం జానారెడ్డి గారు మాట్లాడినప్పుడు ఈ విషయం గురించి మంచి కార్యక్రమం చేసినారని చెబుతారనుకున్నాము. కానీ, వారు అనలేదు. మా జిల్లాలో ఎర్రజొన్నల ఉద్యమంలో మేము పాల్గొన్నాం. ఫైరింగ్ జరుగుతుందని చెప్పగానే మా ముఖ్యమంత్రి గారు ఆఘమేఘాల మీద కరీంనగర్ వచ్చి పరామర్శించి, మేము ప్రభుత్వంతో పోరాటం చేస్తాం, ఖచ్చితంగా నష్టపరిహారం మీకిచ్చితీరుతామని ఆ రోజే చెప్పి ధైర్యం ఇవ్వడం జరిగింది. దాంతో ఆ ప్రజలు సద్దుమణిగి ఆగిపోయి, ఈ రోజు మాప్రభుత్వం రాగానే ఎర్రజొన్న రైతులకు రూ.11.50 కోట్లు కేటాయించడం జరిగిందని చెబుతున్నాను.

ముఖ్యమంత్రి గారు రైతులను కాపాడుకోవాలనే, అండగా ఉండాలనే కమిట్‌మెంట్‌తో ఇవ్వన్ని చేస్తున్నారని చెబుతున్నాను. రుణ మాఫీలో కూడా మీరు గతంలో మేమంత చేసినాం, ఇంత చేసినాం అని చెబుతున్నారు. మీరు ఏం చేశారు. రూ.3,318కోట్లు సెంట్రల్ గవర్నమెంట్ ఇస్తే అవి ఇవ్వడానికి రెండుమూడు సంవత్సరాలు పట్టింది.

(అంతరాయం)

ఈ ప్రభుత్వం రూ.17వేల కోట్లిచ్చారని దానికి మేము సూచనలు, సలహాలు చెబుతామంటే తప్పకుండా స్వీకరిస్తాం. జీవన్‌రెడ్డి గారిని, జానారెడ్డి గారిని కోరేదేమనగా మంచిపనులు చేస్తే అప్రిషియేట్ చేయండి, సహకరించండి, చెడ్డపనులు చేస్తే చెప్పండి సరిదిద్దుకుంటామని మనవి చేస్తున్నాను. గతంలో మీరు గ్రీన్ హౌస్ కల్టివేషన్‌కు వందెకరాలు కూడా ఇవ్వలేదు. మేము ఈ రోజు వెయ్యి ఎకరాలు ఇస్తున్నాం. సిటీ చుట్టుపక్కల సారవంతమైన, పంటలకు యోగ్యమైన భూములున్నప్పటికి సాగుకు ప్రోత్సహించలేదు. 85శాతం కూరగాయలు మార్కెట్‌కు బయటి రాష్ట్రాలైన కర్ణాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్రనుంచి వస్తున్నాయి. దానికి అడ్డుపడాలని, మనకు క్వాలిటి కూరగాయలు దొరకాలని, మన రైతులు కూడా బాగుపడాలని ముఖ్యమంత్రి గారు1,000 ఎకరాలు గ్రీన్ హౌస్ కల్టివేషన్‌కు కేటాయించారు. గతంలో మీరు ఒక ఎకరాకు సబ్సిడి ఉంటే దానిని అర ఎకరాకు తగ్గించారు. ఇప్పుడు రైతులకు 3ఎకరాల వరకు ఒక యూనిట్‌కు 33లక్షల రూపాయల్లో రూ.25 లక్షలు సబ్సిడీగా, రూ.8 లక్షలు బ్యాంకులు రుణం ఇచ్చేవిధంగా లేదా లబ్ధిదారుడు ఇచ్చే విధంగా ఇంత మంచి కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగింది. ఈరోజు ఉదయమే మంత్రి గారు 1,32,000 ఎకరాలకు డ్రిప్ ఇరిగేషన్‌కు స్ప్రింక్లర్స్ మంజూరు చేశారు. డ్రిప్ ఇరిగేషన్ ద్వారా ఈ రోజు పంటల ఉత్పత్తిని పెంచవచ్చు. వర్షాలు లేని కారణంగా ఈ రోజు ఒక ఎకరానికి పారే నీటితో మూడు ఎకరాలకు డ్రిప్ ఇరిగెషన్ ద్వారా నీటిని అందివచ్చు. గతంలో రైతులకు 2ఎకరాలకు లక్షరూపాయల లిమిట్ ఉండేది. ముఖ్యమంత్రి గారు ఆ లిమిట్‌కి ఉన్న, సీలింగ్‌ను ఎత్తివేసి చిన్నసన్నకారు రైతులకు 90శాతం ఇచ్చుకుంటూ 12.5 ఎకరాల వారికి 80శాతం ఇచ్చుకుంటూ రైతులంటే రైతులుగానే చూడాలని చిన్న రైతులా, పెద్దరైతులా అని చూడొద్దనడం జరిగింది. SC, ST రైతులకు 100 శాతం సబ్సిడి, రిపేర్స్ కూడా కంపెనీ వాళ్లే చేస్తారని మంత్రిగారు చెప్పారు. సీలింగ్ గతంలో 10 సంవత్సరాలుంటే దానిని 5 సంవత్సరాలకు తగ్గించి దానిని మరల రిపీట్ చేసుకునే అవకాశం ఉందని చెప్పడం జరిగింది. దీనికి చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

కరెంట్ గురించి ఇన్ని కష్టాలుంటే నేనూ, అగ్రికల్చర్ మినిస్టర్ గారు ముఖ్యమంత్రిగారిని సోలార్ పంపులు రైతులకు ఎక్కువగా ఇద్దామని విన్నవించుకుంటే ఏ రెండుమూడు వేల, పంపు సెట్లిస్తాడనుకుంటే ముఖ్యమంత్రి గారు 20వేల పంపుసెట్లకు రూ.200కోట్ల సబ్సిడిని కేటాయిస్తామని చెప్పడం జరిగింది. శీనన్న అవసరమయితే ఇంకో20,000 పంపుసెట్లు పెట్టుకో ఇంకో రూ.200కోట్లు ఇస్తామంటే ముఖ్యమంత్రి గారికి రైతులను ఆదుకోవాలనే కమిట్‌మెంట్ ఎంత ఉందనేది చెబుతున్నాను.

విజయ డైరీని కొందరు కావాలని నాశనం చేయాలని చూస్తున్నారు. దానిని కాపాడాలని మంత్రిగారు నేను ముఖ్యమంత్రి గారి దగ్గరకు పోయి రైతులకు సబ్సిడిలు ఇచ్చినట్లయితే పాల ఉత్పత్తి పెరగుతుందని చెప్పడం జరిగింది. విజయడైరీలో ఐదు లక్షల లీటర్లకు కేవలం మనం లక్షపదివేల లీటర్లు మాత్రమే మన దగ్గరవి, మిగతావన్ని పక్క రాష్ట్రం నుంచి ఎక్కువ రేటు పెట్టి కొంటున్నాం. మీరు సబ్సిడీలు ఇచ్చినట్లయితే ఈ ఐదు లక్షల లీటర్లను కూడా అధిగమిస్తామని చెప్పగానే ముఖ్యమంత్రి గారు లీటరుకు రూ.4 ప్రోత్సాహకం కలిగించడం చాలా అభినందనీయం, రైతులందరు ఈ రోజు రేటు పెంచినందుకు చాలా సంతోషంగా ఉన్నారు.

లక్షా పదివేల లీటర్లున్నపాలు ఇరవైఇరవైదు రోజుల్లో 15వేల లీటర్లు పెరిగి ఈరోజు 1,27,000 లీటర్లకు పెరగడం జరిగిందని చెబుతున్నాను. హెరిటేజ్ ఫుడ్స్ విషయంలో కూడా చాలా రాద్ధాంతం

చేశారు. హెరిటేజ్ ఫుడ్స్ కానీ, ఏదన్నా కానీ, సరే తప్పుంటే దాని మీద యాక్షన్ తీసుకోమని చెబితే పోయేది. ప్రక్క రాష్ట్రాల ప్రభుత్వం నిర్ణయం తీసుకుని ఈ విధంగా అయ్యిందని ప్రూఫ్ కూడా చూపించడం జరిగింది. వాళ్లు బ్యాన్ చేశారు, మళ్లీ లిఫ్ట్‌చేశారని వాళ్లే మరల చెప్పారు. ఇక్కడ కూడా తప్పు జరిగితే చర్య తీసుకోమని చెబితే ప్రజలు హర్షిస్తారు. కానీ, అలాచెప్పకుండా మా ముఖ్యమంత్రిని, మా పార్టీని కాపాడుకుంటామని చెప్పడం చాలా విడ్డూరంగా ఉన్నదని చెబుతున్నాను.

మత్స్య కారుల విషయంలో, గొర్లకాపారుల, మేకల కాపారుల విషయంలో, మొన్న నేను, వ్యవసాయ మంత్రి, ఆర్థికశాఖా మంత్రి గారు జార్కండ్‌లో కేజ్ కల్చర్‌ను చూడటం జరిగింది, చాలా బాగా అభివృద్ధి చెందింది. మీటింగ్ పెట్టి మీకు సబ్సిడి సీడ్‌ను గత ప్రభుత్వాలు ఇవ్వలేదు కానీ, మేమిస్తామంటే వాళ్లు చాలా ఆనంద పడుతున్నారు. ఒక ప్రక్క చేపలు ఫ్రీగా ఇస్తారని, చెరువులు చేస్తామని చెబుతుంటే మా బ్రతుకుల్లో వెలుగులు వస్తాయని, మా బ్రతుకులు బాగుపడతాయని సంతోషపడుతున్నారని మీకు మనవి చేస్తున్నాను. గతంలో వ్యవసాయ యంత్రాల విషయంలో ప్రభుత్వాలు ఒక కంపెనీ కొటేషన్ ఇస్తే రైతులకు ఇష్టమున్న లేకపోయిన అవే యంత్రాలను కొనాల్సి ఉండేది. కానీ, ఇప్పుడు రైతులకు ఇష్టమున్న కంపెనీ యంత్రాలను తెచ్చుకున్నా సబ్సిడి ఇస్తామని చెబుతుంటే రైతులు హర్షిస్తున్నారు. అదే విధంగా భూసార పరీక్షల విషయం. ఏ భూమిలో ఏ పంటలు పెట్టుకుంటే బాగా పండుతాయి, భూమి ఏ విధంగా ఉన్నదనే విషయంలో కూడా నిర్ణయం తీసుకోవడం కూడా గొప్ప నిర్ణయమని చెబుతున్నాను.

నేను వ్యవసాయం విషయంలో ముఖ్యమంత్రిగారికి, వ్యవసాయశాఖామంత్రిగారికి సూచనలను ఇవ్వాలనుకుంటున్నాను. నేను రైతులకు మంచి చేయాలని గతంలో సాంగ్లీ, సతారా, మహారాష్ట్ర ఫామ్‌హౌస్‌లు తిరిగి రైతుల జీవన ప్రమాణాలు, పంట దిగుబడులు పెంచాలనిసర్వే చేసి రావడం జరిగింది. మన దగ్గర చెరుకు హెక్టారుకు 30-40 టన్నుల కంటే ఎక్కువ దిగుబడిరాదు. సాంగ్లీలో 128టన్నుల చెరుకు పండించిన రైతుని చూసి సంతోషపడటం జరిగింది. ఎక్కువ పెట్టుబడి లేకుండా సిస్టమెటిక్‌గా డ్రిప్ విధానంలో బ్రహ్మాండంగా స్పేసిచ్చి తక్కువ ఖర్చుతో 128టన్నుల పంట పండించిన రిసిప్ట్, బ్యాంకు పాస్ బుక్ చూపిస్తే చాలా సంతోషించిడం జరిగింది. మంత్రి గారికి విన్నవించేదేమంటే ఇక్కడి రైతులను అక్కడికి తీసుకెళ్లి పంట విధానాలను చూపించినట్లయితే వారికి తప్పకుండా లాభం జరుగుతుందని చెబుతున్నాను. మన దగ్గర సోయాబీన్ కూడా చెట్టుకు 6-8కిలోలు పండిస్తే సాంగ్లీలో 16-20కిలోలు పండించడం జరుగుతుంది. వ్యవసాయ శాఖా మంత్రి గారిని ప్రక్కనున్న మహారాష్ట్రకు రైతులను తీసుకెళ్లి అధ్యయనం చేయించినట్లే లాభం జరుగుతుందని మీద్వారా కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారు చత్తీస్‌ఘడ్‌కు కరెంట్ గురించి వెళ్లినప్పుడు మన రైతులను కాపాడుకోవాలని మరొక రోజు వ్యవసాయ క్షేత్రాల పర్యటన కోసం కేటాయించి వారి విధానాలను చూసి రావడం జరిగింది. ఏ పంటకు ఏవిధంగా చేస్తున్నారనే విషయాన్ని తెలుసుకొని మనకు రైతులకు నేర్పించాలని కోరుతున్నాను.

మరొక ముఖ్య విషయం "మిషన్ కాకతీయ". రెడ్డి రాజులు 11వశతాబ్దంలో కట్టిన చెరువులు ఈ రోజు మనకు జీవనాధారంగా ఉన్నాయి. ఆంధ్రపాలకులు చెరువులకు, కుంటలకు మైనర్ ఇరిగేషన్‌గా పేరు పెట్టడం జరిగింది. మా ముఖ్యమంత్రి గారు దానిని మైనర్ ఇరిగేషన్ కాదు దానిని మేజర్ ఇరిగేషన్‌గా చేస్తామని చెప్పి 264 టిఎమ్‌సీల వాటర్‌ను రిస్టోర్ చేసి అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పడం జరిగింది. ఇందులో ఆంధ్రపాలకుల కుట్ర ఎంతదాక ఉందంటే చెరువుల మట్టి తీయొద్దు, మట్టితీస్తే చెరువులో నీళ్లు బాగొస్తాయి. చెరువుల నుంచి నీరు బావులకు పోవాలి, అక్కడ నుండి నదులకు పోవాలి, చెరువులు ఖాళీ చేస్తే మళ్లీ నీళ్లు రావు అనేంతవరకు కుట్ర ఉన్నది. కానీ, మా ముఖ్యమంత్రి గారు చెరువులను లోతుగా పూడిక తీసి నీళ్లను రిస్టోర్ చేస్తామని, గ్రౌండ్‌వాటర్‌ను పెంచుతామని చెబుతున్నారు. వీటికి రూ.25వేల కోట్లు కేటాయించడం జరిగింది. గతంలో ఇదే సభలో కిరణ్ కుమార్ రెడ్డి గారు ఒక్క రూపాయి కూడా ఇవ్వను, ఏం చేస్తారో చేసుకోమని హరీష్‌రావుకు చెప్పారు కానీ, అదేసభలో హరీష్‌రావు గారు ఈ రోజు రూ. 25-30వేల కోట్లతో 45వేల చెరువులను పునరుద్ధరించే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు.

4.00 సా.

నిజంగా ప్రజలు కూడా చాలా సంతోషపడుతున్నారు. మా చెరువులు ఎప్పుడు బాగుపడతాయా, మా బ్రతుకులు ఎప్పుడు బాగుపడతాయా అని ఎదురుచూస్తున్నారు. కాబట్టి, మంచి పనులు చేస్తే, దయచేసి మీరు మెచ్చుకోవాలి. అరుణక్కా... మీరు కూడా మెచ్చుకుంటే, ప్రజలు కూడా హర్షిస్తారు. ఇవ్వాళ, రోడ్ల విషయానికి వస్తే.. పెద్దలు, గౌరవ సభ్యులు జానారెడ్డి గారు ఇక్కడే ఉన్నారు. అధ్యక్షా, వారు మంత్రిగా ఉన్నప్పుడు రోడ్ల గురించిన సమస్యల మీదవారి దగ్గరకు పోని రోజు లేదు. అన్నా, ఒక్క రోడ్డు శాంక్షన్ చేయవే, జర దండం పెడతా, మా ప్రజలు

సతాయిస్తున్నారని చెప్పినా, ఏనాడు మాకివ్వలేదు. ఎవరికి, ఎక్కడిచ్చారో కూడా తెలియదు. ఇవ్వాళ మా ముఖ్యమంత్రి కేసీఆర్ గారు గొప్ప నిర్ణయం తీసుకున్నారు. పంచాయతీరాజ్ ద్వారా రూ.2,000 కోట్లు, ఆర్ అండ్ బి ద్వారా రూ.8,000 కోట్లు పెరసి రూ.10,000 కోట్లు పెచ్చించి, బ్రహ్మాండంగా మండల హెడ్ క్వార్టర్ల నుండి జిల్లా హెడ్ క్వార్టర్‌కు రెండు లైన్ల రోడ్లు చొప్పున, తెలంగాణా రాష్ట్రంలో ఎన్ని మండలాలుంటే, అన్ని మండలాలకు డబుల్ లైన్ రోడ్లు వేసే విధంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది.

అదేకాకుండా, ఎన్ని రోడ్లయితే ఉన్నాయో, అవన్నీ డౌన్‌లో ఉన్నాయి. నిజంగా మట్టిరోడ్ల కంటే ఘోరంగా ఉన్నాయి. బీటీ రోడ్లని చూస్తుంటే, ఆ రోడ్ల మీద ప్రయాణించాలంటే, చాలా బాధాకరంగా ఉంది. ప్రజలు కూడా ఈ బీటీ రోడ్ల కంటే, మట్టి రోడ్లు నయమని చెబుతున్నారు. ఇవ్వాళ ముఖ్యమంత్రి గారు రాష్ట్రంలో ఎన్ని కిలోమీటర్ల మేర బీటీ రోడ్లున్నాయో, అన్ని కిలోమీటర్ల బీటీ రోడ్లని రెన్యువల్ చేయడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. అదేగాకుండా, జిల్లా హెడ్ క్వార్టర్లలో ఎక్కడైతే గ్యాప్ ఉందో, అక్కడ నాలుగు లైన్ల రోడ్లు వేయడానికి మా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. నిజామాబాద్ జిల్లాలో డిచ్‌పల్లి నుండి మెయిన్ రోడ్డుకు గ్యాప్ ఉంది. ఆ గ్యాప్‌ని ఫిల్ చేయడానికి ఎన్ని జిల్లా హెడ్ క్వార్టర్లుంటే, అన్ని జిల్లా హెడ్ క్వార్టర్ల నుండి హైదరాబాదుకు కనెక్టివిటీ కల్పించడం కోసం, నాలుగు లైన్ల రోడ్లు వేసేందుకు నిర్ణయం తీసుకోవడం చాలా సంతోషంగా ఉంది.

అధ్యక్షా, తమ ద్వారా ముఖ్యమంత్రి గారికి, సంబంధిత మంత్రివర్యులకు ఒక విషయం మనవి చేయాలి. రికార్డుల్లోకి రావాల్సిన అవసరముంది. గతంలో ఏదైతే ఆర్ అండ్ బి రోడ్లు, పీఆర్ రోడ్లు ఉన్నాయో అవి చాలా దారుణంగా ఉన్నాయి. గతంలో హాట్ మిక్స్ ప్లాంట్ బదులు, డ్రమ్ మిక్స్ ప్లాంట్ ద్వారా రోడ్లు వేస్తున్నారు. దానివల్ల మెటల్ సరిగా కలవడం లేదు. ఈ రోజున కొత్త టెక్నాలజీ వచ్చింది. దాని ద్వారా మిక్సింగ్ చేస్తే 5 సంవత్సరాల పాటు రోడ్డు ఖచ్చితంగా బాగుంటుంది. దానికి గీత గీసుకోవచ్చు. ఖచ్చితంగా ఆ విధానాన్ని అమలు చేయాల్సిందిగా మనవి చేస్తున్నాను. ఇక్కడ గౌరవ పంచాయతీరాజ్ మంత్రి గారున్నారు. ముఖ్యమంత్రి గారికి కూడా సూచిస్తున్నాను. అధ్యక్షా, గతంలో 2005లో నేను కొత్తగా ఎమ్మెల్యేగా ఎన్నికై సభలోకి అడుగుపెట్టిన సమయంలో, సుబ్బిరామిరెడ్డి గారు టెక్నికల్ అడ్వయిజర్‌గా ఉన్నారు. నిజంగా చెబుతున్నాను. గొప్పగా ఎందుకు చెబుతున్నానంటే, ఆయన వస్తున్నాడంటే, గజ గజలాడేవాళ్లు. ఆయన వచ్చాడంటే ఖచ్చితంగా మా బిల్లులు కోసేస్తారని కాంట్రాక్టర్లు, ఖచ్చితంగా మాకు మెమో ఇష్యూ చేస్తారని అధికారులు భయపడే వాళ్లు. కాబట్టి, నేను ముఖ్యమంత్రి గారిని, మంత్రి గారిని కోరుతున్నాను. కార్లో తక్కెళ్లు, బాట్‌లు, జల్లెడ్లు పెట్టుకుని పోతుండే. రోడ్డు తవ్వుతుండె, కాంటా వేస్తుండె.. జోకుతుండె.. తక్కువుంటే బిల్ రాసి ఇస్తుండె. ఆ విధంగా క్వాలిటీ వర్క్స్ ఉండేవి. నేను మంత్రి గారికి విన్నవిస్తున్నాను. కాబట్టి, అలాంటి ఆఫీసర్లను వాళ్లని టెక్నికల్ అడ్వయిజర్‌గా పెట్టుకుని, పారదర్శకంగా పని జరిగేలా చూడాలి. ఇన్ని కోట్లు ఖర్చు చేయడం ఒకెత్తు. ఆ రోడ్లు బ్రహ్మాండంగా ఉండేటట్లుగా పని చేయాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: రవీందర్ రెడ్డిగారూ కొంచెం త్వరగా ముగించండి

శ్రీ ఇ. రవీందర్ రెడ్డి: రోడ్లు మంచిగా వేయిస్తామని చెబుతున్నారు. 5 ఏళ్ల దాకా బేఫికర్‌గా ఉండండి. ఐదేళ్లలో మంచి రోడ్లు వేస్తాము. ఐదేళ్ల దాకా రోడ్లు చెక్కు చెదరకుండా పక్కా రోడ్లు వేస్తాము. అదేవిధంగా పీఆర్ రోడ్ల విషయానికి వస్తే, బ్రహ్మాండంగా బీటీ రోడ్లు వేయిస్తాము. ఒక్కో కాన్స్టిట్యూయెన్సీలో 200, 300 కిలోమీటర్ల మేర పీఆర్ రోడ్లున్నాయి. రోడ్లన్నీ 14,500 కిలోమీటర్ల మేర రోడ్లు బీటీ రోడ్లుగా మారుస్తామని అంటే నిజంగా మేం నమ్మలేకపోయాము. చూస్తామా అనుకున్నాము. అయితే, ఇప్పటికే ఉన్న రోడ్లని రెన్యువల్ చేస్తామంటే, కొత్త రోడ్లు కూడా ఏదైతే, మెటల్ స్టాండర్డ్స్‌తో ఉన్నాయో, వాటిని బీటీ స్టాండర్డ్స్‌కు తీసుకురావడానికి గాను పెద్ద ఎత్తున బడ్జెట్ కేటాయింపులు చేసి, మొత్తం 4,100 కిలోమీటర్ల మేర కొత్త రోడ్లు వేయడం కూడా చాలా సంతోషంగా ఉందని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: రవీందర్ రెడ్డి గారూ.. ముగించండి. ఇప్పటికే గంటయ్యింది.

శ్రీ ఇ. రవీందర్ రెడ్డి: ఏం కాలేదు. గంటలో అర్థ గంట లొల్లికే పోయింది సార్. ప్లీజ్.. ప్లీజ్.. అధ్యక్షా, మీ ద్వారా మనవిచేసేదేమంటే మరో గొప్ప కార్యక్రమముంది. గౌరవ ముఖ్యమంత్రి గారు కన్న కల ఇది. సిద్దిపేటలో ఇంటింటికీ నీరు. రూ.25,000 కోట్లతో డ్రింకింగ్ వాటర్ గ్రిడ్ ఏర్పాటు చేశారు. సురక్షిత త్రాగునీటి పథకం. 25 సంవత్సరాల క్రితమే సిద్దిపేటలో చూశాను. నేను ఉప ఎన్నికలప్పుడు, సిద్దిపేటకు వెళ్లినప్పుడు అక్కడ చూశాను. ఎందుకు మీరు కేసీఆర్ గారిని రెగ్యులర్‌గా గెలిపిస్తున్నారు, ఏం సంగతని నేను అడిగితే – మేం

రోజూ పొద్దుగాల బిందెల్లో కేసీఆర్ గారిని చూసుకుంటాం అని చెప్పడమంటే ఎంత గొప్ప విషయం. ఆ రోజు సిద్ధిపేటలో కేసీఆర్ గారు ఏదైతే చేశారో, ఇవాళ వాళ్లు ప్రతి ఇంటికీ బ్రహ్మాండంగా నల్లా నుండి నీళ్లు తాగుతున్నారు. ఆ కార్యక్రమాన్ని తెలంగాణా వ్యాప్తంగా అమలు చేసి, ఇంటింటికీ నల్లా పెట్టి, ఒక్కొక్క మనిషికి రోజుకి వంద లీటర్ల నీటిని సరఫరా చేస్తున్నారంటే ఎంత గ్రేట్ ఇది. ఈ కార్యక్రమం చెప్పుకోవడానికే కాదు. చెప్పాలంటే ఎన్నో చెప్పొచ్చు. 2019 ఎన్నికల కంటే ముందు ఆ విధంగా ఒకవేళ త్రాగునీరు ఇవ్వలేకపోతే, నేను ఓట్లు అడగను అని ముఖ్యమంత్రిగారు చెప్పారంటే, ఎంత గుండె ధైర్యముంటే ముఖ్యమంత్రి గారు ఆ మాట అనగలరు. నేను ఖచ్చితంగా చేస్తాను. కమిట్‌మెంట్‌తో ఉన్నానని చెబుతున్నప్పుడు, మీరు అప్రిషియేట్ చేయాలి. మీరు కూడా ఏదైనా సూచనలుంటే చెప్పండి. ఎందుకంటే, గౌరవ మంత్రి గారు ఇక్కడున్నారు.

గతంలో ఇదే సభలో మేం లొల్లిపెట్టాము. కిరణ్‌కుమార్ రెడ్డిగారిపై లొల్లిపెట్టాము. నీకు ఒక్క పీలేరే కనబడుతోందా, చిత్తూరే కనబడుతోందా, మేం కనబడతలేమా అని లొల్లిపెట్టినాము. అప్పుడు జానారెడ్డి గారు మంత్రివర్యులుగా ఉన్నారు. ఆ రోజున నల్గొండ గానీ, ఇంకా ఇతర వెనుకబడిన ప్రాంతాల్లో రూ.80 కోట్లు, రూ.100 కోట్లతో ప్రణాళికలు పెట్టి పెట్టి యాసకొచ్చింది. ఒక్కరోజు చేసిన పాపాన పోలేదు. కానీ, ఇవ్వాళ మా ప్రభుత్వం ఈ కాన్‌స్టిట్యూయెన్సీ, ఆ కాన్‌స్టిట్యూయెన్సీ, ఎమ్మెల్యేల కాన్‌స్టిట్యూయెన్సీలు అన్నీ ముఖ్యమంత్రి గారే స్వయంగా చూస్తున్నారు. మొత్తం తెలంగాణాలోని పది జిల్లాల్లోని, ప్రతి గ్రామానికి నీళ్లిచ్చే కార్యక్రమం ఈ రోజున చేయడం జరుగుతోందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

ఇలాంటి మంచి కార్యక్రమాలు చేసినప్పుడు, నిజంగా మీరు కూడా అప్రిషియేట్ చేస్తే బాగుంటుంది. ఉదాహరణకు ఒకరు మంచి పాట పాడతారు. పాట పడినందుకు చప్పట్లు కొట్టి, అభినందిస్తే, ఇంకా మంచిగా పాడతారు. ఆ విధంగానే ముఖ్యమంత్రి గారు పని చేస్తున్నప్పుడు, ప్రతిపక్షాల వారు సపోర్టు చేస్తే, ఇంకా మంచిగా పని చేసే అవకాశముంటుంది. ఆ ప్రయత్నం చేయాలని మిమ్మల్ని కోరుతున్నాను.

(ఈ సందర్భంలో కొందరు ప్రతిపక్ష పార్టీల సభ్యులు ముఖ్యమంత్రి గారి భజన చేస్తున్నారని అన్నారు.)

(అంతరాయం)

J. 27-8

భజన చేయడం లేదు. ఐదేళ్ల తరువాత మీకు చెక్క భజన అవుతుంది. ఎందుకు పరేషాన్ అవుతారు. మీకు చెక్క భజన అవుతుంది.

మిస్టర్ స్పీకర్: ప్లీజ్ కంక్లూడ్..

శ్రీ ఇ. రవీందర్ రెడ్డి: అధ్యక్షా, మెయిన్ సబ్జెక్టు విద్యుత్. విద్యుత్ మీద ఏం కోరుకుంటున్నారు. ఎవరైనా తాతలు, తండ్రులు, ముత్తాతల నుండి వారసత్వంగా ఏం వస్తాయని కోరుకుంటారు? ఆస్తులు రావాలని కోరుకుంటారు. విద్యుత్ మీద వీళ్లు ఏమిచ్చారు? మేం నలభై ఏళ్లు పాలించామని చెప్పిన కాంగ్రెస్ గానీ, 17 ఏళ్లు పాలించామంటున్న తెలుగుదేశం పార్టీ గాని ఏ పార్టీ ఏమి చేసిందో చెప్పడం లేదు. నిజంగా ఈ విద్యుత్ కష్టాలకు ఎవరు బాధ్యులు? ఇవాళ ఊళ్లకు వెళ్లినప్పుడు నాకు బాధ కలుగుతోంది. ఎందుకంటే, రైతులు చచ్చిపోతున్నారు, ఆగమౌతున్నారు, ఆగమౌతున్నారు అనంటే దీనికి కారణమెవరు? కేసీఆర్ గారు అబ్రకదబ్ర చేసి ఆకాశం నుండి కరెంటు తీసుకువస్తారా? నిజంగా మీరు ప్లాంటులు పెట్టి కరెంటు తియ్యాలి. బొగ్గు మనది, నీళ్లు మనవి, మొత్తం ప్లాంట్లు ఆంధ్రలో పెట్టుకున్నరు. మన దగ్గర ఈ వనరులున్నప్పుడు, ప్లాంట్లు కూడా కట్టుకుని ఉంటే చంద్రబాబు నాయుడుకు మన అవసరం కనిపించేది. ఇవాళ ఆయన్ను అడుక్కునే అవకాశముండేది కాదు. మన హౌస్‌లో ఉండి, తెలుగుదేశం నాయకులు చంద్రబాబు నాయుడికి సపోర్టు చేస్తున్నారు. ఇవాళ మా ముఖ్యమంత్రి మూడేళ్లలో 24 గంటల కరెంటిస్తామని అన్నారు. మా ముఖ్యమంత్రి గారు డెఫినెట్‌గా ఇస్తారు. అదే చిత్తశుద్ధితో పని చేస్తున్నారు. ఇవ్వాళ ఒక్కటి కాదు, రెండు కాదు. ఇవాళ 6,000 మెగావాట్లు..

(ప్రతిపక్షం నుండి ఒక గౌరవ సభ్యుడు మా చెవుల కెల్లి ఏమన్నా కారాలనుకుంటున్నారా? అని అన్నారు.)

ఓపిక పట్టండి. ఇంకా కారలేదు.

మిస్టర్ స్పీకర్: కొంచెం బ్రీఫ్‌గా చెప్పండి.

శ్రీ ఇ.రవీందర్ రెడ్డి: అధ్యక్షా, 6000 మెగావాట్ల విద్యుత్ సరఫరాకై ఎంఓయూ అయ్యింది. అదేగాకుండా, బిహెచ్ఇఎల్‌తో ఎంఓయూ అయ్యింది. అదేగాకుండా, సెంట్రల్ నుండి రావాల్సిన 4000 మెగావాట్లు ఎన్టీపీసీ ద్వారా కార్యక్రమం ఆల్‌రెడీ స్టార్ట్ అయ్యింది. అదేగాకుండా, సోలార్ పవర్‌కు సంబంధించి 500 బిడ్లు పిలిస్తే, సుమారు 1800 పైచిలుకు బిడ్లు వచ్చాయి. దాని ద్వారా 2000 మెగావాట్ల విద్యుత్ తీసుకుంటామని గౌరవ ముఖ్యమంత్రిగారు

చెప్పారు. నిన్నగాక మొన్న 1000 మెగావాట్ల విద్యుత్ సరఫరాకై ఛత్తీస్‌ఘడ్ ప్రభుత్వంతో ఎంఓయూ చేసుకుని వచ్చారు. అదేవిధంగా పైపులైన్ల ద్వారా రావాల్సిన 3000 మెగావాట్ల విద్యుత్ కూడా రాష్ట్రానికి వస్తే, మొత్తం మీద ఇప్పుడున్న విద్యుత్‌తో కలుపుకుని, 22,000 మెగావాట్ల విద్యుత్‌తో, మూడేళ్ల నిండేలోపు 24 గంటల పాటు కరెంటు ఇచ్చి తీరతామని ముఖ్యమంత్రి గారు ఏదైతే చెప్పారో, దానికి మీరు రెడీగా ఉండాలి. 17,000 మెగావాట్ల విద్యుత్‌నిస్తే, మేం పాలాభిషేకం చేస్తామన్నారు. వాళ్ల పాలాభిషేకానికి పాలు రెడీగా పెట్టుకోవాలి. ఖచ్చితంగా, ఇప్పట్నించే మీరు పాలాభిషేకానికి పాలు కొనుక్కుని, ఫ్రిజ్‌లో పెట్టుకుని రెడీగా ఉండాలి. డెఫినెట్‌గా ఆ కార్యక్రమం జరుగుతుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

మీ ద్వారా నేను గౌరవ సభ్యుల్ని ఒక్కటి అడుగుతున్నాను. తెలంగాణా రాష్ట్రం ఏర్పడ్డప్పుడు, ఏపీ రీఆర్గనైజేషన్ బిల్లులో పెట్టిన విధంగా 53.89 శాతం ఆంధ్రప్రదేశ్‌కు, తెలంగాణాకు 46.11 శాతం ఏదైతే ఇచ్చారో, అది తెలంగాణాకు రావాల్సిన అవసరం లేదా? మన వాటా మనకు రావాల్సిన అవసరముంది కదా? మూకుమ్మడిగా మన సభ్యులందరం అవసరమైతే కేంద్ర ప్రభుత్వం దగ్గరకుపోయి, చంద్రబాబు నాయుడి గార్ని నిలదీసి కరెంటు తీసుకురావాల్సిన అవసరముందా, లేదా? ఎంత దుర్మార్గం అధ్యక్షా? కృష్ణపట్నం థర్మల్ పవర్ స్టేషన్ సిద్ధంగా ఉన్నా కూడా, సర్వీసు చేస్తున్నామని, ఇంకా తయారు కాలేదని చెబుతూ టైంపాస్ చేసుకుంటూ, ఆపుకుంటూ పోతున్నారు. అసలు చంద్రబాబు నాయుడు గారి ఉద్దేశమేమిటంటే - కరెంటు లేకపోతే రైతులు పొలాలు ఎట్లా సాగు చేస్తారు.

మన బండారు దత్తాత్రేయ గారు ఒక కార్యక్రమం పెట్టారు. అలయ్-బలయ్ అని పెట్టారు. ఆ కార్యక్రమానికి మన ముఖ్యమంత్రి గారు, చంద్రబాబు నాయుడు గారిద్దరూ వెళ్లారు. అక్కడ చంద్రబాబు నాయుడు గారి స్పీచ్‌లో ఏం చెప్పారు? మన ముఖ్యమంత్రి గారు వెళ్లి వచ్చాక, చంద్రబాబు నాయుడు గారి స్పీచ్‌లో ఏం చెప్పారంటే - గతంలో ఈస్ట్ జర్మనీ, వెస్ట్ జర్మనీ రెండూ విడిపోయాయి. కలిసిపోయాయి. మళ్లా కలవద్దా అని అన్నారు. అంటే, చంద్రబాబు నాయుడు గారి ఉద్దేశం ఏమిటంటే, మళ్లా ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలను కలుపుదామనే మూర్ఖపు ఆలోచన ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఇవాళ ఈ కరెంటు కష్టాలు తెచ్చి, కేసీఆర్ గారు ఫెయిల్ అయ్యారు, రైతులకు కరెంటివ్వలేకపోతున్నారు, వారు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు కాబట్టి, ఎన్నటికైనా మేమే సమర్థులం, మేమే పరిపాలిస్తాము, ఈ తెలంగాణాలో కూడా అని చెప్పడం కోసమే చంద్రబాబుగారు ప్రయత్నిస్తున్నారు. ఒకవైపేమో కరెంటివ్వడం లేదు, మరోవైపేమో బస్సు యాత్రలకు పంపిస్తారు. నిజంగా ఆ టైంలో హుద్‌హుద్ తుఫాన్ ఉండింది. ఆ రోజున మెచ్చుకున్నారు. ఆ తుఫాను సమయంలో అక్కడికెళ్లి సేవా కార్యక్రమాలు చేస్తే, నిజంగా అందరూ మెచ్చుకున్నారు. అదే సమయంలో ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్‌లో తిరుగుతూ డ్రామాలు చేస్తే వాళ్లని ఎవరు నమ్ముతారు? కరెంటు సంక్షోభానికి బాధ్యులు మీరు. అశోక్-హిందూజాలు డైరెక్టుగా వచ్చి ముఖ్యమంత్రి గారికి చెప్పారు. మీరు కరెంటు ఇవ్వొద్దని మమ్మల్ని త్రెటెన్ చేస్తున్నారని ఆ ఇండస్ట్రియలిస్టులే నేరుగా వచ్చి ముఖ్యమంత్రి గారికి చెబితే అందులో ఇంకేముంటుంది? అదేవిధంగా పిపిఏలు రద్దు చేసే అధికారం చంద్రబాబు నాయుడుకి ఉందా? ప్రైవేట్ పిపిఏలు ఇచ్చిందే చంద్రబాబు నాయుడు. ఇవాళ వాటిని రద్దు చేసి, మన నోట్లో మన్ను పోసే ప్రయత్నం చేస్తున్నారు. ఆయన ప్రయత్నాల్ని ఏపీఇఆర్‌సీ కూడా తప్పు పట్టింది. కాబట్టి, ఈ కార్యక్రమాలన్నీ ఎందుకోసం?

4.15 సా. మళ్లీ వీళ్లు ఫెయిల్ అవుతున్నారు. హుద్‌హుద్ తుఫాను వచ్చినప్పుడు మన ముఖ్యమంత్రి గారు 70-80 కోట్ల రూపాయల మెటీరియల్‌ను వైజాగ్‌కి పంపించారు. ఒకరినొకరు కాపాడుకోవాలని, ఇరుగు పొరుగు రాష్ట్రాలు కచ్చితంగా ఒకరికొకరు సహాయపడాలని ఆ విధంగా చేశారు. తుఫానులు వచ్చినప్పుడు గతంలో పది వేల కోట్ల రూపాయలు మాయమయ్యాయి. అదే విధంగా 230 కోట్ల మొక్కలు పెంచి అడవులను అభివృద్ధి చేయాలని, నియోజకవర్గంలో ప్రతి సంవత్సరం 40,000 మొక్కలు పెంచాలని, తెలంగాణను హరితతోరణంగా చేయాలని కేసీఆర్ గారి లక్ష్యం. ఉస్మానియా, గాంధీ, సుల్తాన్‌బజార్, పేట్ల బురుజు, నీలోఫర్, కింగ్ కోటి హాస్పటల్స్‌ను మెరుగుపరచడం జరుగుతుంది. హౌసింగ్‌కి సంబంధించి గతంలో ఇష్టం వచ్చినట్లు చేశారు. ముందు డోర్‌కి ఒక బిల్లు, వెనుక డోర్‌కి ఒక బిల్లు ఇచ్చారు. మా ప్రభుత్వ హయాంలో ఇళ్లు ఏ రకంగా ఇస్తున్నారు అధ్యక్షా, రూ.3.50 లక్షలతో, 2 బెడ్ రూములు, హాలు, వంట గదితో ఇళ్లు నిర్మిస్తున్నారు.

మా ప్రభుత్వం ప్రవేశపెట్టిన తొలి బడ్జెట్ చాలా నిరాశపరచిందని ప్రతిపక్షాలు అంటున్నాయి. ఈ బడ్జెట్ తెలంగాణ ప్రజలకు సంతోషం కలిగించడం ఎంత నిజమో ప్రతిపక్షాలకు బాధ కలిగించడం అంతే నిజం. ఈ బడ్జెట్ తెలంగాణ ప్రజల బతుకులకు భరోసా కలిగించింది ఎంతవాస్తవమో, ప్రతిపక్షాలకు భవిష్యత్ పై భయం కలిగించింది కూడా

అంతే వాస్తవం. ఐదేళ్లు ముగిసేసరికి, పరిస్థితిలో ఖచ్చితంగా మార్పు వస్తుంది అని ప్రజలకు మా బడ్జెట్ చూసిన తర్వాత ఆశ కలిగింది. ఐదేళ్లు పూర్తయిన తర్వాత ప్రతిపక్షాల పరిస్థితి ఇంకా దిగజారుతుంది. టిఆర్ఎస్‌కు ప్రజల్లో ఆదరణ పెరుగుతుందని ఫ్రస్టేషన్ అవుతున్నారు అధ్యక్షా. మన పరిస్థితి ఇప్పటికన్నా ఇంకా ఘోరంగా తయారవుతుందనే నిరాశ ప్రతిపక్ష సభ్యులలో ఉంది. అందుకే ప్రతిపక్షాల సభ్యులు, ఈ బడ్జెట్ తమకు నిరాశ కలిగించిందని మాట్లాడుతున్నారు. వాళ్లకు నిరాశ కలిగించడం అత్యంత సహజం. నిస్పృహతో వాళ్ల గింజుకుంటున్నారు. ఇన్నేళ్లలో వాళ్లకు అవకాశం వచ్చినప్పుడు ఇంత మంచి బడ్జెట్ ఎందుకు పెట్టలేకపోయామా అని తమలో తాము మదనపడుతున్నారు. ప్రజల కోసం మంచి పథకాలు ప్రవేశపెట్టే మంచి మనస్సు దేవుడు మాకెందుకు ఇవ్వలేదని బాధపడుతున్నారు. నిన్న, ఇవ్వాళ చాలా మంది ప్రముఖులు ఆర్థిక రంగ నిపుణులు బడ్జెట్‌ను విశ్లేషించారు. చాలా మంది మేధావులు పేపర్లలో ఆర్టికల్స్ కూడా రాశారు. ప్రతి ఒక్కరూ ఇదో చారిత్రాత్మకమైన బడ్జెట్ అని ప్రశంసించారు. ఇదో ఆర్థిక విప్లవం అంటున్నారు. అసూయతో కొందరు ప్రతిపక్ష నాయకులు కాకి అరుపులు అరిచారు తప్ప, మొత్తంగా అందరి ప్రశంసలు అందుకోవడం మాకు చాలా సంతోషంగా ఉంది, తృప్తి ఉంది. దేశ చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి ప్రణాళికేతర వ్యయం బడ్జెట్‌లో దాదాపు 48 శాతం ఉంది. ఇదో రికార్డు అధ్యక్షా. సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో లక్ష కోట్ల బడ్జెట్ అని గొప్పగా చెప్పుకున్న సందర్భాలున్నాయి. నాన్ ప్లాన్ బడ్జెట్ ఎప్పుడూ గతంలో 38 శాతం దాటలేదు. అంటే బడ్జెట్‌లో 62 శాతం జీతభత్యాలకు కేటాయిస్తే కేవలం 38 శాతం మాత్రమే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు కేటాయించేవారు. ప్లాన్ - నాన్ ప్లాన్ బడ్జెట్ల మధ్య వ్యత్యాసం తగ్గించి చరిత్ర సృష్టించిన బడ్జెట్ ఇది. ఇంతకు ముందు రూపాయిలో 70 పైసలు జీతాలకు 30 పైసలు ప్రజలకు దక్కేవి. ఇప్పుడు దాదాపు చెరిసగం అయ్యింది. ఇప్పుడు అరిచి గోల పెడుతున్న పార్టీలే కదా నిన్న మొన్నటి దాకా ఈ రాష్ట్రాన్ని ఏలింది. కాంగ్రెస్ పార్టీ 42 సంవత్సరాలు, తెలుగుదేశం పార్టీ 17 సంవత్సరాలు పరిపాలించింది అధ్యక్షా.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులచే అంతరాయం)

(మేడమ్ డెప్యూటీ స్పీకర్‌గారు అధ్యక్షస్థానంలో ఉన్నారు)

శ్రీ నాయని నరసింహారెడ్డి : అధ్యక్షా, మా రవీందర్ రెడ్డి గారు మాట్లాడుతున్న అంశాలపై కాంగ్రెస్ పార్టీ వాళ్లు ఉలిక్కి పడుతున్నారు. అవి అమలైతే వణికిపోతారు.

శ్రీ ఇ. రవీందర్ రెడ్డి : ఏ బడ్జెట్‌లో అయినా తెలంగాణ అవసరాలను పట్టించుకున్నారా? అప్పుడు కూడా మీరే కదా మంత్రులుగా ఉన్నది, మీరే కదా బడ్జెట్లను ఆమోదించింది. మన కృష్ణా నీళ్లను మలుపుకుపోవడానికి, పోతిరెడ్డిపాడు ప్రాజెక్ట్ కడుతుంటే, హంద్రీనీవా లాంటి దొంగ ప్రాజెక్టు కడుతుంటే, గాలేరు నగరి లాంటి అక్రమ ప్రాజెక్టు కడుతుంటే వాటికి నిధులు మంజూరు చేసి దొంగలకు సద్ది కట్టింది మీరు కాదా? మన గోదావరి నీళ్లను మలుపుకుపోవడానికి దుమ్ముగూడెం ప్రాజెక్టు కడుతుంటే, నిధులు ఇచ్చిన అసమర్థులు మీరు కాదా? ఎన్నడైనా మన కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా, కోయిల్ సాగర్ లాంటి ప్రజెక్టులకు నిధులిచ్చారా, అవి ఖర్చు చేశారా? మొదటి సారి బడ్జెట్లో ఆ పేర్లు వింటుంటే, వాటికి నిధులు కేటాయింపు జరుగుతుంటే పాలమూరు రైతుల హృదయాలు ఎంత ఉప్పొంగాయో తెలుసా? రాజశేఖర్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు నిధులన్నీ కడపకు, పులివెందులకు, చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు నిధులన్నీ చిత్తూరుకు, కుప్పానికి, కిరణ్‌కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రతి పథకమూ పీలేరుకు ఇచ్చేవారు. తెలంగాణ బడ్జెట్‌లో ప్రతి జిల్లా, ప్రతి వర్గం కవర్ అయ్యింది. అభివృద్ధిలో సమతుల్యం అంటే ఏంటో మా బడ్జెట్ చూపించింది. మీ పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు తిరుపతి ప్రభుత్వ ఆసుపత్రి, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అయింది. కడప, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, రాజమండ్రి ఎయిర్ పోర్టులు నిర్మించుకున్నారు. ట్రిపుల్ ఐటిలు వస్తే, అది కడపకో, చిత్తూరుకో వెళ్తుంది. యూనివర్శిటీలు వస్తే అవి సీమాంధ్ర బాట పడతాయి. మంచినీటి పథకాల నీళ్లన్నీ ఒక్క పీలేరు గొంతునే తడుపుతున్నాయి. ఆర్ అండ్ బి నిధులు, పులివెందుల చుట్టూ రింగు రోడ్డు తిప్పడానికి, చిత్తూరుకు, కడపకు ఫోర్ లైన్ రోడ్డు వేయడానికే పరిమితమయ్యాయి. మా బడ్జెట్‌లో ప్రతీ మండల కేంద్రానికి డబుల్‌లైన్, ప్రతి జిల్లా కేంద్రానికి ఫోర్‌లైన్ రోడ్ల కోసం నిధులు ఇస్తున్నాం. మీరు బడ్జెట్ పెడితే, మీకు తిరుపతి వెంకన్న, సింహాద్రి అప్పన్న, బెజవాడ కనకదుర్గ మాత్రమే గుర్తు వస్తుంది. ఎన్నడైనా మా యాదగిరి లక్ష్మి నరసింహ స్వామి గుర్తొచ్చిందా? ఏ బడ్జెట్‌లో అయినా ఆ పేరు వినపడిందా? ముఖ్యమంత్రి గారు ఇప్పుడు యాదగిరిగుట్టకు వంద కోట్ల రూపాయలు కేటాయించి మరొక తిరుపతిని చేస్తానన్నారు.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, నేను ప్రభుత్వాన్ని పునరాలోచించమన్నాను. వారం రోజుల సస్పెన్షన్‌పై ప్రభుత్వం ఏమైనా ఆలోచించిందా? వారం రోజులంటే.... ఇది మీరు చేసే విచిత్రాలలో

ఒక విచిత్రంగా ఉంది. ఏ సభలో కూడా సభ్యులను ఇంతవరకూ వారం రోజులు సస్పెండ్ చేసిన ఉదంతం లేదు. ఇది తెలంగాణ రాష్ట్ర శాసన సభకు గౌరవ ప్రదంగా ఉంటుందా అనేది పునరాలోచించుకోవాలి. వేరే విధంగా భావించకండి. ఆ సస్పెన్షన్‌ను ఒక రోజుకు కుదించడం సమంజసంగా ఉంటుందని అనుకుంటున్నాను. ఈరోజు వరకూ అయితే బాగుంటుంది. ఆ విధంగా లేని పక్షంలో మా పార్టీ నుండి తీవ్ర నిరసన తెలియజేస్తూ దీనిని ఖండిస్తున్నాను.

శ్రీ ఇ. రవీందర్ రెడ్డి : సార్, చంద్రబాబు నాయుడు గారు మనకు కరెంట్ కట్ చేస్తున్నారు. ఇక్కడకి వచ్చి మన కరెంట్‌ను వాడుకుంటున్నారు. ఆయనకు మనం కరెంట్‌ను కట్ చేస్తున్నామా? మనమేమో ఆయనకు కరెంట్ ఇవ్వాలి, వాళ్లు మాత్రం మనకు కరెంట్ కట్ చేస్తున్నారు. దీనిని సభ్యులు గమనించాలి. ఈ బడ్జెట్ పై మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క (మధిర): అధ్యక్షా, నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదట బడ్జెట్‌పై మాట్లాడడానికి అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు. ఈ మొట్టమొదటి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆర్థిక శాఖా మంత్రి గారికి అభినందనలు తెలుపుతున్నాను. ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి లక్షలాది మంది దళిత, గిరిజన సోదరుల కోసం ఉన్నటువంటి సబ్‌ప్లాన్ నిధులుపై చర్చించడానికి అవకాశం వచ్చింది. ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్ చట్టం 13వ శాసనసభలో ప్రవేశపెట్టబడింది. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇది సాధ్యమయ్యిందని చెప్పడానికి సంతోషిస్తున్నాను.

4.30 సా. ఆ రెండు బిల్లులలో ఏ.పి రీ-ఆర్గనైజేషన్ బిల్లు ఒకటైతే ఎస్.సి, ఎస్.టిల సబ్‌ప్లాన్‌కు సంబంధించిన బిల్లు ఇంకొకటి. ఈ రెండు ప్రధానమైన బిల్లుల చుట్టే ఇప్పుడు ఈ రాష్ట్రంలోని ఈ బడ్జెట్ సమావేశాలలో మనందరి చర్చ. చారిత్రాత్మకమైన రెండు బిల్లులను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన తరుణంలో నేను ఉప సభాపతిగా ఛైర్‌లో ఉండి సంబంధిత బిల్లును పాస్‌ంగులో పాలుపంచుకున్న వ్యక్తిని. ఈ రెండు బిల్లులు రావడానికి ప్రధాన కారణం మా నాయకురాలు శ్రీమతి సోనియాగాంధీ గారని నేను గుర్తుచేస్తున్నాను. అందుకే తెలంగాణలో ఉండే లక్షలాధి మంది గిరిజనుల కోసం నిధులు రావాలని కోరుకున్న వారందరు కూడా నేను సోనియాగాంధీ గారికి చెప్పే ధన్యవాదాలకు వారు కూడా చేరుతారని నేను భావిస్తున్నాను. బహుశా ఈ సభ కూడా నాతోబాటు గొంతు కలుపుతుందనే భావిస్తున్నాను.

తెలంగాణ రాష్ట్రానికి ఏ.పి రీ-ఆర్గనైజేషన్ బిల్లు ద్వారా సంక్రమించిన హక్కుల ద్వారా ఈ రాష్ట్రపునాదులకు ఉపయోగపడే కార్యక్రమాలపైన తప్పనిసరిగా లోతుగా చర్చించుకోవలసిన అవసరం ఉన్నదని నేను భావిస్తున్నాను. ఏ.పి రీ-ఆర్గనైజేషన్ బిల్లు చూసినట్లైతే ఈ రాష్ట్ర నిర్మాణం, అభివృద్ధి కోసం భవిష్యత్తులో పెద్దఎత్తున ఉపయోగపడాలనే ఆలోచనతో, ముందుచూపుతో ఆ చట్టంలో కొన్ని ప్రత్యేకమైన వసతులు కూడా కల్పించడం జరిగింది. వాటిని ఒకసారి మనం పరిశీలన చేస్తే "The Central Government shall take all necessary measures as enumerated under the 13th Schedule, for the progress and sustainable development of the successor States, within a period of 10 years from the appointed date".

Sec. 94(1): "The Central Government shall take appropriate fiscal measures including offer of tax incentives to the successor States to promote industrialization and economic growth in both the States".

ఇటువంటి ఇన్‌సెంటివ్స్‌ను ఆనాడు ముందుచూపుతో మా నాయకురాలు సోనియాగాంధీ గారు ఆలోచించి ఆనాటి ప్రధాని మన్మోహన్‌సింగ్ గారు పెద్ద మనసుతో ఆలోచించి తెలంగాణ రాష్ట్ర ప్రజానీకం బాగుపడాలని, అభివృద్ధి చెందాలని, భవిష్యత్తులో వారిచ్చిన తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు కూడా పునాదులుగా కావాలనే ఆలోచనతో ఇటువంటి హక్కులను ఈ చట్టం ద్వారా మనకు అందించారు. ఈ చట్టం ద్వారా వచ్చిన హక్కులను ఈ రాష్ట్ర ప్రభుత్వం అయిదు నెలలుగా ఏమేం చేసింది, ఏ రకంగా కేంద్ర ప్రభుత్వం మాట్లాడింది, మాట్లాడినటువంటి ప్రత్యుత్తరాలు కానీ లేదంటే కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడుటానికి కావలసిన ప్రత్యేకమైన సెక్రటేరియట్ ఉంటే దాని ద్వారా ఈ రాష్ట్రానికి ఇప్పుడు తీసుకొచ్చిన లాభాలను తప్పనిసరిగా ఈ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఈ నిండు సభలో పెట్టి ఉంటే బాగుండేదేమోనని నేను ఆశించాను.

ఈ చట్టం ద్వారా మనకు కల్పించిన హక్కులలో ప్రధానమైనది ఈ రాష్ట్ర నిర్మాణానికి ఉపయోగపడే కార్యక్రమాలు బయ్యారం స్టీల్ ప్లాంటు. అతి ముఖ్యమైన ఈ బయ్యారం స్టీల్ ప్లాంటుకు సంబంధించి ఇప్పటికే ఈ రాష్ట్ర ప్రభుత్వం కావలసిన కార్యక్రమాలన్నింటిని చేపట్టిందని నేను ఆశిస్తున్నాను. భూసేకరణ కోసం కేంద్రప్రభుత్వం ఇప్పటికే మాట్లాడి ఆ ఫ్యాక్టరీకి కావలసిన

కార్యకలాపాలన్నీ చేపట్టిందని, దానికి సంబంధించిన సమాచారమేమైనా ఉంటే సభకు అందిస్తే బాగుంటుందని నేను ఆశిస్తున్నాను. అట్లాగే ఈ రాష్ట్రం ఇండస్ట్రియల్ గ్రోత్ కోసం కేంద్ర ప్రభుత్వ చట్టం ద్వారా కల్పించిన కార్యక్రమాలను ఉపయోగించుకొని పెద్దఎత్తున ఇండస్ట్రియల్ కారిడార్ గ్రోత్‌ను ఏర్పాటు చేసుకోవడం కోసం ఏ మాత్రం అవకాశమున్నా వాటిని కూడా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి చేసుకుంటే బాగుంటుందని ఆశిస్తున్నాను. ఉదాహరణకు హైదరాబాదు నుంచి పూనే రోడ్డును నాలుగు లేన్‌లకు అభివృద్ధి చేసుకుంటే పెద్దఎత్తున ఆ ప్రాంతంలో ట్రేడ్ అండ్ కామర్స్‌ను ప్రమోట్ చేసుకోవడానికి ఉపయోగపడుతుందని నేను భావిస్తున్నాను.

అట్లాగే తెలంగాణ రాష్ట్రం ల్యాండ్‌లాక్డ్ స్టేట్. ప్రపంచ దేశాలతో సముద్ర మార్గం ద్వారా వాణిజ్యవ్యాపారం చేసుకోవడానికి ఆ రోజుల్లో తెలంగాణకు అవకాశం లేకపోయినప్పటికి నిజాం బందరు పోర్టును ఉపయోగించుకొని ప్రపంచంతో వాణిజ్యం చేసుకున్నారని చరిత్రలో మనం చదువుకుంటున్నాం. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి తప్పనిసరిగా విజ్ఞప్తి చేయదల్చుకున్నాను. ప్రపంచంతో సముద్ర మార్గాల ద్వారా ఏ రాష్ట్రాలైతే, ఏ సమాజాలైతే, ఏ దేశాలైతే పెద్దఎత్తున వాణిజ్యాలు చేసుకున్నాయో అటువంటి దేశాలు పెద్దఎత్తున అభివృద్ధి చెందాయి. అవకాశం లేనటువంటి ఈ రాష్ట్రానికి తప్పనిసరిగా హైదరాబాదు నుంచి విజయవాడ వరకు నాలుగు లేన్‌ల రోడ్డును వయా నల్గొండ, ఖమ్మం నుంచి తీసుకుంటే తెలంగాణ రాష్ట్రం బందరు పోర్టుకు అతి దగ్గరగా ఉంటుంది కాబట్టి తెలంగాణ రాష్ట్రం నుంచి బందరు పోర్టుకు ఇండస్ట్రియల్ కారిడార్ ద్వారా ఎక్స్‌పోర్టు చేసుకోవడానికి ఉపయోగపడుతుంది గనుక దానిని కూడా ఉపయోగించుకోవలసిందిగా రాష్ట్రప్రభుత్వాన్ని కోరుతున్నాను. అంతే కాకుండా కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే కార్యక్రమాలకు సంబంధించి తప్పనిసరిగా ప్రభుత్వం దగ్గర సమాచారం ఉన్నది, ఆ సమాచారాన్ని సభ ముందు పెడితే సంతోషిస్తాం.

రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ గురించి కూడా మనం లోతుగా ఆలోచన చేసుకోవాలి. బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడు మంత్రి ఈటెల రాజేందర్ గారు మాట్లాడుతూ ఇది కేవలం అంకెలకు సంబంధించిన ప్రసంగం కాదు. ఈ రాష్ట్రంలో ఉన్న కోట్లాది మంది ఆశలు, కోరికలు మరియు వారికి ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీలకు సజీవ రూపమనే ఈ బడ్జెట్ అని చెప్పారు. ఆనాడు సోనియాగాంధీ గారు తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చేటప్పుడు ఈ సభలో గానీ పార్లమెంటులో గానీ అనేక రకాలైన ఇబ్బందులున్నప్పటికీ వాటిని అధిగమించి అవసరమైతే ఈ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకున్నప్పుడు పక్క రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా దెబ్బతింటున్నప్పటికీ బెదరకుండా తెలంగాణ ప్రజలపై ఉన్న ప్రేమ, మమకారంతో వారు అభివృద్ధి చెందాలని, వారికిచ్చిన మాటను నిలబెట్టుకోవాలనే ఆశతో ప్రత్యేకరాష్ట్రం ఇచ్చిన తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన బడ్జెట్ కూడా అదే రీతిలో ఉండాలని ఆశించాం. బడ్జెట్‌ను లోతుగా చూసిన తరువాత ఈ భారీ బడ్జెట్‌లో ప్రవేశపెట్టిన అంకెల ద్వారా వచ్చే నిధులను ఆధారాలతో సహా ఏ ప్రాంతం నుంచి ఏ రకంగా ఆ నిధులను తీసుకొని వస్తున్నారనే విషయాలను పెద్దలు జానారెడ్డి గారు చెప్పడం జరిగింది. నేను మరీ ఎక్కువగా లోతుకు పోకుండా అవసరమైన రెండు, మూడు విషయాలను మాత్రమే ప్రస్తావించదల్చుకున్నాను.

ఈ భారీ బడ్జెట్ పది జిల్లాలకు పది మాసాల కోసం ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రూ.1 లక్ష 637 కోట్లు, దీంట్లో రెవెన్యూ వనరులు చూపించింది రూ. 80,937 కోట్లు. అలాగే మూలధన వనరులు రూ.18, 837 కోట్లు. మొత్తం వనరులు రూ.98,09,870. వీటితో మొత్తం కలిపి ఈ రాష్ట్రానికి రూ.637.96 కోట్లతో అతి పెద్ద భారీ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. అంతేకాకుండా ప్రణాళికేతర వ్యయాలు దాదాపు దగ్గరగా ఉండే విధంగా ప్రణాళికా వ్యయాన్ని తీసుకొచ్చి ఈ రాష్ట్ర అభివృద్ధికి, భవిష్యత్ తరాలకు పునాదులు వేసిన బడ్జెట్‌గా ఉటంకించారు. నిజమే ప్రణాళికి వ్యయానికి అతి దగ్గర తీసుకొని రావడం ఆరోగ్యకరమైన బడ్జెటే. కానీ ప్రణాళికా వ్యయంలో చూపించే నిధులు, ఆ ప్రణాళికా వ్యయానికి మనం సమకూర్చుకునే నిధులు, వాటికి కలిగిన ఆధారం ఏ రంగాల నుంచి మనం ఏ రకంగా తీసుకొస్తున్నామనేది నిజంగా వాస్తవాలకు దగ్గరగా ఉన్నాయా లేదంటే ఊహల్లో ఊహించుకొని తీసుకొస్తున్నారా అనే ఆలోచన ప్రభుత్వం ఒకసారి ఆలోచించి ఉంటే బాగుండేదని నేను భావించాను.

ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భారీ బడ్జెట్ మేం ఆశించిన స్థాయిలో లేదని చెప్పడానికి నాకు ఎటువంటి సందేహం లేదు. ఎందుకంటే ఈ రాష్ట్రఅభివృద్ధి, ఈ రాష్ట్రంలోని ప్రజలకు ఏయే రకాలైన కోరికలు, ఆశలు పెట్టుకొని తెలంగాణ రాష్ట్రం కావాలని కోరుకున్నారో ఏ రకంగా రాష్ట్రం అభివృద్ధి చెందాలని కోరుకున్నారో ఆ అభివృద్ధికి పునాదులు వేయడానికి పనికొచ్చే నిధులు ఈ ప్రణాళికా వ్యయంలో నాకు ఎక్కడా కనిపించలేదు. లెక్కలకు మాత్రమే ఉన్నాయి కానీ ఆ వనరులు సక్రమంగా వస్తాయని చెప్పడానికి నాకు ఎక్కడా ఆధారాలు కూడా కనిపించలేదు. ఈ బడ్జెట్‌ను లోతుగా పరిశీలిస్తే ఆ లోతుల్లో అంతులేని అగాధం ఉన్నది. ప్రణాళికా వ్యయానికి సహజంగా మనం

J.27-9

నాలుగు మార్గాల ద్వారా వచ్చే ఆదాయాన్ని ప్రణాళికా వ్యయంలో చూసుకుంటాం. ఈ నాలుగు మార్గాల ద్వారా వచ్చే ఆదాయాన్ని నేను కూడా చూశాను. రూ.48,648 కోట్ల భారీ ప్రణాళికా వ్యయాన్ని ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినప్పుడు ఇన్ని నిధులు ఎక్కడి నుంచి వచ్చాయనినేను లోతుగా పరిశీలన చేయగా ఆ రకంగా నేను ఎక్కడా సంతృప్తి చెందలేదు. ప్రణాళికా నిధులు నాలుగు మార్గాల ద్వారా సమకూరుస్తున్న వాటిలో మొట్టమొదటిది రెవెన్యూ సర్‌ప్లస్. రెవెన్యూ సర్‌ప్లస్‌ను కేవలం రూ.301 కోట్లుగా చూపించారు. అంటే రూ.48,648 కోట్లకు ఒకమార్గం ద్వారా వచ్చే నిధులు కేవలం రూ.301 కోట్లు. భవిష్యత్తులో ఏ రకంగా ఈ మార్గం నుంచి ఇంకా రావడానికి అవకాశమే లేదు.

రెండవ మార్గం రాష్ట్రప్రభుత్వ రంగసంస్థల ద్వారా వచ్చే లాభాల నుంచి వస్తుంది. అంటే రాష్ట్రానికి సంబంధించిన ప్రభుత్వ రంగ సంస్థలు ఆర్.టి.సి, ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్, ఐ.డి.సి వంటి ప్రభుత్వ రంగసంస్థలు సాధ్యమైనంత వరకు సహజంగానే వాటి రాబడులు ఖర్చులకే సరిపోతాయి. అటువంటి ప్రభుత్వ రంగసంస్థల నుంచి ఎటువంటి రాబడి చూపిస్తున్నారో నాకు తెలియదు కానీ ఎక్కడా ఏ ప్రభుత్వ రంగ సంస్థ నుంచి రాబడి వస్తుందనే ఆశ ఎక్కడా కనిపించడం లేదు.

మూడవ మార్గం అడిషనల్‌రెవెన్యూ రిసోర్సెస్ మొబిలైజేషన్ అంటే పన్నుల ద్వారా ఈ రాష్ట్రానికి వచ్చే ఆదాయం. నూతనంగా ఏర్పడిన ఈ రాష్ట్రంలో అడిషనల్‌రెవెన్యూ రిసోర్సెస్ మొబిలైజేషన్‌అంటే పన్నులు కొత్తగా వేసినట్లుగా బడ్జెట్‌లో కనిపించలేదు లేదంటే ఉన్న పన్నులను పెంచినట్లుగా కూడా కనిపించడం లేదు కాబట్టి దీనిని నేను అభినందిస్తూనే ఆ మార్గం నుంచి కూడా కొత్తగా ఆదాయం వచ్చే మార్గం లేదు. ఉన్న పన్నుల వసూళ్లలో ఈ ప్రభుత్వమేమైనా రిఫైన్ చేసుకొని ఆదాయం పెంచుకునే ప్రయత్నం చేస్తున్నదా అంటే అది కూడా కనిపించడం లేదు. ఉంటే ఈ రెవెన్యూ సర్‌ప్లస్ రూ.2,548 కోట్లు ఆనాడు రాష్ట్రం ఏర్పడినప్పుడు ఉన్నటువంటి రెవెన్యూ సర్‌ప్లస్ రూ.300 కోట్లు పడేది కాదు. దానికి అక్కడ కూడా ఏం కనపడలేదు.

4.45 సా.

4000 వేల కోట్లు కాపిటల్ రిసీట్స్ అంటె, నాకు తెలిసిన సమాచారం మేరకు గవర్నమెంటు లోన్సు గాని, గ్రాంట్సుగాని, బాండ్సు గాని, ఇతర ఆర్థిక రుణాలు గాని, ఇవి తప్ప వేరే లేదు. అంటే, నాలుగు మార్గాల ద్వారా వచ్చే ఆదాయంతో ద్వారా చేసుకున్న బడ్జెట్ 48648 కోట్ల రూపాయలు ప్రణాళికా వ్యయాన్నికి ఈ నాలుగు మార్గాలు తప్ప వేరే మార్గం లేదు. అంటె, భారీ ప్రణాళికవ్యయం అప్పుల మీద ఆధారపడినటువంటి ప్రణాళికా వ్యయం . కేవలం అప్పుల మీద ఆధారపడి నటువంటి ప్రణాళికా వ్యయం ఏరకంగా రాష్ట్రఅభివృద్ధికి, ఏరకంగా భావి తరాలకు, ఏరకంగా ఆస్కారం లేనటువంటి , సాధ్యం కానటువంటి ప్రవేశపెట్టిన బడ్జెట్ ఏ రకంగా ఉపయోగపడుతుందని మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. లోతుగా వెళ్లి చూస్తే, ఈ బడ్జెట్ చూడడానికి మేడి పండులాగా వుంది. కాని మా నాయకులు చెప్పినట్లు పొట్టవిప్పి చూస్తే డొల్ల తప్ప ఏమి లేదు. కేవలం భ్రమ కల్పించడం జరిగింది. ఈ రాష్ట్ర అభివృద్ధి కోసం వెచ్చించడం కోసమని చెప్తున్నారు. భ్రమ ఎందుకు అంటున్నాను అంటె, మీకు వున్న చివరి నాలుగు మార్గాలలో ఒకటి అయిన అప్పుల ద్వారా తీసుకు వచ్చే ఆదాయ మార్గానికి కూడా ఆస్కారం లేదు అని చెప్పడానికి నాకు ఎటువంటి సందేహం లేదు. మీరు చెప్పిన రెవెన్యూ సర్‌ప్లస్ 301 కోట్లు వుంది. రెవెన్యూ సర్‌ప్లస్ 17500 కోట్ల రూపాయలు అదనంగా చూపిస్తున్నారు. ఫిస్కల్‌రెస్పాన్సిబిలిటిలో ఎల్‌జిపిలో మూడు శాతం వుండాల్సిన ఫిస్కల్ డెఫిసిట్ 4.79 శాతంగా వుంటూ, 17300 కోట్లు లోటుగా వుంది. ఫిస్కల్ రెస్పాన్సిబిలిటి బడ్జెట్ ప్రకారం రాష్ట్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆరోగ్యకరంగా లేదు. ఇబ్బడిముబ్బడిగా అప్పులు చేసుకుంటూ రకరకాలైన ఇబ్బందులు పడుతున్నారు. FRBM Act ప్రకారం తీసుకువచ్చింది. ఫిస్కల్‌డెఫిసిట్, ద్రవ్యలోటు 3 శాతం మించకుండా వుండాలని చెప్తున్నది. 3 శాతం మించితే అప్పులు పుట్టడానికి వీలు లేదు. అప్పులు పుట్టే ఆస్కారమే లేనటువంటి ఆదాయ వనరులు ద్వారా నిధులు వస్తాయని చెప్తితే ఏరకంగా నమ్మాలి. అప్పులు పుట్టే అవకాశం లేని ఆదాయం ద్వారా ఏకైక మార్గం వున్నదానిని 48648 కోట్లతో భారీ ప్రణాళికా వ్యయం పెట్టామన్నారు. ఇది సాధ్యమేనా అధ్యక్షా? ఇంకొకటి వుంది. నూతనంగా ఏర్పడినటువంటి రాష్ట్రం భవిష్యత్తు కోసం వేసినటువంటి పునాది తప్పనిసరిగా ఆలోచన చేసి, ఆచితూచి, ప్రజానీకం కోసం భవిష్యత్తులో ప్రవేశ పెట్టే బడ్జెట్‌లకు కూడా ఇది మూలం కాబోతుంది. ఈ పునాది నేల మీద వుండాలి తప్ప ఊహలలో, గాలిలో పునాదులు వేస్తే భవిష్యత్తులో కూడా అయోమయంగా వుంటుంది. పెద్దగా ఉపయోగం వుండదు అని నేను భావిస్తున్నాను. Annual financial statement ప్రవేశపెట్టేటప్పుడు తప్పనిసరిగా ఆదాయంతోపాటు అప్పులను కూడా గుర్తు చేసుకోవలసిన అవసరం వుంది. ఉమ్మడి రాష్ట్రంలో వుండె అప్పులు దాదాపు ఒక లక్ష 72 వేల కోట్లుగా వుంది. రాష్ట్ర వాటా కింద 58-42 రేషియో ప్రకారం 80 వేల కోట్ల

రూపాయలు ఈ రాష్ట్ర వాటాగా వుంది. దాదాపుగా మీరు అధికారంలోకివచ్చి 5 నెలలు అయింది. కొత్తగా add చేసిన అప్పులు ఆలోచన చేస్తే దాదాపు, రాష్ట్రంలో వున్న

రైతాంగం సోదరులు అందరికి వ్యవసాయ రుణాలు మాఫీ చేస్తామన్నారు. సంతోషం. వెల్‌కమ్ చేస్తున్నాను. బేషరతుగా లక్ష రూపాయల వరకు మాఫీ చేస్తామని చెప్పారు. మీరు ఆ లెక్కలు చెప్పాలి. స్పష్టంగా ఈ బడ్జెట్‌లో ఈ రాష్ట్ర ప్రజానీకం మీ వున్న భారం తెలియచేయాల్సిన అవసరం వుంది. రుణాలు మాఫీ చేసి, 18 వేల కోట్లు ఈ సంవత్సరం అధనంగా రాష్ట్ర అభివృద్ధికి add చేశారు. అప్పుగా add చేశారు. అంటె, ఇప్పటికే ఉమ్మడి రాష్ట్రం నుంచిన అప్పు 80 వేల కోట్లు వుంటె, కేవలం ఈ ఒక్క సంవత్సరంలో 5 నెలల్లో వ్యవసాయ రుణాలు మాఫీకి మరొక 18 వేల కోట్లు రూపాయలు add చేశారు. అందులో 25 శాతం కడుతున్నది. 3 శాతం కడుతున్నప్పటికి ఆ అప్పు మొత్తాన్ని మేము కడతామని రైతులకు చెప్పారు. ఎగ్రిమెంటు ఇస్తామని చెప్పారు. ఆ అప్పులు అన్ని దాఖలు చేసినట్టే భావిస్తున్నాను. 18 వేల కోట్లు కూడా add చేస్తే, దాదాపు 98 వేల కోట్లు రూపాయలలో ఈ రాష్ట్రం అప్పుగా వున్నది. మనం ప్రవేశపెట్టిన ఒక లక్ష 637 వేల కోట్లు రూపాయలలో దాదాపు 98 వేల కోట్లు అప్పుగా వున్నది. ఈ అప్పు ఏ రకంగా భారంపడుతుందని చెప్పుతున్నాను. మనప్రణాళిక బడ్జెట్ 48 వేల కోట్లు తీసుకొచ్చి అప్పుల ద్వారా తెచ్చుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఆ అప్పులు కూడా పుట్టడానికి ఆస్కారం లేదని చెప్పుతున్నాను. లెక్కలు చెప్పుతున్నాను. 4.78 ఫిస్కల్ రెస్పాన్సిబిలిటి, అప్పులు FRBM Act ప్రకారం ఒక నిబంధన కూడా వుంది. 25 శాతానికి మించి అప్పులు వుంటె, ఆరోగ్యకరమైన బడ్జెట్ కాదు. ఈ బడ్జెట్‌లో దాదాపు 50 శాతం పైబడి వాటాకు పోయారు. ఈ స్థితిలో కూడా మీరు అప్పులు తీసుకోవడానికి ఎలాంటి అవకాశం లేదు. ఏ రకంగా చూసినా ప్రణాళికా వ్యయంలో చూపించినటువంటి వనరులు కేవలం అప్పుల మీద ఆధారపడి చూపించారు. అప్పులు రావడానికి ఆస్కారం లేదు. అవకాశం లేని వనరులతో మీరు అత్యంత భారీ బడ్జెట్‌ను ప్రవేశపెట్టాము అంటున్నారు. ఈ భారీ బడ్జెట్‌తో ఈ రాష్ట్రానికి అభివృద్ధి పునాదులు వేస్తున్నానమంటున్నారు. భావి తరాలకు ఈ బడ్జెట్ పునాది కాబడుతున్నటువంటిది నేను ఏ రకంగా స్వాగతించాలి. తప్పనిసరిగా భాధ్యత కలిగిన ప్రతిపక్షంగా బడెట్‌ను లోతుగా పరిశీలించి, పాసు చేసేటువంటిది తప్పనిసరిగా ఈ రాష్ట్ర ప్రజానీకానికి, ప్రభుత్వ దృష్టికి తేసుకురావలసిన అవసరం మా పై వుంది. ఈ వషయం మీ దృష్టికి తెస్తున్నాను. మరొక విషయం. రుణాలతో ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్, భ్రమతో కూడిన బడ్జెట్ ఉన్న అవకాశాలను తేర్చడానికి అవకాశం లేకపోయినా, భ్రమలు రాష్ట్ర ప్రభుత్వం కల్పించడానికి ప్రయత్నం చేస్తున్నదని చెప్పడానికి నాకు ఎటువంటి సందేహం లేదు. ఈ సందర్భంగా - ఉన్నది లేనట్లుగా, లేనిది వున్నట్లుగా భ్రమలు కల్పించి అటువంటి బడ్జెట్‌ను ప్రవేశపెట్టి, ప్రజానీకానికి తప్పుదోవ పట్టిస్తున్నదని నేను భావిస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ ఈటల రాజేందర్ :- నేను ఏమి అంటున్నాను అంటె, మీరు తప్పకుండా చెప్పండి? మంచి సూచనలు చెప్పండి? తప్పు లేదు. కాని, బుల్‌డోజ్ చేయకండి? నేను జానారెడ్డిగారి నుంచి ఎంత మంది పెద్దలు మాట్లాడారో అందరిని సంతృప్తి పరచే విధంగా సమాధానం చెపుతాను. కాని, బుల్‌డోజ్ చేయకూడదు.

శ్రీ మల్లు బట్టి విక్రమార్క :- నేను చెప్పేవి అన్ని వాస్తవాలుగానే భావిస్తున్నాను. నేను చెప్పిన ఆదాయ మార్గాలుగాని, ఈ మార్గాల ద్వారా రాబడులకు సంబంధించిన లెక్కలు గాని తప్పుగా చెప్పితే మీరు సమాధానం చెప్పేటప్పుడు you have got every right to express andenlightenus, I will welcome. ఆర్థికశాఖ మంత్రిగా సమాధానం చెప్పే సందర్భంగా తీసుకుంటున్నాను. ఈ రాబడి జూన్ రెండు నుంచి ఇప్పటివరకు 5 నెలల అయింది. ఈ బడ్జెట్‌ను 10 మాసాలకోసం ప్రవేశపెట్టామని చెప్పారు. అంటే, జూన్, జూలై, ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు, నవంబరు 5 మాసాలు అయిపోయింది. ఇంకో మాసం ఈ బడ్జెట్ పాసు కావడానికి పడుతుంది. మిగిలిన 4 మాసాలలో మనం పాసు చేసినటువంటి జీవో ఇష్యూ చేయడానికి పనికి వస్తుంది. మిగిలిన మూడు మూడు మాసాలలో టెండర్లు పిలిచేది ఎప్పుడు, పని చేసేది ఎప్పుడు? రాబోయె మూడు మాసాలలో వచ్చే సంవత్సరానికిబడ్జెట్ ప్రిపరేషన్‌కు సరిపోతుంది. రాష్ట్రయంత్రాంగం ఆ పనిలో వుంటుంది. మీరు ఈ 48648 కోట్ల భారీ బడ్జెట్‌ను అవకాశం లేకపోయినప్పటికి ప్రవేశపెట్టారు. ఈ జీవో ఇష్యూ చేస్తే దాన్ని మీరు అమలు చేస్తారా? మీ లెక్కలు సరిగా లేవు. నిజంగా అమలు చేయాలని ఆలోచన మేము ఆశించడం లేదు. మన ఊరు మన ప్రణాళికకొత్తగా వుంటుంది ఏమో అని అనుకున్నాము. 5 నెలలు నుంచి కూడా ఒక్క రూపాయి రిలీజు కాలేదు. బడ్జెట్‌ను 5 నెలల ఆలస్యం చేశారు. బహుశ ఈ రాష్ట్ర ప్రభుత్వం పెట్టె బడ్జెట్ ప్రాముఖ్యత మీద నమ్మకం లేదు.

శ్రీ కె. టి. రామారావు(పంచాయతీరాజ్ శాఖ మంత్రి):- గౌరవనీయులు, పెద్దలు చాలా లోతైన అయిన పరిశీలనతో మాట్లాడారు. సంతోషం . స్వీపింగు రిమార్క్సు చేయకుండా జాగ్రత్తగా మాట్లాడితే బాగుంటుంది. 5 నెలల నుంచి పైసా కూడా రిలీజ్ కాలేదని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో వున్న రికార్డును చూడండి? ఏనాడు కూడా ఒక్క జీవోలో4250 కోట్లు విడుదల చేసిన దాఖలాలున్నాయా? అని అడుగుతున్నాను. ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి, గౌరవ ముఖ్యమంత్రిగారు రుణాలను మాఫీచేశారు.

5.00 సా. అధ్యక్షా, రూ.4250 కోట్లను ఒకే ఒక్క జి.ఓ.తో ఇచ్చిన విషయాన్ని వారికి గుర్తుచేస్తున్నాను. వారు మాకు చాలా అప్పులు విడిచిపెట్టారంటే వారు ఉలిక్కిపడ్డారు, వారు మాకూ వారసత్వంగా వచ్చిందని బాధపడటం జరిగింది. వారు మాకు మిగిల్చిన అప్పుల్లో మచ్చుకు రెండు విషయాలను మాత్రమే చెబుతాను. ఫీజు రియంబర్స్‌మెంట్ విషయంలో రూ.1585కోట్ల పాత బకాయిలను వదిలిపెట్టి వెళ్లడం జరిగింది. ఆ విషయంలో మా ప్రభుత్వం, మా ఆర్థికమంత్రి గారు ఒకే ఒక జి.ఓ. ద్వారా రూ.500కోట్లు విడుదల చేసిన విషయాన్ని కూడా గౌరవ పెద్దల దృష్టికి తీసుకువస్తున్నాను. రైతుల విషయంలో కూడా వారువదిలి వెళ్లిన బాకీల గురించి ఆర్థికమంత్రి గారు చెప్పడం జరిగింది. రూ. 480కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీలను, ఆర్మూర్ ఎర్రజొన్నల రైతుల రూ.11.5కోట్ల బకాయిలను కూడా వదిలిపెట్టి వెళ్లిన ఘనత కూడా వారిదేనని గుర్తుచేస్తున్నాను. ఆ విషయంలో కూడా రూ.500కోట్లు విడుదల చేసిన ఘనత మా ప్రభుత్వానిదే అని గుర్తుచేస్తున్నాను.

పెద్దలు భట్టివిక్రమార్క గారంటే నాకు చాలా గౌరవం. కానీ, వారు ఇలా స్వీపింగ్ రిమార్క్స్ చేయడం, ఒక్క పైసా కూడా విడుదల చేయలేదన్న పెద్దలతో ఆ రోజు అక్కడ కూర్చొని ఏ ఒక్క పైసా కూడా తెలంగాణాకు విడుదల చేయనినాడు ఏ ఒక్కసారి కూడా అడగలేదు. వేల కోట్ల రూపాయలు విడుదల చేస్తుంటే అభినందించాల్సిందిపోయి ఈ రకంగా మాట్లాడటం మంచిది కాదని వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క: అధ్యక్షా, ఆనాడు అటు పక్కనే కూర్చున్నాను. అటు పక్కన కూర్చున్నాను కాబట్టే తెలంగాణాబిల్లు రాష్ట్రశాసనసభకు వచ్చినప్పుడు సాధ్యమైనంత వరకు చర్చించడానికి ప్రయత్నం చేశాను. బహుశా, ఆ విషయాన్ని మిత్రులు మర్చిపోయినట్టుంది. ఈ 10నెలల్లో మన రాష్ట్రంతో పాటు ఇంకో రాష్ట్రం కూడా ఏర్పడింది. బడ్జెట్‌ను ఆలస్యం చేయడానికి గల కారణమేమిటో నాకు ఇప్పటివరకు కూడా అర్థం కావడం లేదు. ఇటు నుంచి అటు మారుతాము అటు నుంచి ఇటు మారుతాము. మీరు కొత్తగా వచ్చారు కాబట్టి మీకు తెలువకపోవచ్చు. ఈ బడ్జెట్‌ను ఇన్ని నెలలు ఆలస్యం చేయకుండా ముందుగా ప్రవేశపెట్టినట్లయితే రాష్ట్రానికి కొద్దిలో కొద్దిగా మేలు జరుగుండేది. నాకు తెలిసి ఈ రాష్ట్రాన్ని మరొకసారి ఇబ్బందులకు గురిచేశారని తెలియజేస్తున్నాను. ఈ బడ్జెట్ రావాలని, ఈ రాష్ట్రం రావాలని, వచ్చే రాష్ట్రంలో.....

శ్రీ నాయిని నర్సింహ్మారెడ్డి: అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందుగానే తెలంగాణ రాష్ట్రాన్ని డిక్లేర్ చేసి ఉంటే పరిస్థితులు వేరుగా ఉండేవి.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క: అధ్యక్షా, తెలంగాణ ప్రజలకు, తెలంగాణ రాష్ట్రం కోరుకునేవారందరికి కూడా ఎవరి ద్వారా తెలంగాణా వచ్చిందో తెలుసు. కావున, ఆ విషయానికి నేను పోదల్చుకోలేదు. అది మీకు కూడా తెలుసు. సాక్షాత్తు మీరు కూడా బయట చెప్పారు. ఆ విషయాన్ని పెద్దల విజ్ఞతకే వదిలేస్తున్నాను.

ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి నిరుద్యోగులు తెలంగాణా వస్తే పెద్దఎత్తున ఉద్యోగాలు వస్తాయని, అన్ని రకాల వసతులు దొరుకుతాయని, ఆ ఉద్యమాల సందర్భంగా ఇంటికో ప్రభుత్వ ఉద్యోగమిస్తామని మీరు చెప్పిన మాటలకు ప్రభుత్వం ఉద్యోగం దొరుకుతుందని చెప్పి పెద్దఎత్తున ఉద్యమాలు చేశారు. ఉరికొయ్యలకు కూడా ఎక్కారు. అగ్నికి ఆహుతి కూడా అయ్యారు. రాష్ట్రం వచ్చింది. కానీ, ఏ ఉద్యమం కోసమైతే ప్రాణాలిచ్చారో, ఏ ఉద్యమం కోసం ఉరికొయ్యలెక్కారో, అగ్నికి ఆహుతి అయ్యారో, అటువంటి నిరుద్యోగుల గురించి, వారి భవిష్యత్ అవకాశాల గురించి ఈ బడ్జెట్‌లో ఎక్కడ కూడా ప్రస్తావించలేదు. ఈ రాష్ట్రంలో ఎన్ని లక్షల ఉద్యోగాలున్నాయి, ఎన్ని లక్షల నిరుద్యోగులున్నారు, వారిని ఏవిధంగా రిక్రూట్ చేస్తామనే విషయాన్ని బడ్జెట్‌లో ప్రస్తావించకుండా ఉండటాన్ని నేను చాలా శోచిస్తున్నాను. నేను చాలా సందర్భాల్లో బయాట మాట్లాడుతున్నప్పుడు నిరుద్యోగులు మాకు ఇంటికో ప్రభుత్వ ఉద్యోగం ఏమో కానీ, ముఖ్యమంత్రి కేసీఆర్ ఇంటిలో నాలుగు ఉద్యోగాలు మాత్రం వచ్చాయని చెబుతున్నారు. నిరుద్యోగులు ఉద్యోగాలు రాలేదని ఉస్మానియా యూనివర్సిటి దగ్గర ఉద్యమాలు చేస్తుంటే వాళ్లపై లాఠీ చార్జి చేయించడం ఎంత వరకు న్యాయం...

శ్రీ ఈటల రాజేందర్: అధ్యక్షా, గౌరవ సభ్యులు భట్టిగారు హుందాగా బాధ్యతతో సలహాలు, సూచనలిస్తారని అనుకున్నాను. కానీ, ఈ రోజు ప్రజాస్వామ్యంలో నామినేట్ చేస్తే వచ్చే ప్రభుత్వం కాదు. నామినేట్ చేస్తే ప్రభుత్వాలు రావు. ఇవ్వాళ్ల ప్రపంచ వ్యాప్తంగా ఇంటింటి సాంప్రదాయం ఉన్నది. అందరం కూడా ఉద్యమాలు చేసి వచ్చినం. నామినేట్ చేస్తే వచ్చిన వాళ్లం కాదు. ప్రజల ఆమోదంతో మీరైతే ఎట్ల గెలిచొచ్చారో గట్లనే గెలిచొచ్చిన సభ్యులమని మరచిపోవద్దు.

కుటుంబాలు రాజకీయాల్లోకి రావద్దనే చట్టమనేది ఉంటే దానిని ఉల్లఘించిన మొట్టమొదటి పార్టీ మీ కాంగ్రెస్ పార్టీనే. ప్రజాస్వామ్య రాజకీయాల్లో కుటుంబాలే వారసత్వంగా రావు. బలిదానాలు కూడా వారసత్వంగా వస్తాయి. Ltt ప్రభాకరన్ గుళికలు జేబులో పెట్టుకొని వాళ్ల రాజ్యం కోసం కొట్లాడిన సందర్భంలో వాళ్ల కొడుకులను కూడా కోల్పోవడం జరిగింది. ఇరాక్ సద్దాం హుస్సేన్ వాళ్ల కుటుంబ సభ్యులు కూడా బలిపీటం ఎక్కుతున్న సందర్భం చూస్తున్నాము. ఈ రోజు ఈ దేశంలో ఉన్న రాజకీయాల్లో కూడా రాష్ట్రాల ముఖ్యమంత్రులు, వాళ్ల కుటుంబ సభ్యులు అన్నిట్లో ఉన్నారు. వాళ్లను అలా కించపరిచే విధంగా అంత నీచమైన ఆరోపణ చేయడం సమంజసం కాదు. త్యాగాల్లో కుటుంబాలుంటాయి, ప్రజాస్వామ్యంలో కూడా కుటుంబాలుంటాయి. పదవుల్లో కూడా కుటుంబాలుంటాయనే విషయాన్ని మరచిపోయి మాట్లాడకూడదని గుర్తుచేస్తున్నాను. అధ్యక్షా, దానిని తప్పకుండా మీరైనా రికార్డుల నుంచి తొలగించాలి, వారైనా విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను, వారిని క్షమాపణ చెప్పాలని నేనడం లేదు. కానీ, మీలాంటి అనుభవం ఉన్నవాళ్లు స్వీపింగ్ రిమార్క్స్ చేయడం మంచిది కాదని మాత్రమే చెప్పదల్చుకున్నాను.

శ్రీ టి. తారక రామారావు: అధ్యక్షా, గౌరవ పెద్దలు విక్రమార్క గారంటే మాకు గౌరవం . వారు చక్కగా మాట్లాడుతున్నారు, విమర్శలు చేయవచ్చు. మాకేమీ ఇబ్బంది కాదు. కానీ, హౌస్‌ను మిస్‌లీడ్ చేయడం కూడా మంచిది కాదు. వారు మాట్లాడుతూ ఇంటికో ప్రభుత్వ ఉద్యోగమిస్తామని టీఆర్ఎస్ చెప్పిందని అన్నారు. ఇంటికో ప్రభుత్వ ఉద్యోగమిస్తామని టిఆర్ఎస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో చెప్పిందా, ఎక్కడ చెప్పిందో మీరు ఆ పత్రాల్ని కూడా సమర్పించాలని కోరుతున్నాను. ఈ రకమైన స్వీపింగ్ రిమార్క్స్, జనరలైజేషన్స్ చేయడం భావ్యం కాదని తెలియజేస్తున్నాను.

మా ఉద్యమ శీర్షికనే నీళ్లు, నిధులు, నియామకాలపై జరిగిన దోపిడి, వివక్ష. ఆ విషయంలో 100శాతం కట్టుబడి ఉన్నాము, దానిపై ఎలాంటి చర్చ లేదు. ఇంటికో ప్రభుత్వ ఉద్యోగమిస్తామని టిఆర్ఎస్, కేసీఆర్ మాట్లాడిందనడం భావ్యం కాదు. అలాంటి సమాచారం మీ దగ్గరేమైనా ఉంటే స్పీకర్ గారికి సమర్పించాలని కోరుతున్నాను. వారు కుటుంబ రాజకీయాలు, కుటుంబంలో ఉద్యోగాలొచ్చాయని అన్నారు. అధ్యక్షా, వారు ఏ పార్టీకి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. జవహర్‌లాల్ నెహ్రు గారి కూతురు ఇందిరాగాంధీ కొడుకు రాజీవ్ గాంధీ భార్య సోనియాగాంధీ కొడుకు రాహుల్‌గాంధీ ఉపాధ్యక్షుడుగా ఉన్న కాంగ్రెస్ పార్టీకి నాయకత్వం వహిస్తున్నారా? లేదా వేరే ఇతర పార్టీకి నాయకత్వం వహిస్తున్నారా?. భట్టి విక్రమార్కగారు మాత్రం రాజకీయాల్లోకి ఏవిధంగా వచ్చారు. మల్లు అనంత రాములు గారు, మల్లు రవిగారు, మల్లు భట్టివిక్రమార్క గారు, ఏవిధంగా వచ్చారు. వారు మాట్లాడేటప్పుడు ఒకటికి రెండు సార్లు ఆలోచించుకోవాలి. అయ్యా, మీకొకటే విజ్ఞప్తి చేస్తున్నాను.

కుటుంబ రాజకీయాల గురించి మాట్లాడాలనుకుంటే కుటుంబంలో ఒకరో ఇద్దరో శాసనసభ్యులుగా, మంత్రివర్గంలో ఉండటం తప్పయితే అందరికన్నా ముందు దోషిగా నిలబడేది కాంగ్రెస్ పార్టీనే అని గుర్తుంచుకోండి. ఈరోజు మీ పార్టీ నాయకులు కూడా వాపోతున్నారు, డిల్లీలో ప్రదక్షిణలు చేస్తున్నారు. రాహుల్‌గాంధీ గారి వల్ల కావడం లేదు, ప్రియాంకా గాంధీగారిని తీసుకురమ్మని రకరకాల స్లోగన్స్ చేస్తు డిల్లీలో తిరుగుతున్నారు. ఈ రోజుకు కూడా గాంధీ కుటుంబం తప్ప వేరే కుటుంబం నాయకత్వం వహించడానికి మీ పార్టీలో సత్తా లేదా? కాంగ్రెస్‌లో ఇంతమంది సభ్యులున్నారు వారెవరు నాయకులుగా పనికిరారా? పి.వి. నర్సింహారావు గారు మాత్రమే ఎక్సెప్షన్, వారొక్కరు మాత్రమే వచ్చారు, పోయారు. పి.వి.నర్సింహారావు గారు ఈ దేశంలో 5సవంత్సరాలు మైనారిటి ప్రభుత్వాన్ని నడిపారు. ఆయనకు ఏపాటి గౌరవమిచ్చారో చూశాము. మాకు నీతులు చెప్పేముందు ఒకటికిరెండుసార్లు ఆలోచించుకొని మాట్లాడితే పెద్దలకు మంచిది, లేకపోతే వారు చెప్పే ప్రతి మాటకు, విమర్శకు ప్రతివిమర్శ చేసే సత్తా మాకున్నది. ఒకటిరెండు సార్లు విజ్ఞతతో, సంయమనంతో ఆలోచించి మాట్లాడాలని పెద్దలకు విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క: అధ్యక్షా, నలుగురి ఉద్యోగాల గురించి నేనేమీ తప్పుపట్టలేదు. కేసీఆర్ గారి కుటుంబంలో నాలుగు ఉద్యోగాలు వచ్చేయనేదాన్ని నేనేమీ తప్పు పట్టడం లేదు. కానీ, వారితో పాటు లక్షలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగాలిచ్చే దానికి , దానికి సంబంధించిన వ్యవస్థను కానీ, మీరు సృష్టించే ఉద్యోగాల లెక్కలు

J. 27-10

కానీ, చెప్పి ఉంటే బాగుండేదని నేను భావిస్తున్నాను. అలాగే నేనేమీ వారిని విమర్శించలేదు. ఒకవేళ నిరుద్యోగుల గురించి, వారి అవసరాల గురించి, వారు చేసిన ఉద్యమాల గురించి....

మేడమ్ డిప్యూటి స్పీకర్: మినిస్టర్ గారు ఒక పాయింట్ రెయిజ్ చేశారు. ఎవరు చెప్పారో ఆ పేపర్స్ నాకు పంపించండి.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క: అధ్యక్షా, ఆ ఉద్యోగుల గురించి, నిరుద్యోగుల గురించి, వారిచ్చే ఉద్యోగాల గురించి నేను ప్రస్తావిస్తే అది వాళ్లను బాధిస్తే వారిని అన్యథా భావించవద్దని, రాహుల్ గాంధీ గారి, సోనియా గాంధీ గారి గురించి మాట్లాడారు.

(అంతరాయం)

శ్రీ కె.తారక రామారావు: నేను సూటిగా అడిగే విషయమేమనగా ఇంటికో ప్రభుత్వ ఉద్యోగమని ఎవరన్నారు. ఈ రోజు వారు మాకు ఆపాదించి మాట్లాడుతున్నారు. వారు సభను, రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. ఇంటికో ప్రభుత్వ ఉద్యోగమని టిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు చెప్పింది. వారి దగ్గరేమైనా అలాంటి సమాచారమున్నదా అని నేను దయచేసి వారిని సూటిగా అడుగుతున్నాను. వ్యంగాస్త్రాలు సంధిస్తూ నేనామాటంటే వారికి బాధేమో కలుగుతుందని, అట్లా ఉల్టాపల్టా మాట్లాడటం కాదు. సూటిగా, సుత్తి లేకుండా అడుగుతున్నాను. సమాచారం ఉంటే ఇవ్వండి. లేకపోతే నేను చెప్పింది ఏదో ఫ్లోలో వచ్చిందని, ఏదో చెప్పాలి కాబట్టి వ్యంగ్యాన్ని జోడించి, అందంగా మాట్లాడాలి కాబట్టి మాట్లాడానని చెప్పుకోండి. కానీ, ఈ విధంగా అనని మాటలను మాకాపాదిస్తే మాత్రం, అభండాలేసే ప్రయత్నం చేస్తే మాత్రం ఊరుకోము.

ఈ రోజు TPSCని ఏర్పాటు చేసిన ఘనత టీఆర్ఎస్‌దే అధ్యక్షా. ఇప్పటికే రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను కేబినెట్‌లో పెట్టి ఆమోదించింది. త్వరలోనే అది కూడా జరుగుతుంది. భట్టీగారు మీరంతా బాధ పడాల్సిన అవసరం లేదు. లక్షలాది మంది నిరుద్యోగుల ఉసురు పోసుకున్న పార్టీ నుంచి మీరు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మీరు 610 జి.ఓ.ను గానీ, రాష్ట్రపతి ఉత్తర్వులను కానీ, మీరు అమలుపరిచి ఉంటే, ఈ రోజు ఉద్యమాలే వచ్చేవి కావు.

5.15 సా. ఈ దేశాన్ని 50 సంవత్సరాలపాటు నాయకత్వం వహించిన పార్టీ, ఈ దేశంలోని సమస్యలను వదిలిపెట్టిపోయిన పార్టీ. వారొచ్చి మాకు నీతులు చెపుతామంటే, నిరుద్యోగుల పక్షాన మాట్లాడుతామంటే, "నవ్విపోవుదురుగాకనాకేమి సిగ్గు అన్నట్టుంటుంది". మేము ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పినట్లు ఆధారాలున్నట్లయితే, సమాచారం ఇవ్వమనండి. లేదంటే అదే మాట మళ్లీ, మళ్లీ మాట్లాడి సభను, ప్రజలను తప్పు ద్రోవ పట్టించొద్దని కోరుతున్నాను.

మేడమ్ డెప్యూటి స్పీకర్ : భట్టి విక్రమార్క గారు మీ వద్ద సమాచారమేదైనా ఉంటే సభకు సమర్పించండి.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క : అధ్యక్షా, ఈ రాష్ట్రానికి సాక్షాత్తూ ముఖ్యమంత్రి అయిన కేసిఆర్ గారు అనేక సందర్భాల్లో చెప్పిన మాటలనే నేను ఇక్కడ ఉటంకిస్తున్నాను.

(అంతరాయం)

అధ్యక్షా, సోనియాగాంధీ, రాహుల్ గాంధీ గారి గురించి వారు మాట్లాడారు. ఈ సువిశాల భారతదేశానికి సాక్షాత్తూ ప్రధాని అయ్యే అవకాశం వచ్చినా, త్యాగం చేసి ఒక సామాన్య కార్యకర్తని ఈ దేశానికి ప్రధానిగా అందించిన కుటుంబమది.

(అంతరాయం)

అంతెందుకు అధ్యక్షా, ఈ రాష్ట్రంలోని తెలంగాణా ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం కోసం అనేక రకాలైన ఇబ్బందులు ఉన్నప్పటికి కూడా పార్లమెంటులో సరిపోయే బలం లేకపోయినా, ఆరోగ్యం సహరించకపోయినా, పార్లమెంటు నిండు సభలో కూర్చొని తెలంగాణా రాష్ట్ర బిల్లును లోక్ సభలో పాస్ చేయించిన ధీరోదాత్తురాలు సోనియాగాంధీగారు. ఈ తెలంగాణకు ఆమె ఒక దేవత. వారి గురించి, వారి నాయకత్వం గురించి మాట్లాడుతున్నారు.

శ్రీ టి. హరీశ్‌రావు : భట్టి విక్రమార్క గారు, మీ అనుమతితోనే ఒక మాట మాట్లాడుతాను. త్యాగాల గురించి మాట్లాడితే, ఈ తెలంగాణా రాష్ట్ర సాధనకు 11 రోజుల ఆమరణ నిరాహారదీక్ష చేసిన నాయకుడెవరైనా ఉన్నారంటే అది ఒక్క కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారే. కేసిఆర్ గారు తెలంగాణా ఉద్యమాన్ని ప్రారంభించిన నాడు, అసలు తెలంగాణా వస్తుందా అని అన్నారు. ఇదే శాసన సభలో తెలంగాణా అనే పదం నిషేధించబడిన నాడు ఎవరూ మాట్లాడలేదు. శాసన సభలో తెలంగాణా అనేపదం నిషేధించబడిన పరిస్థితుల్లో కూడా తెలంగాణా ఉద్యమాన్ని ప్రారంభించి, శాసనసభ్యునిగా రాజీనామా చేసి మరల ఈ సభలో అడుగుపెట్టి, ఇదే సభనుంచి జైతెలంగాణా నినాదాన్ని ప్రారంభించి ఇవాళ ఢిల్లీని కదిలించి తెలంగాణా రాష్ట్రాన్ని తెచ్చిన చరిత్ర టీఆర్‌యస్ పార్టీది, చంద్రశేఖర రావుగారిది. రాష్ట్రంలోకానీ, దేశంలోకానీ త్యాగాలంటే, ఇన్ని రాజీనామాలు చేసి

తెలంగాణా ఉద్యమాన్ని, నినాదాన్ని బతికించినది టీఆర్ఎస్ పార్టీ. డెప్యూటీ స్పీకర్ పదవి, ఎంఎల్ఏ పదవి, శాసన సభ పదవులను చివరికి కేంద్ర మంత్రి పదవిని కూడా తెలంగాణా కోసం గడ్డిపోచలాగా, తృణ ప్రాయంగా వదిలిన పార్టీ టీఆర్ఎస్ పార్టీ. మేము 16 మంది ఎంఎల్ఏలు పోటీ చేస్తే 9 మంది గెలిచినా, మేము ఎన్ని సీట్లు ఓడిపోయామనేది ఆలోచించుకోలేదు. కానీ, తెలంగాణా ఉద్యమాన్ని సజీవంగా బతికించి, మా త్యాగాల మీద ఉద్యమాన్ని నిలబెట్టి ముందుకు తీసుకెళ్లాం. మేము రాజీనామా చేసి పోటి చేసినప్పుడు ఉప ఎన్నికల్లో తప్పని పరిస్థితుల్లో మీరు కూడా వచ్చి మేము కూడా తెలంగాణాకు సిద్ధమే అని జైతెలంగాణా అంటూ మమ్మల్ని గెలిపించండని చెప్పారు. మా పదవులు పోయినా కూడా మీ చేత తెలంగాణా అనిపించాలని ఆశించాం. రాజకీయ ఒత్తిడి పెంచడం ద్వారా తెలంగాణా సాధించాలనే లక్ష్యాన్ని పెట్టుకొని ముందుకు పోయి ఆ త్యాగాల మీద తెలంగాణా సాధించినాం. మీరు త్యాగాల గురించి చెప్పాలనుకుంటే, ఈ సభలో మేము ఎన్నోసార్లు సస్పెండయ్యాం. అరెస్టయి హైదరాబాదులో మమ్మల్ని పెట్టని పోలీస్‌స్టేషన్ లేదు. ఉద్యమంలో ముందుండి పోలీస్ స్టేషన్స్, జైళ్లలో పడ్డాం. విక్రమార్క గారూ, మీరు(డిప్యూటీ స్పీకర్‌గా) ఆ (స్పీకర్ స్థానంలో) కుర్చీలో ఉండి మమ్మల్ని సస్పెండ్ చేశారు. తెలంగాణా బిడ్డల ఉద్యోగాల కోసం, 610 జీఓ అమలు కోసం ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు ఛైర్మన్‌గా ఉన్నప్పుడు కూడా చాలా సందర్భాల్లో, హౌస్ కమిటీలో సభ్యుడిగా నేను పోరాడిన సందర్భాలున్నాయి. తెలంగాణా బిడ్డల ఉద్యోగాల కోసం, ఉద్యమం కోసం మేము ఆందోళనలు చేసినప్పుడు శ్రీ భట్టి విక్రమార్క గారు అధ్యక్షస్థానంలో ఉండి మమ్మల్ని సస్పెండ్ చేసిన విషయాన్ని గుర్తించాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క : అధ్యక్షా, సభ్యులు శ్రీ టి. హరీష్‌రావు గారు త్యాగాల గురించి సుదీర్ఘమైన ఉపన్యాసమిచ్చారు. చాలా సంతోషం.

మేడమ్ డెప్యూటీ స్పీకరు : సబ్జెక్టుపైన మాట్లాడండి.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క : అధ్యక్షా, సభ్యులు చెప్పిన దానికి సమాధానం చెపుతున్నాను.

(అంతరాయం)

మేడమ్ డెప్యూటీ స్పీకరు : ఈ విధంగా సభ జరిగితే ఎలా? బడ్జెట్‌పైన మాట్లాడండి, మంత్రిగారి సమాధానం మీకు అవసరం లేదా?

శ్రీ మల్లు భట్టి విక్రమార్క : అధ్యక్షా, కేజి నుంచి పిజి వరకు ఉచిత విద్య అని చెపుతున్నారు. నిజమే, ఏ సమాజమైతే విద్య, వైద్యంపైన దృష్టిపెడుతుందో ఆ రాష్ట్రాలు, దేశాలు ముందుకుపోతాయి. మీరు ఎన్నికల ప్రణాళికలో కేజి నుంచి పిజి వరకు ఉచిత విద్య అందిస్తామని చెప్పారు. కానీ ఒక విద్యా సంవత్సరం పూర్తికావస్తున్నది. తెలంగాణా ఏర్పడితే, ఆ రాష్ట్రంలో చదువుకునేందుకు కావలసిన వనరులు ఏర్పడుతాయి, ఆ వనరులతో పెద్ద ఎత్తున చదువుకోవచ్చని విద్యార్థులు ఆశించారు. వారి తలిదండ్రులు కూడా వారిని ప్రోత్సహించి ఉత్సాహంగా ఉద్యమం చేస్తే, తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన ఐదు మాసాలు కావస్తున్నా బోధనా ఫీజుల విషయంలో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు, వాటిని చెల్లించమంటే, "కొండనాలుకకు మందేస్తే, ఉన్న నాలుక కూడా ఊడి పోయినట్లుగా" ఇప్పటికే మేము మొదలు పెట్టిన ఫీజు రీ-యింబర్స్‌మెంట్‌పై కూడా స్పష్టత లేదు. అందుకు విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. అనేక కళాశాలల్లో విద్యార్థులకు మెరిట్‌పై సీటు వచ్చినా, ఫీజు-రీయింబర్స్‌మెంట్ చేయక పోవడం వల్ల, అడ్మిషన్లు లేక విద్యార్థులు బయట ఉంటున్న సంగతులు కూడా మరచిపోతున్నారు. దీనిపై వెంటనే ఆలోచన చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. రాష్ట్రంలోని విద్యార్థులు బాగా చదువుకొని, ఈ సమాజానికి ఔన్నత్యం తీసుకురావాలి. సాధించుకున్న తెలంగాణా రాష్ట్రంలోని ప్రతి బిడ్డా ఉన్నతమైన విద్యను అభ్యసించి, రాష్ట్రానికే కాక ప్రపంచస్థాయిలో వారి విజ్ఞానం ఉపయోగపడే విధంగా ఉండాలని, అందుకోసం మీరు త్వరగా నిర్ణయం తీసుకుంటారని నేను ఆశిస్తున్నాను.

గత ఐదు మాసాలుగా అనేక సందర్భాల్లో ఈ రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభా పక్షం నుంచి రాష్ట్రంలో నెలకొన్న జబ్బుల విషయమై ప్రస్తావించాం. సామాజిక తెలంగాణాలో మన బిడ్డలుగా భావించిన మారుమూల గ్రామాల్లో అణగారిన వర్గాలు, గిరిజనులను కాపాడాలనుకున్న విషయం గురించి పెద్ద ఎత్తున ఈ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చాం. ఆదిలాబాదు జిల్లా నుంచి భద్రాచలం వరకు వైరల్ ఫీవర్లు, డెంగ్యూ, మలేరియా వంటి అనేక రకాల రోగాలతో ఈ తెలంగాణా రాష్ట్రం జబ్బున పడే పరిస్థితులొస్తే కూడా మీరు దానిపై దృష్టిసారించకుండా, కావలసిన నివారణా చర్యలు తీసుకోకపోవడం వల్ల వారు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు. గతంలో మేమంతా గ్రామీణ ప్రాంతం, మారుమూల ప్రాంతం నుంచి వచ్చాం. చాలా గ్రామాల్లో నిరుపేద కుటుంబాల్లోని సభ్యులు జబ్బున

పడినప్పుడు వారిని బతికించుకోవాలనే ఆశ ఉన్నా, వైద్యం చేయించుకోడానికి డబ్బులు, ఆర్థిక స్థోమత లేక దేవుడా నువ్వే బతికించాలని చెట్టుకో, పుట్టకో మొక్కి వదిలిపెట్టిన సందర్భాలు చాలా ఉన్నాయి. అలాంటి ఇబ్బందులనుంచి బయటకు తీసుకురావడానికి కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ అనే పథకాన్ని ప్రవేశపెట్టి, ఈ రాష్ట్రంలో పేద ప్రజానీకానికి అతి ఖరీదైన వైద్యాన్ని కూడా చేయించి, చెట్టుకో, పుట్టకో దండం పెట్టుకోవాల్సిన అవసరంలేదని మా ప్రభుత్వం ఒక భరోసాను కల్పించింది.

104, 108 గురించి, కార్పొరేట్‌హాస్పిటల్స్ గురించి కొంతమంది మాట్లాడుతున్నారు. నేను కానీ, మా గ్రామ ప్రజలు కానీ తప్పనిసరిగా కార్పొరేట్ హాస్పిటల్స్‌లో వైద్యం చేయించుకోవడం తప్పని భావించడంలేదు. ఇన్స్యూరెన్స్, ఆరోగ్యశ్రీ గురించి బహుశా వీరికి సరైన అవగాహన లేదేమోనని నేను భావిస్తున్నాను. మనం అర్హత ఉన్నవారికి కార్డు ఇచ్చి వారందరికీ ప్రభుత్వం ఇన్స్యూరెన్స్ కడుతుంది. ఒకవేళ వాళ్లు జబ్బుపడితే, ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్నా, ప్రైవేటు హాస్పిటల్‌లో వైద్యం చేయించుకున్నా, సదరు ఇన్స్యూరెన్స్ కంపెనీయే ఖర్చులు చెల్లిస్తుంది కానీ ప్రభుత్వం చెల్లించదు. మనమెలాగూ ఇన్సూరెన్స్ కడుతున్నాం కాబట్టి కార్పొరేటు హాస్పిటల్స్‌కి వెళ్లి ఖరీదైన వైద్యం చేయించుకోవడం తప్పని నేను భావించడం లేదు. దాంతోపాటు ప్రభుత్వ ఆసుపత్రులను కూడా అప్‌గ్రేడ్ చేసుకుంటూ వచ్చాం. కానీ ప్రస్తుతం ఏ విధంగా జరుగుతుందనే విషయంపైన, వైద్యంపైన దృష్టిసారించండి, పెద్ద ఎత్తున నిధులు సమకూర్చేవిషయమై ఆలోచించండి, అలా చేయకపోతే ఈ రాష్ట్రంలోని ప్రజానీకం రకరకాలైన రోగాలకు గురై బాధపడే పరిస్థితులు ఉత్పన్నమవుతాయి.

ప్రధానమైన విషయం ఏమిటంటే – ఈ రాష్ట్రంలోని రైతు సోదరులు దేశానికి వెన్నుముకగా ఉన్నారు. వారు ఆత్మ హత్యలు చేసుకుంటున్నారు. ఈ ఆత్మ హత్యలు మీరు తీసుకున్న నిర్ణయాల వల్ల జరిగాయని చెప్పట్లేదు కానీ, రాష్ట్ర ప్రభుత్వాలపైన ప్రత్యేకమైన బాధ్యతలున్నాయి. మేము అధికారంలోకి రాకముందు 2004 కంటే ముందు కూడా ఈ ఆత్మహత్యలున్నాయి. అప్పుడు సాక్షాత్తూ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి సోనియా గాంధీగారు ఈ రాష్ట్రానికి వచ్చి, అధైర్యపడొద్దని, ఆత్మహత్యలు చేసుకోవద్దని, మీ కోసం కాంగ్రెస్ పార్టీ నిలబడుతుంది, మేము అధికారంలోకి రాగానే రైతులకు అవసరమైన చర్యలన్నీ చేపడుతామని భరోసా ఇచ్చాము.

5.30 సా. అదే విధంగా మూడు లక్షల రూపాయల వరకూ పావలా వడ్డీతో రుణాలందించాం. గతంలో క్వింటాల్ విత్తనాల ధర రూ.1,750/- లు ఉంటే విత్తన ఉత్పత్తి భారం అవుతోందని, పెట్టుబడి భారం కూడా అధికమవుతోందని రైతు శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, క్వింటాల్ బి.టి రకపు విత్తనాలను కేవలం రూ.750/- లకే రైతు సోదరులకు అందించడం జరిగింది. ఆనాడు దేశవ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని రకాల రుణాలను, కేంద్రంలోని మా కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని యు.పి.ఏ. ప్రభుత్వం మాఫీ చేయడం జరిగింది. ఆనాడు సాక్షాత్తు భారత ప్రధాన మంత్రి గారైన మన్మోహన్ సింగ్ గారు భారత పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదం పొందిన వెంటనే అన్ని రకాల అప్పులను మాఫీ చేయడం జరిగిందనే విషయాన్ని సభాముఖంగా గుర్తు చేస్తున్నాను. అదే కోవలో మన రాష్ట్రంలోని అన్ని రకాల రుణాలు కూడా మాఫీ అయ్యాయి. రుణాలను మాఫీ చేయడమే గాకుండా సకాలంలో, తీసుకున్న రుణం చెల్లించిన రైతులకు ప్రోత్సాహకంగా అదనంగా ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయల చొప్పున కూడా జరిగిందనే విషయాన్ని మరొకసారి గుర్తుచేస్తున్నాను. భరోసా అంటే అది.

అధ్యక్షా, రైతులకు ఆనాడు మా ప్రభుత్వం ఉచితంగా విద్యుత్తునందించింది. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు ఇరవై లక్షలకు పైగా ఉన్నటువంటి బోర్లకు ఉచిత కరెంటునందించడం జరిగింది. నూటికి ఎనభై శాతం మంది రైతులు బోర్ల పైన, బావుల పైన ఆధారపడి వ్యవసాయాన్ని చేస్తున్నారు కాబట్టి రైతాంగానికి ఉచిత కరెంటునందించి భరోసా కల్పించడం జరిగింది. అదే రాష్ట్ర ప్రభుత్వాలు, పాలకులు చేయాల్సింది. కానీ, మీరేమి చేశారు?

శ్రీ కె.తారకరామారావు: అధ్యక్షా, వ్యవసాయ రుణాల మాఫీ విషయంలో, అప్పట్లోవారి ప్రభుత్వం, అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో ఏ విధంగా వ్యవహరించిందనే విషయాలను చాలా వివరంగా గౌరవ సభ్యులు సభకు వివరించారు. సకాలంలో రుణాలు చెల్లించినరైతులకు ప్రోత్సాహకాన్నివ్వడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ పనితీరు, విశ్వసనీయత అంటే అది అని చాలా బాగా వర్ణించారు. ఈ సందర్భంగా నేను ఒక మాట వారికి గుర్తు చేయదలచుకున్నాను. నిన్నటి సాధారణ ఎన్నికల సందర్భంగా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చామని చెప్పుకుంటున్న మీరు, వ్యవసాయ రుణాల విషయంలో స్పష్టమైన వాగ్దానాన్ని మీరు తెలంగాణ ప్రజలకిచ్చారు. ఆ వాగ్దానం చిన్న ఆషామాషి వ్యక్తి ఇవ్వలేదు. శ్రీ రాహుల్ గాంధీ గారు, తెలంగాణ ప్రాంతంలో ఎన్నికల ప్రచారం సందర్భంగా ఇచ్చారు. మా కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెట్టండి, టి.ఆర్.ఎస్. పార్టీ కేవలం లక్ష

రూపాయల వరకే రుణ మాఫీ అంటోంది, కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రెండు లక్షల రూపాయల వరకూ రుణ మాఫీ చేస్తామని బల్ల గుద్ది మరీ శ్రీ రాహుల్‌గాంధీ గారు చెప్పడం జరిగింది. అదే విషయాన్ని చాలా చోట్ల జరిగిన బహిరంగసమావేశాల్లో, సాధారణ ఎన్నికల సందర్భంగా, వారు చెప్పడం జరిగింది. అయినప్పటికి నేను వారికి విన్నవించుకున్నదేమిటంటే, ఇంత పెద్ద ఎత్తున రైతు రుణ మాఫీ చేశామని చెబుతున్న మీకు తెలంగాణ రాష్ట్ర ప్రజానీకం ఎన్నికల్లో పట్టం కట్టకుండా టి.ఆర్.ఎస్. పార్టీని ఆదరించింది. రాష్ట్రవ్యాప్తంగా రూ.4,250 కోట్లు వ్యవసాయ రుణ మాఫీ క్రింద మా ప్రభుత్వం విడుదల చేసిన విషయాన్ని గుర్తు చేస్తున్నాను. అదే విషయాన్ని మొన్న రాష్ట్రవ్యవసాయ శాఖామాత్యులు చాలా వివరంగా సభకు వివరించడమే గాకుండా భవిష్యత్తులో ఏ రకమైన వ్యవసాయ కార్యక్రమాలను రాష్ట్ర రైతాంగానికి అందించబోతున్నామనే విషయాన్ని కూడా చెప్పడం జరిగింది. అవసరమని భావిస్తే మళ్లీ గౌరవ సభ్యులకు వ్యవసాయశాఖామాత్యుల ద్వారా సవివరంగా చెప్పించండి. ఒకసారి చాలా సుదీర్ఘంగా సభకు గౌరవ వ్యవసాయ శాఖామాత్యులు చెప్పడం జరిగింది. కావాలంటే మరొకసారి చెప్పడానికి కూడా వారు సిద్ధంగా ఉన్నారనే విషయాన్ని తెలియజేస్తున్నాను.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క: అధ్యక్షా, మీరు రుణాలను మాఫీ చేసిన విషయాన్ని నేను తప్పుపట్టడం లేదు. I appreciate it. కానీ, చెప్పింది చెప్పినట్టుగా అమలుచేయలేదనే విషయాన్ని నేను చాలా సందర్భాల్లో ఈ సభ దృష్టికి తీసుకురావడం జరిగింది, అదే విధంగా బయట కూడా చెప్పడం జరిగింది. పెద్ద మొత్తంలో రుణ మాఫీ చేసినప్పటికీ, యుపిఏ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చినా, తెలంగాణ ప్రజానీకం కాంగ్రెస్ పార్టీని ఆదరించలేదనే విషయాన్ని గౌరవ మంత్రి గారు చెప్పడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం మీవల్లే వచ్చిందని మీరు చెప్పుకుంటున్నారు. ప్రజలు మాకు ఓట్లేయలేదని మీరు చెబుతున్నారు.

శ్రీ టి. హరీష్‌రావు: విశ్వసనీయత గురించి మాట్లాడండి.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క: విశ్వసనీయత గురించే మాట్లాడతాను. తొందరపడకండి. విశ్వసనీయత గురించి టి.ఆర్.ఎస్.పార్టీ నుంచి, హరీష్‌రావు గారి దగ్గరనుంచి కాంగ్రెస్ పార్టీ నేర్చుకోవాలా? తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందని నేను చెప్పుకోవడం కాదు. మీరు, మీ నాయకుడు ఈ నిండు సభలో నిల్చొని చెప్పారు. అది వాస్తవం కాదా? మీ విజ్ఞతకే వదిలేస్తున్నాను. మీరు మంత్రులుగా ఉన్నారు. మీ మీద నేను కామెంట్ చేయలేను. అధ్యక్షా, కేసీఆర్ గారు, తెలంగాణ రాష్ట్రానికి దళితుడిని ముఖ్యమంత్రిగా చేస్తానని ప్రజలకు చెప్పారు కాబట్టే మీ పార్టీకి ప్రజలు పట్టంగట్టారు. కేసీఆర్ ప్రజలకు మాటిస్తే మాట మీద నిలబడటమే తప్ప, మాట తప్పితే మెడకాయ మీద తలకాయ ఉండదు అని అన్నారు. కానీ, ఈరోజు ఆ దళితుడు లేడు, ఆ మెడకాయ మీద.......... నేను ఆ మాటను అనదలచుకోలేదు కాని అదీ లేదు. ఏది విశ్వసనీయత? సాక్షాత్తు ఈ రాష్ట్ర ప్రజానీకానికి తెలిసినటువంటి మాట. దాని జోలికి నేను పోదలచుకోలేదు. మీరే రెచ్చగొట్టి విశ్వసనీయత గురించి మాట్లాడుతున్నారు కాబట్టి ఆ విషయాన్ని మీ దృష్టికి తీసుకువచ్చాను.

అధ్యక్షా, రైతుల గురించి మాట్లాడుతున్నారు. రైతాంగానికి భరోసా ఇవ్వవలసినటువంటి బాధ్యత పాలకుల పైన ఉన్నది. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే నేను ఈ మధ్యే క్షేత్రస్థాయికి వెళ్లాను. ఈ రాష్ట్రంలో బాధ్యత కల్గినటువంటి ప్రతిపక్షపార్టీలో ఉన్నటువంటి సభ్యులుగా వాళ్లకు భరోసా ఇవ్వాలి. గతంలో రైతుల కోసం మనం ఏ రకమైనటువంటి ప్రణాళికలు చేసామో, నమ్మకాన్ని కల్గించామో, ఆ పరిస్థితిని కల్పించాలనే మాటలను మేం మాట్లాడుకుంటున్నటువంటి సందర్భంలో, నాతోపాటు కాంగ్రెస్ లెజిస్లేటర్ పార్టీ సెక్రటరీ గారైన రామ్మోహన్ రెడ్డి గారి నియోజకవర్గమైన పరిగి నుంచి ఫోన్ కాల్ వచ్చింది. అయ్యా, మన ప్రక్కనున్నటువంటి చిన్నతండాలో రాములు నాయక్ అనేటటువంటి పేద గిరిజన లంబాడి రైతు ఎండిపోతున్నటువంటి ఆ పంట పొలాన్ని చూసి అక్కడికక్కడే ఆ పొలంలో ఉన్నటువంటి చెట్టుకు బర్రెగొడ్డును కట్టేసే తాడుతో ఉరివేసుకుని చనిపోయాడు, గ్రామం గ్రామమంతా గగ్గోలు పెడుతోంది వచ్చి చూడండని ఎవరో ఫోన్ చేశారు. వెంటనే ఆ గ్రామానికెళ్లి పరామర్శించి వచ్చాం. ఆ రకంగా ఈ రాష్ట్రంలో దాదాపు కేవలం నాలుగు మాసాల్లోనే 400కు పైబడి రైతు ఆత్మహత్యలు జరిగాయి.

అధ్యక్షా, పెద్దలు నేను చెబుతున్నటువంటి విషయాన్ని సావధానంగా తీసుకుని రైతు సోదరుల గురించి ఆలోచిస్తారనే ఉద్దేశంతో మీ ద్వారా సభ దృష్టికి వాస్తవాలను తీసుకువస్తున్నాను. ఈ రాష్ట్రానికి వ్యవసాయం వెన్నెముక. ఆ వ్యవసాయాన్ని భుజాన వేసుకుని ఈ రాష్ట్రానికి, ఈ దేశానికి ఆహారధాన్యాలను అందించేటటువంటి రైతు, ఆత్మహత్యలకు పాల్పడుతూ మరణిస్తుంటే, మరణమృదంగం తెలంగాణ రాష్ట్రంలో వినబడుతుంటే, ఈ ప్రభుత్వం గానీ, మనం గానీ నిమ్మకు నీరెత్తినట్టు ఉంటే అది ఈ రాష్ట్రానికి క్షేమం కాదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే బంగారు భవిష్యత్తు

J. 27-11

ఉంటుందని, ఆ తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే అందరూ బాగా బతుకుతారనే ఆశతో యుపిఏ ఛైర్‌పర్సన్ శ్రీమతి సోనియా గాంధీ గారు ఏదైతే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషిచేశారో, అటువంటి మన తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయానికి వెన్నుముకగా ఉన్నటువంటి రైతు సోదరులు అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకుంటుంటే, ఏ ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చామో ఆ ఉద్దేశం నెరవేరకుండానే రైతు సోదరులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే చూసిన మనకు కడుపు తరుక్కుపోతోంది. అందుకే నేను ఒక విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తమరి ద్వారా తీసుకురాదలిచాను. మరణించిన రైతు సోదరుల యొక్క తల్లిదండ్రుల కడుపుకోత, వారి ఆక్రందనలు, వారి బిడ్డలు ఆత్మనాదాలు ఈ పాలకుల చెవులకు వినిపించాలని నాకున్నటువంటి అవకాశంతో ఈ ప్రభుత్వం దృష్టికి తమరి ద్వారా తీసుకువస్తున్నాను. ప్రభుత్వం దృష్టికి తీసుకురావడమే కాదు, రైతాంగ సోదరుల కోసం ఎప్పుడు వెన్నంటే ఉండేటటువంటి కాంగ్రెస్ పార్టీ శాసనసభ పక్షాన, ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి యావత్తు రైతాంగా సోదరులకందరికి కూడా విజ్ఞప్తి చేస్తున్నాము.....

(గౌరవ సభాపతి గారు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

MR SPEAKER: Please conclude.........

శ్రీ మల్లు భట్టివిక్రమార్క: రైతు సోదరులారా, ఆత్మహత్యలు చేసుకోవద్దు. మేం మీకు అండగా ఉంటాం. ఈ రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేస్తాం. ప్రభుత్వం అందుకు ఒప్పుకోకుంటే మీ తరుపున పోరాటం చేసైనా మీకు భరోసా, ఆసరా ఇస్తాం. కాబట్టి ఆత్మహత్యలు చేసుకోవద్దనే విషయాన్ని మీ ద్వారా రైతాంగానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, అలాగే ప్రధానమైనటువంటి సమస్య మరొకటి ఉంది. రైతాంగం, గ్రామాల్లో ఉన్నటువంటి ప్రజానీకం అందరూ ఎదుర్కొంటున్న సమస్య, కరెంటు సమస్య. రాష్ట్రం యావత్తు కరెంటు సమస్యతో సతమతమవుతోంది. ఆ సమస్య పరిష్కారం విషయమై మనమంతా ఆలోచన చేయాల్సిన సమయం ఆసన్నమైంది. నేను ఎక్కడా డీవియేట్ కావడం లేదు. రైతులు, కరెంటు విషయాల పైనే నేను మాట్లాడుతున్నాను. అవన్నీ బడ్జెట్‌కు సంబంధించిన విషయాలే.

అధ్యక్షా, ఈ రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం అన్నింటిని 42:58 నిష్పత్తిలో పంచుకునే విధంగా ఉంది. తెలంగాణ రాష్ట్రానికి కరెంటే ఆయువుపట్టు కాబట్టి కరెంటు విషయంలో ఎక్కువ శాతం ఇవ్వాలనే ఆలోచనతో ఆనాటి భారత ప్రధానమంత్రిగారైన మన్మోహన్‌సింగ్ గారు మరియు యుపిఏ ఛైర్‌పర్సన్ గారైన శ్రీమతి సోనియా గాంధీ గారు దూరదృష్టితో ఆలోచన చేసి 54% ఈ రాష్ట్రానికి కరెంటు వాటాను ఇచ్చింది. మిగితా వాటిల్లో 42% ఉన్నప్పటికి కరెంటు విషయంలో కొంత ముందుచూపుతో వాటాను పెంచింది. ఆ విధంగా కరెంటు కేటాయింపులు చేయడం జరిగింది. మనకు ఆ హక్కును కేంద్ర ప్రభుత్వం కల్పించింది. కానీ, కల్పించిన ఆ హక్కును మనమేమి చేస్తున్నాం? కేంద్రం కల్పించిన హక్కును మనం సాధించుకోవాల్సిన అవసరముంది. అప్పుడప్పుడు గౌరవ ముఖ్యమంత్రి గారు చెబుతున్న మాటలను బయట మనం పత్రికల్లో చదువుతున్నాం. దినపత్రికలలో రావడమే గాక, నిండు సభలో కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది. రెండు రాష్ట్రాల్లో ఉత్పత్తి అయ్యే రెండు ఉత్పత్తి రంగాల్లోనుంచి, వ్యవస్థ దగ్గర్నుంచి 54% తెలంగాణ రాష్ట్రానికి రావల్సినటువంటి వాటా రావడం లేదు. చట్టబద్ధంగా రావల్సినటువంటి వాటా రావడం లేదు కాబట్టి మన రాష్ట్రంలో రైతు సోదరులు ఇబ్బందులు పడుతున్నారని స్వయాన గౌరవ ముఖ్యమంత్రి గారే సభలో చెప్పడం జరిగింది.

అధ్యక్షా, కరెక్టే. చట్టప్రకారంగా ఈ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం కల్పించినటువంటి ఆ హక్కును పొందడానికి గాను అవసరమైతే పోరాటం చేయడానికి, చట్టబద్ధంగా వచ్చిన హక్కును చట్టబద్ధంగా పొందడానికి మీకు సహకరించడానికి, మీతో నిలబడడానికి కాంగ్రెస్ పార్టీ శాసనసభ పక్షాన ఎప్పుడూ ముందుంటామనే విషయాన్ని ఈ సందర్భంగా మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. కానీ, ప్రభుత్వానికి ముందు చూపుండాలి. ఈ రాష్ట్రానికి lifeline is current. నూటికి ఎనభై శాతం పైగా అంటే రాష్ట్రవ్యాప్తంగా ఇరవై లక్షలకు పైగా బోరుబావుల పైన వ్యవసాయ రంగం ఆధారపడి జీవిస్తోంది. పెద్ద, పెద్ద భారీ పరిశ్రమలు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా విస్తరించి ఉన్నాయి. భారీ పరిశ్రమలకు అనుబంధంగా ఉన్నటువంటి మధ్యతరహా, చిన్న తరహా పరిశ్రమలు కూడా కరెంటు పైన ఆధారపడి ఉన్నాయి. వ్యవసాయం, ఐ.టి. సెక్టార్ అన్నీ కరెంటు పైనే ఆధారపడి ఉన్నాయి. ప్రభుత్వానికి అన్ని విషయాలు తెలిసి కూడా ముందుచూపు లేని కారణంగా, అశ్రద్ధ చేసిన కారణంగానే ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో కరెంటు సరఫరా తక్కువవ్వడం వల్ల రాష్ట్ర ప్రజానీకం అనేక ఇబ్బందులు పడుతున్నారు. అదే కోవలో రైతాంగం కూడా ఇబ్బందులు పడుతోందని చెప్పడంలో నాకెటువంటి సందేహం లేదు. మనతో పాటు కొత్తగా పక్క రాష్ట్రం ఏర్పడింది. మనకంటే ఎక్కువగా అక్కడ అనేక విద్యుత్ సంస్థలున్నప్పటికీ, దాదాపు 1,987 మిలియన్

యూనిట్ల విద్యుత్‌ను ముందు చూపుతో మనకంటే అతి తక్కువ ధరకు రూ.5.70 పైసలకు ఒక యూనిట్ విద్యుత్‌ను ఆ ప్రభుత్వం కొనడం జరిగింది. కరెంటు కోత ఉంటుందని, కరువు ఉంటుందని తెలిసినటువంటి ఈ రాష్ట్ర ప్రభుత్వం, ఒక అడుగు ముందుకు వేసి ఎక్కువ విద్యుత్‌ను కొనుగోలు చేయాల్సిన అవసరముంది. కానీ, రాష్ట్ర ప్రభుత్వ అలసత్వం వల్ల మార్కెట్‌లో కరెంటు దొరకనటువంటి పరిస్థితి దాపురించింది. తద్వారా కేవలం 135 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం, ప్రక్క రాష్ట్రమైన చత్తీస్‌ఘడ్ నుంచి కొనుగోలు చేయాల్సిన పరిస్థితి కనబడింది. అది కూడా మన ప్రక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్, యూనిట్ విద్యుత్‌ను రూ.5.70 పైసల చొప్పున కొనుగోలుచేస్తే, మన రాష్ట్రం రూ.7.49 పైసల చొప్పున యూనిట్ విద్యుత్‌ను కొనుగోలు చేయాల్సిన పరిస్థితిని మనం చూసాము.

శ్రీ టి.హరీష్ రావు: తప్పు, తప్పు.........

శ్రీ మల్లు భట్టి విక్రమార్క: అధ్యక్షా, subject to correction. If it is wrong, మీరు ఆన్సర్ చేసేటప్పుడు తప్పునిసరిగా చెప్పొచ్చు.

MR SPEAKER: Please conclude.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క: అధ్యక్షా, ప్రభుత్వానికి ముందుచూపు లేదని చెప్పడానికి ఇంతకంటే ఆధారం వేరే ఏది అక్కర్లేదు. దానితోపాటు 54% హక్కును కేంద్ర ప్రభుత్వం మనకు కల్పించింది. అది సాధించుకోవాలి. Yes, చట్టం ద్వారా సంక్రమించిన ఈ హక్కును చట్టం ద్వారానే మనం పొందాలి. ఈ దేశానికి డా.అంబేద్కర్‌గారు రాజ్యాంగాన్ని అందించారు. రాజ్యాంగం ద్వారానే ఈ చట్టాలు, న్యాయస్థానాలు అనేకం ఏర్పడ్డాయి.

5.45 సా. హక్కుల ద్వారా సంక్రమించిన ఈ చట్టాన్ని న్యాయ స్థానంలో పోరాటం చేసి తెచ్చుకోవలసిన బాధ్యత ఈ రాష్ట్ర ప్రభుత్వంపైన ఉన్నది. అది కూడా కాకపోతే ఈ రాజ్యాంగాన్ని పరిరక్షించే బాధ్యత రాష్ట్రపతిగారే కాబట్టి వారి దగ్గరికి వెళ్లడానికి కూడా మేం ఎప్పుడూ మీ వెంటే ఉంటాం కానీ చట్ట ప్రకారంగా వచ్చిన హక్కులను పొందడం కోసం చేయాల్సిన కార్యక్రమాలను చేయకుండా భావోద్వేగాలను రెచ్చగొడుతూ అప్పుడప్పుడు మీలో దాగి ఉన్న ఒక నియంతను బయటపెడుతున్నారు. ప్రజాస్వామ్య స్ఫూర్తికివ్యతిరేకంగా నాయకత్వం వహించిన హిట్లర్‌ను స్ఫూర్తిగా తీసుకొని ముఖ్యమంత్రి గారు పరిపాలనను చేస్తామని చెబుతుంటే మాకు భయమవుతుందని చెప్పడానికి కారణం ప్రజాస్వామ్యంలో లిబర్టీ, ఈక్వాలిటీ వంటివి రాజ్యాంగం ద్వారా పొందినటువంటి వ్యక్తులం. ఇవి నేను చెప్పినటువంటి మాటలు కావు. (మైక్ కట్ చేయబడినది)

శ్రీ జి. జగదీశ్‌రెడ్డి (విద్యాశాఖ మంత్రి): అధ్యక్షా, హిట్లర్ అంటే భయమేస్తుందని చెబుతున్నారు. ముఖ్యమంత్రి గారు చాలా స్పష్టంగా చెప్పిందేమిటంటే నన్ను ఎవరైనా విమర్శిస్తే నేను బాధపడను కానీ నా తెలంగాణ ప్రజలను, తెలంగాణ శాసనసభను అవమానించే పద్ధతులలో ఎవరైనా ప్రవర్తిస్తే తప్పకుండా నేను వంద మంది హిట్లర్‌లకు సమానంగా నేను పని చేస్తానని చెప్పారు. ఒకవేళ మీరేమైనా తెలంగాణ ప్రజల ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేస్తే మీరు భయపడతారు కాబట్టి అటువంటి పనులు ఎవరు చేసినా వారందరూ బాధపడాల్సిందే. కానీ ఒక సందర్భంలో మాట్లాడిన మాటను తీసుకొచ్చి ఇంకొక సందర్భంలో కలపడం కరెక్ట్ కాదు.

శ్రీ టి. హరీశ్‌రావు: అధ్యక్షా, చాలా మంది సభ్యులు మాట్లాడారు. వారందరి ప్రశ్నలకు మంత్రి రాజేందర్ గారు సమాధానాలు చెప్పడానికి కనీసం మూడు గంటల సమయం పడుతుంది. విక్రమార్క గారు నేరుగా సూచనలు చేసేది ఉంటే చేయమనండి, మాకు అభ్యంతరం లేదు. వారు ప్రసంగం మొదలు పెట్టి ఇప్పటికే గంటన్నర అయింది. గౌరవ సభ్యులు దయచేసి అర్థం చేసుకోవాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: విక్రమార్క గారూ మీరు అయిదు నిమిషాలలో కంక్లూడ్ చేయండి.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క: అధ్యక్షా, నేను మాట్లాడిన గంటన్నరలో సగం వారే మాట్లాడారు. ప్రతిపక్షాలను సభలో మాట్లాడనివ్వాలి. శాసనసభా వ్యవహారాల మంత్రి గారు మాట్లాడుతూ ఎన్ని గంటలైనా, ఎన్ని రోజులైనా సభ నడుపుకోవడానికి ఎలాంటి ఇబ్బంది లేదని చెప్పారు. నేను ఎక్కడా డీవియేట్ కాకుండా కేవలం ప్రజా ప్రయోజనాల గురించి మాత్రమే మాట్లాడుతున్నాను. తెలంగాణ ప్రజల మనోభావాలకు వ్యతిరేకంగాఉన్న వాళ్లు ఎవరు మాట్లాడినా హిట్లర్ మాదిరిగా ప్రవర్తిస్తానని ముఖ్యమంత్రి గారు చెప్పారని చెబుతున్నారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ వాదిగా తెలంగాణ పునర్వ్యవస్థీకరణ బిల్లు ఈ సభకు వచ్చినప్పుడు కాంగ్రెస్ పార్టీ పక్షాన ఇక్కడున్న అనేక మంది మంత్రులు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం వారికున్న మంత్రి పదవులను కూడా తృణప్రాయంగా వదిలేసిన కాంగ్రెస్‌పార్టీకి సంబంధించిన వ్యక్తిని. I truly believe in Indian Constitution. ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం వచ్చిన తరువాతనే ఈక్వాలిటీ, ఆ రాజ్యాంగ హక్కులతోనే బ్రతుకున్నటువంటి వ్యక్తులుగా

మాట్లాడుతున్నాను. ప్రజాస్వామ్యం, రాజ్యాంగం ఎక్కడ ఇబ్బంది పడుతుందోననే భయంతో ఇవ్వాళ ఈ సభ దృష్టికి తీసుకొస్తున్నాను. రాజాంగ స్ఫూర్తికి వ్యతిరేకంగా భిన్నంగా ఉన్న వ్యక్తులను ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకోబడిన ముఖ్యమంత్రులు పోల్చుకుంటే ఆ స్ఫూర్తి ఏమిటో అర్థం చేసుకోవాలి. సత్యమే వజయతే. తప్పనిసరిగా అదే జరుగుతుందని నేను భావిస్తున్నాను.

అదే విధంగా ముఖ్యమంత్రి గారు అధికారంలోకి రాకముందు విద్యుత్తు గురించి మాట్లాడుతూ ఛతీస్‌ఘడ్ నుంచి నాలుగు రోజుల్లో నాలుగు స్తంభాలు వేసి రాష్ట్రానికి విద్యుత్తును తీసుకొస్తానని చెప్పారు. ఇది నిజమేనని నేను కూడా ఆశించాను. నా ఖమ్మం జిల్లా కూడా ఛత్తీస్‌ఘడ్‌కు ఆనుకొని ఉన్నది కాబట్టి నాలుగు రోజుల్లో నాలుగు స్తంభాలు వేసి రాష్ట్రానికి విద్యుత్తును తీసుకొస్తారని ఆశించాను. కానీ అధికారంలోకి వచ్చిన తరువాత నాలుగు రోజుల్లో నాలుగు స్తంభాలు వేసి విద్యుత్తును తీసుకురావడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంటే అక్కడున్న నక్సలైట్లు అడ్డుకుంటున్నందువల్లనే స్తంభాలు వేయలేకపోతున్నారని పత్రికలలో చదివాను. మళ్లీ కొద్ది రోజులకే ఆర్థిక శాఖా మాత్యులు ఈటెల రాజేందర్ గారి ప్రకటన ఒకటి పత్రికలలో చదివాను. అది ఏమిటంటే నక్సలైట్లు ఈ రాష్ట్రంలో ఉన్న పేద ప్రజల కోసం పనిచేసే వారే తప్ప ఈ రాష్ట్ర అభివృద్ధి కోసం ఉపయోగపడే కరెంటు స్తంభాలను వేయకుండా ఆపేటటువంటి వారు మాత్రం కాదని ఇచ్చిన ప్రకటనను చదివాను. ఎవరో ఆపితే ఆగాయని అనుకొని వారు ఆపడం లేదని తెలుసుకున్న తరువాత వెంటనే నాలుగు రోజుల్లో కరెంటు స్తంభాలు వేస్తారని ఆశించాను కానీ ఆ నాలుగు స్తంభాలు ఇప్పటివరకు వేయలేదు. ఈ నాలుగు స్తంభాలు వేసే సంస్థలు, వ్యవస్థలు, ఈ నాలుగు స్తంభాల ఆటలో ఎక్కడో నలిగిపోతున్నాయని మేం భావిస్తున్నాం. రాష్ట్రంలో విద్యుత్తు సమస్యతోబాటు ఈ మధ్యనే ఒక అగ్రిమెంట్ చేసుకొని వచ్చారు. ....

శ్రీ కె. తారక రామారావు: అధ్యక్షా, పెద్దలు భట్టి విక్రమార్క గారు ఖమ్మం జిల్లా మధిర నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వారు చెప్పినట్లుగా కాంగ్రెస్ పార్టీ దశాబ్దాలుగా ఈ దేశాన్ని ఏలిన పార్టీ. తెలంగాణలోని ఖమ్మం, వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలలో దేశంలోనే అతి పెద్ద బొగ్గు నిక్షేపాలు ఉన్నాయనే విషయం అందరికీ తెలుసు. వారు మాట్లాడుతూ టి.ఆర్.ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి అయిదు మాసాలైనా ఏమీ చేయలేదని ఉపన్యాసం చెబుతున్నారు కానీ వారి పార్టీ నాలుగు దశాబ్దాల పైచిలుకు ఈ రాష్ట్రాన్ని ఏలినప్పుడు ఎందుకు విద్యుత్తుకు సంబంధించి చర్యలు తీసుకోలేకపోయింది. విద్యుత్ ఉత్పత్తి ప్లాంటు ఏర్పాటు చేయాలంటే నీళ్లు, బొగ్గు కావలసి ఉంటుంది. నాలుగు దశాబ్దాల పైచిలుకు ఈ రాష్ట్రాన్ని ఏలిన కాంగ్రెస్ పార్టీ నాలుగు జిల్లాలలో ఉన్న బొగ్గు నిక్షేపాలను ఉపయోగించుకొని ఉంటే తెలంగాణకు విద్యుత్ సమస్య ఉండేది కాదు. ఇది మాకు వారసత్వంగా వచ్చిన సమస్య అని చెబితే వారు ఉలిక్కిపడతారు. వారు నాలుగు దశాబ్దాలలో చేయలేని పనిని కేవలం నాలుగు మాసాలలో మా ప్రభుత్వాన్ని చేయమనడం దురాశ. కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలు అధికారంలో ఉన్న అయిదు దశాబ్దాలలో సంబంధిత విద్యుత్తు పని సరిగా చేసి ఉంటే ఇప్పుడు ఈ రాష్ట్రంలో విద్యుత్తు సమస్య ఇంత తీవ్రంగా ఉండేది కాదు. అంతే కాకుండా కనీసం ఒక ట్రాన్స్‌మిషన్ లైన్ నార్తర్న్ గ్రిడ్‌కు వేయాలనే ఆలోచన, ప్రణాళిక చేయకపోవడం ఎవరి తప్పు అని అడుగుతున్నాను. ఇందాక ప్రతిపక్ష సభ్యులు రైతుల ఆత్మహత్యల గురించి చెప్పారు. అసలు రైతు ఆత్మహత్యలకు ఎవరు కారణమనేది చెప్పాలి? ఈ విషయాలన్నింటి గురించి ప్రజలు అర్థం చేసుకుంటున్నారు. వారు నాలుగు దశాబ్దాలలో చేయలేని పనిని కేవలం నాలుగు మాసాలలో మా ప్రభుత్వాన్ని చేయమనడం ఎంతవరకు సమంజసమనేది దయచేసి పెద్దలు ఆలోచన చేయాలని కోరుతున్నాను.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క: అధ్యక్షా, నేను చెప్పిన ప్రతి మాట కూడా మీ నాయకుడు ఈ రాష్ట్ర ప్రజానీకానికి ఇచ్చిన హామీల గురించే నేను మాట్లాడుతున్నాను. సింగరేణి కోల్ చట్టం గురించి కూడా సభ దృష్టికి తీసుకొచ్చారు కాబట్టి నేను కూడా మాట్లాడదల్చుకున్నాను. సాక్షాత్తూ సింగరేణి మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేసిన అధికారే ఇప్పుడు ముఖ్యమంత్రి గారి కార్యాలయంలో పని చేస్తున్నారు. నాలుగు నెలల నుంచి రకరకాల ప్రాజెక్టులను పెడతామని చెబుతున్నారు. గత నాలుగు నెలల నుంచి సింగరేణిలో జరిగిన ప్రొడక్షన్ ఎంత? మీరు ఈ రాష్ట్రానికి సంబంధించిన ప్రాజెక్టులకు అలాట్ చేసిన కోల్ ఎంత? రాష్ట్రం ఏర్పడిన తరువాత తట్టెడు మట్టిని, సింగరేణి నుంచి ఒక కేజీ బొగ్గును కానీ బయటికి పోకుండా ఈ ప్రభుత్వం ఎందుకు ఆపలేకపోయింది? తప్పనిసరిగా దీనికి ఆర్థిక మంత్రిగారు సమాధానం చెబుతారని నేను ఆశిస్తున్నాను.

శాసనసభ సమావేశాలకు ముందు వార్ధా థర్మల్ పవర్ ప్రాజెక్టుతో అగ్రిమెంట్ చేసుకొని వచ్చారని చెబుతున్నారు. ఛత్తీస్‌ఘడ్‌తో అగ్రిమెంటు చేసుకున్న ప్రాజెక్టు ఎన్ని రోజులకు, ఎన్ని సంవత్సరాలకు వస్తుంది? ఇది ప్రైవేట్ మర్చంట్ పవర్ ప్లాంటా లేదంటే రాష్ట్ర ప్రభుత్వం

ప్రొడక్షన్ చేసే పవర్ ప్లాంటు నుంచి తీసుకుంటున్నారా అనే దానికి సంబంధించిన సమాచారం ఈ సభకు తెలియజేయాలని మీద్వారా కోరుతూ 1000 మెగావాట్ల పవర్ ఛత్తీస్‌ఘడ్‌తో అగ్రిమెంటు చేసుకున్న కాగితాలను ఈ సభలో పెట్టాలని నేను కోరుతున్నాను. (మైక్ కట్ చేయబడినది)

6.00 సా. (అంతరాయం)

అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రాన్ని సామాజిక రాష్ట్రం అనుకున్నాము. ఈ తెలంగాణ సామాజిక రాష్ట్రంలో దాదాపు వ45 శాతం మంది బిసిలు వున్నారు . ఈ బిసిల కోసం రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయించింది రూ.2020 కోట్లు. ఇందులో రూ.14 కోట్లు స్కాలర్‌షిప్పులకు పోతుంది. మిగతా వాటికి నిధులు లేవు. బిసి కార్పొరేషన్‌కు అభివృద్ధి చేయడానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించాలి. ఈ రాష్ట్ర ఆస్తులను కాపాడడం కోసం రాష్ట్రప్రభుత్వం తీసుకున్న చర్యలను నేను అభినంధిస్తున్నాను. ముఖ్యంగా, రాష్ట్రంలో అధికారంలోకి రాగానే హైదరాబాదు నగర కట్టడాలను కూల్చిన విధానాన్ని నేను అభినందిస్తున్నాను. శ్రీ రాజేందర్‌గారు స్టేటుమెంటు ఇచ్చారు. 650 పైబడిన వాటిపై గుణపాలు దింపారు. దానిని రాష్ట్ర అభివృద్ధికి వాడతామన్నారు. ఆ భూములు ఏమి అయ్యాయి? చెప్పాలి. మా నాయకుడు చెప్పినట్లు, హైదరాబాదు నగరానికి మెట్రో రైలు తలమానికం . ఆ మెట్రోరైలుకు కేటాయించిన భూములు ఎవరికో ధారాదత్తం చేశారని, రకరకాలుగా విన్నాం. దానికి సంబంధించిన సమాచారాన్ని సభలో పెడితే బాగుంటుంది. ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆశలకు అనుగుణంగా లేదు. కేవలం అంకెల గారడిగా ,మాయల మరాఠిలాగా మాయచేసి, మేడి పండులాగా ప్రవేశపెట్టిన బడ్జెట్ తప్పు, అభివృద్ధిలోగాని, భవిష్యత్తులో వచ్చే బడ్జెట్‌కు పునాదులుగా వుంటుందని భావించడం లేదు. అందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

SRI JALAGAM VENKATA RAO: Mr. Speaker, Sir, the Budget which has been presented in the House has a variety of issues but the same have not been raised by my learned colleagues. Till now, the major issue is utilization of fertilizers and the fertilizer utilization is causing a lot of soil damage and soil erosion. We are paying a lot of money now and we spent a lot of money in the past also for soil mapping and soil health. But, we could not get the desired results. We should have to utilize the current technologies available to map the land to the extent available in our State survey number wise. What is happening is because of non-mapping we are repeating the exercise and as a result, we are spending a lot of money which we need not to spend. చాలా మంది మాట్లాడుతూ, ముఖ్యమంత్రిగారు కూడా చెప్పారు. వాటర్ లెవెల్ పడిపోతున్నది. బోర్లు ఆధారంగా పంటలు పండించుకునే వ్యవస్థ వుంది. ఇప్పటికే వాతావరణం అనేక మండలాలలో వెదర్ స్టేషన్స్ పెట్టి, ఆటోమెటిక్‌గా హైదరాబాదు నుంచి మానిటర్ చేస్తున్న పరిస్థితి వుంది. లేని మండాలాలలో అట్లాంటి వ్యవస్థను విస్తరించాలి. ఆ వ్యవస్థతోపాటు మండలాలలో అనేక ప్రాంతాలలో వాటర్ లెవెల్ కిందికి పోతుంది. అక్కడ తీసుకున్న చర్యలు చెక్ డామ్‌లు, వాటర్ పాండ్సు, కట్టిన కట్టడాలు ద్వారా వాటర్ లెవెల్ పైకి పోతుంది. దీనిని గమనించాల్సి వుంది. దీనితోపాటు ప్రత్యేకంగా మన రాష్ట్రంలో మన వాటర్ లెవెల్ చూసుకుంటె, బోరు ఆధారిత వ్యవసాయం చేయాల్సిన అవసరం వుంది. కాబట్టి కొత్తగా బోర్లు వేయాల్సిన పరిస్థితి వుంది. వాటర్ లెవెల్‌కు అనుగుణంగా ఎంఆర్‌వోగారు పర్మిషన్ ఇస్తున్నారు. పర్మిషన్ ఇవ్వకుండా ఆపాల్సిన అవసరం వుంది. ఆయిల్ ఫామ్ ప్రాజెక్టు గురించి, రాష్ట్రంలో, మన దేశంలో పెద్ద ఎత్తున ఉత్పత్తి అయ్యేది ఖమ్మం జిల్లాలో. ఆయిల్ ఫామ్ ఉత్పత్తిని ప్రోత్సహించాలి. 2004-2009లో శాసనసభ్యుడిగా వున్నప్పుడు అశ్వారావుపేటలో ప్లాంటు పెట్టించి దానిని ఎక్స్‌టెన్షన్ 10 వేల కెపాసిటితో పెంచడం జరిగింది. మొన్న రైతాంగం మీటింగులో, కూడా ఆయిల్ ఫామ్ కొత్తగా పెట్టాల్సిన అవసరం వుండగా, ఇప్పుడున్న ప్లాంటు ప్రక్కనే పెడతామని గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పారు. చాలా సంతోషం . రైతులు చాల ఆందోళనగా వున్నారు. రాష్ట్రపునర్‌విభజన అయింది. ఏపి ఆయిల్ ఫామ్ ఇంకా వుంది. దాని ద్వారా రైతాంగానికి చాలా నష్టం జరుగుతా వుంది. తొందరగా విభజన జరగాలి. తెలంగాణా రాష్ట్రం తరవున అధికారులు దానిని కరెక్టుగా నిర్వహణ చేయాల్సిన అవసరం వుంది. ఆయిల్ ఫామ్ రైతులకు సెంట్రల్ గవర్నమెంటు సబ్సిడీలు చాలా వున్నాయి. మన రాష్ట్రం నుంచి కావలసిన ప్రోత్సాహాలు ఇవ్వవలసిన అవసరం వుంది. అనేక ప్రాంతాలలో, నల్లగొండలో కూడా పెంచాల్సిన ఆలోచన వుంది. ఆయిల్ ఫామ్ ప్రాసెస్ చేయకపోవడం వల్ల, పని చేయకపోవడం వల్ల వెస్టు గోదావరి జిల్లాలో దొంగతనంగా తీసుకు వెళ్తున్నారు. దానిని ఆపాల్సిన అవసరం వుంది. రైతాంగానికి చాలా నష్టం జరుగుతా వుంది. ఎనిమల్ హస్బెండరి గురించి చర్యలు

J. 27-12

తీసుకోవాలి. బడ్జెట్‌లో కేటాయింపులు చేశారు. దయచేసి, వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇస్తున్నామో, అలాగా ఎనిమల్ హస్బెండరికి ఇవ్వాల్సిన అవసరం వుంది. మత్స్యకారులు ఆనందపడే విధంగా అనేక ప్రాజెక్టులు బడ్జెట్‌లో ప్రవేశపెట్టారు. దీనిలో ఇబ్బందికర విషయం ఏమిటంటే, సొసైటీలు గతంలో ఏవైతే వున్నాయో, వాటిని కాంట్రాక్టర్లకు చెరువులు అప్పజెప్పుతున్నారు. వారి బాగు గురించి, సొసైటీలకు, ఈ బడ్జెట్‌లో ఫ్రీగా సీడ్ ఇస్తామని చెప్పడం జరిగింది. కాని ఇటువంటి సొసైటీలల్లోకి దళారులు రాకుండా చూసి కరెక్టుగా నిర్వహించాలి. ఎక్కువగా వున్న చెరువుల్లో ఫిసి కల్చరు చేయాలి. పిసి కల్చర్ అంతర్జాతీయంగా పెద్ద ఎత్తున చేస్తున్నారు. దీనిని ప్రోత్సహించి ప్రొడక్షన్ బాగా పెంచాలి. మన రాష్ట్రంలోనే పెద్దచెరువులను ఇవ్వవలసిన అవసరం వుంది. మా జిల్లాలో పైరా చెరువు, పెద్ద వాగు, కిన్నెరసాని ప్రాజెక్టు విషయంలో తప్పనిసరిగా అక్కడవున్న సొసైటీలకు సహకరిస్తారని ఆశిస్తున్నాను. సెరికల్చర్ ఫామ్ అశ్వారావుపేట మండలంలో వుంది. తగిన పనిచేసే అధికారవ్యవస్థ దొరకక కరెక్టుగా పని చేయలేదు. ఈ మధ్య కాలంలో ఒక అధికారి దొరికారు. అతని ద్వారా కరెక్టుగా నడుస్తున్నది. కాని, అతడు రిటైరు ఆయ్యారు. మంచి అధికారిని వేయడం ద్వారా, మన జిల్లాలో పెద్ద ఎత్తున ముందుకు తీసుకువెళ్లే అవకాశం వుంది. వ్యవసాయం రంగం విషయంలో మంత్రిగారికి, పంచాయతిరాజ్ మంత్రిగారికి విజ్ఞప్తిచేయడం జరిగింది. జల ప్రభ కార్యక్రమం కింద నా నియోజకవర్గంలో కొత్తగూడెం మండలం చివర, పాల్వంచ మండలం చివర, ఉలువనూరు, బంగారు చెలక గ్రామంలో విద్యుత్తు సరఫరా సరిగా లేదు. 30 కి.మి. పైగా దూరం వుంది. ముఖ్యంగా గిరిజనులకు తప్పనిసరిగా సోలార్ పంపుసెట్లు అందిస్తారని ఆశిస్తున్నాను. ఫారెస్టు డిపార్టుమెంటులోని కొన్ని అంశాలు మాత్రమే మీ దృష్టికి తెస్తున్నాను. మన రాష్ట్రంలో వున్న 200 పార్కులు గురించి మాట్లాడుతూ, మన బడ్జెట్‌లో కూడా అంతర్జాతీయ స్థాయిలో డా. జుపి పార్కు లాగా అభివృద్ధి చేయాలి. సింగపూర్ జూ చిన్నది, 35 ఎకరాలలో వుంది. దానిపెద్ద ఎత్తున ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా అభివృద్ధి చేసి చూపిస్తున్నారు. 350 ఎకరాలు వున్న నెహ్రూ జువాలాజికల్ పార్కు ఇప్పటివరకు అభివృద్ధి కాలేదు. దీని గురించి రెండున్నర కోట్లు పెట్టారు. పెద్ద ఎత్తున ప్రోత్సాహం ఇచ్చి, ఈ బడ్జెట్‌లో , వచ్చే బడ్జెట్‌లో దానిని అంతర్జాతీయ స్థాయిలో పేరు పొందే విధంగా జూ పార్కును మార్చి వేయాల్సిన అవసరం వుంది. టైగర్ ప్రాజెక్టు చేస్తామన్నారు. రెండు ఫారెస్టు రిజర్వులను నిర్వహిస్తున్నారు. దానిని కూడా పెద్ద ఎత్తున అభివృద్ధి చేయడానికి రాష్ట్రం తరపున సపోర్టు అవసరం వుంది. కోతుల సమస్య మా జిల్లాలో వున్న పెద్ద సమస్య. కోతుల ద్వారా పంట నష్టం , దిగుబడి నష్టం జరుగుతున్నది. నష్టం గురించి మాట్లాడానికి కొంత ఇబ్బంది కరమైనా -- అందరు నవ్వుతున్నారు. చూస్తున్నాను. పంట నష్టంతోపాటు కొత్తగూడెం, పాల్వంచలో రోజుకు 6 మందిని కరుస్తున్నాయి. బాగా ఇబ్బందికరంగా వుంది. దాని కోసం ఫారెస్టు డిపార్టుమెంటు వారితొ మాట్లాడడం జరిగింది. వారు చేస్తున్న సేవలొ పెద్ద లొటు వుంది. కొత్త ప్రాజెక్టు బడ్జెట్‌లో కేటాయించవలసిన అవసరం వుంది. హిమాచల్ ప్రదేశ్‌లో ఇటువంటి ఇబ్బందిని దూరం చేయడానికి కోతులకు స్టెరిలైజేషన్ ప్రొగ్రాము చేస్తున్నారు. అక్కడ ఇబ్బందులు తగ్గుతున్నాయి. అటువంటి ప్రాజెక్టును మన రాష్ట్రంలో అమలు పరుచవలసిన అవసరం వుంది. ఇవి ఇంకా మల్టిప్లై అయి మిగతా ప్రాంతంలో కూడా ఈ ఇబ్బంధి వచ్చే అవకాశం వుంది. కొన్ని కొన్ని గ్రామాలలో రైతుల జనాభా కంటె, కోతుల జనాభా ఎక్కువగా వుంది. ఈ ఇబ్బందిని అరికట్టాలి. తగిన చర్యలు తీసుకోవాలని ఆశిస్తున్నాను.

6.15 సా. శ్రీ జెలగం వెంకట రావు : అధ్యక్షా, గతంలో రూ.200 పింఛను ఇచ్చిన వాళ్లకు ఇప్పుడు రూ.1000 పింఛను, వికలాంగులకు రూ.1500 పింఛను ఇచ్చే కార్యక్రమం చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని చాలా పట్టుదలతో చేస్తున్నారు. ఆసరా పథకంలో బయోమెట్రిక్‌ను ఉపయోగించి కేవలం అర్హులు మాత్రమే పింఛన్ తీసుకునే విధంగా, స్కీము పక్కదారి పట్టకుండా అన్ని చర్యలను ప్రభుత్వం తీసుకుంటున్నది. దీనిని మేము పెద్దఎత్తున సమర్థిస్తున్నాము. రాష్ట్రంలో చాలా మంది తల్లిదండ్రులు చనిపోయిన పిల్లల కోసం హాస్టల్స్ సంఖ్యను పెంచాలని కోరుతున్నాను, వారు కూడా రాష్ట్రాభివృద్ధిలో పాలు పంచుకునేలా చూడాలని కోరుతున్నాను.

గౌరవ ఇరిగేషన్ మినిస్టర్ గారిని కోరేదేమనగా ఇరిగేషన్‌కు సంబంధించి మా ఖమ్మం జిల్లాలో గోదావరిపైన రెండు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ ఉన్నాయి. 16 టిఎమ్‌సీల సామర్థ్యం గల రాజీవ్ దుమ్ముగూడెం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, రుద్రమకోట దగ్గర 16 టీఎమ్‌సీల సామర్థ్యం గల ఇందిరాసాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లకు బడ్జెట్‌లో కేటాయింపులు చాలా తక్కువగా ఉన్నాయి. దక్షిణ భారతదేశంలో అత్యధికంగా గిరిజనులు ఉన్నటువంటి జిల్లా మా ఖమ్మం. ట్రైబల్ సబ్‌ప్లాన్ కింద అధికంగా డబ్బులు కూడా ఖర్చు పెట్టాల్సినటువంటి జిల్లా. ఈ రెండు ప్రాజెక్టుల ద్వారా గిరిజనులకు నీళ్లు అందిస్తున్నారు. ఈ రెండు ప్రాజెక్టుల కోసం రూ.16 కోట్లు కేటాయించడం జరిగింది. ఈ రెండు

ప్రాజెక్టుల ద్వారా ఇంకా 3,400ఎకరాలకు నీళ్లు అందించాల్సిన అవసరం ఉన్నది. కేటాయించిన డబ్బు కూడా సరిపోదు. లాస్ట్ స్టేజ్ ఆఫ్ అక్విసియేషన్‌లో ఉన్నాయి. అక్విసియేషన్ ముందుకు పోవాల్సిన అవసరం ఉన్నది. కేటాయింపులు తప్పకుండా పెంచి త్వరగా ప్రొగ్రెస్ అయ్యే విధంగా చూడాలని కోరుతున్నాను.

రాజీవ్ సాగర్ లిఫ్ట్ ప్రాజెక్టుకు 2006 నుంచి ఇప్పటివరకు కూడా అటవి అనుమతి రాలేదు. ఇందిరా సాగర్‌ప్రాజెక్ట్ విషయంలో నేను శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు అటవి అనుమతులన్నిక్లియర్ చేసి ఈ రోజు వరకు రూ.1000కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. ఇంకా ఖర్చు పెట్టాల్సిన అవసరం ఉన్నది. ఏపి రీఆర్గనైజేషన్ యాక్ట్ ద్వారా పోయిన 6 మండలాల్లో రుద్రమకోట పోవడం జరిగింది. ఇండస్ట్రియల్ ప్రాజెక్ట్ ఏరియా కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంని కోరడం జరిగింది వారు కూడా సహకరిస్తారని అనుకొంటున్నాం. దుమ్ముగూడెం వద్ద 320మెగావాట్ల హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ పెడతామని చెప్పడం జరిగింది. ఈ ప్లాన్ ఏమిటి, ప్లాన్‌ను ఏవిధంగా, ఎవరు టేకప్ చేస్తారనే వివరాలను ఇవ్వవలసిన అవసరమున్నదని కోరుతున్నాను. కిన్నెరసాని ప్రాజెక్టులో ప్రతిసారి కూడా ఐదారు టిఎంసీల నీళ్లను బయటకు వదలడం జరుగుతుంది. అవసరమయితే ఈ ప్రాజెక్టుపై మరొక ప్రాజెక్టును నిర్మించుకొని ఆ నీళ్లను కాపాడుకొని రాష్ట్ర అవసరాల కోసం ఉపయోగించుకోవాలని కోరుతున్నాను. కిన్నెర సాని ప్రాజెక్టు ముఖ్యంగా విద్యుత్ ఉత్పత్తి కోసం కేటాయించబడినది. దీని కోసం అడిషినల్‌గా మరొక ప్రాజెక్టును కట్టాలని కోరుతున్నాను.

ఖమ్మం జిల్లాలోని పెద్దవాగు ప్రాజెక్టు గ్రావెల్ వ్యవస్థ పూర్తిగా శిథిలావస్థలో ఉన్నది. 2004-09లో నా నియోజకవర్గంలో ఉన్నది. ఇపుడు ప్రాజెక్ట్ ఆయకట్టు పూర్తిగా ఆంధ్రలోకి పోవడం జరిగింది. ఈ ప్రాజెక్టులో నీళ్లు ఎక్కువైనప్పుడు గోదావరిలో పూర్తిగా డిస్పాచ్ చేయడం జరుగుతుంది. కావున, ఈ ప్రాజెక్ట్‌ను ఏమి చేయాలి, ఆయకట్టును ఏమి చేయాలనే విషయమై సమగ్రమైన ఆలోచన రావాల్సిన అవసరమున్నది. ఇల్లెందులోని కాకాతీయల కాలంలో కట్టించినటువంటి బయ్యారం చెరువు ఈ రోజు చాలా ఇబ్బంధికర పరిస్థితుల్లో ఉన్నది. ఈ చెరువుకు గండిపడితే శాసనసభ్యుడిగా గండికి మరమ్మత్తులు చేయించడం జరిగింది, ఇంకా చాలా పనులు చేయాల్సిన అవసరమున్నది. ఈ ప్రాజెక్టు ద్వారా ఇంకా ఆయకట్టుకు నీరందించాల్సిన అవసరమున్నది.

బయ్యారం చెరువుకు సమగ్రమైన ఆలోచన చేసి నిధులు కేటాయించాల్సిన అవసరమున్నది. అదే విధంగా మూకముడి ప్రాజెక్టు కూడా చాలా ఇబ్బంధికర పరిస్థితుల్లో ఉన్నది. ఆ ప్రాజెక్టు కూడా నిధులు కేటాయించాలని కోరుతున్నాను. అశ్వారావుపేట వెంకన్నచెరువు నుంచే గోదావరి బేసిన్ ప్రారంభమవుతుంది. అక్కడ ఉన్న నీళ్లని ఉపయోగించుకుంటూ ఈ మండలంలోని నీళ్లు అందని గ్రామాలకు ఫ్లడ్‌ఫ్లో స్కీమ్ కింద 2006లో నిధులు కేటాయించడం జరిగింది. ఇప్పటివరకు కూడా పూర్తి కాలేదు. ఆ ప్రాజెక్టుకు కూడా డబ్బులు కేటాయించి పనులు చేపడుతారని ఆశిస్తున్నాను. ఖమ్మం జిల్లాలో అనేక లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ ఉన్నాయి. కొన్ని మంచిగా పనిచేస్తున్నాయి, మరికొన్ని శిథిలావస్థలో ఉండటం జరిగింది. లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్‌ల్లో ఉన్న ఇబ్బందేమనగా మరమ్మత్తులు రావడం, 24 గంటలు నడువాల్సిన స్కీమ్స్ 16గంటలు నడవటం, ఆయకట్టుదారుల దగ్గర నుండి కొన్ని డబ్బులను రన్నింగ్ కొరకు తీసుకోవడం, ఒకప్లానింగ్ లేకుండా చేయడం ద్వారా స్కీమ్స్ రన్నింగ్‌కే వాడుకోవడం వలన వీటి మెయింటనెన్స్‌కు డబ్బులు లేకుండా అవుతున్నాయి. ఇరిగేషన్ మినిస్టర్ గారిని కోరేదేమనగా వీటి కోసం ఒక పాలసీని తెచ్చి వీటి మెయింటనెన్స్ కోసం డబ్బులు ఏవిధంగా ఖర్చు పెట్టాలి, రిపేర్స్ కోసం డబ్బులు ఏవిధంగా జమ చేయాలనే ప్లాన్ లేకపోవడం వల్ల ప్రతిసారి కొంత డబ్బులు పెట్టడం ఆస్కీమ్ నాలుగు సంవత్సరాలు పాటు నడవడం మళ్లా కొత్తగా డబ్బులు కేటాయించమని అడగటం ఇది చాలా ఇబ్బందికరంగా ఉన్నది.

విద్యుత్ విషయంలో ఖమ్మం జిల్లాను కేంద్రంగా పెట్టుకొని 6వేల మెగావాట్లు ఉత్పత్తి చేయడానికి కొత్త ప్రాజెక్టులు పెడుతున్నందుకు చాలా సంతోషంగా ఉంది. 1963 నుంచి తెలంగాణాకు వెలుగులు అందిస్తున్న కెటిపిఎస్ మా నియోజకవర్గంలో ఉన్నందుకు చాలా సంతోషిస్తున్నాను. మా కొత్తగూడెంలో మణుగూరులో కొత్తప్లాంట్‌లు పెట్టడం చాలా సంతోషకరం. మన రాష్ట్రంలో ఇప్పటికే చాలా వెసలుబాటు తెచ్చుకున్నాం. నెట్ మీటరింగ్ గురించి ఇప్పటికే జి.ఓ.లు పాసయాయి. కానీ, అందుబాటులోకి రాలేదు. ఒకవైపు సోలార్‌పవర్ ప్రాజెక్టులు పెట్టాలి. ఇండ్లల్లో, పరిశ్రమల్లో సోలార్ పవర్ ప్రాజెక్టులు పెట్టాలని ప్రభుత్వం ప్రోత్సాహిస్తోంది. వీటికినెట్‌మీటరింగ్ పెట్టకపోవడం అడిషనల్‌గా ఉత్పత్తయిన విద్యుత్ గ్రిడ్‌కు రాకుండాపోతున్నది. మారుతున్న తరుణంలో మనకు ప్రిపెయిడ్ మీటర్‌లను ప్రవేశపెట్టాల్సిన అవసరమున్నది. ప్రిపెయిడ్ మీటర్స్‌ను డొమెస్టిక్, ఇండస్ట్రియల్స్‌లో ప్రవేశపెట్టడం ద్వారా ఇండస్ట్రీస్ కూడా సరిగా సరఫరా చేయడానికి, నడవడానికి బాగుంటుందని తెలియజేస్తున్నాను.

ఖమ్మం జిల్లాలో గ్రానైట్ పరిశ్రమ చాలా ఇబ్బందికర పరిస్థితుల్లో ఉన్నది. వాళ్లను ఆ ఇబ్బందుల నుంచి బయటకు తీసుకరావలని, వారిని ఆదుకుంటారని ఆశిస్తున్నాను. గత ప్రభుత్వాలు వాళ్లకు రాయితీలు, పవర్ సబ్సిడీలు అందివ్వలేదు. కనుక మన ప్రభుత్వం అవన్నీ అందించి వారిని తప్పకుండా ఆదుకుంటుందని ఆశిస్తున్నాను. సివిల్ ఏవియేషన్ రంగానికి బడ్జెట్‌లో ప్రభుత్వం కొన్ని డబ్బులు కేటాయించడం జరిగింది. వరంగల్, కొత్తగూడెంలో ఎయిర్‌పోర్ట్‌లని స్థాపించాలని కోరుతున్నాను. భద్రాచలం రాముల వారిని దర్శించుకోడానికి, పరిశ్రమల వారి రాకపోకలకు, ఛత్తీస్‌గడ్ మన బార్డర్‌లో ఉన్నటువంటి రాష్ట్రం కావడం వలన పోలీస్ వ్యవస్థకు కూడా అనుకూలంగా ఉంటుంది. ఈ అవసరాల దృష్ట్యా ఎయిర్‌పోర్ట్‌ను చేపట్టాలని కోరుతున్నాను. తెలంగాణా రిమోట్ అప్లికేషన్ సెంటర్‌ను సరిగా ఉపయోగించుకొని సర్వేయింగ్ లాండ్స్, సాయిల్ టెస్టింగ్, అడవులకు, రైతులకు, పెదర్‌డాటాకు, అనేక డిపార్ట్‌మెంట్‌లకు ఉపయోగకరంగా ఉంటుంది. కావున, దానిని ఉపయోగించుకోవాలని కోరుతున్నాను.

విద్యా విషయంలో 8వ తరగతి వరకు అనేక పాఠశాలలను నడుపుతున్నారు. ఆ తరువాత దగ్గరున్న వేరే హైస్కూల్స్‌కు వెళ్లాలంటే చాలా ఇబ్బందిగా ఉంటున్నది. కావున, ఆస్కూల్స్‌ను 10వ తరగతి వరకు అప్‌గ్రేడ్ చేయాలని కోరుతున్నాను. చాలా పాఠశాలల్లో టాయిలెట్స్ కట్టించాల్సిన అవసరమున్నది. టాయిలెట్స్ కోసం కొద్ది బడ్జెట్‌ను కేటాయించడం జరిగింది. అదేవిధంగా కాలేజీల్లో ఆడ పిల్లలకు టాయిలెట్స్‌ను కట్టించడం కోసం తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

కొత్తగూడెంలోని స్కూల్ ఆఫ్ మైనింగ్ గురించి మంత్రిగారితో అనేకసార్లు మాట్లాడం జరిగింది. ఈ స్కూల్‌లో విద్యార్థులు కొత్త బిల్డింగ్‌లు లేక, 80మంది విద్యార్థుల కోసం స్థాపించిన హాస్టల్‌లో ఈ రోజు 600మంది ఉంటున్నారు. కొత్తహాస్టల్ కట్టాల్సిన అవసరమున్నది. టిఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోలో ఈ స్కూల్ అప్‌గ్రేడేషన్‌గా యూనివర్సిటి కూడా పెట్టడం జరిగింది. దానిని తొందరగా అమలులోకి తేవాలని కోరుతున్నాను. ఇక్కడున్నటువంటి అనేకమంది టీచర్స్‌ను వరంగల్‌కు డిప్యుటేషన్ చేయడం జరిగింది. కావున, ఆ డిప్యుటేషన్ రద్దుచేసి ఇక్కడున్న విద్యార్థులకు చదువు చెప్పించాల్సిన అవసరమున్నది. ముఖ్యంగా కొత్తగూడెం స్కూల్ ఆఫ్ మైనింగ్‌లో స్కాలర్‌షిప్స్ విషయంలో గత ప్రభుత్వంలో చాలా పెద్దుత్తున అక్రమాలు జరిగాయి. ఆ ఫ్రాడ్ గురించి ఇప్పటికే ప్రభుత్వం చాలా చర్యలు తీసుకుంటున్నది. పెన్షన్‌ను disbursement ఎంతైతే పటిష్టంగా అమలుచేస్తున్నారో అదేవిధంగా ఈ స్కాలర్‌షిప్స్‌ను కూడా డిస్‌బర్స్‌మెంట్ చేయాలని కోరుతున్నాను. తెలంగాణా స్పోర్ట్స్ స్కూల్‌ను ఏవిధంగా యుద్ధప్రాతిపదికన చేశారో అదేవిధంగా మా దగ్గరున్నటువంటి ట్రైబల్ స్పోర్ట్స్ స్కూల్‌ను కూడా ట్రైబల్ సబ్‌ప్లాన్ కింద యుద్ధప్రాతిపదికన చేపట్టవల్సిన అవసరమున్నదని కోరుతున్నాను.

6.30 సా. మల్లు భట్టి విక్రమార్కగారు మాట్లాడుతూ ఆరోగ్యశ్రీకి సంబంధించి మనం ఇన్స్యూరెన్స్ కంపెనీకి డబ్బులు కడుతున్నామన్నారు. ఇన్స్యూరెన్స్ కంపెనీ డబ్బులు చెల్లిస్తుందని అన్నారు. I stand to be corrected. From the information what I have, previously the Government of Andhra Pradesh did not pay any money to the insurance companies. Now, money is being paid by the Government of Telangana. Till now, we have paid an amount of Rs. 376.62 crores in the case of 1.43,679 patients. ఈ సంవత్సరం రూ.600కోట్లు ఖర్చు పెట్టవలసి ఉంటుంది. గత సంవత్సరం రూ.569కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. చాలా కుటుంబాలకు ఆహార భద్రతకు సంబంధించి రేషన్‌కార్డ్స్ లేవు. చాలామంది ఉద్యోగస్తులకు హెల్త్ కార్డులు ఇవ్వడం జరిగింది. హెల్త్ కార్డులు లేని మిగతా కుటుంబాలకు కూడా హెల్త్ కార్డులు ఇవ్వాలి.

నేను సత్తుపల్లి శాసన సభ్యునిగా ఉండగా 15 వ గిరిజన బెటాలియన్‌ని స్థాపించడం జరిగింది. అట్లాంటి ట్రైబల్ బెటాలియన్లను మన రాష్ట్రంలో అనేకం స్థాపించాల్సిన అవసరముంది. గిరిజనులు ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న వారికి, చదువుకున్న వారికి ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉన్నది. అదేవిధంగా పోలీసువారి కోసం కావాల్సిన గృహాలు, పోలీసు స్టేషన్ల నిర్మాణం చేయాల్సిన అవసరముంది. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ ఏర్పాటు చేసి, గృహ నిర్మాణాలు చేయడం జరిగింది. అట్లాంటిది కాకుండా, చిన్న రాష్ట్రంలో పంచాయతీరాజ్‌గాని, ఆర్ అండ్ బి గాని, హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషన్ ద్వారా నిర్మాణం చేసి, ఈ అడ్మినిస్ట్రేటివ్ కాస్ట్‌ని తగ్గించుకోవడం ద్వారా 16 శాతం కాస్ట్‌ని మనం సేవింగ్స్ చేసుకోవచ్చు. ట్రాన్స్‌పోర్ట్‌లో రోడ్ సేఫ్టీ మీద ప్రత్యేకమైన దృష్టి పెట్టుకుని చేయాల్సిన అవసరముంది. దీన్లో చాలా జాప్యం జరుగుతోంది. చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారు. సేఫ్టీ కోసం ప్రతి జిల్లాకు ప్రత్యేకంగా బడ్జెట్‌ని కేటాయించడం జరిగింది. సేఫ్టీ మెజర్స్ ఇమ్మీడియట్‌గా చేపట్టాల్సిన అవసరముంది. ఈ రోజు బడ్జెట్

మీద కొన్ని ముఖ్యాంశాల మీద మాట్లాడాలని అనుకున్నాను. అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. మీ ద్వారా ఈ బడ్జెట్ ప్రవేశపెట్టిన ఫైనాన్స్ మినిస్టర్ గారికి, వారి సహచార కేబినెట్ మంత్రులకు, ముఖ్యమంత్రిగారికి అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ ఎన్‌విఎస్ఎస్. ప్రభాకర్ : అధ్యక్షా, బడ్జెట్‌కు సంబంధించిన చర్చలో అనేకమంది ప్రముఖులు వివిధ పార్టీల నుండి మాట్లాడారు. చాలా విషయాలు సభ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా కొన్ని రాజకీయపరమైన అంశాలను తప్పించి, వారి ప్రసంగంలో ప్రస్తావించిన ఏ ఒక్క విషయాన్ని తీసుకున్నా కూడా ఇటు ప్రతిపక్షం వైపు నుండి మాట్లాడిన ప్రతి మాటలోనూ చాలా వ్యాలిడిటీ ఉంది. చాలా పాయింట్స్ ఉన్నాయి. ప్రభుత్వం ఖచ్చితంగా వీటన్నింటికీ సమాధానం చెప్పాల్సిన పరిస్థితి ఉందని నేను అభిప్రాయపడుతున్నాను. ఒకవైపున అందరూ ఎన్నో త్యాగాలు, ఉద్యమాలు చేసి ఈ తెలంగాణా రాష్ట్రాన్ని సాధించుకున్న తరువాత, దాని పునర్నిర్మాణ దిశలో తీసుకువెళతాం, బంగారు తెలంగాణాని ఏర్పాటు చేస్తాం అని చెప్పి గౌరవ ముఖ్యమంత్రి గారు పేర్కొన్న విషయం మనమందరం చూస్తున్నాము. ఆ రకంగా బంగారు తెలంగాణాకి బాటలు వేస్తున్నారా లేకుంటే బీటలు వేస్తున్నారా అనేటువంటిది ఈ కేటాయింపులు చూస్తుంటే ఒక్కో సందర్భంలో నాకే ఆశ్చర్యం వేస్తోంది. ప్రజలు మనకు అధికారం అప్పగించి ఐదు మాసాలైంది. దానికి నిదర్శనంగా ఒకవైపున గ్రామీణ ప్రాంతాల్లో 8 గంటల పాటు విద్యుత్ కోత, మరి నగరాలకు వస్తే 6 గంటలు, మహానగరాలకు వెళితే 4 గంటలపాటు విద్యుచ్ఛక్తి కోత విధించడం జరిగింది. టిఆర్ఎస్ పార్టీకి అధికారం అప్పగిస్తే అంధకారం చేసిన ప్రస్తానాన్ని ఈ 5 మాసాల్లో మనం చూసిన విషయం వాస్తవం. గత రెండు రోజుల నుండి ఒకవైపు సభ్యులు బడ్జెట్ మీద మాట్లాడుతున్నా, ప్రతి సందర్భంలో కూడా మంత్రులు ప్రత్యేకంగా చొరవ తీసుకుని, పదే పదే రైతు రుణ మాఫీకై ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెబుతున్నారు. 4000 కోట్ల రూపాయల్ని ఒకే ఒక్క దెబ్బతో కేటాయించి, ఆ రకంగా మేము ముందుకు వచ్చామని, ఎన్నో సందర్భాల్లో ప్రత్యేకమైన చర్చలో పేర్కొంటున్నా కూడా ఈ రోజు, నిన్న మూడు ఆత్మహత్యలు జరిగాయంటే, బంగారు తెలంగాణాలో ఈ ఆత్మహత్యలు ఎందుకు, ఎన్ని రకాలుగా జరుగుతున్నాయన్న విషయంలో, రైతులకు విశ్వాసం కలిగించలేకపోతున్నాము. సభ్యులకు ఏ రకంగా సమాధానం చెప్పి, సంతృప్తి పరచాలి అన్నటువంటి రాజకీయ కోణంలో నుండే ప్రభుత్వం ఆలోచిస్తున్నదే గానీ, రైతులకు విశ్వాసం కలిగించడంలో మాత్రం కృతకృత్యులు అవుతున్నారనే అంశం నాకు కానరావడం లేదని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

దానితోబాటు హైదరాబాదు మహానగరంలో, స్నేక్‌గ్యాంగ్ విచ్చల విడిగా స్వైర విహారం చేసి, శంషాబాద్ శివారు ప్రాంతంలో దారుణ మారణ కాండను వాళ్లు సృష్టిస్తున్నారనేది మనమందరం చూసిన సందర్భం. అంతేగాక, నగరానికి నడిబొడ్డున ఉన్న "ఇఫ్లూ విశ్వవిద్యాలయంలో" మహిళా విద్యార్థిపై అత్యాచారానికి పాల్పడ్డ అతి ఘోరాతిఘోరమైన పరిస్థితి ఈ బంగారు తెలంగాణాలోని మహానగరంలో జరిగిందనే అంశాన్ని ఈ సందర్భంగా నేను మీ దృష్టికి తీసుకువస్తున్నాను. నిన్న అర్థరాత్రి కురిసిన వర్షానికి మ్యాన్‌హోల్‌పైన మూత లేకపోవడం వల్ల, పొట్ట చేత పట్టుకుని నగరానికి వచ్చిన ఒక అభాగ్య మహిళ నాలాలో కొట్టుకుపోయి చనిపోయిన పరిస్థితి కూడా ఈ బంగారు తెలంగాణాలోనే సంభవించిందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఒకవైపున ఈ రోజు హైదరాబాదు నగరంలోనే కాదు, నగరం వెలుపల ఇతర అనేకప్రాంతాల్లో అల్‌ఖైదాతో సంబంధమున్న వ్యక్తులు, ఉగ్రవాదులతో సంబంధమున్న వ్యక్తులు, నిషేధిత సిమీకి సంబంధించిన వ్యక్తులు హైదరాబాదు నగరంలో కనపడుతున్న పరిస్థితులు కూడా ఈ బంగారు తెలంగాణాలోనే జరుగుతున్న సంఘటనలు.

అధ్యక్షా, ఈ రోజున వాస్తవ పరిస్థితులు గమనిస్తే, గౌరవ ముఖ్యమంత్రి గారు ఎన్నికల సమయంలో ఏ రకంగా విద్యుత్‌చక్తి గురించి మాట్లాడారో, అదే రకంగా నా తెలంగాణా బిడ్డలకు, నా సోదరులకు ఒక బెడ్‌రూం ఉన్న ఇల్లా? అరే, ఏమిటిది, ఒక రూంలో ఎట్లా ఉంటారు వాళ్లు, వాళ్లకు రెండు బెడ్రూములు, ఒక బాత్రూము, లెట్రిన్‌తోపాటు, అదనంగా హాలు కూడా ఉండేలా ఇళ్లు కట్టిస్తాను అని మూడు లక్షలు కేటాయిస్తానని వారు చెప్పుకుంటే, గ్రామీణ, పట్టణ, మురికివాడల ప్రాంతాల్లో నివాసముంటున్న అనేకమంది సోదరులు ప్రతి ఒక్కరూ ఆనందించారు, సంతోషించారు. టీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాలనే అభిప్రాయంతో ఓట్లేసిన విషయం మనకందరికీ తెలిసిందే. ఆ రకంగా వీళ్లు చెప్పినటువంటి ఇళ్ల నిర్మాణానికి సంబంధించినటువంటి కేటాయింపులు చూసినట్లయితే, వెయ్యి కోట్ల రూపాయలతో బంగారు తెలంగాణా సాధ్యమా అని నేను ప్రశ్నిస్తున్నాను. ఈ వెయ్యి కోట్లకు సంబంధించి పది జిల్లాలకు కేటాయిస్తే 33,000 ఇళ్లు మాత్రమే ఆ మొత్తం డబ్బుతో కట్టే అవకాశముంది. ఆ రకంగా 33,000 ఇళ్లు తెలంగాణాలోని పది జిల్లాల్లోని 119 నియోజకవర్గాలకు కేటాయిస్తే, ఒక్కో నియోజకవర్గానికి

J. 27-12

వచ్చే ఇళ్ల సంఖ్య కేవలం 200 మాత్రమే. 200 కూడా వచ్చే పరిస్థితి లేదు. లోతుగా వివరాల్లోకి వెళితే 164, 154 ఇళ్లో వచ్చే పరిస్థితి ఉందని నేను మనవి చేస్తున్నాను. ఇంకోవైపు నగరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దుతామని, మురికివాడలు లేని మహానగరంగా దీన్ని తీర్చి దిద్దుతామని, అనేక రకాలుగా చెప్పుకుంటున్న మనం కేటాయింపుల్లో చూసినట్లయితే ఈ రోజు......

శ్రీ నాయిని నర్సింహారెడ్డిః అధ్యక్షా, ప్రభాకర్ గారు మాట్లాడుతూ, ఒకే సంవత్సరంలో అన్ని ఇళ్లూ కట్టిస్తామని అన్నామంటున్నారు.

శ్రీ ఎన్‌విఎస్ఎస్. ప్రభాకర్ః నేను అలా అనలేదు అధ్యక్షా.

శ్రీ నాయిని నర్సింహారెడ్డిః మేము ఒకే సంవత్సరంలో అన్ని ఇళ్లు కట్టిస్తామని అన్నామా?

(ఈ సందర్భంలో " మీ ఆరోగ్యం బాగా లేదు "- అని కొందరు విపక్ష సభ్యులు అన్నారు.)

నా ఆరోగ్యం బాగానే ఉంది. మీరే ఆరోగ్యం చెడిపోయి మాట్లాడుతున్నారు. అర్థం లేకుండా మాట్లాడుతున్నారు. ఢిల్లీలో అధికారం మీ చేతుల్లో పెట్టుకుని, గత ఐదేళ్లలో మీరేం కట్టించారు? ఇప్పుడు ఇలా మాట్లాడుతున్నారు. మేం సంవత్సరంలోనే అన్ని ఇళ్లు కట్టిస్తామని మీకు చెప్పామా? ఏం మాట్లాడుతున్నారు మీరు? కొంచెం బాధ్యతాయుతంగా మాట్లాడండి మీరు.

శ్రీ ఎన్‌విఎస్ఎస్. ప్రభాకర్ః అధ్యక్షా, గౌరవ మంత్రి గారు మాట్లాడుతున్నారు. మన ప్రభుత్వం కడతామన్న ఇళ్లలో కూడా కేంద్ర ప్రభుత్వ వాటా యాభై శాతం ఉండబోతోందని కూడా నేను మీకు మనవి చేస్తున్నాను. మన ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారు ఇప్పటికే ప్రకటించారు. మొత్తం భారత దేశంలో ఇళ్లు లేనటువంటి పేద వాడు ఈ 5 సంవత్సరాల్లో ఎవరూ ఉండకూడదని దానికి కావాల్సిన కేటాయింపులు చేస్తామని నరేంద్ర మోదీ గారు చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా మీకు మనవి చేస్తున్నాను. అయితే, ఇక్కడ నేను చెప్పదలుచుకున్న విషయమేమంటే, ఈ రోజు వీళ్లు రూ.1000 కోట్లు ప్రతిపాదించారు. ఈ కార్యక్రమం గురించి చాలా ఎక్కువగా మాట్లాడారు. ఈ కార్యక్రమం ప్రధానమైన కార్యక్రమం అని చెప్పుకుంటూ వచ్చారు. దానిపైనే మనం ప్రజల్లోకి వెళ్లాం, అధికారంలోకి వచ్చాం. అధికారంలోకి వచ్చిన తరువాత అందరూ ఆశించారు. ఒకవైపున దరఖాస్తులు పెట్టుకున్నటువంటి వాళ్లు సకల జనుల సమ్మె యొక్క వివరాలు వెల్లడించండి. ఇళ్లు లేని పేదలు, గిరిజనులు, మైనారిటీలు, బీదలు ఎన్ని లక్షల సంఖ్యలో ఉన్నారో, ఒక్కసారి సర్వే తాలూకు వివరాలు గౌరవ మంత్రి గారు గానీ, మరెవరైనా సభకు వెల్లడిస్తే, మనకందరికీ అర్థమౌతుంది. మనం వాస్తవాలకు దగ్గరగా ఉన్నామా, లేదా? మనం చేసే కేటాయింపులు మన బంగారు తెలంగాణాని వచ్చే ఐదేళ్లలో చేరుకునే దిశగా పయనిస్తున్నామా, లేదా అనే అంశాన్ని మీ దృష్టికి తీసుకువచ్చేందుకు మాత్రమే ఈ విషయాలను ప్రస్తావిస్తున్నానని తెలియజేస్తున్నాను. నేను మళ్లీ చెబుతున్నాను. కేంద్ర ప్రభుత్వం యొక్క 50 శాతం ఆర్థిక సహకారంతోనే ఇక్కడ కూడా ఇళ్ల నిర్మాణం చేపట్టే పరిస్థితి ఏర్పడుతుందని నేను మీకు మనవి చేస్తున్నాను. అంతేకాదు. ఈ రోజు వితంతు, వృద్ధాప్య, వికలాంగులు, చేనేతకారులు మరియు ఇతర వర్గాలకు సంబంధించిన పెన్షన్లు ఉన్నాయో, వాటిల్లో సుమారు 41 లక్షల మందికి ఇటీవల జరిపిన సకల జనుల సర్వే ద్వారా వృద్ధాప్య ఫించన్లు ఇవ్వాల్సిన అవసరమేర్పడింది. ఆ రకంగా దరఖాస్తులు పెట్టుకున్నా, మన బడ్జెట్ కేటాయింపులు చూస్తే, కేవలం 15 లక్షల మందికి కూడా వచ్చే పరిస్థితి లేదనేది మన లెక్కల ద్వారా క్లియర్‌కట్‌గా తెలుస్తోంది.

శ్రీ కె. తారకరామారావుః ఒక్క నిమిషం అధ్యక్షా..

శ్రీ ఎన్‌విఎస్ఎస్. ప్రభాకర్ః తప్పకుండా మాట్లాడుదురు గానీ. నేను 5 నిమిషాల్లో ముగిస్తాను. తరువాత మాట్లాడుదురు. ఆ రకంగా మన బడ్జెట్ కేటాయింపులు, అర్జీలు ఉన్నాయి. అంటే ఇవి కూడా ఈ సంవత్సరం కొన్ని, వచ్చే సంవత్సరం కొన్ని చొప్పున తరువాత ఇచ్చే పరిస్థితి ఉండదు. పెన్షన్లంటే వితంతువులు, వృద్ధాప్య, వికలాంగులు వెరసి ఇంతమంది దరఖాస్తు చేసుకున్న తరువాత ఈ సంవత్సరంలోనే వాటిని పరిష్కరించాలి.

మిస్టర్ స్పీకర్ః ప్రభాకర్ గారూ.. మినిస్టర్ గారు మాట్లాడిన తరువాత మీకు మళ్లీ మైకిస్తాను.

శ్రీ కె. తారకరామారావుః అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రభాకర్ గారికి పెన్షన్లకు సంబంధించిన కొంత స్పష్టంగా చెప్పాల్సిన అవసరముంది. మీరు అనుకున్నట్లుగా, మీరు భావిస్తున్నట్లుగా ఎక్కడా కూడా ఈ ప్రభుత్వం ఎవరి పెన్షన్లు కూడా తొలగించే ప్రయత్నం చేయడం లేదని మొదట స్పష్టంగా చెప్పదల్చుకున్నాను. గతంలో తెలంగాణా ప్రాంతంలో 29,11,000 పెన్షన్లు ఇచ్చేవారు. ఇప్పుడు, 44 లక్షల దరఖాస్తులు వచ్చాయి. ఎందుకంటే, మనం చెప్పాము. పేద ప్రజలకు మధ్య దళారుల వల్ల నష్టం జరగకూడదనే ఉద్దేశంతో, తెల్లకాగితం మీద

దరఖాస్తు చేసుకున్నా సరే ఇస్తామన్నాము. సుమారు 44 లక్షల దరఖాస్తుల వెరిఫికేషన్ దాదాపుగా పూర్తికావొచ్చింది. అందులో అర్హులుగా గుర్తించబడ్డ వికలాంగులు, వితంతువులు, వృద్ధులు, నేత కారులు, గీత కార్మికులు, ఎయిడ్స్ పేషెంట్లు గానీ అందరికీ కూడా పెన్షన్లు ఇవ్వాలని మా ప్రభుత్వం భావిస్తోంది. అయితే, మిమ్మల్ని కోరేదొక్కటే - గత ప్రభుత్వం వీరందరికీ రూ.200, రూ.500 చొప్పున ఫించన్లు ఇచ్చిన విషయం మీకందరికీ తెలుసు. అయితే, ఈ ప్రభుత్వం రూ.200గా ఉన్న మొత్తాన్ని 5 రెట్లకు పెంచి, రూ.1000/-, రూ.500గా ఉన్న మొత్తాన్ని 3 రెట్లకు పెంచి రూ.1500/- చేయడమే గాకుండా, గత ప్రభుత్వం కేవలం రూ.732 కోట్లు మాత్రమే సంవత్సరానికి ఇచ్చింది. కానీ ఇప్పుడు మనం దాదాపుగా అర్హులైన ప్రతి ఒక్కరినీ గుర్తించి మీరన్నట్లుగా ఈ సంవత్సరం, వచ్చే సంవత్సరం కాదు. ఈ సంవత్సరం రూ.1700 కోట్లు బడ్జెట్‌ని పెన్షన్లకు కేటాయించాము. ఆ మొత్తం కేవలం ఈ ఆర్థిక సంవత్సరం చివరి వరకే. ఎందుకంటే, పెన్షన్లు ఇవ్వడం మొన్న 8 వ తేదీ నాడు ప్రారంభమయ్యింది. కాబట్టి, అక్టోబర్, నవంబర్ కలుపుకుని మొత్తం 6 నెలలు మాత్రమే ఈ ఆర్థిక సంవత్సరంలో ఉండబోతోంది. నేను కోరుకునేది ఒక్కటే. మీరు మాట్లాడటం వల్ల కొంతమంది ప్రజలు కూడా అపార్థం చేసుకునే అవకాశం ఉంది. అందువల్ల, నేను వివరణనిస్తున్నాను. వేరే ఉద్దేశం లేదు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్లు ఇవ్వడానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంది. 4000 కోట్ల రూపాయల భారం పెన్షన్ల రూపంలో ఈ ప్రభుత్వం మీద భారం పడుతున్నా, మా ముఖ్యమంత్రి గారు చెప్పింది ఒక్కటే. ఇది పేదల ప్రభుత్వం, పేదల దీవెనలతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం. ఖచ్చితంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్లు ఇస్తాము. ఈ విషయంలో దయచేసి మీరు కన్ఫ్యూజ్ కాకండి, ప్రజల్ని కూడా కన్ఫ్యూజ్ చేయవద్దని నేను కోరుతున్నాను.

6.45 సా. శ్రీ ఎన్.వి.యస్.యస్. ప్రభాకర్ : నేను ఎవరినీ కన్ఫ్యూజ్ చేయ్యాలని మాట్లడడం లేదు. కన్ఫ్యూజ్ చేయాల్సిన అవసరం కూడా నాకు లేదు. క్లారిటీ అనేది ఇందులో చాలా స్పష్టంగా ఉంది. రూ.1682.00 కోట్ల బడ్జెట్‌ను ఈ ఐదు నెలల కోసమే ప్రభుత్వం కేటాయింపులు చేసింది. ఇందాక గౌరవ మంత్రి గారు చెప్పిన ప్రకారంగానే 44 లక్షల వరకు దరఖాస్తులొచ్చాయి. అందులో అర్హులను గుర్తించడం జరిగింది. ఆ ప్రకారంగా 29 లక్షల మంది దరఖాస్తుదారులు అర్హత పొందారనే విషయాన్ని గౌరవ మంత్రి గారు చెప్పడం జరిగింది. పాత దరఖాస్తులు కూడా 29 లక్షల వరకూ ఉన్నాయనే విషయాన్ని కూడా గౌరవ మంత్రి గారు చెప్పడం జరిగింది. అంటే ఈ మధ్య కాలంలో పాత దరఖాస్తులకు అదనంగా కొన్ని లక్షల దరఖాస్తులు పెరిగాయి. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ పెన్షన్ రావాలనే మనం కోరుకుంటున్నాం. అర్హులకే పెన్షన్ అందాలనేది ప్రభుత్వ ఉద్దేశం. అందరి ఉద్దేశం కూడా అదే. అర్హత లేని వారికి పెన్షన్ ఎక్కడా ఇవ్వరు. అయితే కుటుంబంలో అర్హులైన ఇద్దరు వృద్ధులుంటే ఇద్దరికీ పెన్షన్ ఇవ్వాల్సి ఉంటుందనేది మొదటి విషయం.

అధ్యక్షా, రెండవ విషయమేమిటంటే, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఇచ్చేటటువంటి పెన్షన్లను కూడా కేంద్రప్రభుత్వమే ఆదుకుంటుందనే విషయాన్ని నేను ఈ సందర్భంగా సభకు తెలియజేసుకుంటున్నాను. పెంచిన పెన్షన్ మొత్తాన్ని కూడా ఆహార భద్రత స్కీమ్ క్రింద పెంచిన పెంపేనని కూడా తెలియజేస్తున్నాను. నేను రెండు, మూడు ప్రధాన విషయాలనే సభ దృష్టికి తీసుకురావాలనుకుంటున్నాను. రాష్ట్రఏర్పాటు విషయమై మొన్న జరిగినటువంటి తెలంగాణ పోరాటంలో విద్యుత్ శాఖ సిబ్బంది చేసింది మామూలు పోరాటం కాదని నేను భావిస్తున్నాను. సభలో ఉన్నటువంటి సభ్యులందరూ గౌరవ సభాపతి గారితో సహా మింట్ కాంపౌండ్‌కు వెళ్లకుండా రోజు గడవనటువంటి పరిస్థితిని మనం చూసాము. గౌరవ సభాపతి గారు కూడా మింట్ కాంపౌండ్‌కు వెళ్లి పోరాటంలో పాల్గొన్న సందర్భాలున్నాయి. దాదాపు ఇరవై అయిదు వేల మంది తెలంగాణ రాష్ట్రంలోని పది జిల్లాలకు సంబంధించినటువంటి కాంట్రాక్ట్ సిబ్బంది గత రెండు నెలల పాటు ఉద్యమం చేస్తున్నారు. నేరుగా జీతాలు చెల్లించాలనే డిమాండ్ వారిది. మింట్ కాంపౌండ్ దగ్గర, ఇందిరా పార్క్ దగ్గర ఉద్యమం చేశారు. విద్యుత్ శాఖలో కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలపై చాలా రాజకీయ పార్టీలు కూడా సంఘీభావాన్ని తెలిపాయి. వారి బాధను, ఆవేదనను ప్రజాప్రతినిధులు అర్థం చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్రఏర్పాటుకు వారి వంతు కృషి చేశారు. కాంట్రాక్ట్ ఉద్యోగాలు క్రమబద్ధీకరణ అవుతాయని ఎంతో ఆశతో ఎదురుచూశారు. కానీ ప్రభుత్వం కాంట్రాక్ట్ ఉద్యోగాల క్రమబద్ధీకరణ పైనగానీ, నేరుగా జీతాలు చెల్లించే విషయంలో గానీ శ్రద్ధ చూపడం లేదని, కాంట్రాక్ట్ వ్యవస్థపైన కాంట్రాక్ట్ ఉద్యోగులు దిగులుపడుతున్నారు. ఆ విషయం మీకు కూడా విదితమే. చివరకు కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ జరగకపోతే సమ్మె చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించిన విషయం కూడా అందరికీ తెలిసిందే. వారి సమస్య పైన కూడా దృష్టిసారించి సమస్య పరిష్కారం దిశగా బడ్జెట్‌లో కేటాయింపులు చేయాల్సిన అవసరముందని నేను భావిస్తున్నాను. తద్వారా ప్రభుత్వానికి వచ్చే నష్టం అదనంగా ఏమి లేదు. కాంట్రాక్టర్లకు ప్రభుత్వం ఇస్తున్న మొత్తాన్ని నేరుగా విద్యుత్

సిబ్బందికే చెల్లించే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సిన అవసరముందని నేను పేర్కొంటున్నాను. తద్వారా ప్రభుత్వానికి అదనంగా మేలు చేకూరడమే గాకుండా డబ్బు ఆదా అయ్యే అవకాశం ఎక్కువగా ఉందనే విషయాన్ని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఇక డిఎస్సీ గురించి మాట్లాడుకోవాల్సి ఉంది. గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు, ఆనాడు ప్రతిపక్షంలో ఉన్నటువంటి టి.ఆర్.యస్ పార్టీ సభ్యులు, బి.జె.పి. నాయకులు, వామపక్షపార్టీ నాయకులు ఇందిరా పార్క్ దగ్గర గంటల తరబడి డిఎస్సీకి సంబంధించి ధర్నాలు చేయడం జరిగింది. పెద్దలు నాయిని నర్సింహారెడ్డి గారు, శ్రీ జి.కిషన్ రెడ్డి గారు, డా. లక్ష్మణ్ గారు కూడా ఆ ధర్నాలో పాల్గొన్న సందర్భాలున్నాయి. రాష్ట్ర సచివాలయ భవనం పైకి కూడా ఎక్కడం జరిగింది. మేం ఆత్మహత్యలు చేసుకుంటామనే మాటలను ఆనాడు చెప్పారు. డిఎస్సీ అభ్యర్థులకు భరోసా ఇస్తామని చెప్పారు. మీకు భరోసాగా మేం ఉంటాం, ఆత్మహత్యలు చేసుకోకండని డిఎస్సీ అభ్యర్థులకు ఆనాడు హామీ ఇచ్చారు. ఆనాడు వారి ఉద్యమానికి చేయూతనిచ్చిన అవకాశం ఇక్కడున్న అందరికీ దక్కింది. శ్రీ హరీష్ రావు గారు, శ్రీ రాజేందర్ గారు కూడా ఆ ధర్నాలో పాల్గొన్నారు. మేమంతా కూడా డిఎస్సీ అభ్యర్థులకు చేదోడువాదోడుగా ఉన్నాం. ఆనాడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కేవలం ఒకే ఒక జీఓను జారీ చేసినట్లైతే డిఎస్సీ అభ్యర్థుల బతుకుల్లో వెలుగు వచ్చి ఉండేది. కొన్ని న్యాయపరమైన చిక్కులు, కారణాలున్నాయనే సాకులు చెప్పి ఆనాటి ప్రభుత్వం కాలయాపన చేసింది. డిఎస్సీ అభ్యర్థులు కూడా తెలంగాణ ఉద్యమంలో కదం కలిపి ముందుకు వెళ్లడం జరిగింది. ఈ సభలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరికి ఆ విషయం తెలిసిందే. డిఎస్సీ అభ్యర్థుల సమస్యకు ఈ ప్రభుత్వం పరిష్కారం చూపి, బడ్జెట్‌లో కేటాయింపులు చేస్తుందని నేను భావించాను. ప్రభుత్వం తరఫున ఒక విధానపరమైన ప్రకటన ఆర్థిక శాఖా మంత్రి గారు వారి ముగింపు ప్రసంగంలో ఇస్తారని నేను ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నాను.

అధ్యక్షా, వాటర్ గ్రిడ్‌కు సంబంధించిన అంశాన్ని మనం ప్రస్తావించుకోవాలి. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన పది జిల్లాల్లో ఐదు సంవత్సరాల లోపు ప్రతి ఇంటికి నీళ్లు అందించకపోతే వచ్చే సాధారణ ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ ఓట్లు అడగదనే విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారు చాలా సందర్భాల్లో చెప్పడం జరిగింది. వాటర్ గ్రిడ్ విషయంలో ప్రభుత్వం చూపిస్తున్న శ్రద్ధకు ప్రజానీకం కూడా హర్షిస్తోంది. అందులో ఎటువంటి సందేహం లేదు. వాటర్‌గ్రిడ్ విషయంలో ఇతర రాష్ట్రాలు అవలంభిస్తున్న విధానం పైన ఆయా రాష్ట్రాలను సందర్శించాలని, పరిస్థితులను పరిశీలించాలని గౌరవ పంచాయతీరాజ్ శాఖామాత్యులు, శ్రీ కె.తారకరామారావు గారు ఆ దిశగా ప్రణాళికలను సిద్ధం చేసినట్టుగా కనబడుతోంది. వారు ఆయా రాష్ట్రాల్లోని పరిస్థితిని అంచనా వేయడం జరిగింది. వాటర్‌గ్రిడ్ పథకం కొరకు రూ.25,000.00 కోట్లు అవసరముందని అంచనా వేస్తే, బడ్జెట్‌లో కేవలం రూ.2,000.00 కోట్లు మాత్రమే వాటర్‌గ్రిడ్ పథకానికి గాను కేటాయింపులు చేయడం జరిగింది. ప్రస్తుతం ఈ సంవత్సరం బడ్జెట్‌లో రూ.2,000.00 కోట్లు కేటాయించారు సరే, వచ్చే ఆర్థిక సంవత్సరంలో మిగిలిన మొత్తాన్ని వాటర్‌గ్రిడ్ పథకానికి పూర్తి స్థాయి కేటాయింపులు చేస్తామనే విషయాన్ని గౌరవ మంత్రి గారు సభలో సమాధానం చెబితే మేం సంతోషపడతాం. అలాకాకుండా వాటర్‌గ్రిడ్ కొరకు వేసిన అంచనా వ్యయం రూ.25000.00 కోట్ల గురించి పన్నెండు సంవత్సరాల కాలం పాటు తెలంగాణ ప్రజానీకం ఎదురుచూడాలంటే మాత్రం చాలా కష్టతరమనే విషయాన్ని నేను ఈ సందర్భంగా సభకు మనవి చేసుకుంటున్నాను.

వాటర్‌గ్రిడ్ విషయంలో ప్రభుత్వం సత్వరమే స్పందిస్తుందని నేను భావిస్తున్నాను. ఈ మహా నగరంలో రోజు విడిచి రోజు నీళ్లు వస్తుంటే, శివారు ప్రాంతాల్లో ఐదు రోజులకొకసారి, వారానికొకసారి మంచినీటి సరఫరా జరుగుతోంది. సభ్యులందరికి ఈ విషయం తెలిసిందే. శివారు ప్రాంతాల్లో ఏనాడు రోజు విడిచి రోజు నీటి సరఫరా జరిగిన సందర్భాలు లేవు. ఒకవైపున శివారు ప్రాంత ప్రజల నుంచి ప్రభుత్వం పన్నులను వసూలు చేస్తోంది, మహా నగరంలో మాత్రం పనులు జరుగుతున్నాయి. ఈ రకమైన వ్యత్యాసాన్ని గుర్తించి గౌరవ ఆర్థిక శాఖామాత్యులు సభకు సమాధానం చెబుతారని నేను ఆశిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: ప్రభాకర్ గారు రెండు నిమిషాల్లో మీ ప్రసంగాన్ని ముగించండి.

శ్రీ ఎన్.వి.యస్.యస్. ప్రభాకర్: త్వరగానే ముగిస్తాను అధ్యక్షా. గౌరవ మంత్రి గారు కూడా అన్ని విషయాలపైన మాట్లాడడానికి ఎదురుచూస్తున్నారు.

మిస్టర్ స్పీకర్: ప్రభాకర్ గారు దయచేసి కూర్చోండి. గౌరవ మంత్రి గారు మాట్లాడతారు. మంత్రి గారు మాట్లాడండి.

శ్రీ పి.మహేందర్ రెడ్డి (రవాణా శాఖ మంత్రి): అధ్యక్షా, మొన్ననే రివ్యూ పెట్టి చర్చించాం. సిటీకి సంబంధించిన ఎమ్మెల్యేలనందరిని సమావేశానికి ఆహ్వానించి చర్చించడం జరిగింది. ఆ సమావేశానికి ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే గారైన శ్రీ ప్రభాకర్ గారు కూడా రావడం జరిగింది. మొన్ననే గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో పర్యటించిన సందర్భంగా ఒక మాట చెప్పారు. సుమారు రూ.340.00 కోట్ల వ్యయంతో నియోజకవర్గంలోని పది లక్షల మందికి మంచినీటినందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. కానీ, నూతన ప్రభుత్వం ఏర్పడి కేవలం నాలుగు నెలల కాలమే అయ్యింది. గతంలో కాంగ్రెస్ పార్టీ పది సంవత్సరాల పాటు రాష్ట్రంలో ప్రభుత్వాన్ని నడిపింది. ఆ విషయం గౌరవసభ్యులకు బాగా తెలుసు. మొన్నే తాగునీటి సమస్య పరిష్కారం విషయంలో రివ్యూ చేయడం జరిగింది. గౌరవ సభ్యులకు ప్రభుత్వం హామీ కూడా ఇవ్వడం జరిగింది. కృష్ణా జలాలకు సంబంధించిన మూడవ దశ పనులను కూడా మూడు, నాలుగు నెలల్లో పూర్తిచేసి ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు తాగునీటినందించే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందనే విషయాన్ని సభాముఖంగా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: ప్రభాకర్ గారు, ఐదు నిమిషాల్లో మీ ప్రసంగాన్ని కంక్లూడ్ చేయండి.

శ్రీ ఎన్.వి.యస్.యస్. ప్రభాకర్: గౌరవ మంత్రి గారు ఇందాక చెప్పారు. జెఎన్ఎన్‌యుఆర్ఎం క్రింద నా నియోజకవర్గ పరిధిలోని కప్రా సర్కిల్‌కు కేంద్ర ప్రభుత్వం రూ.356.00 కోట్ల నిధులను ఈ నెలలోనే ఇచ్చింది. దానికి గాను రాష్ట్రప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్‌ను సత్వరమే విడుదల చేసినట్లైతే, త్వరగా టెండర్లు పిలిచినట్లయితే పనులు ప్రారంభమయ్యేందుకు అవకాశం ఉంది. శివారు ప్రాంతాల్లో మంచినీటి ఎద్దడిని నివారించడానికి యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని నేను మీ ద్వారా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, జలయజ్ఞం గురించి మాట్లాడుకోవాల్సిన అవసరముంది. గతంలో రాష్ట్రాన్ని పరిపాలించినటువంటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతి బడ్జెట్‌లో జలయజ్ఞానికి కొంత కేటాయింపు జరిపి ప్రాజెక్టు పనులను ఒక స్థాయికి తెచ్చి వదిలేసినటువంటి పరిస్థితిని మనం చూసాము. ప్రాధాన్యత క్రమంలో ఆనాడే బడ్జెట్‌లో కేటాయింపులు జరిపి సకాలంలో ప్రాజెక్టు పనులను పూర్తిచేసినట్లైతే కనీసం కొన్ని ప్రాజెక్టులైన ఈ తెలంగాణ రాష్ట్రంలో పూర్తి అయ్యేవి. కానీ, ఆ ప్రకారంగా జరగకపోవడం వల్ల తెలంగాణ రాష్ట్రం ఈనాడు ఎంత నష్టపోయిందనే విషయం కూడా మనకు తెలుసు. నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రానికి నీటిపారుదల శాఖ మంత్రిగా శ్రీ హరీష్ రావు గారు బాధ్యతలు స్వీకరించారు. నీటిపారుదల ప్రాజెక్టుల విషయంలో గౌరవ మంత్రి గారు ప్రత్యేక శ్రద్ధ, ఆలోచన కనబరుస్తున్నట్టుగా అనేకవార్తాకథనాలను టీవీల్లో, దినపత్రికల్లో మనం నిత్యం చూస్తున్నాం. ఈ సందర్భంగా నేను ఒక విషయాన్ని తమరి ద్వారా వారి దృష్టికి తీసుకురాదలిచాను. కేవలం మూడు, నాలుగు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి, మధ్యతరహా నీటి పారుదల ప్రాజెక్టులను పూర్తిచేసినట్లయితే లక్షఎకరాలకు నీటి పారుదల సౌకర్యం కల్పించే అవకాశం ఉంది. ఆ అవకాశం ఖమ్మం జిల్లాలో, మహబూబ్‌నగర్ జిల్లాలో ఉంది. అదే విధంగా నల్గొండ, ఆదిలాబాద్ జిల్లాల్లో కూడా తక్కువ వ్యయంతో నీటిపారుదల ప్రాజెక్టులు పూర్తి చేసే అవకాశం ఉంది. ప్రాధాన్యత క్రమంలో ఇరిగేషన్ ప్రాజెక్టులకు బడ్జెట్‌లో కేటాయింపులు జరిపి, సత్వరమే ప్రాజెక్టు పనులను పూర్తిచేసినట్లైతే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి అవకాశాలు మెండుగా ఉన్నాయనే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తమరి ద్వారా తీసుకువస్తున్నాను.

అధ్యక్షా, ఈ బడ్జెట్ అంకెలగారడీ అని చాలా మంది సభ్యులు అన్నారు. నాకు కూడా అలాగే అనిపించింది. ఎందుకంటే, నేను ఒక చిన్న విషయం ఇక్కడ చెప్పదలిచాను. ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో లక్షకోట్ల రూపాయలకు పైగా కేటాయింపులు జరిపిన విషయం అందరికీ తెలిసిన విషయమే. అదే విధంగా మన పక్కనున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా లక్ష కోట్ల రూపాయలకు పైగా బడ్జెట్‌లో కేటాయింపులు జరిపింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా ఆనాడు బడ్జెట్‌లో ఒకలక్షా ఇరవైవేల కోట్ల రూపాయల కేటాయింపులు జరిగాయి. ఒకవైపున ఇదే బడ్జెట్ ప్రసంగంలో వృద్ధి రేటు గణనీయంగా తగ్గిపోయిందని, నాలుగున్నర శాతానికి వృద్ధి రేటు పడిపోయిందని మనం చెప్పుకుంటున్నాము. మరోవైపున ఐదు మాసాల కాలానికే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లక్ష కోట్లరూపాయల బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం జరిగిందని అంటే సందేహానికి దారి తీస్తోంది. ఎక్కడినుంచి రాష్ట్రానికి ఆదాయం వచ్చింది, ఎక్కడి నుండి ఆదాయం పెరిగిందనే ఆలోచన వైపుకు మనం వెళ్లాల్సి వస్తోంది. ఇది కేవలం అంకెల గారడీ అని అనవల్సి వస్తుంది. ఆ విషయం మనకు స్పష్టంగా కనబడుతోంది. అదే విధంగా మనకున్న లోటును ఏ విధంగా తీరుస్తామనే విషయాన్ని కూడా ఆలోచన చేయాల్సిన అవసరముంది. అన్నింటి పైన ప్రభుత్వం స్పష్టంగా సమాధానం చెప్పాల్సిన

J. 27-13

అవసరముంది. చాలా ముఖ్యమైన అంశం ఇది. ఈ అన్ని అంశాలతో పాటు తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ రాష్ట్రంగా మనం తీర్చిదిద్దాల్సిన అవసరముంది. ఆత్మహత్యలు, అత్యాచారాలు, అరాచకాలు లేని తెలంగాణ రాష్ట్రాన్ని సాధించాలనుకున్నప్పుడు ప్రభుత్వంతో అడుగులు వేసేందుకు మేం సిద్ధంగా ఉంటామనే విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ప్రభుత్వం కూడా ప్రతిపక్షాలతో కలిసి నడవాల్సిన అవసరం ఉంది. ఆ దిశలో భాగంగా ప్రతిపక్షపార్టీలు లేవనెత్తే ప్రతి అంశాన్ని అధికార పక్షం రాజకీయ కోణంలో చూడకూడదనే విషయాన్ని కూడా నేను ఈ సందర్భంగా మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. ముఖ్యంగా ఆర్థికవేత్తలు కూడా ఆలోచనలోపడ్డారు. రెండు రాష్ట్రప్రభుత్వాలు కూడా ఒకదానికొకటి పోటీపడి లక్షకోట్ల రూపాయలకు పైబడి బడ్జెట్‌లో కేటాయింపులు జరిపాయి. రాబోయే కాలంలో ప్రభుత్వాలు ఆర్థిక దివాళ దిశగా వెళ్లకుండా ఉండాలనే విషయాలను ఆర్థికవేత్తలు అనేక సందర్భాల్లో దినపత్రికల్లో చెబుతున్న వాస్తవాన్ని కూడా మనం గ్రహించాల్సిన అవసరముందనే విషయాన్ని నేను ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఇందాక ప్రస్తావించుకున్న అంశాలపైన, సమస్యల పైన పరిష్కారదిశగా ప్రభుత్వం పయనిస్తుందని నేను భావిస్తున్నాను.

అధ్యక్షా, ప్రభుత్వం కళ్యాణలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టింది. వాస్తవానికి ఈ భారత దేశంలోనే మధ్యప్రదేశ్ రాష్ట్రంలో శ్రీ శివరాజ్‌సింగ్ చౌహాన్ నేతృత్వంలోని బీజేపి ప్రభుత్వం మొట్టమొదటిసారిగా, ''లాడ్లి లక్ష్మీ'' అనే పేరుతో, పుట్టిన ప్రతి సోదరికి కూడా పెళ్లీడుకొచ్చే సమయానికి డబ్బు అందే విధంగా ఆలోచన చేసి పథకానికి రూపుకల్పన చేశారు. ఆ తరువాత అదే రకమైన పథకాన్ని శ్రీ కిరణ్ కుమార్ రెడ్డి గారి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ప్రవేశపెట్టారు. అదే విధంగా మన గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా ఆ పథకానికి శ్రీకారంచుట్టారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు కూడా కళ్యాణ లక్ష్మి పథకం వర్తిస్తుందని గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పడంతో అందరూ సంతోషించారు. అదే విధంగా బీసి కులాలకు కూడా కళ్యాణ లక్ష్మి పథకాన్ని వర్తింపజేయాలనే విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువచ్చిన విషయం కూడా అందరికీ తెలిసిందే. అగ్రకులాల్లో ఉన్నటువంటి పేదలకు కూడా ఆ పథకం వర్తించజేయాలని కోరిన విషయం కూడా అందరికీ విధితమే. ఆ పథకానికి సంబంధించి జీఓ నం. 14ను ప్రభుత్వం జారీ చేసింది. 21.10.2014వ తేదీన ప్రభుత్వం జారీ చేసినటువంటి జీఓ అది. ఎస్సీ,ఎస్టీ డిపార్ట్‌మెంట్ ద్వారా జారీ అయినటువంటి జీఓ అది. ఆ జీఓలో ప్రభుత్వం ప్రస్తావించినటువంటి ఒక అంశాన్ని సభ దృష్టికి తీసుకువస్తున్నాను. అంటే సాంకేతికపరమైనటువంటి లోపం వల్ల జీఓ తప్పుగా ప్రచురించబడిందా లేక వేరే విధంగా తప్పులు దొర్లాయా అనే విషయం సభకు వివరించాల్సిన అవసరముందని నేను భావిస్తున్నాను. The following documents/certificates shall be submitted. "Where the wedding has been performed or after the wedding letter given by the Gram Panchayat/ Church/ Mosque/ any other authority/ institution which has performed the marriage." అని జీఓలో మెన్షన్ చేయబడి ఉంది. దళితులకు ఏరకంగా చర్చి/మాస్క్‌ను అంటగట్టాలనే ప్రయత్నాన్ని ప్రభుత్వం చేసింది. ఆ జీఓలో ''టెంపుల్'' అనే అంశాన్ని కూడా ప్రస్తావించాల్సిన అవసరముంది. కానీ ఆ విధంగా జీఓలో ప్రస్తావించలేదు. కేవలం చర్చిని, మాస్క్‌ను ప్రస్తావించడం వల్ల ప్రభుత్వమే అధికారికంగా మతమార్పిడులను ప్రోత్సహిస్తుందా అనే ఒక అనుమానం ప్రతి ఒక్కరికీ కల్గుతోంది. ఇంకొక చిన్న విషయమేమిటంటే, ఈ జీఓ వల్ల ఏ రకంగా ప్రజలకు ఆశాజనకంగా ఉంటుందో తెలియడం లేదు.

7.00 రా. మిస్టర్ డెప్యూటీ స్పీకర్: మీరు కావలసినంత సమయం తీసుకున్నారు. తొందరగా కంక్లూడ్ చేయండి.

శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్ ప్రభాకర్: అధ్యక్షా, ప్రజాస్వామ్యంలో అధికారపక్షం, ప్రతిపక్షం అనేవి ప్రజాస్వామ్యానికి పట్టుగొమ్మలు. నేను ఈ సభకు తొలిసారిగా ఎమ్మెల్యేగా ఎన్నికై వచ్చాను. ఇదే శాసనసభలో పుచ్చలపల్లి సుందరయ్య గారు, వెంకయ్య నాయుడు గారు, జైపాల్ రెడ్డిగారు, గౌతు లచ్చన్న గారు, చెన్నారెడ్డిగారు వంటి మహానుభావులు ఈ సభలో ఉన్నప్పుడు ఏ ఒక్క రోజు కూడా పోడియం దగ్గరికెళ్లి గొడవలు, వ్యక్తిగత ఆరోపణలు చేయలేదు. రాజకీయ పార్టీలను తూర్పారబట్టిన సందర్భాలు కూడా లేవు. కేవలం నిర్మాణాత్మకమైన విషయాల మీదనే గతంలో చర్చలు సాగాయని ఇక్కడున్న గౌరవ సభ్యులందరికీ తెలుసు. కానీ అధికారపక్షం వారికి బలమున్నదని పదేపదే ప్రతి సందర్భంలో ప్రతిపక్షసభ్యులు మాట్లాడుతున్నప్పుడు మంత్రులు నాలుగు సార్లు జోక్యం చేసుకోవడం సభా సంప్రదాయం కాదు. ఏదో ఒక చిన్న విషయం గురించి వారం రోజులపాటు ఒక పక్షాన్ని(తెలుగుదేశం పార్టీ) పూర్తిగా సస్పెండ్ చేయడం సమర్థనీయం కాదు కాబట్టి మరొక్కసారి పునరాలోచించి సభాపతిగా మీకున్న అధికారాలతో ఒక రూలింగ్‌నిచ్చి సభను నడిపించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఈటల రాజేందర్: అధ్యక్షా, ప్రభాకర్ గారూ సభ్యులు మాట్లాడేటప్పుడు మంత్రులు నివృత్తి చేయాల్సిన అంశాలేమైనా ఉంటే వాటిని నివృత్తి చేసే ప్రయత్నం చేస్తున్నారు. గతంలో మేం ఇదే సభలో వంద సార్లు మాకున్న అనుమానాలను నివృత్తి చేయమని అప్పటి మంత్రులను అడిగినా వారు సమాధానం చెప్పకపోయేవారు. మా తపన ఏమిటంటే తెలంగాణ రాష్ట్రం కొత్త రాష్ట్రం, ప్రజలందరికీ న్యాయం చేయాలనే తపనతోనే మంత్రులం మధ్యలో సమాధానాలు చెబుతున్నాం తప్ప ఇంకొకటి కాదు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పేదలు ఆర్యసమాజంలో గానీ, దేవాలయాల్లో గానీ పెళ్లి చేసుకుంటే వారికి కూడా కళ్యాణలక్ష్మి వర్తిస్తుందని మేం చెబుతున్నాము. గతంలో మా పార్టీ తరపున మేం పది మంది సభ్యులం ఉంటే కేవలం ఒక్కరికి మాత్రమే మాట్లాడే అవకాశం ఇస్తే ఇంకొక సభ్యుడికి మాట్లాడే అవకాశమివ్వాలని మేం గీములాడేవాళ్లం. సి.పి.యం పార్టీ నుంచి సున్నం రాజయ్య గారు ఒక్కరే ఉన్నారు. అయినా వారికి ప్రతిరోజూ అవకాశమిస్తున్నాము. మనం మాట్లాడుకున్న ప్రకారం ఒక్కో పార్టీకి ప్రతిరోజు ఒక్క సభ్యుడికి మాత్రమే అవకాశం వస్తుంది. మా మంచితనాన్ని ఆసరాగా చేసుకొని మమ్మల్ని బుల్డోజ్ చేసే ప్రయత్నం చేయొద్దని కోరుతున్నాను. సభ్యులు మాట్లాడుతూ ఒక పార్టీని సస్పెండ్ చేయడం గురించి చెప్పారు. మీకు(బి.జె.పి) వారికి (తెలుగుదేశం పార్టీ) అండర్‌స్టాండింగ్ ఉన్న మాట వాస్తవం. రెండు పార్టీలకు మిత్రత్వం ఉన్నది కాబట్టి ఇలాంటి భాషను, ఇలాంటి సంప్రదాయాన్ని కొనసాగించొద్దని బి.జె.పి సభ్యులు కన్విన్స్ చేయాలని నేను కోరుతున్నాను. పెద్దలు జానారెడ్డి గారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యులను సస్పెండ్ చేయడం గురించి పునరాలోచించమని చెప్పారు. సభ మొత్తం కన్విన్స్ చేసినా వారు కన్విన్స్ కాకపోతే సహచరులు ఎలా అవుతారని నేను ప్రశ్నిస్తున్నాను. తెలుగుదేశం పార్టీ సభ్యుల పట్ల మా ప్రభుత్వానికి ఎలాంటి చెడు భావన లేదు. మా ప్రభుత్వానికి వంద పువ్వులు పూయాలి, వేయి ఆలోచనలు రావాలనే ఆలోచన మాత్రం మాకున్నది కాబట్టి ప్రజాస్వామ్యానికి ఈ సభ ఒక గొప్ప వేదికగా మేం భావిస్తాం. నాలుగు కోట్ల ప్రజల అవసరాలకు అనుగుణంగా, వారి సమస్యల పరిష్కారానికి ఇదొక వేదికగా మేం భావిస్తాం.

మా ముఖ్యమంత్రి గారు దుర్మార్గుల పట్ల హిట్లర్ మాదిరిగా వ్యవహరిస్తానని చెప్పారు. పేకాట ఆడే క్లబ్బులు నడపొద్దు, ఆడపిల్లల మీద యాసిడ్ దాడులు జరగొద్దు, అక్రమాలు చేయొద్దు, తాత జాగీరు మాదిరిగా చట్టాన్ని చుట్టంగా మార్చుకొని ప్రభుత్వ భూములను ఆక్రమించుకోవద్దనే ఉద్దేశంతో హిట్లర్ మాదిరిగా వ్యవహరిస్తానని చెప్పారు. ముఖ్యమంత్రి గారు స్వయంగా లక్ష్మణ్ గారి దగ్గరికి, జీవన్‌రెడ్డి గారి దగ్గరికి వెళ్లి ఎడ్యుకేషన్ విషయంలో, బి.సిల విషయంలో కమిటీ వేస్తామని చెప్పారు. గత యాభై సంవత్సరాల నుంచి ఈ సభలో గొంతు నొక్కబడటమే కాకుండా మన సమస్యల గురించి కనీస ప్రస్తావన కూడా రాలేదు కాబట్టి ఇప్పుడైనా మన సమస్యల గురించి పరిష్కారాల మార్గాలను కనుగొనే ప్రయత్నం చేద్దాం.

శ్రీ నాయిని నరసింహారెడ్డి: అధ్యక్షా, ఎన్.టి.రామారావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పోడియం దగ్గరికి ఎప్పుడు వెళ్లలేదని చెప్పారు. ఎన్.టి.రామారావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాజశేఖర్‌రెడ్డి గారు రోజూ ఒక మైకు విరగ్గొట్టడం మేం కళ్లారా చూశాం. చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రతిరోజూ పోడియం దగ్గరికి వెళ్లి అంతరాయం కలిగించారు. అవన్నీ మరచిపోయినట్లుగా టి.ఆర్.ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాతనే సభ సజావుగా జరగం లేదనట్లుగా సభ్యులు మాట్లాడటం చాలా విడ్డూరంగా ఉన్నది. అంతే కాకుండా తెలుగుదేశం పార్టీ సభ్యులను వారం రోజులు సస్పెండ్ చేయడం గురించి మరొక్కసారి పునరాలోచించాలని సభ్యులు రెకమెండేషన్ చేయడం ఏమిటండీ ఈ నీతులు?

శ్రీ వై. అంజయ్య (షాద్‌నగర్): అధ్యక్షా, తెలంగాణ తొలి బడ్జెట్‌పై ప్రసంగించే అవకాశం కల్పించినందుకు ముందుగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. తెలంగాణ ప్రజల ఆశయాలు, ఆకాంక్షలకు, అవసరాలకు అనుగుణంగా ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను మేం స్వాగతిస్తున్నాం. హైదరాబాదులో కూర్చొని ప్రణాళికలు చేస్తే బాగుండదనే ఉద్దేశంతో ప్రభుత్వం "మన ఊరు, మన ప్రణాళిక", "మన మండలం, మన ప్రణాళిక", "మన జిలా, మన ప్రణాళిక" అన్నట్లుగా ప్రజల నుంచే ప్రణాళికలు తెప్పించాలనే ఉద్దేశంతో సంబంధిత కార్యక్రమాలు ప్రవేశపెట్టారు. గ్రామసభలు పెట్టినప్పుడు ముఖ్యంగా మన ఊరు, మన ప్రణాళికలో గ్రామస్థులు కోరిందేమిటంటే వారికి మంచినీటి సౌకర్యం కావాలని అడిగారు. త్రాగునీటి కోసం ప్రభుత్వం రూ.25,000 కోట్లతో వాటర్‌గ్రిడ్ పథకాన్ని ప్రవేశపెట్టి ఈ బడ్జెట్‌లో రూ.2,000 కోట్లు కేటాయించి ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ సదుపాయం కల్పిస్తామని చెప్పడం హర్షించదగిన విషయం. అంతే కాకుండా గ్రామాలలో రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు. గ్రామాలలోని రోడ్ల గురించి ఈ బడ్జెట్‌లో రూ.4,000 కోట్లు కేటాయించడం హర్షించదగిన విషయం.

ఆర్.టి.సికి కూడా రూ.400 కోట్లు కేటాయించి దాదాపు 1000 కొత్త బస్సులను కొనుగోలు చేస్తామని చెప్పారు. కాబట్టి వీటిని గ్రామీణ ప్రాంతాలకు ఉపయోగిస్తే ఉపయోగకరంగా ఉంటుంది. మారుమూల గ్రామాలలో రవాణా సౌకర్యం సరిగా లేనందున వేరే గ్రామాలకు వెళ్లలేక ముఖ్యంగా ఆడపిల్లలు వారి చదువులు మధ్యలోనే ఆపేస్తున్నారు. అంతే కాకుండా గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయదారులు వ్యవసాయం చేసి సరైన పంటలు పండక అప్పులపాలవుతున్నారు. ఇందాక తెలుగుదేశం పార్టీ సభ్యులు మాట్లాడుతూ టి.ఆర్.ఎస్ పార్టీ రైతు ఆత్మహత్యలు జరగకుండా వారికి భరోసానివ్వలేకపోయిందని చెప్పారు. టి.ఆర్.ఎస్ పార్టీ ఎన్నికల ముందు రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పింది, అది భరోసా కాదా అని అడుగుతున్నాను. రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చింది, అది భరోసా కాదా అని అడుగుతున్నాను. అంతే కాకుండా రైతులు ఉపయోగించే ట్రాక్టర్లకు పన్ను మినహాయింపునిస్తామన్నారు, అది భరోసా కాదా అని అడుగుతున్నాను.

తెలుగుదేశం పార్టీ సభ్యుడు మాట్లాడుతూ రైతులకు విత్తనాలు సరిపడా సరఫరా చేయనందుకే ఆత్మహత్యలు చేసుకుంటున్నారని చెప్పారు. విత్తనాలు వేయడం మే నెల నుంచే మొదలవుతుంది. అసలు టి.ఆర్.ఎస్ ప్రభుత్వం ఎప్పుడు అధికారంలోకి వచ్చింది, ఎప్పుడు రైతులకు విత్తనాలు సరఫరా చేయలేదు? ఇందాక గౌరవ ప్రతిపక్షనాయకుడు మాట్లాడుతూ మూడు సంవత్సరాలలో 20,000 మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేయగల్గుతామన్నారు. మరి టి.ఆర్.ఎస్ పార్టీ కేవలం అయిదు నెలల్లో ఎలా ఉత్పత్తి చేయగల్గుతుంది? వర్షాభావం వలన మా ప్రాంతంలో కూడా మొక్కజొన్న పంటలు ఎండిపోయాయి. వాటికి పెట్టిన పెట్టుబడి కూడా రాలేదు. నిజంగా రాష్ట్రంలో విద్యుత్తు కొరత ఉన్నదని ప్రతిపక్షసభ్యులు నిజంగా భావిస్తే పిపిఏలు రద్దు చేసిన చంద్రబాబునాయుడు గారి దగ్గరకెళ్లి ప్రశ్నించకుండా ప్రతిపక్ష సభ్యులు విద్యుత్తు కొరత గురించి జిల్లాలలో బస్సు యాత్రలు చేసి టి.ఆర్.ఎస్ ప్రభుత్వాని బ్లేమ్ చేయాలనే ఉద్దేశం తప్ప రైతులను ఆదుకునే ఆలోచన వారికి ఏ మాత్రం లేదు. మా షాద్‌నగర్‌లో ముఖ్యమంత్రి గారు ఆసరా పథకాన్ని ప్రవేశపెట్టినప్పుడు చాలా మంది ముసలివాళ్ల కళ్ల నుండి ఆనందబాష్పాలు రాలాయి.

7.15 రా. (అంతరాయం)

ఇంతకు ముందు Pensions బ్యాంకుల్లు కాకుండా విలేజ్ సెక్రటరిలకు ఏమి అంత పని భారం లేదు కాబట్టి, వారి ద్వారానే పెన్షలు పంపిణీ చేస్తే బాగుంటుందని, వారి ద్వారానే పంపిణీ చేయాలని కోరుతున్నాను. కెజి టు పిజి వరకు ఇప్పుడే స్టార్టు చేయాలని అన్నారు. తప్పకుండా వంతుల వారీగా చేస్తాము. గ్రామీణ ప్రాంతంలో విద్య గురించి ఎలక్షన్‌లో చెప్పారు. రుణ మాఫీ షాద్‌నగర్‌లో మహిళ సంఘాలు వాటికి పంట రుణాలు మాఫీ చేశాము. క్రాప్ లోన్లకు మాత్రమేనని ప్రకటన చేశాము. తరువాత ముఖ్య మంత్రిగారు ఉదారంగ గోల్డు లోన్‌లను కూడా మాఫీ చేస్తామన్నారు.. గమనించాలి. గ్రామాలు, జిల్లాలు విద్యా పరంగా అభివృద్ధి చెందాలి. ఆ స్కీమును తెచ్చినందుకు చాలా మంది సంతోషపడుతున్నారు. ఆయనకు ఎట్లా ఆలోచన వచ్చిందో గాని, ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటిలు చాలా సంతోషంగా వున్నారు. కనీసం ఎస్‌సి లకు పెంచాలి. పల్లెల్లో రైతుల దగ్గర జీతగాళ్లు వుంటారు. లక్ష 50 వేలు ఇస్తే జీతం చేస్తారు. వారికి ఏ ఆధారం వుండదు. వారు సంతోషపడుతున్నారు. సిఎన్‌జి కంపెని ముఖ్యమంత్రిగారు ప్రారంభించారు, యువకులు సంతోషంగా వున్నారు. నిరుద్యోగులకు ఇంకా పరిశ్రమలు తెచ్చి వారికి ఉపాధి కల్పించాలని ఆలోచించినందుకు ధన్యవాదములు చెప్పుతున్నాను. మండలానికి ఒక జూనియర్ కాలేజి లేదు. 29 గ్రామాలు కలిగిన మండలాలలో ఇప్పటికీ జూనియర్ కాలేజీ పెట్టలేదు. కొత్తగూడ, షాద్‌నగర్ దగ్గర వున్నా, ఇప్పటికి కూడా పిజి మైనారిటి కాలేజీ లేదు. దానిని ప్రభుత్వం శాంక్షన్ చేసి ఆదుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్: - సభను రేపు ఉదయం 10-00 గంటలవరకు వాయిదా వేస్తున్నాను.

(సభ రా. 7-20 ని. లకు వాయిదా పడింది. సభను రేపు ఉదయం 10-00 గంటల వరకు వాయిదా వేయడమైనది.)

"Published under Rule 310 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad."